13-12Pg1exHMNWJQE:Layout 1 12/13/22 12:04 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 313, పేజీలు : 10+6 వెల : 6.50

శబరిమలకు పోటెత్తిన భక్తులు 5లో
రూ. 2వేల కరెన్సీ నోట్లు దశలవారీగా రద్దు చేయాలి



## చంద్రబాబు పేరు చెప్తే గుర్తొచ్చే పథకం ఉందా?

### అవసాన దశలో టిడిపి : మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, డిసెంబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు నాయుడు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఏ ఒక్కటైనా చేశారా అని రాష్ట్ర మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ కళాభారతిలో నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. కార్య ≫2

# 'హోదా' లేదు..



### పోలవరం గడువులోగా పూర్తి కాదు..
### పార్లమెంటులో స్పష్టంచేసిన కేంద్రం
### పన్నుల వాటా 42 శాతానికి పెంచినట్లు వెల్లడించిన కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అందని ద్రాక్షగానే మిగిలింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని మరో పర్యాయం పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ప్రత్యేక హోదా అంశం ఉనికిలోనే లేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

పోలవరం ప్రాజెక్టును గడువులోపుగా పూర్తి కావడం కష్టమేనని కుడా కేంద్రం వెల్లడించింది. వివిధ కారణాలు, ప్రత్యేక పరిస్థితులు రీత్యా గతంలో జాతీయ అభివృద్ధి మండలి కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించింది. జనరల్ కేటగిరి రాష్ట్రాలు, ప్రత్యేక హోదా రాష్ట్రాల మధ్య పన్నుల పంపిణీకి సంబంధించి 14వ ఆర్థిక సంఘం ఎలాంటి వ్యత్యాసం చూపలేదు. ప్రణాళిక, ప్రణాళికేతర కింద రాష్ట్రాల అవసరాల మేరకు నిధులు బదలాయించేందుకు 14వ ఆర్థిక సంఘం అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్రమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ తన లిఖిత పూర్వక సమాధానంలో వివరించారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే 2015-20 మధ్య రాష్ట్రాలకు పంచే పన్నుల వాటాను 32శాతం నుంచి 42శాతానికి కేంద్రం పెంచింది. దీనికి కొనసాగింపుగా 15వ ఆర్థిక సంఘం కుడా 41శాతం పన్నుల వాటాగా సిఫార్సు చేసింది. నిధుల పంపిణీ ద్వారా వీలైనంత మేరకు ప్రతి రాష్ట్రానిక వనరులు అందించేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందన్నారు. నిధుల పంపిణీ తరువాత కుడా వనరుల లోటు ఉండే రాష్ట్రాలకు, రెవెన్యూలోటు పూడ్చేందుకు గ్రాంట్స్ అందిస్తోందని తన లిఖిత పూర్వక జవాబులో రావు ఇంద్రజిత్ సింగ్ వివరించారు.

నిర్ణీత గడువులోపుగా పోలవరం పూర్తి కావడం కష్టమేనని పిల్లి సుభాష్ చంద్రబోస్ అడిగిన మరో ప్రశ్నకు బదులుగా కేంద్ర జల్‌శక్తిశాఖ సహాయమంత్రి బిశ్వేశ్వర్‌టుడు సమాధానం ఇచ్చారు. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2024 మార్చి నాటికి ప్రాజెక్ట్ పూర్తి కావాల్సి వుందన్నారు. వివిధ కారణాల దృష్ట్యా ఈ గడువులో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయడం కష్టమని తెలిపారు.

# రూ. 29,985 కోట్లతో భారీ ప్రాజెక్టులు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చర్యలు: సిఎం జగన్
### కడప స్టీల్ ప్లాంట్‌కు రూ. 8,800 కోట్లు
### 6,300 కోట్ల పెట్టుబడితో అదాని గ్రీన్ ఎనర్జీ ప్లాంట్
### ఎర్రవరం, సోమశిల వద్ద రూ. 8,855 కోట్ల పెట్టుబడితో హైడ్రో స్టోరేజీ ప్లాంటు



**విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్త ప్రతినిధి:** కడపలో రూ.29,985 కోట్లు స్టీల్ నిర్మాణంతో సహా రాష్ట్రంలో పలు భారీసంస్థల నిర్మాణం చేపట్టనున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దీంతో రాయలసీమ ముఖచిత్రం మారుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయన్నారు. తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సిఎం జగన్ అధ్యక్షతన సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు, అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో తొలుత సిఎం జగన్ మాట్లాడుతూ మొత్తంగా రాష్ట్రంలో రూ.23,985 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు చేసారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ముందుకు నడిపించేందుకు అత్యంత ఆసక్తిని పలు రాష్ట్రాలకు చెందిన సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. సమావేశంలో కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది. రెండు విడుతల్లో మొత్తంగా రూ.8.800కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది.

మొదటి విడుతలో రూ.3,300కోట్లు పెట్టుబడిని ఈ ప్లాంట్‌కు పెడతారు. మొదటి దశలో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, రెండో విడుతలో ఏడాదికి రెండు మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, మొత్తంగా ఏడాదికి మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తులు జరుగుతాయి. ఈ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని సమావేశంలో సీఎం జగన్ తెలిపారు. ఈ పనులను ప్రారంభించి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేప్రక్రియలో ఇదొక గొప్పప్రయత్నం అన్నారు. ప్రత్యక్షంగా. పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. జెఎస్‌డబ్ల్యూ ≫2

# తుఫాన్ బాధితులకు చేయూత

### రంగుమారిన, తడిసిన ధాన్యమైనా కొనుగోలు చేయండి
### పంటలు దెబ్బతిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి
### 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలి: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** వరద సహాయక చర్యల్లో రైతులు నిరాశకు గురి కాకూడదని, రంగుమారిన ధాన్యమైన, తడిసిన ధాన్యమైనా కొనుగోలు చేయలేదన్న మాట రాకూడదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. తుఫాను బాధితులను ఆదుకునే విషయంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. బాధితుల విషయంలో అసహనం, అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేసారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని ప్రజల నమ్మకం అన్నారు. అందుకు తగ్గట్లుగా ఈ విపత్కర పరిస్థితుల్లో వారికి అండగా ఉండాలనా న్నరు. భయంకరమైన తుఫాను బీభత్సాన్ని చవిచూసిన వారికి ప్రభుత్వం తక్షణం సహాయం అందించాలన్నారు. వారి పట్ల అత్యంత సానుకూలత్తో అధికారులు వ్యవహరించాలన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు ఎంత సమన్వయంతో, ఉదారత్తో వ్యవహరిస్తే ప్రజల్లో అంత చిరస్థాయిలో గుర్తుంటారన్నారు. ఆయా గ్రామాల్లో, పట్టణాలో దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఎక్కడా రాకపోకలకు ఇబ్బంది ఉండకూడదన్నారు.

తుఫాను, భారీ వర్షాలపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో తుఫాను, భారీ వర్షాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అనేక కీలకాదేశాలు జారీ చేస్తూ పంట నష్ట పరిహారం, ఆస్తి నష్టం అంచనాలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలన్నారు. పంటల నష్టపరిహారానికి ఎన్యుమరేషన్ నిర్వహించే విషయంలో అధికారుల నిర్ణయాలు రైతులను నిరాశ, నిస్పృహలకు గురిచేయవద్దన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తక్కువ ధర ఇస్తున్నారనే మాట రాకూడదన్నారు. ఒక వేళ రైతులు తాము బయట అమ్ముకుంటున్నామన్నా సరే, వారికి రావాల్సి న రేటు ధాన్యానికివ్వాలన్నారు. ఆ రేటు వచ్చేలా చూడాల్సి న బాధ్యత కుడా అధికారులదేనన్నారు. తుఫాను, దాని ప్రభావం వల్ల వర్షాలు కురిసిన జిల్లాల్లో కలెక్టర్లు అందరు దీని కోసం చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు దెబ్బతిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు ఇవి అందించాలన్నారు. వారికి అంచనా వేసి పంటనష్టాన్ని చెల్లించాలన్నారు. ఎక్కడైనా ఇళ్లు ముంపుకు గురైతే, ఆ కుటుంబానికి రూ. రెండువేలతో పాటు, రేషన్ అందించాలన్నారు. ఇంట్లోకి నీళ్లు వచ్చినా సరే, ప్రభుత్వం పట్టించుకోలేదనే మాట రాకూడదన్నారు. నీళ్లు ఇంటిలోకి వచ్చి ఉంటే, కచ్చితంగా వారికి సహాయాన్ని అందించాల్సిందేనన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్లు అంతా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

పట్టణాలు, పల్లెలతో సంబంధం లేకుండా ఈ సహాయాన్ని బాధితులందరికి అందించాలన్నారు. గోడ కూలి ఒకరు మరణించారన్న ఘటన జరిగినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని అందుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వారికి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. వారం రోజుల లోపుగా ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా సహాయం అందాలన్నారు. వ్యవసాయం, మార్కెటింగ్ శాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్‌జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమీషనర్ వై. శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ (ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి,సాయి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కెసిఆర్ అడిగితే బిఆర్ఎస్‌పై ఆలోచిస్తాం

### ఎన్నికల్లో ఒంటరి పోటీయే
### ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ రాజకీయ పార్టీలతో వైకాంగ్రెస్‌పార్టీ పొత్తు పెట్టుకోదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెల్చిచెప్పారు. భారతీయ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ అని, ఆ పార్టీకి ఎక్కడ నుంచైనా పోటీ చేసే హక్కు ఉంటుందన్నారు. ఎపిలో ఆ పార్టీ పోటీ చేస్తే తమకు ఎలాంటి నష్టం లేదన్నారు. ఎన్ని పార్టీలు వచ్చినా రాష్ట్రంలో తమ పార్టీ గతంలో కన్నా అత్యధిక సీట్లుతో అధికారంలోకి వస్తోందన్నారు. పార్ల ≫2

## పవన్‌కల్యాణ్ 'వారాహి'కి లైన్ క్లియర్

### వాహన వివాదంపై స్పందించిన మంత్రి పువ్వాడ
### తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్న మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచార వాహనం వారాహి వివాదంపై తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పందించారు. డిసెంబర్ 9వ తేదీన హైదరాబాద్‌లోని టోలిచౌకిలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారాహి వాహనానికి టీఎస్ 13 ఈఎక్స్ 8384 నంబర్ కేటాయించినట్లు మంత్రి తెలిపారు. వారాహి వాహనానికి రవాణాశాఖకు సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. వారం రోజుల క్రితమే వారాహి వాహనం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకునేందుకు తెలిపారు.

వాహనం బాడీకి సంబంధించిన సర్టిఫికెట్‌ను పరిశీలించామని పేర్కొన్నారు. అలాగే వారాహి వాహనం రంగు ఎమరాల్డ్ గ్రీన్‌గా నిర్ధారించామని, ఈ మేరకు వాహనం ఆర్‌సీ మీద దీని వివరాలు ముద్రించినట్లు మంత్రి పువ్వాడ ప్రకటించారు. వాహనానికి వాహనాల రంగులకు ≫2

## 'బ్రేక్' మార్పుతో మెరుగైన సాధారణ దర్శనం

### టిటిడిలో తాజా సంస్కరణలు

**తిరుమల, డిసెంబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు ఉదయం వేళ సకాలంలో, సంతృప్తికరంగా దర్శించుకుంటున్న వాళ్లు పరవశం చెందుతున్నారు. ఉదయం వేళ 5.15గంటల నుంచి 8.30 గంటల వరకు గతంలో అమలయ్యే విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ఏకంగా ఉదయం 8గంటలకు మార్పు చేయడంతో ఆ సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రంతా వేచిఉండే సామాన్యభక్తులు 15వేలమంది వరకు సకాలంలో ఇష్టదైవాన్ని దర్శించుకునే భాగ్యం కలిగింది. పేద ధనిక తేడా లేకుండా ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు శ్రీనివాసుడి దివ్యమంగళరూపాన్ని మళ్లీ మళ్లీ దర్శించుకోవాలని సుముఖత వ్యక్తం చేస్తుంటారు. అలాంటిది సామాన్యభక్తుల సాధారణ సర్వదర్శనంలో మార్పుచేయడంతో ఉదయం వేళ ఏడుకొండలవాడిని దర్శించుకున్న భక్తులు ఆనందం చెందుతున్నారు. ఈవిధానం పట్ల సామాన్య భక్తులేగాక ప్రముఖులు, విఐపిలు, ప్రజాప్రతినిధులు కూడా టిటిడినిర్ణయంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికే తిరుమలకు పెద్ద సంఖ్యలో వస్తున్న సామాన్యభక్తులే విఐపిలని పలువురు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు, టిటిడి పాలకమండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. గతంలో సామాన్యభక్తులు రాత్రివేళ సూమారు పదిగంటలపైగానే క్యూకాంప్లెక్స్‌లో నిరీక్షించేవారు. అయితే తాజాగా గత పదిరోజులుగా తిరుమలలో టిటిడి అమలు చేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు మాత్రం అందరికీ ఆనందం కలిగిస్తోంది. గతంలో పలు రకాలుగా అమలైన విఐపి బ్రేక్ దర్శనాలను కూడా ప్రస్తుత పాలకమండలి, టిటిడి అధికారులు రద్దుచేశారు. అందరికీ ఒకే దర్శనం పేరుతో కులశేఖరపడి వరకు అనుమతించి గోవిందుడిని సంతృప్తికరంగా దర్శించుకునే భాగ్యం కల్పించింది. ఇప్పుడు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుచేయడం టిటిడి చరిత్రలో రికార్డే. పెరుగుతున్న సామాన్య భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుమలలో ≫2



రెండు జాతీయ స్థాయి అవార్డులను వారణాసియూనివర్సల్ హెల్త్ కవరేజీ డే వేడుకల్లో అందుకుంటున్న విడదల రజని

## వైద్యంలో రెండు అవార్డులు

### రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు జాతీయ గుర్తింపు
### వైద్య, ఆరోగ్య మంత్రి విడదల రజని

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగం అద్భుత ప్రగతి సాధించిందని ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గ దర్శకం, సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వర్తమానంలోను, భవిష్యత్‌లోను సాధ్యం కాదనేలా వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆయన ఉన్నతలక్ష్యాలు పేదలకు ఎంతో మేలుచేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కవరేజీ డే వేడుకలను వారణాసిలో నిర్వహిస్తుంది. ఈ వేడుకల్లో వైద్య రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు ప్రతిష్టాత్మక అవార్డుల్లో రెండు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి. టెలీ కన్సల్టేషన్, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అంశాల్లో ఏపీకి అవార్డులు దక్కాయి. కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చేతుల మీదుగా టెలీ కన్సల్టేషన్ విభాగంలో వచ్చిన పురస్కారాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అందుకున్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అంశానికి వచ్చిన మరో అవార్డును ఏపీ ప్రభుత్వం ఆదివారం అందుకోనుంది. కేంద్ర, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, పలు రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు అంశాల్లో రాష్ట్రాలకు కేంద్రం అవార్డులు ప్రకటించగా రెండింటిని ఎపి సాధించింది. వేడుకల్లో భాగంగా ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్-15వ ఆర్థిక సంఘ నిధులు అంశంపై జరిగిన మంత్రుల చర్చా గోష్టిలో విడదల రజిని ప్రసంగించారు ,ఏపీలో వైద్య, ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం మూడు విభాగాల్లో అవార్డులను రెండింటిని ఎపి సాధించడం సిఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఎపి ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఎంతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణం, కేన్సర్, కిడ్నీ వ్యాధికి చికిత్స అందించే విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవచూపాలని ఆకాంక్షించారు. ముఖ్య ≫2



దెబ్బతిన్న పంటచేలు పరిశీలిస్తున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ

## తుఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోండి

### పిసిసి చీఫ్ రుద్రరాజు

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** మాండోస్ తుఫాను రైతులకు తీరని విషాదం మిగిల్చిందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో వానకు తడిసిన ధాన్యం. దెబ్బతిన్న పత్తి, మిర్చి చేలు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రైతులను పరామర్శించారు. వారి ఆవేదన చూసి గిడుగు చలించారు. రైతన్నలు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరుగడంతో వారి బాధ వర్ణనాతీతమని ఈ సందర్భంగా గిడుగు ఆవేదన వ్యక్తం చేసారు. కూచిపూడి. మొవ్వ. గన్నవరం, రేపల్లె, బాపట్ల ప్రాంతాల్లో బొబ్బర్లు, మినుము, పొగాకు చేలు వాన నీటిలో మునిగి ఉండటాన్ని గమనించారు. అరటి, టామాటో, ఉల్లి సాగు ≫2

## గోవాకు చెందిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లపై పిడి అమలు 2లో

13-12Pg2exHMNWJQE:Layout 1 12/13/22 11:59 PM Page 1





సోమవారం న్యూఢిల్లీలో దివ్యాంగ పరికాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

# బిఆర్‌ఎస్‌పై ఆలోచిస్తాం

≫మెంటు ఎన్నికల్లోగాని, రాష్ట్రంలోగాని తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల దృష్ట్యా కేంద్రంతో స్నేహపూర్వకంగానే ఉంటుందన్నారు. సోమవారం ఆయన వైకాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భారతీయ రాష్ట్ర సమితికి జాతీయ రాజకీయాల్లో మద్దతు అంశం గురించి ఎలాంటి ఆలోచన లేదన్నారు. కెసిఆర్ అడిగితే ముఖ్యమంత్రి జగన్‌తో చర్చిస్తామన్నారు. ఈ విషయంపై ఆలోచన చేస్తామన్నారు. సిఎం జగన్ ఈ విషయాన్ని పార్టీలో అంతర్గతంగాను చర్చిస్తారన్నారు. ఏదీ ఎమైనప్పటికి తమ పార్టీకి పొత్తులపై ఎలాంటి ఆసక్తి లేదన్నారు. సిఎం జగన్ అధికార కార్యక్రమాల సందర్భంలో ట్రాఫిక్‌కు ఎలాంటి నష్టం జరుగకుండా నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో బెంజీ సర్కిల్‌ను బ్లాక్ చేసేవారన్నారు. ఇప్పటికి చంద్రబాబు, పవన్ రోడ్‌షోలు చేస్తునే ఉన్నారు. చంద్రబాబు ఉద్దేశపూర్వకంగా ట్రాఫిక్ రద్దీగా ఉండే చోట కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నారు. భూ సర్వేతో రెవెన్యూశాఖలో సిఎం జగన్ సంస్కరణలు చేస్తున్నారన్నారు. భూముల రీసర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు సరికావన్నారు. చంద్రబాబు సైకో అని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఆర్థిక పరిస్థితిని సిఎం జగన్ బ్యాలెన్సింగ్ చేస్తున్నారన్నారు. సమైక్యం కోసం నిలబడ్డ ఏకైక పార్టీ వైఎస్సార్సీ అన్నారు. 8 ఏళ్లయిన విభజనపై విచారణ జరుగుతునే ఉంది, తన వ్యాఖ్యలను రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పోటీ చేసే ఆలోచనలో లేదన్నారు. ఎపి సంక్షేమం, అభివృద్ధి తప్ప, సిఎం జగన్‌కు వేరే ఆలోచన లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అత్యంత మద్దతును ఇస్తున్నారన్నారు.

## గోవాకు చెందిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లపై పిడి అమలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** గోవాకుచెందిన ఇద్దరు బడా డ్రగ్స్ స్మగ్లర్లపై ఎట్టకేలకు పిడి అమలు చేశారు. ఇటీవలే అరెస్టయి షరతులతో కూడిన బెయి లుపై వున్న వీరిపై పిడి అమలు చేయడంతో పాటు ఏడాది పాటు చంచల్‌గూడ జైల్లో నిర్భంధంలో వుండేలా చేస్తూ కొత్వాల్ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో మొదటి వాడు ఎడ్విన్ న్యూన్స్ (45). గోవాలోని అంజునా బీచ్ వద్ద రెస్టారెంట్లుతో పాటు హోటళ్లు కలిగిన ఎడ్విన్ చాలా కాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఆరితే రాడు. దేశ, విదేశాల నుంచి గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్‌ను, ఇతర మాదకదద్రవ్యాలను తక్కువ ధరకు పెద్ద మొత్తంలో ఖరీదు చేసి వాటిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేయడంలో ఇతనిది అందెవేసిన చెయ్యి. రాష్ర్టంలో ఇతనికి వందల సంఖ్యలో కస్టమర్లు వుండగా దేశ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగివున్నాడు. కాగా రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై కఠిన చర్యలకు సర్కారు శ్రీకారం చుట్టడంతో ఎడ్విన్ లాంటి బడా స్మగర్ల ఆటలు సాగడం లేదు. ఈ క్రమంలో ఎడ్విన్ అనుచరులు కొందరు హైదరాబాద్‌లో దొరికిపోవడంతో ఎడ్విన్ కోసం పోలీసులు గోవాలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి ఇటీవలే అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఎడ్విన్ అరెస్టు తరువాత గోవాలో అతను అక్రమంగా నిర్మించిన హోటళ్లు, రెస్టారెంట్లను అక్కడి సర్కారు కూల్చి వేసింది.

# అవార్డులు

≫ మంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో ఎపి వైద్య, ఆరోగ్య రంగం అభివృద్ధికి రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి 5 వేల మందికి ఒక సబ్ సెంటర్ ఉండాలని చెబితే, ఏపీలో ప్రతి 2 వేల మంది జనాభాకు ఒక హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ వైద్య విభాగం బలోపేతానికి 10,132 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు, 67 రకాల మందులను ప్రభుత్వమే గ్రామీణులకు ఉచితంగా అందిస్తోందన్నారు. టెలీ మెడిసిన్ ద్వారా పేదలకు ఉచితంగా స్పెషలిస్టు వైద్య సేవలను అందిస్తోందని, రోజు 60 వేల కాల్స్ వస్తున్నాయని తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని రాష్ట్రంలో తెచ్చామన్నారు. దీని ద్వారా గ్రామీణులకు స్థానికం గానే ఉచితంగా ఓపీ సేవలు, వైద్య పరీక్షలు, మందులు అందుతున్నాయన్నాని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.2,750 కోట్లు, సెకండరీ వైద్య విభాగానికి రూ.1,223 కోట్లు, టెర్షియరీ వైద్య విభాగం మురుగుకు రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. 2007లోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారన్నారు. సిఎం వైఎస్ జగన్ ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు.

ఈ పథకం ద్వారా నిజమైన హెల్త్ కవరేజిని ఏపీ సాధించిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 చికిత్సలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏపీనే అని చెప్పారు. నేడు అదే పథకాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడ ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనపేరుతో అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆరోగ్య శ్రీలో వైద్యం చేయించుకున్న రోగులు కోలుకునే సమయంలో రోజుకు రూ.225 నుండి నెలకు రూ.5వేల వరకు సి వైఎస్ జగన్ ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వరంగం లోనే క్యాన్సర్‌కు ఆధునిక వైద్యం అందించేందుకు రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

# పథకం ఉందా?

≫ క్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, రెడ్డెప్ప, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ మహ్మద్ వసీం, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్య వంతం మంజుళ, రాష్ట్ర ఉర్దు అకాడమి, నాటక అకాడమి రజకాభివృద్ధి చైర్మన్లు నదీమ్ అహ్మద్, హరిత, మీసాల రంగన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. చంద్ర బాబు హయాంలో 14 ఏళ్లు పని చేశానని చెప్పు కుంటున్న చంద్రబాబు చేశాడని చెప్పుకునేందుకు ఏ ఒక్క శాశ్విత పథకం కూడా లేక పోవడం సిగ్గు చేటు అన్నారు. చంద్రబాబు హయాంలో అప్పులు చేశారు కానీ శాశ్విత పనులను చేపట్టలేక పోయార న్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనే కరోనా వంటి విపత్తు ఎదురైనా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో అమలుచేస్తూ ప్రజా మన్ననలు చూరగొం టున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో నేడు రాష్ట్రమంతా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తుండటం వల్ల తెలుగు దేశం పార్టీ అవసాన దశకు చేరుకుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్సీ అభ్యర్థులను గెలిపించుకుందా మని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికూడా ఆ దిశగా ఆలోచిస్తున్నారన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రా రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ.. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్‌గా గుర్తింపు పొందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలతోపాటు పార్లమెంట్ స్థానాలను 2024 ఎన్నికల్లో గెలిపించుకుని మరోమారు వైసీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. వైకాపా బలోపేతంలో కార్యకర్తల కృషి మరువలేనిదన్నారు. మిగతా నియోజకవర్గాలతో పోల్చుకుంటే అర్బన్ నియోజకవర్గంలో స్థానికసంస్థలు తక్కువగా ఉన్నం దున నామినేటెడ్ పదవుల్లో అర్బన్ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తుండటం వల్లే నేడు ధైర్యంగా ప్రజల వద్దకువెళ్తున్నామన్నారు. జగన్ అంటే ఒక నమ్మకం.. విశ్వాసమన్న భావన ప్రజల్లో నాటుకు పోయిందని కొనియాడారు. తెలుగు దేశం పార్టీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మూలంగా వెంటిలేటర్‌పైకి చేరుకుందని, ఆ పార్టీకి ఆక్సీజన్ అందించేందుకు జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రయత్నిస్తున్నాడని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా వైసీపీ ప్రభంజనాన్ని 2024 ఎన్నికల్లో ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ సహకారంతోనే అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలను వివరించారు.

ఈ సందర్భంగా వైసీపీ నాయకులు బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. సమీక్ష సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 687794
2nd Prize Rs.7000/- 42646
3rd Prize Rs.3500/-
03018 03989 04059 14593 25204
27501 28845 79973 81631 99951
4th Prize Rs.200/-
1921 2538 3459 4563 4586 4928 5582
6199 6533 7981
5th Prize Rs.100/-
0381 0970 3135 5213 6453 6705 6884
7375 9527 9676
6th Prize Rs.50/-
0031 1606 3192 4382 6590 7586 9117
0109 1625 3241 4493 6708 7628 9124
0227 1696 3349 4536 6735 7750 9237
0314 1799 3386 5051 6840 7788 9252
0394 1886 3409 5111 6993 7872 9277
0581 2003 3442 5124 7156 8198 9314
0649 2102 3483 5233 7200 8222 9383
0704 2121 3521 5479 7243 8225 9587
0927 2211 3571 5623 7260 8356 9800
0955 2580 3854 5636 7330 8394 9834
1246 2680 3889 5682 7412 8578
1447 2714 4042 5945 7419 8654
1496 2759 4068 5992 7436 8685
1535 3058 4296 6145 7455 8813
1591 3160 4371 6306 7545 8931

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 959279
2nd Prize Rs.7000/- 74219
3rd Prize Rs.3500/-
11849 15772 35521 55264 59250
64724 77899 86174 92465 93682
4th Prize Rs.200/-
0071 1052 4066 4767 4877 5727 5850
6382 7480 9101
5th Prize Rs.100/-
0341 0919 1364 1619 2704 4973 6111
6879 7111 7669
6th Prize Rs.50/-
0072 1824 3036 4719 6366 7535 9045
0155 1836 3091 4783 6422 7540 9128
0195 1872 3146 4905 6532 7556 9272
0538 1932 3333 5057 6585 7649 9499
0573 2077 3640 5227 6851 7668 9539
0768 2111 3675 5304 6914 7844 9620
0992 2242 3742 5320 6971 7865 9772
1055 2315 3893 5398 7049 7892 9805
1093 2344 3912 5430 7134 8377 9877
1115 2463 4059 5462 7300 8453 9936
1356 2535 4205 5532 7306 8584
1366 2570 4250 5579 7314 8656
1406 2685 4456 6002 7330 8721
1656 2898 4486 6009 7354 8775
1716 2956 4518 6346 7492 8929

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:12/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 127985
2nd Prize Rs.7000/- 54780
3rd Prize Rs.3500/-
14146 44935 47439 55874 58939
70052 72571 90765 91277 92274
4th Prize Rs.200/-
0366 0814 2489 2911 3662 4116 4692
5970 6946 9272
5th Prize Rs.100/-
0250 3252 4134 4778 4922 5069 6324
6346 6605 9413
6th Prize Rs.50/-
0120 1913 3140 4228 6272 7893 9099
0161 2111 3301 4256 6302 7967 9141
0582 2129 3317 4314 6323 8114 9170
0609 2195 3370 4402 6595 8167 9173
0651 2213 3560 4413 6607 8228 9229
0962 2301 3592 4489 6718 8320 9288
1015 2384 3711 4533 6758 8446 9370
1078 2438 3861 4550 6784 8603 9451
1118 2539 3953 4860 6796 8612 9606
1352 2630 3957 4933 7124 8674 9832
1392 2655 4068 5089 7290 8719
1557 2700 4110 5188 7320 8741
1590 2723 4139 5259 7521 8944
1837 2746 4167 5691 7813 8969
1900 3005 4195 5947 7826 9004

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 784726
2nd Prize Rs.7000/- 32380
3rd Prize Rs.3500/-
03961 07345 40495 40767 43352
56195 56618 80913 82425 86406
4th Prize Rs.200/-
0086 2030 2361 3772 8096 8802 9228
9442 9667 9771
5th Prize Rs.100/-
0285 0646 1584 2754 3271 4701 5314
5341 5997 8104
6th Prize Rs.50/-
0223 1702 3482 4970 6587 7660 9286
0254 1758 3600 5205 6684 7931 9418
0316 1790 3970 5235 6781 8012 9452
0665 1931 4155 5406 6901 8059 9478
0748 2031 4287 5494 7031 8136 9479
0788 2071 4319 5654 7077 8325 9598
0824 2093 4472 5671 7129 8405 9658
0863 2265 4483 5809 7132 8414 9670
0871 2593 4506 5983 7156 8583 9780
0872 2622 4592 6245 7259 8670 9959
1014 2682 4634 6360 7276 8671
1067 2786 4654 6461 7484 8744
1240 2993 4819 6488 7507 8809
1348 3311 4930 6492 7540 8855
1504 3448 4948 6578 7559 9234

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 516842
2nd Prize Rs.7000/- 49267
3rd Prize Rs.3500/-
07004 26864 33275 33347 34919
49727 65062 71792 73480 77070
4th Prize Rs.200/-
0779 1122 1298 1575 4565 5588 7145
8332 8667 9882
5th Prize Rs.100/-
1083 1846 3033 3839 4219 5256 6168
6570 6731 9837
6th Prize Rs.50/-
0032 1124 2411 3581 6123 7552 8688
0049 1247 2500 3614 6476 7616 8791
0139 1254 2523 3672 6516 7659 8919
0184 1401 2751 3841 6531 7665 9074
0403 1544 2969 3989 6567 7670 9231
0609 1577 3142 4101 6642 7704 9351
0648 1720 3150 4541 6697 7832 9353
0754 1820 3159 5108 6761 8008 9398
0793 1895 3237 5206 6790 8207 9857
0812 1919 3242 5281 6843 8269 9900
0832 1931 3267 5322 6861 8338
0834 2021 3330 5794 6938 8401
0869 2059 3369 5812 7268 8545
1004 2116 3444 5835 7412 8604
1041 2262 3469 5850 7491 8682

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 475938
2nd Prize Rs.7000/- 28376
3rd Prize Rs.3500/-
08384 18917 37645 51990 52299
74531 74752 85821 97248 98610
4th Prize Rs.200/-
0485 4101 4216 4449 6772 6935 7433
7567 9657 9888
5th Prize Rs.100/-
1451 2169 3693 3837 4974 5893 6614
7193 8381 9557
6th Prize Rs.50/-
0066 1598 2653 4173 5675 7959 8927
0102 1626 2703 4189 5968 7960 8933
0220 1627 2704 4243 5994 8074 9127
0686 1669 2732 4263 6577 8092 9145
0900 1821 3246 4283 6670 8114 9204
1012 1924 3257 4369 6807 8246 9450
1013 2046 3296 4502 6832 8286 9455
1082 2073 3365 4513 6851 8414 9662
1170 2217 3381 4615 6890 8419 9855
1180 2233 3390 4663 7028 8420 9988
1189 2254 3548 4744 7226 8549
1269 2359 3893 5286 7441 8592
1296 2462 3946 5323 7522 8680
1340 2558 4047 5345 7641 8728
1580 2649 4075 5386 7674 8882

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 381975
2nd Prize Rs.7000/- 21514
3rd Prize Rs.3500/-
32715 37454 38603 45219 52719
69365 73406 94713 95874 99055
4th Prize Rs.200/-
0281 0877 1448 1510 2046 3233 5364
5972 7062 9859
5th Prize Rs.100/-
0333 1284 2398 3643 4366 4527 7606
8800 8863 9850
6th Prize Rs.50/-
0078 1383 3489 4961 6323 7965 9056
0138 1533 3636 4993 6356 7968 9057
0459 1660 3667 5155 6398 8088 9119
0546 1668 3698 5162 6586 8152 9262
0577 1877 3954 5245 7036 8155 9288
0584 2153 3988 5268 7053 8237 9296
0610 2193 4050 5503 7057 8329 9413
0756 2250 4214 5536 7088 8366 9484
0858 2809 4390 5704 7203 8375 9590
0921 2941 4430 5777 7245 8619 9740
0974 2955 4632 5817 7285 8633
1031 3173 4700 5982 7563 8659
1041 3174 4708 6061 7655 8747
1138 3195 4732 6118 7716 8904
1300 3482 4911 6279 7777 8921

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 768971
2nd Prize Rs.7000/- 79121
3rd Prize Rs.3500/-
03703 05449 08217 09123 35332
40721 50571 61481 81544 93560
4th Prize Rs.200/-
1090 5071 5193 5306 5915 6961 7305
7784 9129 9891
5th Prize Rs.100/-
2090 3457 3547 3720 3978 4448 6093
7289 8381 8714
6th Prize Rs.50/-
0041 1545 3187 5152 6585 8286 9043
0080 1552 3199 5293 6697 8455 9064
0274 1921 3272 5422 6709 8458 9176
0310 1975 3428 5586 6773 8543 9256
0312 2295 3574 5597 6778 8589 9391
0335 2379 3921 5694 6923 8621 9399
0783 2420 4405 5696 7174 8689 9482
0790 2583 4547 5887 7296 8699 9553
1117 2665 4586 5957 7372 8753 9689
1148 2666 4592 6042 7452 8773 9744
1164 2793 4624 6107 7490 8779
1168 2858 4687 6159 7629 8795
1396 2959 4794 6319 7638 8896
1414 3057 5051 6462 7962 8912
1541 3136 5083 6484 8137 8969

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 452844
2nd Prize Rs.7000/- 34121
3rd Prize Rs.3500/-
02278 04633 12312 16896 39883
59302 76066 83742 95170 97490
4th Prize Rs.200/-
0688 1888 2895 3216 4250 5052 5128
5320 8871 9563
5th Prize Rs.100/-
1088 1096 1320 1623 3347 4315 4793
5024 5805 9257
6th Prize Rs.50/-
0012 1515 2792 4001 5572 7113 8727
0140 1708 2816 4095 5638 7120 8860
0265 1726 3069 4134 5809 7215 9048
0288 1864 3247 4264 6074 7266 9389
0418 1955 3568 4436 6091 7495 9444
0593 2034 3596 4531 6485 7509 9550
0597 2110 3599 4537 6501 7894 9630
0758 2170 3617 4590 6566 7967 9655
0765 2194 3801 4615 6679 8048 9728
0898 2266 3820 4654 6793 8125 9803
0935 2279 3838 4763 6824 8127
1127 2366 3887 5151 6919 8198
1251 2446 3929 5157 6957 8218
1390 2466 3936 5412 6992 8262
1491 2489 3964 5464 7067 8353

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 135957
2nd Prize Rs.7000/- 42246
3rd Prize Rs.3500/-
28130 30835 41709 42767 57571
73436 73677 88889 91152 98957
4th Prize Rs.200/-
1857 1997 2231 2628 2976 3247 3585
5151 9343 9624
5th Prize Rs.100/-
0038 0168 3235 3409 3587 3649 4167
4814 7255 7472
6th Prize Rs.50/-
0072 1262 2301 4348 5566 7067 9193
0202 1457 2627 4385 5638 7127 9218
0274 1559 2651 4428 5733 7312 9222
0290 1590 2658 4436 5777 7476 9346
0316 1613 2739 4475 5883 7886 9490
0360 1726 2784 4496 5978 7899 9649
0447 1813 2845 4606 6117 8179 9742
0483 1831 3039 4696 6205 8188 9745
0491 1842 3255 4697 6449 8246 9865
0660 1871 3539 4834 6499 8411 9945
0699 1972 3689 5064 6745 8416
0798 2001 3929 5307 6774 8583
0931 2071 4070 5350 6797 8763
1172 2201 4248 5488 6887 9059
1209 2275 4332 5545 7015 9168

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 527716
2nd Prize Rs.7000/- 62142
3rd Prize Rs.3500/-
16145 27247 38308 49548 51362
62623 73420 73922 84326 95717
4th Prize Rs.200/-
0345 0449 4486 4496 5260 5674 7363
7368 8538 9291
5th Prize Rs.100/-
1169 2029 3846 4606 6603 8442 9035
9714 9806 9923
6th Prize Rs.50/-
0051 1312 3270 4614 6291 7539 9171
0054 1495 3280 4751 6296 7565 9342
0071 1858 3286 4841 6300 7583 9431
0082 2065 3290 4910 6305 7708 9440
0099 2100 3309 5182 6513 7709 9459
0229 2207 3361 5278 6692 7771 9463
0268 2304 3510 5358 6714 8459 9574
0335 2424 3650 5475 6731 8463 9607
0521 2591 3731 5566 6741 8622 9675
0535 2599 3827 5587 7047 8672 9774
0755 2725 3923 5765 7059 8712
0815 2935 3997 5781 7143 8730
0959 2968 4137 5830 7176 8910
1003 3007 4352 5917 7371 8923
1105 3164 4547 6187 7423 9076

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 315974
2nd Prize Rs.7000/- 48743
3rd Prize Rs.3500/-
15430 26651 37457 48236 59680
61952 72918 83437 83948 94477
4th Prize Rs.200/-
0224 0721 1359 1383 2334 3659 4897
5223 5795 8720
5th Prize Rs.100/-
2304 2488 3408 4281 4471 4956 6244
6953 7220 7332
6th Prize Rs.50/-
0233 1806 3646 5041 6449 7375 8892
0277 1988 3727 5165 6491 7437 9017
0381 2182 3990 5273 6565 7570 9041
0455 2235 3999 5274 6634 7692 9208
0508 2409 4049 5440 6652 7700 9234
0624 2559 4073 5474 6705 7765 9379
0850 2612 4127 5483 6749 7781 9380
0966 2721 4225 5626 6760 7944 9586
1023 2803 4252 5763 6769 7998 9629
1368 2946 4395 5847 6826 8033 9651
1429 2990 4416 5997 6844 8373
1441 3349 4755 6049 7095 8676
1687 3521 4889 6219 7113 8758
1691 3570 4983 6279 7195 8848
1804 3640 5002 6371 7329 8888




సోమవారం న్యూఢిల్లీలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌పై మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

# అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పెళ్లి బృందం ముసుగులో డ్రగ్స్ రవాణా చేస్తున్న ముఠా రాచకొండ పోలీసులకు చిక్కింది. చెన్నైకి చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి 8.5 కిలోల మత్తుమందైన సుడోఎఫిడ్రిన్ స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ పెళ్లి వస్త్రాలు తెస్తున్నట్లుగా డ్రామాఆడుతూ పెళ్లి వస్త్రాల మాటున డ్రగ్స్‌ను కొరియర్ ద్వారా నగరానికి తీసుకొస్తుంది ఈ ముఠా. ఇది పసిగట్టిన నాచారం పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు గుట్టుగా సాగుతున్న ఈ దందాను రట్టు చేశారు. ఈ మేరకు సోమవారం రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ ఈ కేసుకు సంభందించి వివరాలను వెల్లడించారు. చెన్నై ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖాసీం, రసూలుద్దీన్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. మాదకద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో మధురై చెన్నై ప్రాంతాలకు డ్రగ్స్‌ను తరలించిన ఈముఠా చెన్నైలో డీఆర్‌ఐ అధికారుల పటిష్ట చర్యలతో కొత్తమార్గాలను ఎంచుకున్నారు.

హైదరాబాద్, పుణేకు బస్సుల్లోవెళ్లి అక్కడి నుంచి విమానాశ్రయాలకు తరలిస్తారు. అక్కడినుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు ఎగుమతి చేస్తున్నారు. విమానాశ్రయాల్లో తనిఖీ కేంద్రంవద్ద పొడిపదార్థాలు గుర్తించే అవ కాశం లేకపోవటంతో దీనిని ఆసరగా చేసుకొని వస్త్రాలపెట్టెలో డ్రగ్స్‌ను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఖాసీం, రసూలుద్దీన్ చెన్నై నుంచి బస్సులో వచ్చి హైదరాబాద్ నాచారంలో ఉన్నట్లు వచ్చిన సమా చారంతో పోలీసులు వారిని పట్టుకున్నారు.

**నూతన సంవత్సర వేడుకల కోసం సరఫరా...**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ సారి డ్రగ్స్ పంపేందుకు ప్రణాళికను రచించినట్లు ముఠాలోని మహ్మమద్ ఖాసీం వెల్లడించినట్లు పోలీసులు చెప్పారు. ఈ తరహాలో హైదరాబాద్ నుంచి 8 సార్లు పుణే నుంచి 7 సార్లు విదేశాలకు డ్రగ్స్ తరలించినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో మధురైలో వీరు పోలీసులకు పట్టుబడటంతో హైదరాబాద్ నుంచి నకిలీ గుర్తింపు కార్డులతో దందాను సాగిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారి సుధీర్ బాబు, మల్కాజిగిరి డీసీపీ రక్షితా కె. మూర్తి, ఎస్‌ఓటీ డీసీపీ కె.మురళీధర్, ఏసీపీ నరేష్‌రెడ్డి, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు ఎస్‌ఓటీ పోలీసులు పాల్గొన్నారు.

# లైన్ క్లియర్

≫ కోడ్స్ ఉంటాయని అని భారత ఆర్మీ సంస్థ ఉపయోగించే కలర్ కోడ్ అంటే ఆర్మీ కలర్ : 7బీ8165 కాగా, ఇప్పుడు జనసేన అధినేత ఎన్నిక వాహనం వారాహి కలర్ కోడ్ : 445సీ44 అని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో వారాహి వాహనం రంగుపై ఎటువంటి అభ్యంతరం లేదని తెలంగాణ రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. జనసేన వాహనం రంగు ఆలీవ్ గ్రీన్‌కాదని, ఎమరాల్డ్ గ్రీన్ అని రవాణాశాఖా మంత్రి స్పష్టం చేశారు. ఇది నిబంధనలకు లోబడే ఉందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు.

# తక్షణమే ఆదుకోండి

≫ దెబ్బతిన్నదన్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహాం చెల్లింపు పేరిట అంచనాలను నిర్వహించ కుండా బాదిత రైతాంగానికి నూటికి నూరుశాతం పరిహారం అందించాలన్నారు. పిసిసి వర్కింగ్ పెసిడింట్ సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

13-12-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
పంచమి సా.05-27; ఆశ్లేష రా.11-38
వర్జ్యం ఉ.11-15 ల 01-01
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు ఆరోగ్య

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అన్ని విషయాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. ధన యోగం.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కన్య:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వ్యాపారులకు యథాతథం.

**తుల:** సోదరుల మధ్య మనస్పర్థలకు ఆస్కారం. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి. ఖర్చులధికం.

**ధనుస్సు:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. శత్రువులు మిత్రులవుతారు. వాహన ప్రాప్తి.

**మకరం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరవుతాయి. ఖర్చులధికం.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది. గృహ యోగం.

**మీనం:** వివాదాలు తీరుతాయి. వ్యవసాయం భూమి కొనుగోలు చేసే సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సాధారణ దర్శనం

≫దర్శనాల సమయం మార్పు చేయడం మాత్రం సామాన్యభక్తుల్లో ఆనందం కలిగించింది. ఈ విధానాన్ని డిసెంబర్ 1 నుంచి నెలరోజులు అమలుచేసి ఆ తరువాత 2023 జనవరి 12 నుంచి పూర్తిస్థాయిలో అమలుచేయడానికి చూస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31 అర్ధరాత్రి, 2023 జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం, 2వతేదీ నుంచి వైకుంఠ ద్వారాలు తెరవనుండటంతో పదిరోజులు దర్శనం కల్పిస్తారు. ఈ ప్రత్యేక పర్వదినాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు కూడా మహాలఘులోనే అమలుచేస్తారు. 2023 జనవరి 12తరువాత విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పూర్తిస్థాయిలో ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు అమలు కానుంది. ఈ సమయంలో కేవలం నాలుగువేలమంది వరకు మాత్రమే విఐపి బ్రేక్ దర్శనం భక్తులకు వెంకన్న దర్శనం చేయించగలుగుతున్నారు. సామాన్యభక్తులను 15వేలమందికి మహాలఘులో జయవిజయుల వరకే అనుమతించి గోవిందుని దర్శనం చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నారు.

**ఆన్‌లైన్‌లో లడ్డూలు అసత్యప్రచారం:**

తిరుమల శ్రీవారిలడ్డూలను భక్తులు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవచ్చని, కొన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం నమ్మవద్దని, అవాస్తవమని టిటిడి వెల్లడించింది. నకిలీ వెబ్‌సైట్లను, నకిలీ సమాచారం భక్తులు నమ్మవద్దని తెలిపింది. దర్శనంతో సంబంధం లేకుండా భక్తులు లడ్డూలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

# భారీ ప్రాజెక్టులు

≫గ్రూప్ మొత్తంగా 22 బిలియన్ డాలర్ల కంపెనీ అన్నారు. స్టీల్, ఎనర్జీ తయారీ, సిమెంట్, పెయింటింగ్ రంగాల్లో గుర్తింపు ఉన్న కంపెనీ అన్నారు. ఈ కంపెనీ ఏడాది 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు సాధించే దిశలో స్టీల్ ప్లాంట్‌ల్లో పెట్టుబడులు పెడుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గడ్, ఒడిశాల్లో జెఎస్‌డబ్ల్యూకి కర్మాగారాలు ఉన్నాయన్నారు. 160 మెగా వాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది, ఈ ప్రాజెక్టుకు 6,300కోట్లు పెట్టుబడిని అదాని గ్రీన్ ఎనర్జీలిమిటెడ్ కంపెనీ పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో రైనాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ 2024లో ప్రారంభించి, నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించారు. దీని ద్వారా 4,196 మిలియన్ యూనిట్‌ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుకు రూ.8,855 కోట్ల పెట్టుబడికి సమావేశంలో ఆమోదం లభించింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. తద్వారా ఎర్రవం వద్ద 1200 మెగా వాట్ల ఉత్పత్తి, సోమశిల వద్ద 900 మెగావాట్ల ఉత్పతికి ప్రాజెక్ట్‌లను నిర్దేశించి నిర్మిస్తారు. 2023 జూలైలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ప్రారంభించి విడతల వారిగా డిసెంబరు 2028 నాటికి పూర్తి చేస్తారు. ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ఎస్‌సీఎస్ కరికాలవలవెన్, రెవెన్యూశాఖ(వాణిజ్య పన్నులు)ఎస్‌సీఎస్ రజత్ భార్గవ్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పరిశ్రమల శాఖ సంచాలకురాలు జి.సృజన, ఎపిపిసిబి సభ్యకార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ ఎండీ షన్‌మోహన్ ,పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమీషనర్ వై.శ్రీలక్ష్మి, రెవెనూ ్యశాఖ(ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి,సాయిప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్. జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.39 కోట్లు
మరణాలు-66.59 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 159
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 2
మృతులు -0

# అప్రమత్తత లేకపోతే ముప్పుతప్పదు

## పూర్తిస్థాయిలో నిండిన చెరువులు

## కాళంగి గేట్లు ఎత్తివేత



**శ్రీకాళహస్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను ప్రభావంతో ఇప్పటికే చెరువులన్నీ నిండిన విషయం విదితమే. ఈ నేపద్యంలో తాజాగా సోమవారం కూడా మాండూస్ తుఫాను ప్రభావం చూపుతోంది. తుపాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి ఇరిగేషన్ పరిధిలో తీవ్రనష్టాలను మిగిల్చిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.మల్లిమడుగు, కళ్యాణి నుంచి స్వర్ణముఖి నదిలోకి నీరు వస్తుంది.కాగా కాళంగి గేట్లు తెరచుకున్నాయి. శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పరిధిలో 13చెరువులు దెబ్బతిన్నాయని వీటికి ఇప్పటి వరకు రూ.50లక్షలతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అంతేకాకుండా శాశ్వత పనులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు ఇఇ మదనగోపాల్ వివరించారు.. సత్యవేడు సబ్‌డివిజన్ పరిధిలో 8చెరువులు దెబ్బతిన్నాయని వీటికి రూ.14 లక్షలతో తాత్కాలిక మరమ్మత్తులుచేపట్టామని శాశ్వత పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ఇరిగేషన్ పరిధిలో మొత్తం 911 చెరువులు పూర్తిస్థాయిలో నీటితో నిండాయన్నారు. ఇక అరణియార్ ప్రాజెక్టునుంచి నాలుగుగేట్లు ఎత్తివేసి 3వేల క్యూసెక్కుల నీటిని విడుదలచేయగా, కాళంగి రిజర్వాయర్ నుంచి 3గేట్లును ఎత్తివేసి 910క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు తెలిపారు. ఇక స్వర్ణముఖినదిలో 35క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు వివరించారు. తుఫాన్ ప్రభావం ఉంటోందని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**ఛిద్రమైన రోడ్లు: రాకపోకలకు అంతరాయం**

తూర్పు మండలాల్లో మాండూస్ తుఫాన్ భయ భ్రాంతుల్ని చేస్తుంది.ఒక్కరోజులో వెళుతుందను కున్న తుఫాను ఐదు రోజులుగా ఎడతెరపిలేని వర్షాల్ని కురిసిస్తూ జన జీవనాన్ని స్థంభింపజేస్తుంది. ఒక నిముషం ఎండ మరో నిముషంలోనే కుండపోత వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఉదయం శ్రీకాళహస్తిలో 56.4మి.మీలు, తొట్టంబేడులో 66.4 మి.మీల వర్షపాతం నమోదైంది.మూడు రోజుల్లోనే 350 మి.మీల వర్షపాతం పైగా నమోదైంది. ఇక్కడి సాధారణ సగటు డిసెంబర్ వర్షపాతం 174 మి.మీలు కాగా ఇప్పటికే 350 మి.మీలు నమోదైంది.

సోమవారం ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తూనే ఉంది. ఇప్పటికే వర్షంతో జన జీవనం స్థంభించింది.ముఖ్యంగా పట్టణ పరిధిలోనూ, పరిసరాల్లో తారు రోడ్లు, కచ్చా రోడ్లు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలోని తేరువీధి చివర ఆలయానికి వచ్చే ప్రారంభంలో దేవస్థానం సమాచార కేంద్రం వద్ద రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ఇక స్వర్ణముఖి వంతెన నుంచి దిగువ సన్నిధివీధి సన్నిధివీధికి వెళ్ళు దారి ఛిద్రమైంది. ఇక కొత్త రామసేతు వంతెన, జలవినాయక ఆలయం వద్ద సిమెంటు రోడ్డు ఛిన్నాభిన్నమైంది. రివర్‌వ్యూ నుంచి పొన్నాలమ్మ గుడి వరకు సిమెంటు రోడ్డు పరిస్థితి రాళ్లు తేలి ఏ వాహనం ఎప్పుడు పంక్చర్ అవుతుందో తెలియని స్థితి చోటు చేసు కుంది. దాంతో వాహనదారులు భయభ్రాంతు లౌతున్నారు.ఎక్కడి కాలువలు అక్కడ నిండి ప్రవహిస్తున్నాయి. మున్సిపల్ కాలువల్లో సిల్టు నిండింది. ఇక కన్నలి కాలువ పరిస్థితి ఓటేరు కాల్వ నుంచి ముందుకు సాగటం లేదు.దక్షిణ కైలాస్‌నగర్ సగానికి సిమెంటు రోడ్డు వేశారు. ఆరోడ్డు పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా మారింది. దక్షిణ కైలాస్ నగర్ నుంచి బైపాస్ రోడ్డు వరకు పయనం ప్రశ్నార్థకంగా ఉంది.



విజయేంద్రసరస్వతీ స్వామి



గజల్ శ్రీనివాస్

## తెలుగువారి జ్ఞానసంపద ఆంధ్రమహాభారతం

### జగద్గురు శంకర విజయేంద్రసరస్వతీస్వామి

### భారతం పద్యాలను గానంచేసి ఆడియోగా సమర్పించిన గజల్ శ్రీనివాస్

### 20న కొవ్వూరులో పద్యాల సామూహిక గానం

**విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారి సుసంపన్న జ్ఞాన సంపద కవిత్రయం రచించిన ఆంధ్రమహాభారతమని పూజ్యశ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య మహాస్వామి అభిభాషించారు.ఆంధ్ర మహాభారతం లోని 108 పద్యాలను ప్రఖ్యాత గజల్ గాయకుడు కేశిరాజు శ్రీనివాస్ ఆలపించారు. వాటిని ఒక ఆడియోగా రూపొందించి తూర్పుగోదావరి జిల్లా పేరూరు గ్రామంలో వేలాది మంది భక్తజనం నడుమ స్వామివారికి శ్రీనివాస్ అందజేసారు.ఈ ఆడియోను విజయేంద్ర సరస్వతి శంకరాచార్య మహాస్వామి ఆవిష్కరించారు. కవిత్రయం రచించిన ఆంధ్ర మహాభారతంలోని పద్యాలు బాల బాలికలు, యువతీ, యువకులు పఠించడం ఎంతో అవసర మన్నారు. దీని వలన తెలుగు భాషా వైభవం, భక్తి తత్వం తద్వారా లౌకికంశాలపట్ల అవగాహన కలుగుతుందన్నారు.పద్యాలను ఆలపించడం ద్వారా భావ వ్యక్తీకరణ సామర్ధ్యం పెరుగుతుందన్నారు. ఇవన్నీ పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు. శ్రీకంచి పరమాచార్య శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారి జన్మదినం ఈ నెల20 జరుగుతుంది.ఆ సందర్భంగా అదే రోజు కొవ్వూరు సంస్కృత విద్యా పీఠం వేదికా వేలాది మంది భక్తులు ఆంధ్రభారతంలోని 108 పద్యాలను ఏక కాలంలో సామూహికంగా గానం చేయించే ప్రయత్నం కంచి కామాక్షి పీఠం చేపట్టనున్నదని నిర్వాహకులు తెలిపారు.అందరు సులభంగా పద్య సారాంశాన్ని గ్రహించి,సునాయాసంగా పాడుకునే విధంగా ధ్వని ముద్రితం చేసిన సేవ్ టెంపుల్స్ భారత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్‌ను స్వామివారు అభినందించి, బ్రహ్మాశ్శీసులు అందించారు.



శ్రీవారిని దర్శించుకున్న

## విశ్వవల్లభతీర్థస్వామి

**తిరుమల, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉడిపి సోదే వదిరాజమఠాధిపతి విశ్వవల్లభతీర్థ స్వామి శిష్యులతో సోమవారంఉదయం తిరుమలకు చేరుకుని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ సమ యంలో ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం ఏర్పాట్లుచేయించి వెంకన్న ఆశీస్సు లందజేశారు. రంగనాయకులమండపంలో శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు.

# సప్తగిరుల్లో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తుఫాన్ తీరందాటినా జోరువాన ఏడుకొండలను వీడలేదు. సోమవారం ఉదయం నుంచి బలమైన వాన కురుస్తోంది. మాండూస్ తుఫాన్ ప్రభావంతో తిరుమలలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదైంది. తిరుమలలో సగటువర్షపాతం 1360 మిల్లీమీటర్లు కాగా మాండూస్ తుఫాన్ కారణంగా గత నాలుగురోజులుగా భారీ వర్షాలు పడ్డాయి. దీంతో ఈ ఏడాది తిరుమలలో ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తినీటిసామర్థ్యంతో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాల్లో నీరు మరో ఏడాది పాటు అవసరాలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది 1500 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. జలాశయాలన్నీ నిండుకున్నాయి. మాండూస్ తుఫాన్ తరువాత మళ్ళీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించడంతో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిస్తేగానీ జలాశయాలు గేట్లు తెరవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. సోమవారం ఉదయం నుంచి కూడా సాయంత్రం వరకు భారీగానే వర్షంకురిసింది. దీంతో టిటిడి ఇప్పటికే అప్రమత్తమైంది.

ఆలయ నాలుగు మాఢవీధుల్లో వర్షపు నీరునిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. రెండోఘాట్‌లో ఇప్పటికే అక్కడక్కడా మట్టి, చిన్నచిన్న రాళ్ళు జారిపడుతున్నాయి. అయితే ఎలాంటి అవాంతరాలు ఎదురు కాలేదు. సోమవారం ఉదయం కూడా తిరుమలలో జోరు వాన కురవడంతో భక్తులు చాలావరకు ఇబ్బందులు పడ్డారు.

కొండపై వాతావరణం బాగా మారింది. పొంగమంచుకు తోడు విపరీతమైన చలినెలకొంది. భక్తులు గదులు నుంచి వెలుపలకు రావడానికి వణుకుతున్నారు. మొత్తంమీద మాండూస్ తుఫాన్ తీరందాటి మూడురోజులు కావస్తున్నా జోరువాన తిరుమలను వీడటం లేదు. శేషాచలం కొండల్లో భారీగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు పరవళ్ళు సవ్వడులతో ప్రవహిస్తున్నాయి. మొదటిఘాట్‌లో అక్కగార్లగుడి వద్ద కొండల్లోంచి జాలువారుతున్న వరదనీటి ప్రవాహంతో భక్తులు అద్భుతదృశ్యానికి మంత్రముగ్ధులవుతున్నారు. అలాగే ఘాట్‌లో మాల్వాడిగుండం, కపిలతీర్థం జలాశయాలు హోరుగా పరవళ్ళుతో ప్రవహిస్తున్నాయి.



సోమవారం తిరుపతిలోని పోలీసు కార్యాలయంలో గతంలో ఎర్రచందనం నిందితులుగా ఉండి బెయిల్‌పై బయట వున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

## జీవన విధానంలో మార్పు తెచ్చుకోండి

### స్మగ్లింగ్‌లో పట్టుబడితే రూ.లక్ష జరిమానా

**తిరుపతి, డిసెంబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాలకారణాలతో గతంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పాల్పడి నిందితులుగా ఉన్న మీరంతా జీవన విధానంలో మార్పు తెచ్చుకోవాలని, మీమీ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా ఉండేలా చూడాలని టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి హితవు చేశారు. తప్పుచేసి జైలు కెళితే మీ కుటుంబాలు ఇబ్బందుల్లో పడుతాయని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడితే లక్ష రూపాయలవరకు జరి మానా, జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. మళ్లీ ఈ నేరాలకు పాల్పడవద్దని తెలిపారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ ఎస్‌పిగా బాధ్యతలుచేపట్టిన చక్రవర్తి వినూత్న రీతిలో సోమవారం తిరుపతిలోని కపిలతీర్థం టాస్క్‌ఫోర్స్ పోలీసు కార్యాలయంలో గతంలో ఎర్రచందనం నిందితులుగాఉండి బెయిల్‌పై బయట వున్న వారిని పిలచి కౌన్సెలింగ్ నిర్వహించారు. స్మగ్లింగ్‌కు దూరంగా ఉండాలని, గతంలో చేసిన పొరబాట్లను మళ్లీ చేయకుండా జీవించాలని సూచించారు. ఎర్రచందనం కోసం సంప్రదించిన వారి వివరాలు అందజేయాలని, అటువంటివారికి ప్రోత్సహకాలు అందజేస్తామని తెలిపారు. నేరాలు చేసి జీవనం సాగించవద్దని, ఏదైనా చిన్న వ్యాపారాలు చేసుకుని ,కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని సూచించారు.

ఎర్రచందనం వృక్షాలు నరికి దుంగ లను తరలిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో నిందితులుగా ఉన్న మీరంతా మంచి వాతావరణంలోకి వచ్చి విధానం మార్చుకోవాలన్నారు. అనం తరం నిందితులను వారిపూర్తి సమాచారం తీసుకునిపంపారు. టాస్క్ ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి బాధ్యతలు చేపట్టాక వినూత్నరీతిలో స్మగ్లర్లకు హెచ్చ రికలు చేయడం కొంతవరకు సత్ఫలితాలు రాబట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు.



## లోన్ యాప్‌ల అరాచకాలను అణచి వేయండి

### రాజ్యసభ జీరో అవర్‌లో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తక్షణ రుణం పేరుతో ఇన్‌స్టాంట్ లోన్ యాప్‌లు సాగిస్తున్న అరాచకాలు, వేధింపులు, బలవంతపు వసూళ్లను అణిచి వేయాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ జీరో అవర్‌లో సోమవారం ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ఆర్థిక అవసరాలతో ఇబ్బందులు పడే అమాయకులకు తక్షణమే రుణం ఇస్తామంటూ లోన్ యాప్‌లు ఆకర్షిస్తాయి. లోన్‌కోసం ఈయాప్ ద్వారా రిక్వెస్ట్ చేసిన వారి ఫోన్ నుంచి సున్నితమైన మెసేజ్‌లు, కాంటాక్ట్స్, ఫోటోలు, వీడియోలను సేకరించి వారికి రుణం మంజూరు చేస్తారు. రుణం మొత్తం చెల్లించిన తర్వాత కూడా అధిక మొత్తంలో వడ్డీ, ఇతర చార్జీలు బకాయిపడినట్టుగా చూపిస్తారు. బకాయిలు చెల్లించడానికి నిరాకరించే రుణ గ్రహీతలను బ్లాక్ మెయిల్ చేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడటం ఈ లోన్‌యాప్‌లు అవలంభించే విధానమని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ లోన్‌యాప్‌లు అత్యధికంగా చైనా నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆమోదం లేకుండానే ఈలోన్ యాప్‌లు యధేచ్ఛగా తమ అక్రమ ఫైనాన్స్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఇలాంటి లోన్ యాప్‌ల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, నిర్భంద వసూళ్ళ కారణంగా రుణ గ్రహీతలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు వెలుగు చూడటంతో ప్రభుత్వం వెంటనే లోన్ యాప్ ఏజెంట్లను అరెస్ట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంది. ఇలాంటి సైబర్ నేరాల విషయంలో తక్షణమే స్పందించేందుకు వీలుగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించింది. ఇన్‌స్టాంట్‌లోన్ యాప్‌లను అణచివేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు సెంట్రల్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో కలిసి పని చేస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

అమాయక ప్రజల జీవితాలతో అవి చెలగాటం ఆడుతున్నాయి. వేధింపులు, బెది రింపులతో రుణగ్రహీతలను తీవ్రమైన మనోవ్యధకు గురిచేస్తూ అనేక సందర్భాలలో వారు ఆత్మహత్య లకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. కావున ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ మంత్రి జోక్యం చేసుకుని గూగుల్ ప్లేస్టోర్, యాప్‌స్టోర్‌లో వాటిని నిషేధించాలని కోరారు.

# కార్మికోద్యమవృద్ధికై రాజీలేని పోరాటాలు చేపట్టాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు పిలుపు



సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు.

**తిరుపతి ప్రెస్‌క్లబ్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో కార్మికోద్యమవృద్ధికై రాజీలేని పోరాటాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక యశోదనగర్‌లోని ఎంబి.భవన్ నందు రెండవ రోజు జరిగిన సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.జిల్లాలో కార్మిక సమస్యలు తీవ్రతరం అయ్యాయని,ప్రశ్నించే వారిని వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. టిటిడి, రైల్వే, విద్యుత్,భారీ పరిశ్రమలలో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని వాపోయారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అణచివేత ధోరణి మరింత ఎక్కువయిందన్నారు.15 ఏళ్ల కిందట కనీస వేతనాల నిర్ణయం జరిగిందని,అయితే నేటికీ 70 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల పెంపుదల జరగలేదని అన్నారు.ఆఖరికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల్లో సైతం కార్మికులకు న్యాయం జరగకపోవడం,వేతనాలు పెరగకపోవడం కడు శోచనీయమన్నారు.కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి దుర్మార్గంగా ఉందన్నారు.దేశంలోని మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేక వైఖరిని అవలంభించడం చూస్తుంటే..2 లక్షల 40 వేలమంది కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులను తొలగించాలన్న ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ఒకే గూడు కింద పనిచేస్తున్న టిటిడి అటవీ కార్మికులు 362 మందిలో 162 మందిని పర్మినెంట్ చేసి మిగిలిన 200 మందిని పక్కన పెట్టడం వారి హక్కులను కాలరాయడమేనని, ఒక ధార్మిక సంస్థ చేయాల్సిన పనేనా అని ప్రశ్నించారు. తిరుపతి జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో లక్షలాది మంది వలస కూలీలు పని చేస్తున్నారని,వీరికి ఎవరికీ చట్టాలు వర్తించడం లేదని,శ్రమ దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు.

అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి గత మహాసభ నుండి నేటి వరకు నిర్వహించిన కార్యక్రమాల సమీక్షను,నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో నేతలు కెఎన్ఎన్.ప్రసాదరావు,మల్లారపు నాగార్జున,పద్మలీల,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్,కోశాధికారి జి.బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీల్లో జగ్గయ్యపేట భవ్యశ్రీ ప్రతిభ

**జగ్గయ్యపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఘట్టమనేని భవ్యశ్రీ ప్రతిభ ప్రదర్శించి బహుమతి సాధించింది. స్ఫూర్తి కల్చరల్ అకాడమి వారు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీల్లో పాల్గొన్న భవ్యశ్రీ తృతీయ బహుమతి సొంతం చేసుకుంది. ఈసందర్భంగా నిర్వాహకులు జ్ఞాపిక, నగదు బహుమతితోపాటు ప్రశంశా ప్రతాన్ని బహూకరించారు.

రాంకో సిమెంట్స్ వారి ఎస్ఎస్ఆర్‌విఎంలో 8 స్టాండర్డ్ చదువుతున్న భవ్యశ్రీ నందిగామకు చెందిన నాట్యాచారిణి తోట వెంకట నిర్మల వద్ద నృత్య శిక్షణ పొందింది.

# పూర్తి కాని పనులు, పొంచి ఉన్న ప్రమాదం

## స్వర్ణముఖి ఆధునీకరణలో జాప్యం: వరదలతో సతమతం



శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి నది కరకట్ట వర్షానికి కోతకు గురైన దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. ఇక్కడ జీవనదిగా స్వర్ణముఖి నది ఉత్తర వాహినిగా ప్రవహిస్తుంది.అందుకే ఈ దివ్యక్షేత్రం దక్షిణ కైలాసంగా మారింది.2019లో జరిగిన ఎన్నికల్లో తిరుగులేని మెజారిటితో గెలిచిన ఆయన శ్రీకాళహస్తి కి అందం కల్పిస్తున్న స్వర్ణముఖిని ఆధునీకరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన తుడా పాలకులను ఒప్పించి మొదటిదశలో రూ.7.5కోట్లు వెచ్చించి ఓ వైపు ఆధునీకరించుటకు చర్యలు తీసుకున్నారు.పనులు చేపట్టారు. తుడా ఇంజనీరింగ్ విభాగాలతో ఆధునీకరణ పనులు చేపట్టారు.అయితే పనుల నిర్వహణలో జాప్యం నేడు శాపంగా మారింది.నవంబర్ వరకు వర్షాభావంతో తల్లడిల్లిన ప్రజలకు డిసెంబర్ నెలలో చోటు చేసుకున్న మాండడూస్ తుఫానుతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్వర్ణముఖి నదికి వరద వచ్చింది. మూడు రోజులుగా ఎడతెరపి లేని వానలతో నదదిలోకి వరద వస్తుంది.మొదటి రెండు రోజులు పరిమితంగా నీరు వచ్చింది. కానీ సోమవారం నీటి మట్టం పెరిగింది.దాంతో కరకట్టకు నిర్మించిన గోడపైకి నీరుచేరేప్రమాదం చోటు చేసుకుంది.

శ్రీకాళహస్తిస్వర్ణముఖి నది ఆదునీకరణ పనుల్లో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి పనులు నత్తనడకన నడుస్తున్నాయి.పురాతన కాలం నాటి కరకట్టను తవ్వేసారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో లేక అధికారుల ఉదాసీన వైఖరో పనులుజరగలేదు.వర్షాలకు మట్టి కట్ట కరిగిపోతుంది.ఈ కట్ట కరిగిపోతే పక్కనే ఉన్న సుమారు 200 ఇళ్ళ దర్గాకాలనీకి ముప్పు పొంచి ఉంది, అయితే అధికారులు ఎందుకో పట్టించుకోవటం లేదు.పనుల నిర్వహణ సమయంలో అధికారుల నిర్లక్ష్యం నేడు శాపంగా మారింది.ఆధధునీకరణ మాట దేవుడెరుగు ఏదైనాజరిగితే 200ఇళ్లు నీటిలో తేలియాడే పరిస్థితి చోటు చేసుకుంది.పాలకులు ఈ ప్రమాదాన్ని గుర్తించాలి. ఇప్పటికైనా కరకట్ట పనులపై దృష్టి సారించాలి.

## విదేశీ పౌరసత్వం వైపు ఆసక్తి చూపిస్తున్న భారతీయులు

**విజయవాడ, డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయులు విదేశీపౌరులుగా స్థిరపడేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు.అమెరికా,లండన్ వంటి దేశాలకు వెళ్లిన భారతీయులు ఆయా దేశాల పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ దేశాల్లో ఇప్పటికే భారతీయ మూలాలున్న వారి సంఖ్య పెరుగుతుండగా, సమకాలీన పరిణామాల్లో కొత్తగాకుడా ఆ దేశాల పౌరసత్వం వైపే ఇండియన్స్ మొగ్గు చూపుతున్నారు.ఈ విషయాన్ని భారత ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా ఈ విషయాన్ని వెల్లడించింది.ప్రస్తుత శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం పలువివరాలు తెలిపింది. భారత పౌరసత్వాన్ని వదులుకున్న వారి సంఖ్యను చెప్పింది. ఇదే సమయంలో భారత పౌరసత్వాన్ని పొందిన విదేశీ పౌరుల సంఖ్యను కూడా తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎంత మంది భారతీయులు దేశ పౌరసత్వాన్ని వదులుకున్నారనే సమాచారాన్ని వివరించింది. అంతే కాకుండా గత కొన్నేళ్లుగా అక్టోబరు 31 నాటికి దేశ పౌరసత్వం వుదులుకున్న భారత పౌరుల సంఖ్యను వెల్లడించారు. గడచిన సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబరు నాటికి అత్యధికంగా 1.83 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు స్పష్టం చేశారు.

2015లో 1.31 లక్షలమంది,2016లో 1.41 లక్షల మంది, 2017లో 1.33 లక్షల మంది, 2018లో 1.34 లక్షల మంది, 2019లో 1.44 లక్షల మంది,2020లో 85వేల మంది, 2021లో 1.63 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు సభకు వివరించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలకు చెందిన వందలాది మంది పౌరులు భారత పౌరసత్వాన్ని పొందినట్లు పేర్కొన్నారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధనర్ రాత పూర్వక సమాధానం ఇచ్చారు.

## ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్న సిఎం

**వేంపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లూటీ చేస్తున్నారని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి సోమవారం మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వట్లేదుకానీ రోజుకో సలహాదారుడిని నియమించి ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి దాదాపు రూ.100కోట్లు ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారని పేర్కొన్నారు. అత్త సొత్తు అల్లుడికి దానం చేసినట్లు ఉందని ముఖ్యమంత్రి జగన్ వైఖరి అని తులసిరెడ్డి విమర్శిం చారు. కడప జిల్లా వేంపల్లెలో తులసిరెడ్డి మీడియాతో మాట్లా డారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు జీతాలు ఇచ్చేందుకు దిక్కులేదు కానీ.. ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారన్నారు. రోజుకో సలహాదారుడికి నెలకు సుమారు రూ.5లక్షల ఖర్చు, సొంతపత్రిక సాక్షి టీవీలో ప్రకటనల కోసం ఏడాదికి దాదాపు రూ.100 కోట్లు ఖర్చుచేసి ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారన్నారు. మరోవైపు సంవత్సరానికి రూ.100కోట్లతో గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి సాక్షిపత్రిక పంపిణీ చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టని ఎద్దేవా చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 54 నుండి 56/గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమ గ్రాంటు మరియు YSR JH కాలనీలు (క్రిటికల్ గ్యాప్ నాన్ OTS) గ్రాంట్/EE PRI AKP/2022-23/తేది: 3.12.2022 ఆఫ్ EE, PRI, అనకాపల్లి వారి యొక్క 2 భవనముల పని, అంచనా విలువ : రూ.18.50 లక్షలు మరియు 1 రోడ్డు పని అంచనా విలువ రూ. 12.00 లక్షలు అనకాపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో చేయుట. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభం : 14.12.2022న ఉ.11.00గం.ల నుండి 21.12.2022న సా.4.00గం.ల వరకు. తదుపరి వివరములను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును. ఫోన్ నెం. 9866889547.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PRI డివిజన్, అనకాపల్లి.
DIPR.No. 7052/CL/Advt/1/1/2022-23 తేది: 12.12.2022

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలు లక్షలు, కోట్లమంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# తుఫాన్ పరిజ్ఞానం ఇంకెప్పుడు?

మానవుడు సాంకేతికంగా ఎంతో పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. ప్రస్తుతం తమిళనాడు, తెలుగు రాష్ట్రాలతో సహాజనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నమాండౌస్ తుఫాన్ భారీ నష్టాన్ని చేకూర్చింది. పెనుతుఫాన్ రూపంలో వచ్చిన మాండౌస్ పెనుముప్పు కేవలం ప్రకృతి కొంతమేరకు కరుణించడంతో తన ఉధృతిని తగ్గించుకొని తుఫాన్‌గామారి తీరాన్ని దాటిపోయింది. ప్రకృతి ఏ మాత్రం కన్నెర్ర చేసినా కోలుకోలేని దెబ్బతగిలి ఉండేది. వేలాది కోట్ల రూపాయల విలువైన పంటలు, ఆస్తులతో పాటు అనేకమంది ప్రాణాలునీటిలో కలిసిపోయి ఉండేవి. అయినా కొంత బలహీనపడిన తర్వాత కూడా అది కలిగించిన నష్టం అంతాఇంతా కాదు. అరడజన్ మంది ప్రాణాలతోపాటు లక్షలాది ఎకరాల్లో పంటలకు అపార నష్టం చేకూర్చింది. అసలు ఈ సీజన్‌లో వర్షాలు ఊహించని విధంగా కురిశాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి మొదలైన వర్షాలు ఎడతెరపిలేకుండా కురవడంతో వాగులు, వంకలు, నదులు పొంగి ప్రాజెక్టులన్నీ కళకళలాడుతున్నాయి. మొన్నటివరకు వర్షాలు కావాలని వరుణదేవుడికి ప్రార్థనలు చేసిన రైతులే వర్షాలు వద్దు అంటూ పూజలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఈ మాండౌస్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలతో ముఖ్యంగా పంటలకు భారీ నష్టం జరిగింది. పెట్టుబడులు అన్నీ పెట్టి, నోటికి అందుతున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. మోకాలు లోతు నీటిలో మునిగిన పంటలను కాపాడుకోవడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు చూస్తే ఆవేదన కలగకతప్పదు. అయితే అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు తప్ప ఈ మాండౌస్ తుఫాన్ బారినపడకుండా ప్రజలను కాపాడేందుకు నష్టాలను సాధ్యమయ్యేంతవరకు తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చేసిన కృషిని తక్కువ చేయలేం. ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఎవరు అధికారంలో ఉన్నా బాధితులందరిని అన్ని విధాలుగా ఆదుకోవడం అనేది మానవ మాత్రులకు సాధ్యమయ్యే పనికాదు. అయితే రాజకీయాల ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించవచ్చు. అదే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్ని పనులను సమర్థించుకోవచ్చు. కానీ వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. ఎందుకోఏమోకానీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించడం కొందరికి రివాజుగా మారిపోయింది. దోమకుట్టినా ప్రభుత్వ బాధ్యత చేస్తూ ఇష్టానుసారంగా విమర్శించడం అలవాటుగా మారిపోతున్నది. అపరిశుభ్రత వల్ల ఇబ్బందులు ఏర్పడితే పాలకులపై విమర్శలు ఎక్కుపెట్టడం ఎంతవరకు సమంజసమో బాధ్యతకలిగిన పౌరులు ఆలోచించాలి. ప్రభుత్వానికి బాధ్యత లేదని చెప్పడం లేదు. కానీ ఎంతవరకు ఎన్నిపనులు చేయగలుగుతుందో ఆలోచించగలగాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకునేందుకు ప్రజలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, మరెన్నో సంఘాలు తమకుతాముగా ముందుకు వచ్చిన చేతనైనంత సహాయం అందించేవారు. మేము ఉన్నాం, అధైర్యపడకండి అని వచనాలు పలికేవారు. ఇప్పుడులేరని కాదు. రానురాను తగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. పత్రికా ప్రకటనలకే పరిమితమవు తున్నాయి. తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులు వీయడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో కోతకువచ్చిన వరిపంట నేలకు వాలి నీటిలో నానుతుంది. కొన్ని ప్రాంతాల్లో మొలకలు వస్తున్నాయి. కోత కోయించి ఆరబెట్టిన ధాన్యం అక్కడక్కడ తడిసింది. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగానేఉంది. దాదాపు రెండు లక్షల ఎకరాలకుపైగాపంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. అరటి, బొప్పాయి లాంటి పంటలకుకూడా భారీగా నష్టం వాటిల్లింది. మొత్తంపెట్టుబడి అంతా నీటి పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలతో భారీగానే నష్టంజరిగింది. ఇక ఈ తుఫాన్‌ప్రభావంతో మరో రెండు రోజులపాటు వర్షాలు ఉన్నాయనే వాతావరణశాఖ హెచ్చరికలతోరైతులు ఆందోళన చెందుతున్నారు. కోస్తాతీరానికే తుఫాన్‌ల తాకిడి ఎక్కువగా ఉంటున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. కారణాల గూర్చి శాస్త్రజ్ఞులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్‌ల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నాయి. అరేబియా సముద్రంలో ఒక్క తుఫాన్‌వస్తే బంగాళాఖాతంలో నాలుగుకుపైగా తుఫాన్‌లు వస్తున్నాయి. ఈ తుఫాన్‌లలో కొన్ని పెను తుఫాన్‌లుగా మారి ధనధాన్యాలతో తులతూగే పల్లెసీమలను మరుభూములుగా మారుస్తున్నాయి. అన్నింటికంటే మించి 1977నవంబరు 19న సంభవించిన తుఫాన్ ధాన్యాగారమైన దివిసీమను దిక్కులేని శవాల సీమగా మార్చింది. వేలాదిమంది ప్రాణాలను నీటిలో కలిపింది. ఇప్పటికీ ఆ బీభత్సం మరిచిపోలేకపోతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అంతటి పెనుతుఫాన్అంతకు ముందుకానీ, ఆ తర్వాతకానీ రాలేదని చెప్పొచ్చు. గంటకు రికార్డుస్థాయిలో 260కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఆనాటి నుంచి కోస్తాప్రాంతంలో తుఫాన్ వస్తుందంటేనే గడగడలాడిపోతున్నారు. ఏదిఏమైనా ఈతుఫాన్‌ల ఉధృతిని, కదలికలను నియంత్రించే మరింతశాస్త్ర పరిజ్ఞానం లభించేవరకు ఈ కష్టనష్టాలు తప్పవేమో.

శారీరక అనారోగ్యం ఔషధం వలన ఉపశమిస్తే, మానసిక అనారోగ్యం పెద్దలను సేవించడం వలన ఉపశమిస్తుంది.



ఎక్కిరాల కృష్ణమాచార్య

నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్టుగానే కన్పిస్తాడు.



సైమన్ హేమాన్

# మూడు రకాల ఫలితాలిచ్చిన మూడు ఎన్నికలు

**ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో కంటే తెలంగాణలో బిజెపి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కనిపిస్తుందనేది మునుగోడు ఉప ఎన్నిక రుజువు చేసింది. కాబట్టి బిజెపి తెలంగాణలో గెలవడం ద్వారా దక్షిణాదిలో విస్తరణకు జాతీయ స్థాయిలో కెసిఆర్ ద్వారా జాతీయ ప్రత్యామ్నాయ ప్రయత్నాలకు ఏకకాలంలో అడ్డుకట్ట వేయొచ్చనే లక్ష్యంతో బిజెపి ముందుకెళుతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం కాంగ్రెస్‌పార్టీకి కూడా గెలుపుపై నమ్మకం కలిగించవచ్చు. కాబట్టి టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా మారిన అధికారపార్టీ అటు బిజెపిని ఇటు కాంగ్రెస్‌ని ఎలాఅడ్డుకొని మూడోసారి అధికారంలోకివస్తుందో 2023 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి.**

డాక్టర్ తిరునహరి శేషు

గుజరాత్ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వెలువడిన దరిమెల మూడు ఎన్నికలు మూడు ఫలితాలు మూడు పార్టీలు విజేతలు అన్న చందంగా కనిపిస్తున్నాయి. మూడు చోట్ల మూడు రకాలైన ఫలితాలు వెలువడటం ఒకింత ఆశ్చర్యమే. గుజరాత్‌లో బిజెపి, హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఢిల్లీ మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీలు విజయ ఢంకా మోగించాయి. ఈ మూడు ఎన్నికల ఫలితాలు మూడు పార్టీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు. మూడు పార్టీలు భవిష్యత్తు ఎన్నికలకు తమ వ్యూహాలను రూపొందించుకోవడానికి, మార్చుకోవడానికి ఈ ఎన్నికలు దోహదపడతాయి. బిజెపి కీలకమైన గుజరాత్‌నీ మరోకసారి నిలబెట్టుకున్నా, హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ చేజిక్కింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొదటిసారి ఆమ్ ఆద్మీ పార్టీ పాగా వేయడంతో ఈ మూడు ఎన్నికలు మూడు పార్టీలతో ఒకవైపు ఆశలు రేకెత్తిస్తే మరోకవైపు ఒకింత నిరాశన మిగిల్చాయనే చెప్పాలి. ఈ ఎన్నికలు దేశ రాజకీయాలను పెద్దగా ప్రభావితం చేసేవి కాకపోయినా బిజెపి అగ్ర నాయకులు నరేంద్రమోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలు ప్రాతినిధ్య వహించే రాష్ట్రాలు కావడం, అదే విధంగా 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీలు తమ బలాన్ని అంచనా వేసుకోవడానికి ఉపయోగపడతాయనడంలో సందేహం లేదు. గుజరాత్ శాసనసభ ఎన్నికలలో బిజెపి వసరుగా ఏడోసారి విజయం సాధించి పశ్చిమ బెంగాల్‌లో ఏడు పర్యాయాలు విజయం సాధించిన సిపిఎం పార్టీ రికార్డుని సమం చేసింది. గుజరాత్ చరిత్రలో 156 శాసనసభ స్థానాలలో గెలిచిసరికొత్త రికార్డు సృష్టించిందనే చెప్పాలి. 2002లో బిజెపి 127 స్థానాలలో జయకేతన ఎగురవేసింది. కానీ ప్రస్తుతం జరిగిన ఎన్నికల ఫలితాలలో తన రికార్డును తానే అధిగమించి 1985లో మాధవ్‌సింగ్ సోలంకి నాయకత్వంలో కాంగ్రెస్ గెలిచిన 149 స్థానాల రికార్డును బిజెపి అధిగమించి తన సత్తాచాటిందనే చెప్పాలి. ఎన్నికలకు ముందే గుజరాత్‌లో బిజెపి విజయం ఖరారైంది. గుజరాత్‌లో బిజెపికి ఓట్ల వర్షం కురిసింది అని చెప్పాలి. కాంగ్రెస్ కేవలం 17స్థానాలకి, ఆమ్ ఆద్మీ పార్టీ ఐదు స్థానాలకే పరిమితమై ప్రధాన ప్రతిపక్షహోదాను కూడా పొందలేకపోయాయి. 27 సంవత్సరాలుగా గుజరాత్‌ను పాలిస్తున్న బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని రికార్డుస్థాయి విజయం సాధించిందనే చెప్పాలి. డబుల్ ఇంజన్ సర్కార్‌ని గెలిపించాలని మోడీ విజ్ఞప్తికి ప్రజలు సానుకూలంగా స్పందించినట్లే కనపడుతుంది. ఆమ్ ఆద్మీ పార్టీ, ఎంఐఎం పార్టీలు కాంగ్రెస్ ఓట్లని చీల్చడం, కాంగ్రెస్ పార్టీ నుండి పటీదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్ గిరిజన నాయకులు మోహన్‌సింగ్‌రిద్వానా ఆశ్విన్ కొత్వాలు లాంటి బలమైన గిరిజన నేతలు బిజెపిలోకి ఎన్నికలముందు ఫిరాయించడంబిజెపిని విజయతీరాలకు చేర్చిందనే చెప్పాలి. గ్రామీణ, పట్టణ ఓటర్లు ఆదివాసీలు, దళితులు, పటిదారులు గంపగుత్తుగా బిజెపివైపునకు మళ్లడంతో గుజరాత్‌లో బిజెపి తిరుగులేని విజయం సాధించింది. యువత మధ్యతరగతి వర్గాలు మహిళలు బిజెపికి ఓటు వేయడం వలన గుజరాత్‌లో బిజెపి రికార్డుస్థాయి విజయాన్ని దక్కించుకున్నది. గుజరాత్‌లో బిజెపి విజయం, హిమాచల్ ఓటమిని మరిపించిందనే చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో గెలవలేదు. బీహార్, పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా మణిపూర్, పంజాబ్, గుజరాత్ లాంటి తొమ్మిది రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికలు జరిగితే ఏఒక్క రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. కానీ ఎడారిలో




ఎండమావిలాగా హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్‌కి విజయం దక్కింది. వెంటిలేటర్‌పై ఉన్న కాంగ్రెస్‌కు హిమాచల్ విజయం ఆక్సిజన్ లాగా పనిచేయబోతుంది. 1993 నుండి ఏ పార్టీ హిమాచల్‌ప్రదేశ్‌లో వరుసగా అధికారంలోకి రాలేదు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపిని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. మార్చాల్సింది ప్రభుత్వాన్ని కాదు సంప్రదాయాన్ని అనే బిజెపి నినాదం భారతీయ జనతాపార్టీకి హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో పెద్దగా కలిసి రాలేదు. వీరభద్రసింగ్ లాంటి బలమైన నాయకుడు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ, సచిన్ పైలెట్‌ల ప్రచారంతో హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపిని ఓడించగలిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలోకి మరోక రాష్ట్రం చేరబోతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం ఒకరకంగా కాంగ్రెస్ పార్టీలో బిజెపిని ఓడించి మేము కూడా గెలవగలుగుతామనే నమ్మకాన్ని కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఇక్కడ కాంగ్రెస్‌కి బిజెపికి ఓట్ల వ్యత్యాసం కేవలం ఒక శాతం కంటే తక్కువే. కాంగ్రెస్ దురదృష్టం ఏంటంటే గుజరాత్‌లో బిజెపి విజయం ముందు హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం వెలవెలపోయింది. అలాగే 70లక్షల ఓటర్లు రెండు కోట్ల జనాభా ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌పై మొదటిసారి ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగరవేసింది. గత 15 సంవత్సరాలుగా బిజెపి ఆధీనంలో ఉన్న ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌ని ఆప్ ఎగరేసుకుపోవడం బిజెపిని నిరాశపరిస్తే ఆమ్‌ఆద్మీపార్టీ ఢిల్లీ రాజకీయాలలో తన స్థానాన్ని పదిలపరచుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ గెలిచినా లోక్‌సభ ఎన్నికలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తూవచ్చింది. కానీ ఢిల్లీ కార్పొరేషన్‌లో 15 సంవత్సరాల బిజెపి పాలనకు తెరదించుతూ ఆమ్ ఆద్మీ పార్టీ గెలవటం రాజకీయంగా కలిసివచ్చే అంశమే. ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి ఓడిపోయినా గతంలో కంటే బిజెపికి మూడు శాతం ఓట్లు అదనంగా వచ్చాయి. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో మూడవ పక్షంగా ఎదగాలనే ఆప్ లక్ష్యం నెరవేరకపోయినా ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ నాలుగు రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆరు శాతంకంటే ఎక్కువ సీట్లు సాధించడం వలన ఆప్ జాతీయ పార్టీగా గుర్తింపు దక్కించుకోవడం ఆ పార్టీ రాజకీయంగా మరోక మైలురాయిని అధిగమించిందనే చెప్పాలి. పంజాబ్‌లో విజయం సాధించినట్లుగానే గుజరాత్‌లో కూడా ఆమ్ ఆద్మీపార్టీ విజయం సాధించిఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ దేశంలో ఒక బలమైన రాజకీయ పార్టీగా ఎదిగే అవకాశం ఉండేది. కానీ గుజరాత్ ఎన్నికలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలపై నీళ్ల చల్లినట్లుగానే భావించాలి. గుజరాత్‌లో బిజెపి సాధించిన అప్రతిహత విజయం తెలంగాణలోని బిజెపి పార్టీ శ్రేణులకు కచ్చితంగా ఉత్సాహాన్ని ఇస్తుందని చెప్పాలి. గెలుపుకోసం గుజరాత్‌లో అనుసరించిన వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేసే అవకాశం లేకపోలేదు. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికే అధికా రంలో ఉన్న కర్ణాటకతోపాటు తెలంగాణలో కూడా పాగా వేయా లని బిజెపి వ్యూహాలను రూపొందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో కంటే తెలంగాణలో బిజెపి రాజకీయంగా సానుకూ లమైన వాతావరణం కనిపిస్తుందనేది మునుగోడు ఉప ఎన్నిక రుజువు చేసింది. కాబట్టి బిజెపి తెలంగాణలో గెలవడం ద్వారా దక్షిణాదిలో విస్తరణకు జాతీయ స్థాయిలో కెసిఆర్ ద్వారా జాతీయ ప్రత్యామ్నాయ ప్రయత్నాలకు ఏకకాలంలో అడ్డుకట్ట వేయొచ్చనే లక్ష్యంతో బిజెపి ముందుకెళుతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం కాంగ్రెస్‌పార్టీకి కూడా గెలుపుపై నమ్మకం కలిగించవచ్చు. కాబట్టి టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా మారిన అధికారపార్టీ అటు బిజెపిని ఇటు కాంగ్రెస్‌ని ఎలాఅడ్డుకొని మూడోసారి అధికారంలోకివస్తుందో 2023 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి. గుజరాత్‌లో బిజెపి గెలుపు, మోడీ గెలుపుగా మోడీ ప్రభను మరింత పెంచితే హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఓటమి మోడీపై గాని, బిజెపిపై గాని పడకుండా చూడటంలో బిజెపి వ్యూహకర్తలు విజయం సాధించారనే చెప్పాలి. అదే సమయంలో హిమాచల్‌ప్రదేశ్ గెలుపు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గెలుపు కాంగ్రెస్ ఆమ్ ఆద్మీపార్టీలకు

# దళితబంధులో దళారుల పాత్ర అధికం!

ఈదునూరి మహేష్

దళితుల జీవితాల్లో వెలుగులు నింపి, ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'దళితబంధు' పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి, ప్రయోగాత్మకంగా మొదటి దఫాలో 100 యూనిట్లను ప్రతి నియోజకవర్గానికి అందించి విజయవంతం సాధించింది. ఇటీవలె సిఎం కెసిఆర్ రెండవ దఫాకు సంబంధించిన ప్రణాళికలు డిసెంబరులోనే రూపొందించాలని సూచించారు. ఇదే అదునుగా భావిస్తున్న పలువురు దళారులు దళితబంధు పేరుతో అక్రమ వసూళ్లు చేస్తూ, ప్రతీ యూనిట్‌కు లక్షల్లో బేరసారాలు చేస్తున్నారు. అమాయక ప్రజలను అత్యాశలకు ఉసిగొల్పుతూ, తాము చెప్పిందే వేదంగా దళితబంధు ఎంపికలు కొనసాగుతాయని, తామే నిర్ణయవిధేయులంటూ నమ్మిస్తుండటంతో చేసేదేమీ లేక అమాయక ప్రజలు నష్టపోతున్నారు. ప్రతి యూనిట్‌కు 50వేల నుండి సుమారు మూడు లక్షల వరకు బేరాలు కుదిర్చి ముందస్తుగా చేతి ఖర్చులకంటూ 20వేల నుండి 30వేల వరకు గుంజుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో వేచి చూస్తున్న లబ్ధిదారులను దళారీల బెడద తీవ్రంగా వేధిస్తుంది. యూనిట్ ఎంపిక కోసం అవసరమైన అర్హతలు ఉన్నా, మధ్య దళారుల మాయమాటలతో బేజారవుతూ, అయోమయస్థితిలో లబ్ధిదారులు ఆగమవుతున్నారు. దళితబంధు పథకంలో లబ్ధిని చేజిక్కించుకునేందుకుగాను ముందుగా తమకు డబ్బులు చెల్లిస్తేనే యూనిట్ అందుతుందని దళారులు లబ్ధిదారులను హెచ్చరిస్తున్నారు. దీంతో ఖంగుతింటున్న లబ్ధిదారులు దళారులకు డబ్బులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక దిగాలు చెందుతూ, దళారీల మాయమాటలకు ఆకర్షితులై, బంధువులు, స్నేహితుల వద్ద వడ్డీలకు తీసుకుని మరీ దళారీల ఉచ్చుకు బలైపోతున్నారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ ఆదేశానుసారం అర్హులైన లబ్ధిదారులకే యూనిట్ అందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పక్కా ప్రణాళికల అమలుతో పైరవీలకు చెక్‌పెట్టాలి. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రత్యేక బృందం ఆయా యూనిట్‌లకు లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి, అర్హులైన అభ్యర్థులనే లబ్ధిదారులుగా గుర్తించి, పథకం సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలి. దళితబంధులో లబ్ధిదారుల దరఖాస్తు చేసుకున్న ఆయా యూనిట్లలో గల సంబంధిత అనుభవం, శిక్షణలేని లబ్ధిదారులు అవగాహనలేమితో నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ లక్ష్యం నీరుగారే అవకాశం ఉంది. కనుక లబ్ధిపొందే లబ్ధిదారులు ఆయా యూనిట్‌కు సంబంధించిన తగిన అనుభవం, వివిధ అర్హతలతో ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ శిబిరాలు అందించే సంబంధిత అర్హత పత్రాలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా సంబంధిత బోర్డు నుండి గుర్తించబడిన కార్మికులకు కొంత శాతం రిజర్వుడిగా గుర్తించి, యూనిట్ లబ్ధిదారుడిగా ఎంపిక చేస్తే తనకున్న అనుభవంతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకుని, పథకం ముఖ్య ఉద్దేశాన్ని చేరుకుంటారు. లబ్ధిదారుల ఎంపికలో నియమ నిబంధనలను అనుసరిస్తూ, లబ్ధిదారుల ఎంపికలో వివిధ దళారులకు అవకాశం కల్పించకుండా అర్హత, అనుభవం, కలిగిన వ్యక్తులకే దళితబంధులో అవకాశం కల్పించాలి. ●

# ప్రజావాక్కు



### రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు. కాగ్ అడిగినసమాచారాన్ని కూడా ఇవ్వకపోవడం నిజంకాదా? గతప్రభుత్వంలోని రాని సాంకేతిక సమస్య ఇప్పుడు ప్రతినెలా ఎందుకు వస్తుంది? ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులకోసం ప్రతిఒక్కరూ న్యాయస్థానాలశ్రయించడం సిగ్గుచేటు కాదా? కోర్టు ఉత్తర్వులిచ్చినా చెల్లింపులు చేయడం లేదే? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, చెల్లించవలసిన బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్లమీద నడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూకూడా ప్రమాదాలకు గురిఅవుతూ ఉన్నారు. ఆర్టీసీ బస్సుడ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయ పాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

### లోపభూయిష్టంగా ప్లాట్ ఫారాలు

పలు రైల్వేస్టేషన్లలో ప్లాట్ ఫారాలుట్రైన్ కోచ్‌లకు అనుగుణంగా ఉండకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం లింక్‌హాఫ్ మన్ బుష్క్ కోచ్‌లతో రైళ్లు నడుస్తున్నాయి. ప్లాట్ ఫారాలు మునుపటి ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ కోచ్‌లకు అనుగుణంగా నిర్మించి ఉన్నారు. దీంతో ప్లాట్ ఫారాలకు కోచ్‌లకు మధ్య ఖాళీ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా పలువురు ప్రయాణీకులు అదుపుతప్పి సులువుగా రైలుపట్టాలపై పడిపోతున్నారు. ఇటీవల దువ్వాడ రైల్వేస్టేషన్‌లో విద్యార్థిని ఇలానే మరణించిన ఘటన మరువకముందే వరంగల్ స్టేషన్‌లో కూడా రైలుదిగే క్రమంలో ప్రయాణికుల ఒత్తిడికారణంగా ప్రమాదవశాత్తు మహిళ మృతిచెందడం బాధాకరం. కోచ్‌తలుపులు కూడా నెమ్మదిగా మూసుకునే విధంగా డిజైన్‌చేయాలి. ప్లాట్ ఫారాలు కూడా ప్రస్తుత కోచ్‌లకు అనుగుణంగా పునర్నిర్మాణం చేయాలి.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### భారీ ప్రకటనలు అవసరమా?

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చుఅవుతుంది. ఇలా అనవసర ప్రకటనలకు గత మూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలాబతకాలి? ప్రాధాన్యతలు మరచిచౌకబారు ప్రచారం కోసం ఇలా ప్రజాధనం దుర్వినియోగం చేయడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు

### టిఆర్టీకి ఆర్థికశాఖ మోక్షమెప్పుడు?

పన్నెండువేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని పదేపదే ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం టెట్ ముగిసి ఐదు నెలలు పూర్తి అయినా టిఆర్టీ నోటిఫికేషన్‌కి ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం. నాలుగు లక్షల మంది అభ్యర్థులు టిఆర్టీ నోటిఫికేషన్ కొరకు ఎదురు చూస్తున్నారు. 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని పేర్కొన్న ప్రభుత్వం అందులోని 12వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాలి.

-ఆర్. రామ్మోహన్ రెడ్డి, జనగాం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపవచ్చు. e-mail : editpage@vaartha.com

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలం

డా.యం. సురేష్‌బాబు

ఏపిలో ఆర్థిక కష్టాలు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు, తీసుకున్న రుణాలకు వడ్డీల చెల్లింపులకు నిధులకోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది. అయితే బిల్లుల చెల్లింపులను పూర్తిగా పక్కన పెట్టేసింది. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఎప్పటి నుంచో బిల్లులు నిలిపివేసింది. పెద్ద కాంట్రాక్టర్లకు మూడు నెలల నుంచి చిల్లి గవ్వకూడా ఇవ్వలేదు. బిల్లులు రాక చిన్న కాంట్రాక్టర్లు ఇప్పటికే పనులు నిలిపివేశారు. పెద్ద కాంట్రాక్టర్లు కూడా కొన్ని ప్రాజెక్టులదగ్గర వారం రోజుల నుంచి పనుల్లో స్పీడ్ తగ్గించారు. మరికొన్ని ప్రాజెక్టుల దగ్గర పనులను పూర్తిగా నిలిపివేశారు. గోదావరి, పెన్నా నదుల అనుసంధానానికి సంబంధించి దాదాపు నాలుగువేల కోట్ల రూపాయల విలువ చేసే ఈ పనులకు సంబంధించి మూడు సంస్థలు పనులు ప్రారంభించారు. చేసిన పనులకు కూడా బిల్లులు రాకపోవడంతో ఈ మూడు సంస్థలు పనులను నిలిపివేశాయి. వేదాద్రి ఎత్తిపోతల పథకం పనులను మెగా ఇంజినీరింగ్ దక్కించుకుంది. టిడిపిప్రభుత్వ హయాంలో రూపొందించిన ఈ పథకానికి రివర్స్ టెండరింగ్ పేరుతో 489కోట్ల రూపాయల వ్యయంతో మళ్లీ అదే కాంట్రాక్టర్‌కి పనులు అప్పగించారు. ఈ పథకం నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి పనులు జరగలేదు. కాంట్రాక్టు సంస్థ అక్కడ ఉన్న మిషనరీని కూడా తీసుకెళ్లిపోయింది. స్థలం సేకరించి ఇవ్వాల్సిన ప్రభుత్వం సహాయ నిరాకరణ చేయడంతో నిర్మాణ సంస్థే స్థానిక రైతుల నుంచి ఐదు ఎకరాల కొనుగోలు చేసింది. నిర్మాణపనులు చేపట్టేందుకు రంగం సిద్ధంచేసింది. అయితే బిల్లులు ఏమీ రాకపోవడంతో పనులను నిర్మాణసంస్థ దాదాపు నిలిపివేసింది. ప్రస్తుతం అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఏపి ప్రభుత్వం ఉంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్లు అడిగినా అధికారుల నుంచి సరైన స్పందన లేదు. ఇంతవరకు ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉండే కాంట్రాక్టు సంస్థలు కూడా కొన్నిప్రాజెక్టుల పనుల్లో వేగంతగ్గించాయి. మొత్తం ఏపిలో దాదాపు 25వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టు పనులు స్తంభించాయి. ప్రభుత్వం ఎవరికీ భయపడే పరిస్థితి కనిపించడం లేదు. భయం అనేది ఉంటే ఆ పరిస్థితి రాదు. ఆర్థిక పరిస్థితిని పరిశీలించాలి. సంక్షేమ పథకాలు పరిశీలన చేయాలి. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చుఉండాలి. ఖర్చు తగ్గట్టుగా ఆదాయం ఉండాలి. అన్నీ ఉచితం అనే ఆలోచనపై పరిశీలన చేయాలి. సంక్షేమం పేరుతో ఇవి ఓట్లు కొనే పథకాలే. వీటివల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి వృద్ధి చెందదు. ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి. అంటే పారిశ్రామిక అభివృద్ధికి తద్వారా ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. డబ్బులు పంచుతున్నాం. ఎన్నికల్లో గెలుస్తున్నాం అనుకోవచ్చు. డబ్బులు అందని కుటుంబాలు అసంతృప్తి చెందుతాయి. డబ్బులు అందుకున్న కుటుంబాలలో కూడా ఇవిచాలవని అసంతృప్తి బయలుదేరవచ్చు. అప్పుడు మొదటికే మోసం. నిజానికి కొన్ని సంక్షేమ పథకాలు మాత్రమే అవసరం. వృద్ధాప్యపింఛను, పేదపిల్లలకు ఫీజులు, రైతులకు సాయం, వైద్య పథకాలు మొదలైనవి. మిగిలిన ఆర్థికపరిస్థితిని బట్టి పరిశీలన చేయాలి. పరిపాలన బాగుండి, రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఉపాధిఅవకాశాలు బాగుంటే, డబ్బులు పంచకపోయినా ప్రజలు గెలిపిస్తారని ప్రభుత్వం గమనించాలి. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటనలు, పరిశీలనలు చేసిన పాపాన పోలేదు. రాష్ట్ర పర్యటన కోట్లకు పడగలెత్తిన ప్రజాప్రతినిధులు, సలహాదారులు, కన్సల్టెన్సీల వేతనాలు ఠంచనుగా ఒకటో తేదీ బ్యాంకు అకౌంట్లో చేరిపోతున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు బటన్ నొక్కగానే నగదు అందుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థాయికి చేరడం ఒక దురదృష్టకర సంఘటన. కొన్ని శాఖల ఉద్యోగులపై ఒకటో తేదీ అభిమానం చిలకరించారు. అంటే రాష్ట్రమంతా ఒక యూనిట్‌గా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల మధ్య కనిపించని విభజన రేఖను గీశారు. చెప్పకనే సగటు ఉపాధ్యాయులపై అవిశ్వాసం ప్రకటించింది. విచిత్రంగా ఉపాధ్యాయులకు నవంబర్ జీతాలు ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో జమకానీ పరిస్థితి ఏర్పడింది. దీంతో వేలాది కుటుంబాల్లో ఆర్థిక దిగ్బంధనం ఏర్పడింది. కేవలం జీతాలపైనే జీవితాలను వెళ్లదీస్తున్న కుటుంబాల్లోని పొయ్యిలో నుండి పిల్లి బయటకు లేవనిస్థితి కూడా ఉంది. ఇటీవలి కాలంలో ఒకటో తేదీ అంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. కారణం కూటికి, గుడ్డకు సంబంధించిన అంశమే కాదు. గతకాలపు అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీ. సకాలంలో చెల్లించకపోతే పరువునష్టం సమస్య. ఇల్లు గడవాలంటే జీతమే ఆధారం కావడం. ఆయా ఉద్యోగులపై ఒకరికి నలుగురు ఆధారపడి ఉండటం. ప్రభుత్వఉద్యోగి అంటే ఒకప్పుడు సమాజంలో మర్యాద, మన్నన ఉండేది. ఇప్పుడా పరిస్థితి తలకిందులైంది. ప్రభుత్వ ఉద్యోగులకు అప్పు పుట్టనిస్థాయికి చేరింది. ఒక చులకన భావం ఆయా వ్యక్తుల చుట్టూ ఆవర్తనంలా ఆవరించింది. కొన్ని సందర్భాల్లో కుటుంబ అవసరాలు తీరక ఆయా కుటుంబాలు నవ్వుల పాలవుతున్నాయి కూడా. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితి ఎన్నడూ తటస్థించలేదు. ముందస్తు ఆడిట్ ఉన్న మునిసిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మాత్రమే వేతనాల చెల్లింపులో కొద్దిగా జాప్యం జరిగేది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు చివరి పనిదినం రోజున వారికి రావలసిన సమస్త ప్రయోజనాలను అందచేసి, చివరకు పెన్షన్ పేపర్లు సైతం చేతిలో పెట్టి సాదరంగా ఇంటికి పంపే ఆనవాయితీ ఉండేది. అదొక మర్యాద. అది ఆనాడున్న రాజనీతి. ఆనాడు పాలకులకు ఉద్యోగులపై ఉన్న గౌరవం. ఉద్యోగులను అంతగా ఆదరించేవారు. 1956 నుండి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఉద్యోగస్వామ్యానికి పాలకులు అగ్రాసనం వేశారు. తదనుగుణంగానే ఉద్యోగులు స్వేచ్ఛగా స్వామిభక్తితో పనిచేశారు. ప్రజలకు సేవలను కొనసాగించాలి. వృత్తిరీత్యా సమస్యలుంటే చెప్పుకోవడానికి సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి నేరుగా చొరవ చూపేవారు. సంఘాల నాయకులకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రజలనాడిని, ప్రజాసమస్యలను పత్రికల్లో వచ్చే వార్తల ద్వారా కూడా స్వీకరించేవారు. అందుకోసం సమాచార, పౌర సంబంధాల శాఖ ఉండేది. పత్రికలలో మూడు సెంటీమీటర్ల సింగిల్ కాలమ్ వార్త వచ్చినా విచారణ జరిపించే సంస్కృతి ఉండేది. బాధ్యులపై తక్షణ చర్యలుండేవి. బాధితులకు సత్వర న్యాయం జరిపించేవారు. మధ్యవర్తులు, సలహాదారుల పెత్తనం అసలు ఉండేది కాదు. సంఘాల నేతలు అనుసంధానకర్తగా ఉండి స్తబ్దతను తొలగించేవారు. పీఆర్సీ చర్చలకు సైతం కాలయాపన ఉండేది కాదు. పాతికో పరకో ఎంతో కొంత తేల్చి ఉత్తర్వులను ఒకేసారి జారీ చేసేవారు. కానీ ఇప్పుడు కాలం తలకిందులైంది. ప్రతి విషయాన్ని సమస్యగా చూపుతున్నారు. సున్నితమైన అంశాలు కూడా వివాదాస్పదంగా చేస్తున్నారు. అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు వాయిదాల పర్వం కొనసాగుతున్న అవాంఛనీయ పరిస్థితి ఏర్పడింది. చివరకు బాండ్లు ఇచ్చే సంస్కృతి ఆరంభమైంది. పదవీకాలం పూర్తయిన వారి చెల్లింపులకు నిధులు లేక ఉద్యోగ విరమణ వయసును సైతం పెంచుకుంటూపోవడం ఇటీవల కాలపు పాలకులకు ఆనవాయితీఅయింది. తమ సమస్యలను ప్రస్తావించడానికి కూడా అవకాశంలేదు. ఆందోళనలు చేస్తే ఇంటిదగ్గరే అరెస్టు చేస్తారు. పనిచేస్తున్న చోటనే అదుపులోకి తీసుకొంటున్నారు. ఒకధర్నా చేసే వీలులేని పాశవిక విధానాలకు పాలకులు అంకురార్పణ చేశారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించాల్సిన అవసరంఉంది. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 159, మృతులు 0

### దేశంలో మొత్తంబాధితులు 4,46,74,981

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితులసంఖ్య 4,46,74,981కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,417 మంది కోలుకోగా 3906 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,188కి చేరగా, 79,87,575 మంది వరకు కోలుకున్నారు. 1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 68,27,188కి చేరింది. అందులో 67,54,249మంది కోలుకున్నారు. 71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,546కి చేరింది. అందులో 40,29,813మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,262కి చేరింది. అందులో 35,56,146 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రి సింధియా తనిఖీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీపెరిగిపోవడంతో కేంద్ర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా హుటాహుటిన వెళ్లారు. అక్కడ నెలకొన్న పరిస్థితులపై ఆరాతీసారు. ప్రయాణీకుల సమస్యలపై ఎయిర్‌పోర్టు సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఎయిర్‌పోర్టు విస్తరణ పనులను తనిఖీచేసారు. ఎయిర్‌పోర్టులో కొన్ని రోజులుగా తీవ్రమైన రద్దీ నెలకొంటుంది. ప్రయాణీకులు అన్నిరకాల చెకింగ్‌లు పూర్తిచేసుకుని విమానం ఎక్కేందుకు కొన్ని గంటల సమయం పడుతోంది. దీనితో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పైగా ఆదివారం విమానాశ్రయంలో ప్రయాణీకులు తమ అవస్థలపై సోషల్‌మీడియా ద్వారా మంత్రి సింధియా దృష్టికితెచ్చారు. పలువురుప్రముఖులు సైతం అక్కడ పరిస్థితి గురించి మంత్రికి ట్యాగ్ చేసారు. దీంతో సమస్యలపై స్పందించిన మంత్రి జ్యోతి రాదిత్య సింధియా ఎయిర్‌పోర్టును సందర్శించారు. మూడో టెర్మినల్‌లో నెలకొన్న సమస్యలగురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విస్తరణపనులు జరుగుతుండటంతో ప్రయాణీకుల టి3వైపు మళ్లించడం కూడా ఇబ్బందులకు కారణం అవుతున్నది.

## రాజ్యాంగపరిరక్షణకు మోడీని చంపాల్సిందే

### వివాదాలు రేకెత్తించిన కాంగ్రెస్‌నేత పటేరా వ్యాఖ్యలు

**భోపాల్, డిసెంబరు 12:** మధ్యప్రదేశ్‌లోని ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించడంతోపాటు రాజకీయపార్టీల్లో వివాదాలను రేపాయి. రాజా పటేరియా అనే నాయకుడు ఒక సభలో తన ప్రసంగంలో ప్రజలు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలనుకుంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీని చంపాలని పిలుపునిచ్చారు. చంపడం అంటే ఎన్నికల్లో ఓడించడమని మళ్లీ సమర్థించే సవరణ ఇచ్చారు. అయితే ఈ ప్రకటన సోషల్‌మీడియాలో సంచలనం రేకెత్తించింది. కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర మధ్యలో ఈ ప్రకటనలు తీవ్రదుమారం రేపడంతోపాటు రాహుల్‌కు సైతం సమస్యలు తెస్తున్నాయి. అనేకమంది బిజెపి నాయకులు పటేరియాను అరెస్టుచేయాలనిడిమాండ్‌చేస్తున్నారు. ఎంపి ప్రభుత్వం ఇప్పటికే పటేరియాపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. పటేరియా కాంగ్రెస్ హయాంలో రాష్ట్రమంత్రిగాపనిచేసారు. ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఏకంగా రాహుల్ గాంధీనే లక్ష్యంగాపెట్టుకుని వ్యాఖ్యలుచేసారు. భారత్‌జోడోయాత్రకు సంబంధించిన అసలు ముఖం ఇపుడిపుడే బయటపడ్తోందని ఆయన ఎద్దేవాచేసారు. పార్టీ కార్యకర్తలతో మోడీ మతం ఆధారంగా దేశాన్ని విభజిస్తున్నారని, కులం, భాష,ప్రాతిపదికన విభజిస్తున్నారని ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఇపుడు ప్రమాదంలో పడ్డారన్నారు. రాజ్యాంగపరిరక్షణ జరగాలంటే మోడీని చంపేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయనసభలో చంపడం అంటే ఎన్నికల్లో ఓడించడమని మళ్లీ సర్దుకున్నారు. తాను మహాత్మాగాంధీ సూచించిన అహింసావాదంతోనే వెళతానని, అందువల్లనే మైనార్టీలపరిరక్షణకు ఎన్నికల్లో మోడీని ఓడించాల్సిందేనని చెప్పానని అన్నారు. ఎంపిలోని పన్నా జిల్లాలోని పవాయి పట్టణంనుంచి ఈ వీడియో బయటకువచ్చింది. సిఎం శివరాజ్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని, ప్రధానిమోడీప్రజల హృదయాల్లో నిలిచారని, దేశప్రజల విశ్వాసంలోమోడీ భాగమని అన్నారు. హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా వెంటనే ఎఫ్ఐఆర్ దాఖలుచేయాలనిఆదేశించారు. నేటి కాంగ్రెస్ ఆనాటి మహాత్మాగాంధీ కాంగ్రెస్ కాదని, ఈ కాంగ్రెస్ ఇటలీ కాంగ్రెస్ అని ముస్సోలిని ధృక్పథంతో వచ్చిన కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. పటేరా క్షమించరాని నేరంచేసారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషీ పేర్కొన్నారు. ఒకవేళ మానసికదౌర్బల్యం ఉన్నట్లు చెప్తే తప్పించుకోవాలనుకున్నా ఆయన నేరం నుంచి బైటపడలేరన్నారు. ఎంపి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.



## 18యేళ్ల తర్వాత..ముంబై అల్లర్ల కేసు నిందితుడి అరెస్టు

**ముంబై, డిసెంబరు 12:** ముంబై అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న నింది తుడు ఒకరిని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం సా యంతో వల పన్ని మలాడ్‌లోని ఓ బస్టాప్‌లో అదుపులోకి తీసుకున్నారు. నింది తుడితోపాటు పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం ఇంకా గాలిస్తున్నట్లు పోలీ సులు చెప్పారు. 1992-93 మధ్యలో ముంబైలో అల్లర్లు చెలరేగి సుమారు 900 మందికిపైగా చనిపోయిన విషయం విదితమే. ఈ అల్లర్లకు సంబంధించి ముంబైలోని పలు పోలీసుస్టేషన్లలో చాలా మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ అల్లర్లకు సంబంధించి దిండోషి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో తొమ్మిది మంది నిందితులపై పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. అందులో ఇద్దరినినిరపరాధులుగా అప్పుడే ప్రకటించగా, మరోకొందరిని శిక్షలు పడింది. మిగతా ఆరుగురు అప్పటి నుంచి కోర్టుకు హాజరుకుండా పరారీలో ఉన్నారు. 2004లో ఆరుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు కోర్టుకు తెలిపిన పోలీసులు,వారిపై అరెస్టు వారెంట్ తీసుకున్నారు. ఇందులో ఒకరిని తాజాగా మలాడ్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇంతకాలం ముంబై చుట్టుపక్కల ప్రాంతాల్లోనే రకరకాల మారుపేర్లతో నివసిస్తూ ఎప్పుడూ పోలీసులు పోలీసులు వివరించారు. టెక్నాలజీ సాయంతో వల పన్ని 47యేళ్ల నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. మిగతా ఐదుగురి కోసం గాలింపు కొనసాగిస్తామని వివరించారు.

## తవాంగ్‌సెక్టార్‌లో చైనా సైనికుల చొరబాటు

### తీవ్రంగాప్రతిఘటించిన భారత భద్రతా దళాలు

**తవాంగ్(అరుణాచల్‌ప్రదేశ్),డిసెంబరు 12:** భారతదేశానిి సరిహద్దుల్లో మరోసారి డ్రాగన్ హద్దుమీరింది. అదేశ సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకు రావడంతో భారతసేనలు వారిని అడ్డుకున్నారని ప్రభుత్వ వర్గాలు దిగారు. పలువురు సైనికులు గాయాలయ్యాయి. ఈనెల 9వ తేదీ ఈసంఘటన జరిగింది. భారత్ చైనా సరిహద్దుల్లో ఈఘటనతో మరోసారి తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌వద్ద ఈ ఘటన జరిగింది. ఎల్ఏసి సమీపంలోకి చైనా సైనికులు చొచ్చుకొచ్చిన నేపథ్యంలో ఈ ఘర్షణ జరిగిందని తెలిపారు. భారత సైని కులు రెట్టింపు సంఖ్యలో చైనా జవాన్లు గాయపడినట్లు తెలుస్తోంది.

# శబరిమలకు పోటెత్తిన భక్తులు



## రోజుకు లక్షమందికిపైగా దర్శనం

**తిరువనంతపురం, డిసెంబరు 12:** కేరళలోని శబరిమలై అయ్యప్ప దర్శనానికి గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తరలివస్తున్నారు. దీనితో శబరిగిరులు భక్తులతో కిక్కిరిసాయి. దిగువ పంబనుంచి సన్నిదానం వరకూ ఆరుకిలో మీటర్లమేర క్యూలైన్‌లో నిండిపోయారు. అయ్యప్ప దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గడచిన కొద్దిరోజులనుంచి రోజుకు లక్షమందికి తగ్గకుండా అయ్యప్ప దర్శనంకోసం వస్తున్నారు. శనివారం లక్ష, ఆదివారం 1.10 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అనూహ్యంగా భక్తులరద్దీపెరగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. క్యూలైన్‌లో చిక్కుకున్న చిన్నారులను పోలీసులు సురక్షితప్రదేశాలకు చేరుస్తున్నారు. శబరిమలలో భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం అత్యవసరంగా అత్యున్నతస్థాయి సమావేశానికి ఆదేశించారు. రద్దీ నియంత్రణ భక్తులకోసం చేసిన ఏర్పాట్లు తదితర అంశాలను ఈసమావేశంలో చర్చించనున్నారు. అటు భక్తులరద్దీనియంత్రణ ఏర్పాట్ల విషయంలో ట్రావెన్ కోర్‌దేవస్థానం బోర్డు, పోలీసులమధ్య కోల్డ్‌వార్‌నడుతోసంది. దీనితో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నివేదికల ప్రకారం పోలీసులు అమలుచేసిన పవిత్ర పుంగావనం ప్రాజెక్టుస్థానంలో పవిత్రం శబరిమల అనే కొత్తప్రాజెక్టుతో టిబిడి తీసుకున్న నిర్ణయంపోలీసులను నిరాశకు గురిచేసింద.ఇ త్రివేణి సమీపంలోని పంబా వద్ద ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటుచేసిన తర్వాత టిడిబి పోలీసులతో వాగ్వాదానికి దిగింది. ప్రస్తుతం పదినెట్టంబాడిలో భక్తులకు ధర్శన సౌలభ్యంకోసం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌నేతృత్వంలో పదిమందిపోలీసుల బృందం విధులునిర్వహిస్తోంది. నిమిషానికి 90 మంది యాత్రీకులను అనుమతించాలని భావించినప్పటికీ భారీ రద్దీ నెలకున్న తర్వాతకూడా నిమిషానికి 70 కంటే తక్కువమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. అయితే పోలీసులు మాత్రం పదునెట్టాంబడి నుంచి సాధారణరోజుల్లో నిమిషానికి 60 మందిని అనుమతించామని, రద్దీసమయంలో 80 మందిని విడిచిపెడుతున్నామని అంటున్నారు. అంతేకాదు వర్చువల్ క్యూబుకింగ్ టికెట్‌లను కుదించాలనిపోలీసులు డిమాండ్‌చేస్తున్నారు. టిడిబిరోజుకు 1.2 లక్షల టికెట్లు మంజూరుచేస్తోంది. ఒక వేళ రోజూ లక్షమందికిపైగాభక్తులు వస్తే వాహనాలకు పార్కింగ్ సమస్య మారుతుందనిపోలీసుల అంచనా. అనూహ్యంగా భక్తులరద్దీపెరగడంతో టిడిబి, పోలీసులకు కేరళ హైకోర్టు కీలక సూచనలుచేసింది. దర్శనసమయాన్ని మరో గంటపొడిగించాలని ప్రతిపాదించింది. దీనితో రద్దీ ఎక్కువ ఉన్న రోజుల్లో రాత్రి 11.30 గంటలవరకూ దర్శనానికి అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. శబరిమలకు వెళ్లే మార్గాల్లో వాహనాల రాకపోకల నిర్వహణఖు సంబంధించి కూడా చర్యలు తీసుకోవాలని తెలిపింది. వాహనాల రాకపోకలకు ఎక్కువ సమయం అడ్డుగా ఉన్నపుడు మోటారు సైకిళ్లపై పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని జిల్లాపోలీస్ చీఫ్‌ను కోర్టు ఆదేశించింది.

# దశలవారీగా రూ.2వేల కరెన్సీనోట్లను రద్దుచేయాలి

## చిన్న నోట్లే నకిలీ కట్టడికి మెరుగైన మార్గం

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లకు తీవ్ర కొరత ఎదురవుతున్నందున దశలవారీగా వాటిని రద్దుచేయడమే మంచిదని రాజ్యసభలో పలువురు ఎంపిలు ప్రస్తావించారు. రాజ్యసభలో జీరో అవర్‌లో 2000 నోట్లను రద్దుచేసేముందు ఎవరివద్దనైనా ఉన్న నోట్లు కనీసం రెండేళ్లపాటు ఉంచుకునేందుకు గడువు ఇవ్వాలని ఈసమయంలోనే వాటిని బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకుని లేదా వాటిస్థానంలో చిన్న డినామినేషన్ నోట్లు తీసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. గడచిన మూడేళ్లలో రెండువేల కరెన్సీ నోట్ల ముద్రణ నిలిచిపోయిందని, వాటి చెలామణీలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. రూ.500, రూ.వెయ్యినోట్ల స్థానంలో పెద్దనోట్ల రద్దు సమయంలో రెండువేల రూపాయల నోట్లను రిజర్వు బ్యాంకు ప్రవేశపెట్టిందన్నారు. రెండువేల నోట్ల రూపాయలను బ్లాక్‌మార్కెట్ కూడా చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని అవసరమున్నవారు విధిగా గత్యంతరంలేక కొనుగోలుచేయాల్సి వస్తోందని



రాజ్యసభ బిజెపి ఎంపి సుశీల్‌మోడీ అన్నారు. అలాగే ఉగ్రఫైనాన్సింగ్, మనీలాండరింగ్, అవినీతి కార్యకలాపాలకు కూడా వీటిని వినియోగిస్తున్నట్లు తేలిందని ఆయన సభఛైర్మన్ దృష్టికి తెచ్చారు. పెద్ద కరెన్సీనోట్లను దశలవారీగా రద్దుచేయడమే మంచిదని, బ్రిటన్, చైనా, అమెరికా, జర్మనీ, జపాన్ దేశాల్లోకూడా వందకుమించిన కరెన్సీనోట్లను చెలామణీలో ఉంచడంలేదని మోడీ గుర్తుచేసారు. అమెరికాలో వందడాలర్లనోటు అత్యధిక కరెన్సీ నోటుగా చెలామణి అవుతుంటే చైనాలో 100 యువాన్లు, కెనడాలో 100సిఎడిగాను, యూరోపియన్ యూనియన్‌లో 200 యూరోస్‌నోటును చెలామణి చేస్తున్నారు. ఇక పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో ఐదువేల కరెన్సీనోట్లను అత్యధిక డినామినేషన్ ఉన్న నోట్లుగాచెలామణిచేస్తున్నట్లు తేలింది. మోడీ మాట్లాడుతూ యూరోపియన్ యూనియన్ 500 యూరోనోట్లను 2018లోను, సింగపూర్‌లో పదివేల డాలర్లనోట్లను కూడా రద్దుచేసింది. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు, మనీలాండరింగ్; ఉగ్రఫై నాన్స్, పన్నుల ఎగవేతను అరికట్టేందుకు ఈచర్యలు చేపట్టాయని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలుపెరిగిపోవడంతో భారీ మొత్తాలు సెటిల్ చేయడానికి కూడా ఉపకరిస్తున్నాయని అన్నారు. అందువల్లనే ఇపుడు రెండువేల నోట్లను రద్దు చేయాలని, దశలవారీగా చేపట్టాలని దీనివల్ల ప్రజలు తమవద్ద ఉన్న సహేతుకమైన నగదును తక్కువ డినామినేషన్ నోట్లుగా మార్చుకునేందుకు వీలవుతుందని అన్నారు.

# ర్యాగింగ్ కేసుకోసం స్టూడెంట్‌గా మారిన లేడీకానిస్టేబుల్

**ఇండోర్, డిసెంబరు 12:** మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కేసును సాల్వ్ చేయడానికి విద్యార్థినిగా మారిందో కానిస్టేబుల్, 3 నెలల పాటు భుజాన ఓ బ్యాగ్ వేసుకుని క్యాంపస్‌లో తిరిగింది. క్యాంటీన్‌లో మిగతా విద్యార్థులతో కబుర్లు చెప్పింది. ఏ ఒక్కరికీ కించిత్ అనుమానం రాకుండా ప్రవర్తించింది. ఆధారాల్లేకపోవడంతో 5 నెలలుగా ముందుకు కదలని ఓ కేసును కొలిక్కి తెచ్చింది. నిందితులు పదకొండు మంది సీనియర్ స్టూడెంట్లకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సంపాదించి, ఉన్నతాధికారులకు అందించింది. ర్యాగింగ్ కేసులో విచారించాలి. స్టేషన్‌కు రమ్మంటూ నోటీసులు అందుకున్న ఆ తొమ్మిది మంది స్టూడెంట్లు ఖంగుతిన్నారు. సినిమా స్టోరీని తలపించే ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగింది. ఇండోర్‌లోని ఎంజిఎం మెడికల్ కాలేజీలో సీనియర్ల ర్యాగింగ్ శృతిమించుతోందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. సీనియర్లు తాము ఉండే ప్రాంతానికి పిలిచి మరీ అభ్యంతరకరంగా ర్యాగింగ్‌కు చేస్తున్నారని జూనియర్లు ఆరోపించారు. అయితే పోలీసు కేసు పెడితే తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనని భయపడి,మిన్నకుండిపోతున్నారు. తమ పేరు బయటకు రాకుండా ర్యాగింగ్ వివరాలను, గూగుల్ మ్యాప్ లొకేషన్‌లను పోలీసులకు పంపించి చర్యలు తీసుకోవాలని ప్రాధే యపడ్డారు.

ఇలాంటి ఓ కేసును ఛేదించడానికి పోలీ సులు అండర్ కవర్ ఆపరేషన్ చేపట్టారు. డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా జాయిన్ అయిన షాలిని చౌహాన్, సంజయ్, రింకూలతో పాటు మరికొం దరిని ఉన్నతాధికారులు ఈ ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా 24 యేళ్ల షాలిని విద్యార్థినిలాగా మారిపోయింది. భుజాన బ్యాగ్, అందులో పుస్తకాలు, ముఖాన చిరునవ్వుతో ఎంజిఎం క్యాంపస్‌లో అడుగు పెట్టింది. రోజుకు నాలుగైదు గంటలు క్యాంటీన్‌లో గడుపుతూ విద్యార్థులతో మాట్లాడింది. అనుమానితులు 11 మంది సీనియర్ స్టూడెంట్ల కదలికలను, వారి చర్యలను నిత్యం ఓ కంట కనిపెట్టింది. బికామ్ గ్రాడ్యు యేట్ అయిన షాలిని ఈ ఆపరేషన్ కోసం నర్సింగ్ స్టూడెంట్‌గా నటించాల్సి వచ్చింది.


ఈ ఆపరేషన్‌లో మిగతా వాళ్లు ఎప్పటికప్పుడు అందించే సమాచారంతో, నెట్‌లో సేకరించిన సమాచారం కలిపి తోటి వాళ్లతో మాట్లాడుతూ కవర్ చేసింది. మూడు నెలల పలు క్యాంపస్‌లో తిరిగినా షాలినీని ఎవ్వరూ అనుమానించలేదు. ఆమె నర్సింగ్ స్టూడెంట్ కాదని ఒక్కరికీ అనుమానమే రాలేదంటూ ఎంతబాగా నటించిందో అర్థం చేసుకోవచ్చు.

## రూ.8.77 లక్షల కోట్లకు పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశవ్యాప్తంగా నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు గడచిన నెలరోజులుగా గణనీయంగా పెరిగాయి. నవంబరునెలాఖరునాటికి 8.77 లక్షలకోట్లకు చేరినట్లు తేలింది. గత ఏడాది ఇదే కాలంతోపోలిస్తే 24.3శాతంపెరిగాయి. బడ్జెట్ టార్గెట్‌లో మూడింట రెండొంతుల వసూళ్లు జరిగినట్లు కేంద్రం చెపుతోంది. ఇక రీఫండ్‌లపరంగా చూస్తే ఏడులక్షలకోట్లు దాటాయి. ఈఏడాది సెప్టెంబరు 17వ తేదీనాటికి భారీగా రీఫండ్‌లిచ్చినట్లు తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 23.3శాతంపెరిగాయని ఆఆర్థికశాఖ ప్రకటించింది. అయితే అక్టోబరు నాటికి వృద్ధిమాత్రం మందగించింది. 16.3శాతంగా నమోదయింది. నికర పన్నులవసూళ్లు 7.45లక్షల కోట్లుగా ఉన్న సమయంలోనే వృద్ధి మందగించింది. ప్రత్యక్షపన్నులవసూళ్లలో గణనీయంగా వృద్ధినమోదయింది. 2022:23 ఆర్థికసంవత్సరానికి సంబంధించి 24.26శాతంగా నికరవసూళ్లుపెరిగాయని ఆర్థికశాఖ ట్వీట్‌చేసింది. బడ్జెట్ అంచనాల్లో రూపొందించిన 61.79శాతం సాధించినట్లు తెలిపింది. రీఫండ్స్ కూడా వేగంగా క్లియర్‌చేస్తున్నట్లు చెప్పిన ఆర్థికశాఖ నవంబరు నాటికి 66.92శాతం జారీచేసామని వివరించింది. ఏప్రిల్‌నుంచి నవంబరు 22 వరకూ 2.15 లక్షలకోట్లు రీఫండ్స్ ఇచ్చినట్లు వివరించింది. పన్నురిటర్నులు ప్రాసెసింగ్ అనేది 26 రోజులనుంచి 16 రోజులకు తగ్గించగలిగారు. ఇక పరిశీలన కూడా 120 రోజులనుంచి 30 రోజులకు తగ్గించారు. నవంబరు 30 నాటికి 96.5 శాతం రిటర్నులు దాఖలుచేసినట్లు తేలింది. వీటన్నింటినీ ఈవెరిఫై చేసినట్లు తెలిపారు.

## 14న తమిళనాడు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ



**చెన్నై, డిసెంబరు 12:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు డిఎంకె యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని సర్వత్రా చర్చల్లో ఉంది. ఈనెల 14న జరుగుతున్న రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనుంది. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధికి కేబినెట్‌లో స్థానం కల్పిస్తారని వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారపార్టీకానీ, దయానిధి కాని స్పందించకపోవడంతో నిజమేనని ధృడపడుతోంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగానే తనయు డిని మంత్రవర్గంలోకి తీసుకుని యువజనసంక్షేమ క్రీడాశాఖబాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆశాఖ మంత్రిగా మెయ్య నాథన్ శివ కొనసాగుతున్నారు. ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుతంచెన్నైలోని చెపాక్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి మరిన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారిదర్శనానికి వెళ్లే ఉభయ తెలుగు రాష్ట్రా భక్తుల, ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆదిలాబాద్ నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07139 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న గురువారం రాత్రి 9:30 గంటలకు ఆదిలాబాద్ నుంచి బయల్దేరి, శనివారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసు మార్గ మధ్యలో కొసాయ్, కిన్వాట్, ధనోరా, సహస్రకుండ్, హిమాయత్ నగర్, హద్గావ్‌రోడ్, భోకర్, ముద్ఖేడ్, ఉమ్రి, దర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, అక్కన్న పేట, మైదారం, మేడ్చల్, బోలారం, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సెరం, మల్ఖాయిడ్ రడ్, యాద్గిర్, రాయచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కొండాపురం, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప,రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి,జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్,అలువ,ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చెంగనసేరి,తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. కొల్లం నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07140 ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు నెల 17న శనివారం మధ్యాహ్నం 3:00గంటలకు కొల్లం నుంచి బయల్దేరి సోమవారం తెల్లవారు జామున 4:50 గంటలకు నిజామాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైలు సస్థకోట,కన్యాకులం, మవెలికర, చెంగనూరు, తిరువళ్ల, చెంగనసేరి, కొట్టాయం, ఎర్నాకులం టౌన్; అలువ, త్రిశూర్, పాల్ఘట్, కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పేట, కాట్పాడి, రేణిగుంట,కోడూరు,రాజంపేట, కడప, కమలాపురం, ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం, రాయచూరు, యాద్గిర్, మల్ఖెడ్ రోడ్, సేరం, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట, సికింద్రాబాద్, బోలారం, మెడ్చల్, మైదారం, అక్కన్నపేట, కామారెడ్డి రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది.

**నర్సాపూర్-కొట్టాయం-నర్సాపూర్ ప్రత్యేక రైలు సర్వీసులు:** నర్సాపూర్‌నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07143 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22న గురువారం రాత్రి 9:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి శనివారం తెల్లవారుజామున 5:30 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07144 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 24న శనివారం ఉదయం 9:30 గంటలకు కొట్టాయం నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు, పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకువీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుటూరు, నర్సరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, ప్రొద్దుటూరు, ఎర్రగుట్ల, కమలాపురం, కడప, నందలూరు, రాజంపేట, కోడూరు, రేణిగుట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్; అలువ,ఎర్నాకులం, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.



## యుఎన్ఎస్‌సి నిజమైన వైవిధ్యతను కనబర్చడం లేదు: భారత్

**జెనీవా:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యుఎన్ఎస్‌సి) నిజమైన వైవిధ్యతను కనబర్చడం లేదని భారత్ ఆక్షేపించింది. ఐక్యరాజ్యసమితి కూడా సంస్కరణలకు దూరంగా ఉండిపోయిందని తాజాగా పేర్కొంది. ఉగ్రవాదం, మహమ్మారుల విజృంభణ, సాంకేతికతల దుర్వినియోగం తదితర సవాళ్లతోపాటు భౌగోళిక రాజకీయ రంగంలో ఆధిపత్య పోరు వంటివి తీవ్రతరమవుతోన్న వేళ శాంతి స్థాపనకు బలమైన వేదిక, బహుముఖ ప్రతిస్పందన అవసరమని పిలుపునిచ్చింది. నెలవారీ రొటేటింగ్ విధానంలో 15 సభ్యదేశాల యుఎన్ఎస్‌సికి ప్రస్తుతం భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఈ క్రమంలోనే డిసెంబరు 14, 15వ తేదీల్లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ అధ్యక్షతన ఐక్యరాజ్యసమితిలో కీలక కార్యక్రమాలు నిర్వహించనుంది. బహుముఖవాదం, అగ్రవాదం కట్టడిపై ప్రధానంగా దృష్టిసారించనుంది. దీనికి సంబంధించిన విషయాలపై భద్రతా మండలిలో చర్చలు నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో సమావేశాలకు ముందు భారత్ ఈ మేరకు ఓ కాన్సెప్ట్ నోట్‌ను విడుదల చేసింది. దీన్ని భద్రతా మండలి పత్రంగా పంపిణీ చేయాలని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్‌కు సూచించింది. ఇప్పుడు ప్రపంచం 77యేళ్ల క్రితం మాదిరిగా లేదు. మొదట్లో 55 సభ్య దేశాలు ఉండగా, ఇప్పుడు మూడు రెట్లు పెరిగాయి. ప్రపంచశాంతి, భద్రతలకు బాధ్యత వహించే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూర్పు చివరిసారి 1965లో చేపట్టారు. ఇది ఐక్యరాజ్యసమితి విస్తృత సభ్యత్వపు నిజమైన వైవిధ్యాన్ని ప్రతిబింబించడం లేదు అని కానెప్ట్ నోట్‌లో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి సంస్కరణల ఫ్రేమ్‌వర్క్‌పై సభ్య దేశాల నుంచి అనేక ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, ఈ విషయంలో పురోగతి లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ వంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలకు శాశ్వత స్థానం లేకపోతే దాని విశ్వసనీయత ప్రమాదంలో పడుతుందని ఉద్ఘాటించింది.

## 11నెలల కనిష్టానికి రిటైల్‌ద్రవ్యోల్బణం

### నవంబరునెలలో 5.88% నమోదు

**ముంబయి,డిసెంబరు 12:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం 11 నెలల కనిష్టానికి చేరింది. నవంబరునెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.88శాతంగా ఉందని కేంద్రంప్రకటించింది. గడచిన 11నెలల్లో మొదటిసారి ఆర్‌బిఐ అంచనాలకు అనుగుణంగా ద్రవ్యోల్బణం నమోదయింది. ఆర్‌బిఐ నాలుగుశాతంగా ఉండాలని రెండుశాతం ఆటూ ఇటూగా కూడా ఉండవచ్చని అంచనావేసింది. ఇక వనిఇయోగధరల సూచీ ఆధారిత రిటైల్‌ద్రవ్యోల్బణం అక్టోబరులో 6.77శాతంగా ఉంది. గత ఏడాది నవంబరులో 4.91శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలను బట్టిచూస్తే నవంబరులో 4.67శాతంగా ఉంది. అంతకుముందునెలలో 7.01శాతంగా ఉందని తేలింది. రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణంపెరిగితే ఆరుశాతంఅని వేసిన అంచనాలు జనవరి నెలకు చూస్తే అత్యంత తక్కువస్థాయికి చేరింది. 11నెలల కనిష్టానికి నమోదయింది. 2021 డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.66శాతంగా ఉంది. రిజర్వుబ్యాంకు గత వారంలోనే ద్రవ్యోల్బణం అధ్వాన్నంగా ఉంటుందని వెల్లడించింది.



ధరలపెరుగుదల అధికంగా ఉన్నందున ద్రవ్యోల్బణంపెరుగుతుందని వెల్లడించింది. అందువల్లనే రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణం ఆధారంగానే మానిటరీ పాలసీ విధానంపై ఫోకస్‌పెట్టింది. గతవారంలోనే ఆర్‌బిఐ ప్యాలసీ 35 బేసిస్ పాయింట్లను పెంచింది. 6.25శాతంగా వెల్లడించింది. గత మేనెలనుంచి ఇప్పటివరకూ 2.25బేసిస్‌పాయింట్లను పెంచింది. భారత పారిశ్రామిక ఉత్పత్తి 4శాతం నమోదయింది. ఉత్పత్తి రంగంలో వృద్ధి మందగించడం, మైనంగ్, విద్యుత్ ఉత్పత్తి రంగాలు మందకొడిగా వృద్ధినమోదుచేయడమే ఇందుకుకారణమని తేల్చింది. పారిశ్రామిక ఉత్పత్తిసూచీగత ఏడాది అక్టోబరులో 4.2 శాతంగా ఉంది. ఎన్ఎస్ఒ విడుదలచేసిన గణాంకాలనుచూస్తే అక్టోబ రులో 5.6శాతం క్షీణించిందని తెలుస్తోంది. గనులశాఖ ఉత్పత్తి తక్కువ స్థాయిలో అంటే 2.5శాతంగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి 1.2శాతంగా వృద్ధిని నమోదు చేసినట్లు ఎన్ఎస్ఒ వెల్లడించింది.

## ప్రపంచదేశాల్లో 65.39 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 66.59 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 65.39 కోట్లమందికి కరోనాసోకి 66.59 లక్షలమందిచనిపోయారు. మరో 37,543 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.93కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.79 కోట్లకుపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.04 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.68 లక్షలమంది మృతిచెందారు. మరో 7767 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.69 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.51కిపైగా నమోదుకాగా మరో 32.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.17 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.03లక్షలమంది చనిపోయారు. మరో 9633 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 86.44 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.57 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.34కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 9,87,035 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,58,239 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.40 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.33 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,651 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,35,776 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**మధురవాడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



చంద్రంపాలెం ఉన్నత పాఠశాల 10వ తరగతి 1996-97బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం శివాజీ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. వివిధ వ్యాపారాలు, ఉద్యోగాల్లో స్థిరపడి నిత్యం పనివత్తిడితో ఉండే పూర్వ విద్యార్థులంతా 25సం. తరువాత ఒకేచోట కలవడం ఎంతో ఆనందంగా వుందని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకం చిన్నతనంలోనే ఉంటాయి. తాను చదువుకునే రోజుల్లో చేసే అల్లరి చిన్న చిన్న విషయాల కోసం చేసే ఫైటింగ్లు, వారితో కలిసి ఆడిన ఆటలు తొట్టి గ్యాంగ్‌లు వంటి మధురమైన క్షణాలు మళ్లీ గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మిత్రులందరూ ఒకరినొకరు మళ్ళీ పరిచయం చేసుకుని చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ఇక్కడికి చేరుకోలేని వారితో చరవానిలో మాట్లాడి వారి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంత రం మృతి చెందిన స్నేహితులకు నివాళులు అర్పిస్తూ కాస్సేపు మౌనం పాటించారు. బొట్టసూరి బాబు, నాగోతి అప్పలరాజు, శ్రీకాంత్, రామకృష్ణ, లోవరాజు, బాలుపాత్రో మాట్లాడుతూ నేటి సమాజం అభివృద్ధి చెందాలంటే పూర్వ విద్యార్థుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రయివేటు పాఠశాల లకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను తయారు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యను పూర్తి చేసి, వివిధ రంగాల్లో ఎంతో మంది పూర్వ విద్యార్థులు స్థిరపడ్డారన్నారు. ఇన్నాళ్లు ఎవరి జీవితాలు వారివి అన్నట్లు సాగిపోయాయని, ఇన్నేళ్ల తరువాత అందరం కలుసుకోవడం మాటలకు అందనంత ఆనందాన్ని ఇస్తుందని, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రోజంతా ఆటపాటలతో కుటుంబ సమేతంగా సంతోషంగా గడిపామన్నారు. అంతేగాక ఎవరికి ఏ చిన్న సమస్య ఉన్న ప్రతి ఒక్కరం స్పందించి ఆదుకోగలమని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణీ

### చదువుతోపాటు క్రీడరంగంలో కూడా రాణించాలి: సిఆర్పిఎఫ్ డిఎస్పి బీరేందర్ కుమార్

**గూడెంకొత్తవీధి డిసెంబర్ 12 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో మోడల్ ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్, షటిల్ కిట్, ఇతర క్రీడా సామాగ్రి సిఆర్పిఎఫ్ డిఎస్పి బీరేందర్ కుమార్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 234ఎఫ్ కంపెనీ కమాండెంట్ సంజీవ్, ఏఎస్ఐ సంతోష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కాంతి కిరణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు మద్దతునివ్వాలి

### ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి

**పీఎం పాలెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కోసమై ఢిల్లీకి తరలివచ్చిన పోరాట సమితి నాయకులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రజల ఆకాంక్షలకు రాజకీయాలకతీతంగా పార్టీ జెండా ఎజెండాలకి అతీతంగా మద్దతు నివ్వాలని కోరుతూ పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్య పార్టీ నేతలను, పార్లమెంటరీ పార్టీ నాయకులను కలిసి వారి మద్దతు కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్ బహుజన సమాజ్ పార్టీ పార్లమెంటరీ నేత ఉత్తర ప్రదేశ్ ఎంపి శ్యామ్ సింగ్ యాదవ్ బిజెపి జివిఎల్ నరసింహారావు వైఎస్ఆర్పి పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, ఇతర ఎంపిని కలవడం జరిగిందని వీరందరూ కూడా విభజన హామీల కోసం పోరాడుతామని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పూర్తి అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే రేపు కేంద్ర హోమ్‌శాఖ మంత్రిని కేంద్ర మంత్రుల్ని కలవనున్నామని అన్ని పార్టీ నాయకులు మద్దతు తీసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజల కాంగ్ కాంగ్సుల కోసం పోరాడుతామని ఆంధ్రప్రదేశ్ వచ్చే హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జీవి నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ వై.అరుణ్ బాబు డాక్టర్ స్వరూప్ విన్సెంట్ బాబు దళిత హక్కుల పోరాట సమితి జాన్సన్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని వివిధ రాజకీయ పక్షాలను కోరామన్నారు. అలాగే ఉదయం ఆంధ్ర భవన్ దగ్గర నిరసన కూడా వ్యక్తం చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి, రాష్ట్ర అధ్యక్షులు జీవి నారాయణరావు తెలిపారు.

## కూతంగిలో బీజేపీ పల్లెనిద్ర కార్యక్రమం

**హుకుంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ గిరిజన ప్రాంతంలో బలోపేతం చేయడానికి కృత నిశ్చయంతో ఉందని బిజెపి ప్రవాస్ యోజన ఇన్‌ఛార్జ్ పెనుమాక రవికుమార్ అన్నారు. ప్రభాస్ యోజన కార్యక్రమం ద్వారా హుకుంపేట మండలం కూతంగి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ దేశవ్యాప్తంగా బిజెపికి అనుకూల పవనాలు వీస్తున్నాయని వాటిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం అన్ని జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. వీటిలో భాగంగానే ప్రజాపోరు యాత్ర, ఎస్సీ మోర్చా, బస్ బస్తి సంపర్క, ఇప్పుడు ప్రవాస్ యోజన వంటి కార్యక్రమాలు ద్వారా అన్ని వర్గాల వారికి దగ్గర అవుతున్నామని తెలిపారు. ప్రతి మండలంలో పర్యటించి మండల కమిటీలను వేస్తున్నామన్నారు. అలాగే మండలంలో 19 శక్తి కేంద్రాలు 55 బూత్ కమిటీలు వేసినట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలిపే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రతి పల్లెకు మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సన్న అప్పన్న కమలాకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షల వ్యయంతో మంచినీటి బోర్లు

**హుకుంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల స్థానిక పంచాయితీ డి.చింతలవీధి, హుకుంపేట, దాలిగుమ్మడి, దిగుడుపుట్టు గ్రామాలలో సోమవారం అరుకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులు ద్వారా సురక్షితమైన త్రాగునీరు కోసం నాలుగు గ్రామాలలో బోర్లు తవ్వి మోటర్ బిగించుటకు ఒక్కొక్క గ్రామానికి రూ.3లక్షల వ్యయంతో సుమారు రూ.12 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామస్తులు వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, స్థానిక సర్పంచ్ సమిడి వెంకట పూర్ణిమ, కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కే.రామకృష్ణ, వైస్ సర్పంచ్ గోవింద్, వార్డు మెంబర్స్ నూకరాజు, భాస్కర్, స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకుల నాగేష్, అనిల్, సూరిబాబు, సత్తిబాబు, రామయ్య, సింహాచలం, భూషణ్ పాల్గొన్నారు.

## గడపగడపలో సమస్యలు పరిష్కారం

**చోడవరం డిసెంబర్ 12 ప్రభాతవార్త**



గడపగడపలో నెలకొన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం చోడవరం మండలం గోవాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వ ద్వారా లబ్దిదారులకు అందిన మొత్తాన్ని వివరిస్తూ రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగాలంటే జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. సంక్షేమ పథకాలకు ఇంకా అర్హులు ఉంటే వారికి కూడా అందజేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి తగు నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, మాజీ జడ్పిటిసి బి.సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ పార్టీ నాయకులు అధికారులు ఎండిఓ శ్యాంసుందర్ తహశీల్దార్ తిరుమల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

**యలమంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం యలమంచిలి వ్యవసాయ శాఖ ఏడిఎ సుమంత, ఏఓ ఉమాదేవి, శాస్త్ర వేత్తలు తులసి లక్ష్మి, వానా ప్రసాద్ వరి పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు యలమంచిలి మండలంలో యలమంచిలి, సోమలింగపాలేం, కట్టుపాలెం, తురంగలపాలేం, కొత్తపాలెం, జంపపాలేం గ్రామాల్లో వర్షాలకు పనలపై తడిచిన వరి పనలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఏడిఎ సుమంత మాట్లాడుతూ శాస్త్ర వేత్తలు సూచన మేరకు వరి పనలపై 5% ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని కోరారు. ఇలా చెయ్యడం వలన ధాన్యం రంగు మారదని, కొయ్యకుండా పడిపోయిన వరిపైరును అవకాశం ఉంటే పైకి లేపికట్టలుగా కట్టుకోవాలని శాస్త్రవేత్తలు, తులసీలక్మీ, వానా ప్రసాద్ రైతులకు సూచించారు. ఎఫ్‌టిసి తులసీ మణి, ఏఈఓ దేవుడు, సాయి వాణి, విఎఎ స్వాతి, లలిత, కౌన్సిలర్లు, పండూరి హరినాథ్, యల్లపు శ్రీరాములు, భూలోక నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## సాకా ప్రసన్నకుమార్‌కు ఘన సన్మానం

**పరవాడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాకా ప్రసన్నకుమార్ అనకాపల్లి జిల్లా, పంచాయితీ కార్యదర్శుల ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున, ఎంపీడీఓ విస్తారణాధికారి, మండల పంచాయితీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.

## గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ

**గొలుగొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం గొలుగొండ మండల పోలీస్ స్టేషన్లో సోమవారం విశాఖపట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ, అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి షాలినతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నందు రికార్డులు పరిశీలన చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అంతేకాకుండా గంజాయి రవాణా అరికట్టడానికి కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత పెడదోవ పట్టకుండా వారు మంచి మార్గంలో పయనించేందుకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయనతోపాటు నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ గొలుగొండ ఎస్సై నారాయణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి స్వప్న

**ఆనందపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

బోదకాలు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని డా.కే.స్వప్న పేర్కొన్నారు. సోమవారం గంభీరంలో గల వాగ్దేవి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులకు రక్తనమూనా సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ బోదకాలు వ్యాధి (ఫైలేరియాసిస్) హెల్మంత వర్గానికి చెందిన సన్నని పరాన్నజీవి వలన కలుగుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి మరణానికి దారి తీయకపోయినప్పటికీ దీనివలన జరిగే దుష్పరిమాణాలు మాత్రం చాలా తీవ్రంగా ఉంటాయన్నారు.వ్యాధి సక్రమణం సరిగ్గా అంచనా వేయకపోవడం ప్రాథమిక దశలో గుర్తించడం కష్టంగా ఉంటుందన్నారు. వ్యాధి నివారణకు డైఇథైల్ కారమజీన్ ఆల్బెండ జోల్ బిల్లలు 21 రోజులు పాటు కోర్సుగా వాడాలన్నారు. ఒకసారి ఈ వ్యాధి వలన లింకుల్ని నాళాలు దెబ్బతింటే కాలు వాపు వస్తూ పోతూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 47 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి, డిపిఎమ్ఓ భీమేశ్వరరావు, ఆరోగ్య పరిరక్షణ ఎస్.గోపాలకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ సిహెచ్ శంకర్రావు, ఆరోగ్య కార్యకర్తలు ఎంవి రామకృష్ణ, జి.సత్యనారాయణ, ఎం.సత్యవతి పాల్గొన్నారు.

## గెద్దపేటలో ఉచిత వైద్య శిబిరం

**పద్మనాభం డిసెంబర్ 12 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కోరాడ పంచాయితీ గద్దపేట గ్రామంలో విశాఖ జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం సహాయక కార్యదర్శి జిబి రాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది రోగులు చికిత్స చేయించుకున్నారని వారికి ఉచిత మందులను పంపిణీ చేయుట జరిగిందని తెలిపారు. జనరల్ చెకప్ గుండె వ్యాధులకు కీళ్ల వ్యాధులకు నెఫ్రాలజీ చిన్న పిల్లలకు గుండె ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఈసీజీలు చూసి తగు సూచనలు చేశారు. ఈ ఉచిత శిబిరం విశాఖపట్నంలో ఉన్న ఓమ్నిగిల్స్ వారి ఆధ్వర్యంలో హాస్పటల్ డా.కన్నమనాయుడు సిబ్బంది ఎగ్జిక్యూటివ్ శివాజీ పాల్గొని పేద ప్రజలకు వైద్య సేవలను అందజేశారు. గెద్దపేట మాజీ సర్పంచ్ గెద్ద ఎర్నాయుడు రాజేష్ పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్

**మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త**



ఈనెల 13న మాడుగుల జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారిని బి.దేవుడమ్మ సోమవారం తెలిపారు. మండలం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఒక్కొక్క పాఠశాల నుంచి ఐదేసి ప్రాజెక్టులు చొప్పున సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ప్రధానోపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## అభివృద్ధి ప్రణాళికపై నేడు రేపు శిక్షణ

**మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై ఈనెల 13,14 తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహిం చనున్నట్టు ఎంపీడీవో పి.మీనా కుమారి సోమవారం తెలిపారు. అభివృద్ధి ప్రణాళిక ఏ విధంగా తయారు చేయాలి ఎలా పొందుపరచాలి వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి మండలంలో గల ఎంపిటిసిలు సర్పంచులు గ్రామ కార్యదర్శులు మండల అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు.

## ఇంటి స్థలం కోసం విద్యుత్ స్తంభం ఎక్కిన యువకులు


**చోడవరం డిసెంబర్ 12 ప్రభాతవార్త**



ఒక ఇంటి స్థలం కోసం ఇద్దరు యువకులు విద్యుత్ స్తంభం ఎక్కి డిమాండ్ చేసిన సంఘటన సోమవారం చోడవరం మండలం గోవాడలో చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకుని యువకులకు సర్ది చెప్పి కిందకు దించారు. వివరాలు పరిశీలిస్తే గోవాడ ఒకటో వార్డులో నివాసం ఉంటున్న సింగంపల్లి శ్రీనివాసరావు ఇంటి వెనుక గత కొన్ని నుంచి తన ఆధీనంలో ఉన్న బంజరు స్థలాన్ని ఇళ్ల స్థలాలు లేని వారికి అందజేయాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తహశీల్దార్ తిరుమలబాబును ఆదేశించారన్న విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాసరావు విద్యుత్ స్తంభానికి నిరసన తెలిపాడు. తన ఆధీనంలో ఉన్న స్థలాన్ని వేరే వారికి ఇచ్చేది లేదని ఆ స్థలం తన వద్ద ఉండాలని డిమాండ్ చేశాడు. అయితే ఆ ప్రాంతంలో వేరే స్థలాలు లేనందున ఆ స్థలాన్ని మిగిలిన వారికి అందజేయాలని ఆ ప్రాంతం చెందిన వెంకటరావు అనే యువకుడు మరో విద్యుత్ స్తంభం ఎక్కి డిమాండ్ చేశాడు. ఇది తెలుసుకున్న తహశీల్దార్ తిరుమలబాబు ఎస్ఐ యమునా తదితరులు విద్యుత్ స్తంభాలు చేరుకొని ఇద్దరు యువకులకు సర్ది చెప్పి కిందకుదించడంతో అందరూ పీల్చుకున్నారు. ఆ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఎట్టగాలకు బయటపడిన శ్రావణ్ మృతదేహం.. ఊపిరి పీల్చుకున్న అధికారులు

**మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త**



మూడు రోజుల తీవ్ర గాలింపు చర్యలు అనంతరం సోమవారం శ్రావణ్ కుమార్ మృతదేహం పెద్దేరు జలాశయంలో బయటపడింది. ఉదయం ఏడు గంటలకు జలాశయం నాలుగో నెంబర్ గేట్ వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు. దీంతో సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు పోలీస్ రెవెన్యూ అధికారులు సంఘటన స్థలం చేరుకుని మృతదేహాన్ని జలాశయం నుంచి బయటికి తీసి పెద్దల సమక్షంలో పంచనామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మాడుగుల మండలం కె కొల్లాపురం గ్రామానికి చెందిన దామరవుతూ శ్రవణ్ కుమార్ కుటుంబ తగాదాలు మూలంగా ఈనెల తొమ్మిదో తేదీ తెల్లవారుజామున పెద్దేరులో దూకాడు. నాటి నుంచి మూడు రోజులపాటు స్థానిక ఈతగాళ్లు ఎల్డీఆర్ఎఫ్ బృందాలు అగ్నిమాపక సిబ్బంది విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు అయినప్పటికి ఫలితం కానరాలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జలాశయంలో మృతదేహం తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఎస్సై దామోదర్ నాయుడు, తహశీల్దార్ సత్యనారాయణ, విఆర్ఓ రాము తదితరులు సమక్షంలో పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దామోదర్ నాయుడు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పుని వాడాలి

**మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పుని వాడాలని కే కోటపాడు మండలం గవరపాలెం కమ్యూనిటీ హెల్త్ అధికారిని జి.నిత్య జ్యోతి అన్నారు. ఆమె సోమవారం మండలంలోని గవరపాలెం సబ్ సెంటర్ నందు అయోడిన్ ఉప్పుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అయోడిన్ ఉప్పుని వాడాలని అయోడిన్ ఉప్పు వాడటం వల్ల వచ్చే ఉపయోగాలు పాతకాలపు కల్లుప్పుని ఇతర ఉప్పులను వాడటం వలన వచ్చే అనర్థాలు అనేక ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి 30వేలు పైలా విరాళం

**మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త**



కోటపాడు మండలంలో కింతాడ పంచాయితీ శివారు రామచంద్రపురంలో గల శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణం నిమిత్తం తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు సోమవారం రూ.30 వేలను విరాళంగా అందజేశారు. నిర్మాణ కమిటీ ప్రతినిధులకు పైలా విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కింతాడ మాజీ సర్పంచి బండారు నరసింహనాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు కన్నూరు సూర్యనారాయణ, గ్రామ పెద్దలు బండారు పోలిబాబు, పారుపల్లి రామకృష్ణ, కూండ్రపు గంగు నాయుడు, బండారు కన్నబాబు, బండారు గంగునాయుడు, పారుపల్లి రాజు, ఆరిపాక చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## జిఓ 3 చట్టబద్ధత కల్పించాలి

### గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి -పాడేరు ఐటీడీఏ ఎదుట యూటీఎఫ్ ధర్నా

**పాడేరు, డిసెంబర్12,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్)రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐటిడిఎల ముందు ధర్నాలో భాగంగా పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ధర్నా శిబిరంలో రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ మాట్లాడుతూ జీవో నెంబర్.3కు చట్ట బద్ధత కల్పించాలని డిఇఓ, డివైఈవో, ఎంఈఓ పోస్టులలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చూశారు. అలాగే బాషా పండితులు, పిఈటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని, మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేయాలని మహేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలని, విద్యార్థులకు కాస్మోటిక్ సరఫరా చెయ్యాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ను వెంటనే భర్తీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియామకం చేయాలన్నారు. మా డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు దశల వారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని మహేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు జిల్లా కార్యదర్శులు ఎం.ధర్మారావు కె.రఘునాథ్ సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ జీవో.3 కు చట్టబద్ధత కల్పించాలని మాతృభాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేసి వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలను నియమించాలని విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచి నాణ్యమైన ఆహారం అందించాలని ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ వార్డులను నియమించాలని గిరిజన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాషా వాలంటీర్ల జిల్లా అధ్యక్షుడు పాంగి శ్రీను మాట్లాడుతూ భాషా వాలంటీర్ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వము ఐటిడిఎ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వెంటనే భాషా వాలంటీర్లను పునర్ నియామకం చేయాలని దీనిపై ఐటిడిఎపిఓ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి దేవుడు ఎస్ రాంబాబు ఎస్ కన్నయ్య, పుండరీ, క్రరీ బాబు, మాతృభాష వాలంటీర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు ప్రభుత్వ పాఠశాల గిరిజన విద్యార్థులు

### శ్రీహరికోటకు బయలుదేరిన విద్యార్థుల బస్సును జెండా ఊపి ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, డిసెంబర్12, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తొలిసారిగా విజ్ఞాన వ్యవహారయాత్ర వెళ్లారు. పొట్టి శ్రీరాములు జిల్లా శ్రీహరి కోర్టులోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ పరిధిలో నేలపట్టు పక్షి సంరక్షణ కేంద్రంలో వీరి విజ్ఞాన యాత్ర జరగనుంది. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన యాత్ర బస్సును ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు శాసన సభలు చెట్టి పాల్గుణ సంయుక్తంగా జెండా సోమవారం ఊపి ప్రారంభించారు. విజ్ఞాన యాత్రకు వెళుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుభాభినందనలు తెలిపిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఐటీడీఏ చరిత్రలోనే మొదటిసారిగా గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులను శ్రీహరి కోట విజ్ఞానయాత్రకు తీసుకు వెళుతున్న సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మొదటిసారిగా కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పిల్లలందరూ ఒక మంచి స్థాయికి వెళ్లాలంటే వారికి బాహ్య ప్రపంచం తెలియాలని, ఇలాంటి ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. కొత్త విషయాలను నేర్చుకోవడంతోపాటు, ఉన్నత స్థాయికి ఎదగాలంటే వాటిని ఆచరణలో పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా పిల్లలంతా తమ ఉపాధ్యాయుల సూచనలను పాటించి, విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని రావాలని కోరుకుంటూ పిల్లలందరికీ శుభాభినందనలు తెలిపారు. పాడేరు ఏటీడబ్ల్యూఒ ఎల్.రజని.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాండున్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ఆదివాసి రైతులకు ఆదుకోవాలి

### సిపిఐ మండల కార్యదర్శి రాధాకృష్ణ

**పాడేరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త**




మాండూస్ తుఫాను కారణంగా పంట నష్టపోయిన, ఆదివాసి రైతులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ పార్టీ సీనియర్ నాయకులు జల్లి రాజబాబు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షాల ప్రభావంతో ఆదివాసి ప్రాంతంలో చేతికొచ్చిన పంటలను నష్టపోయిన ఆదివాసి రైతులందరూ లబోదిబోమంటున్నారని, తుఫాను ప్రభావం ఉందని ప్రభుత్వం అధికారులు, రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో, రైతులు వరినాట్లు, సోళ్లు, సామలు, కోతలు కోసి పణాలు పెట్టడంతో, చేతికి అంది వచ్చిన పంట మొత్తం పూర్తిగా నష్టపోయిందని, తక్షణమే ఆదివాసి ప్రాంతా రైతులకు ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ మండల నాయకులు ముప్వల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జగన్నాథం స్వామి ఆలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### అసిస్టెంట్ కమిషనర్‌కు దారెల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి వినతి

**పాడేరు, డిసెంబర్12,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామంలో 1962 సం.ల నుంచి జగన్నాథ స్వామి ఆలయం ప్రారంభించి భక్తులు పూజలు భక్తి హారాధన చేస్తున్నారని జగన్నాధ స్వామి పూర్తి స్థాయి దేవాలయం లేదని తిరుమల తిరుపతి దేవస్థానం స్పందించి దేవాలయం నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే పంచాయితీలో అర్చకులు ఉన్నప్పటికీ వారికీ వేతనం ఇవ్వటం లేదని అనేక మంది భక్తులు భజన నేర్చుకొని వున్నారని వారికి భజన సామాగ్రితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారు నుండి ఎటువంటి సహకారం వున్నా అందించాలని అసిస్టెంట్ కమిషనర్‌ను దారెల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యాలయంలో మెమోరాన ఇచ్చి పరిష్కరానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారెల గ్రామస్తులు పాంగి మత్స్యరాజు, చెట్టి నీలకంఠం, పాంగి ఆనందరావు, కాంతారి నాగరాజు, పాంగి పుండరికక్షుడు, మురళి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపద్దు : ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు

**యలమంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 11మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు సోమవారం నాడు ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇటీవల నమోదు చేసిన 11కేసులకు కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో ముగ్గురికి 9 గురికి ఒక రోజు జైలు శిక్ష, ఇద్దరికీ రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

మంగళవారం 13 డిసెంబర్ 2022







# మురికివాడల పునరుద్ధరణకు తరలింపే అవరోధం

**2జీ ఇథనాల్ రిఫైనరీలకు ఆర్థిక సాయం -రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రుల జవాబు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద మురికివాడల పునరాభివృద్ధిలో భాగంగా కాంక్రీటు ఇళ్ళు నిర్మాణానికి కేవలం 3.52 శాతం ఇళ్ళ కేటాయింపులే జరిగాయి. ఈ పథకంలోని ఇతర అంశాలతో పోలిస్తే మురికివాడల పునరాభివృద్ధి ఎందుకు వెనుకబడింది అని సోమవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైయస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి పట్టణ, గృహనిర్మాణశాఖ మంత్రిని ప్రశ్నించారు. దీనికి మంత్రి హర్దీప్ సింగ్‌పూరి జవాబిస్తూ ప్రధాన మంత్రి అవాస్‌యోజన పథకంలో నాలుగు విభాగాల కింద పేదలకు గృహ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ నాలుగు విభాగాలు వీటి డిమాండ్‌కు అనుగుణంగానే ముందుకు సాగుతున్నాయి. ఇందులో బీఎల్‌సీ విభాగంలో కొత్తగా పెళ్లయిన దంపతులు సొంత ఇళ్ల కావాలనుకుంటే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి గృహనిర్మాణ ప్రక్రియ మొదలవుతుంది. సీఎల్ఎస్ఎస్ విభాగం మాత్రం చురుగ్గా ముందుకు సాగుతోంది. అందుకు కారణం అది అత్యంత సరళతరమైనది కావడమే. సొంత ఇళ్ళు కావాలనుకునే యువ దంపతులు ముందుగా ఒక ఇంటిని గుర్తించి దాని కొనుగోలుకు బ్యాంక్ రుణం పొందాలి. ఈ రుణంలో ప్రభుత్వం రాయితీ ఇస్తుందని మంత్రి మిగతా 11లో

# జీ 20 సదస్సుకు వేదికగా విశాఖ

అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖను జీ 20 సదస్సుకు వేదికగా కేంద్రం ఎంపిక చేసింది. ఏడాది పాటు దేశమంతా జీ 20 సదస్సులను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఇందులో భాగంగా కీలకమైన నగరాలను ఎంపిక చేస్తోంది. ఏపీలో వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్ నెలలో రెండుసార్లు జీ 20 సన్నాహక సదుస్సులు నిర్వహిస్తున్నారు. వాటికోసం విశాఖను వేదికగా సెలెక్ట్ చేయడం విశేషం. విశాఖలో అదే సమయంలో గ్లోబల్ ఇన్వెసెట్మెంట్ సమ్మిట్ కూడా జరగనుంది. దాంతో స్మార్ట్ సిటీ ప్రాముఖ్యత మరింతగా పెరగనుంది, విశాఖను రాజధానిగా చేసుకోవాలని ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దానికి అంది వచ్చిన అవకాశంగా అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు ఇప్పుడు వైజాగ్‌లో జరగనున్నాయి. అటు హైదరాబాద్, ఇటు బెంగళూరు, మరోవైపు చెన్నైలకు విశాఖ నుంచి రైల్ ఎయిర్ కనెక్టివిటీని ఇటీవల కాలంలో పెంచే కార్యక్రమం జోరుగా సాగుతోంది. విశాఖ నుంచి విజయవావడ టూ హైదరాబాద్ దాకా వందేభారతం ఎక్స్‌ప్రెస్‌ను కేంద్రం మంజూరు చేసింది అలాగే విశాఖ నుంచి తిరుపతికి కూడా మరో వందేభారతం ఎక్స్‌ప్రెస్‌ని కూడా రెడీ చేస్తున్నారు. అలా చెన్నై దాకా కూడా రైల్ కనెక్టివిటీని కొనసాగించనున్నారు. విశాఖ నుంచి ఎయిర్ కనెక్టివిటీని ఈ మధ్య కాలంలోనే మరింతగా పెంచారు విశాఖ నుంచి బెంగళూరుకి ప్రతీ రోజు విమాన సేవలు అందిస్తూ ఆకాశ ఎయిర్ విమాన సర్వీసుని ఇటీవల ప్రారంభించారు. దాన్ని ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్నాధ్ విశాఖ క్యాపిటల్ సిటీ అని ఇతర క్యాపిటల్ సిటీలతో అనుసంధానం పెద్ద ఎత్తున జరుగుతోంది అని పేర్కొన్నారు. ఈ కొత్త సర్వీస్ ద్వారా రోజుకు రెండుసార్లు విశాఖ నుంచి బెంగళూరుకి విమానాలు నడుస్తాయి. దేశంలోని ఇతర నగరాలతో కూడా విశాఖకు కనెక్టివిటి రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతుంది. అని మంత్రి అమర్నాధ్ తెలిపారు. విశాఖలో ఉన్న అవకాశాలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో వినియోగించుకుంటుందని ఆయన చెప్పడమూ విశేషం, విశాఖలో అన్ని రంగాలకు చెందిన పరిశ్రమలు కూడా త్వరలో రాబోతున్నాయని తీయని కబురుని మంత్రి వినిపించారు. మొత్తానికి విశాఖ ప్రాధాన్యత పెరుగుతోంది. వైసీపీ ఆలోచనలకు తగినట్టుగా కేంద్రంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయి.

# నియోజకవర్గాల్లో వ్యతిరేకత పెంచుకున్న నేతల లిస్ట్ రెడీ

**- మాజీలు కాబోతున్న వారిలో కొందరు మంత్రులు కూడా... - 36 మందికి వైసీపీ టికెట్లు డౌట్లో పడినట్టే- 11 ఎంపీలను ఎమ్మెల్యేలుగా పోటీ చేయించాలని హైకమాండ్ డిసైడ్- పది మంది దాకా ఎమ్మెల్యేల వారసులకు టికెట్లు - ఈనెల 14న జగనన్న కీలక రివ్వ్యూ**

అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఈనెల 14న జగనన్న కీలక రివ్వ్యూ ఏపీలో అధికార వైసీపీ వైనాట్ 175 సీట్లు అంటూ ముందుకు సాగుతుంది. అన్ని సీట్లూ మనకే దక్కాలని జగన్ అంటున్నారు. పార్టీ ఫస్ట్ -లీడర్ నెక్స్ట అని ఆయన చెప్పుకొస్తున్నారు. గత ఆరు నెలలుగా పార్టీ మీద పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టి కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా గడప గడపకు ఎమ్మెల్యేలను పంపించి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారు. ప్రభుత్వ సర్వేలు ఐప్యాక్ టీంతో పాటు అనేక ఇతర సర్వేలను కూడా దగ్గర పెట్టుకుని వైసీపీ హైకమాండ్ మైక్రో లెవెల్‌లో చేస్తున్న ఈ అధ్యయనాలలో పార్టీ ఎమ్మెల్యేలు పనితీరు ప్రధాన చర్చగా ఉంది. పనిచేయని వారికి, జనాల్లో వ్యతిరేకత ఉన్న వారికి టికెట్ దక్కదు అని ముందే జగనన్న చెప్పేశారు. టికెట్ వస్తే మీ పనితీరు వల్లనే రాకపోతే మాత్రం అది కూడా మీ వల్లనే అని ఆయన గతంలోనే చెప్పేశారు. దాంతో ఈ నెల 14న చివరిసారిగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ మీద అందరి చూపూ ఉంది. ఈ వర్క్ షాప్‌లో లెక్కలు మొత్తం తేలిపోతాయి. ప్రజలు వద్ద రెడ్ మార్క్ పడిన ఎమ్మెల్యేల జాబితా అధినాయకత్వం వద్ద ఉంది. దాంతో వారికి టికెట్లు డౌట్లో పడినట్టే ఈ నంబర్ చూస్తే 36 మంది దాకా ఉంది అని తెలుస్తోంది, గతంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో 27మంది ఎమ్మెల్యేల మీద అసంతృప్తి ఉందని వివరాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు ఆ సంఖ్య మరింత పెరిగిందని అంటున్నారు.



ఇందులో మాజీ మంత్రులు ప్రస్తుత మంత్రులు కూడా ఉన్నారని ప్రచారం సాగుతోంది, మరి ఈ నెంబర్‌ను దృష్టిలో పెట్టుకుంటే వీరికి టికెట్లు ఇవ్వమని చెప్పేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. మరోవైపు చూస్తే మొత్తం వైసీపీ తరపున గిలిచిన 22మంది లోక్‌సభ సభ్యులలో సగానికి సంగం అంటే 11 మంది ఎంపీలను, ఎమ్మెల్యేలుగా పోటీ చేయించాలని హై కమాండ్ డిసైడ్ అయింది. మరోవైపు పది మంది దాకా ఎమ్మెల్యేల వారసులకు టికెట్లు ఇస్తారని తెల్పుతోంది. ఇవన్నీ కూడా కలిపితే ఒక అరవైమంది దాకా ప్రస్తుత ఎమ్మెల్యేలకు టికెట్లు దక్కవనే అంటున్నారు. ఆ విషయాని వర్క్‌షాప్‌లో సూచన ప్రాయంగా చెబుతారా అన్నదే చూడాలని అంటున్నారు. ఇప్పటికి మూడు సార్లు హెచ్చరించిన నేపథ్యంలో మరో చాన్స్ ఇవ్వబోరు అన్నమాట కూడా వినిపిస్తోంది. దాంతో ఎమ్మెల్యేల గుండెలు పిచ్‌పీచ్‌మని కొట్టుకుంటున్నాయి. వర్క్‌షాప్‌లో జగనన్న ఏ విషయాలను చెబుతారో ఎవరి ప్రోగ్రెస్ రిపోర్టులో ఏముందో అన్న కంగారు అయితే అందరిలో ఉంది. పార్టీ కచ్చితంగా గెలవాలని పట్టుదలతో ఉన్న హైకమాండ్ ఎవరి విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని అంటున్నారు. జగనన్న గట్స్ ఏంటి అన్నవి మంత్రులను ఆరునెలల క్రితం మార్చేసినప్పుడే అంతా చూశారని చెబుతున్నారు. అందువల్ల సర్వే నివేదికలను అన్నింటినీ క్రోడీకరించుకుని వైసీపీ హైకమాండ్ తనకు నచ్చిన తీరున నిర్ణయం తీసుకుంటుంది అని చెబుతున్నారు. ఏది ఏమైనా లాస్ట్ చాన్స్ అన్నది మాత్రం ఉండదని ఈసారి టికెట్లు దక్కని వారి వివరాలు బయట పెట్టడమో లేక వారికే తెలియచేయడమో చేస్తారని ఆ విధంగా అక్కడ కొత్తవారిని ముందే రెడీ చేసుకుని పెట్టుకునేలా రంగం సిద్ధం చేస్తారని అంటున్నారు. దీనిని బట్టి చూస్తే ఈనెల 14న వర్క్‌షాప్ సంచలనంగానే మారుతుందని అంటున్నారు.

# పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి

అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో పలు శంకుస్థాపనలో భాగంగా సోమవారం భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన అనంతవరం జంక్షన్‌లో ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలల వేసి సుమాంజలి ఘటించి 10 లక్షలు నిధులతో నిర్మించిన అనంతవరం నూతన బస్ షెల్టర్‌ను మద్ది గ్రామంలో 40 లక్షలు నిధులతో అవంతి శ్రీనివాసరావు కళ్యాణమండపంను, 16 లక్ష రూపాయల నిధులతో మునివానిపాలెంలో అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పాంద్రంగి పంచాయితీలో గల సామ్యవలసలో 12 లక్షలు నిధులతో నిర్మించబోయే అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతవరం జంక్షన్‌లో బస్ షెల్టర్ లేకపోవడం వలన దీనిని కలుపుకుంటూ 16 గ్రామాలు విద్యార్థులకు ప్రజలు ఇబ్బందులు పడే వారని ఈ విషయం మండలం నాయకులు నా దృష్టికి తీసుకురాగానే త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందని దీనివలన చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపయోగకరంగా ఉంటుందని అలాగే మద్ది తునిపాలెం గ్రామాలకు గాను అభివృద్ధి విషయంలో





సంక్షేమ పథకాలు ద్వారా 14 కోట్ల రూపాయలు ఈ మూడు ఏళ్ళలో ఖర్చు చేయడం జరిగిందని గత ప్రభుత్వం మండలంలో ఏఏ పనులు చేయలేదో నేను మంత్రిగా ఎంఎల్ఏగా పూర్తి చేయడం జరిగిందని ఇదే గ్రామంలో పార్టీలు చూడకుండా అందరికి సంక్షేమ పథకాలు అందివ్వడం జరిగిందని ముఖ్యమంత్రి ప్రజల పక్షపాతి అని అవినీతి లేకుండా నాయకులు కార్యకర్తలు ప్రమేయం లేకుండా పథకాలు అందించారని ఇక్కడ ఉన్న వారు ఎవరైనా పైసా లంచం నాయకులకు గాని అధికారులకు గాని ఇచ్చారా అని ముత్తంశెట్టి అందరినీ అడగగా అందరూ అలాంటిదేమి లేదని అందరూ ముక్తకంఠంతో చెప్పడం జరిగింది. ఎన్నో ఏళ్ళుగా కళ్యాణమండపం కావాలనే కోరిక ఇన్నాళ్ళకు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ద్వారా అన్ని వసతులు కలిగిన సుందరమైన భవనం నిర్మించినందుకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ఈ విషయాన్ని బాధ్యతతో తీసుకుని అవంతి దృష్టిలో పెట్టిన మండల యంపిపి కంటుబోతు రాంబాబుకి భుగత సత్యనారాయణకి ప్రజలు సంతోషం ధన్యవాదాలు మిగతా 11లో

# దక్షిణ నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ**



అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తెలుదుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో సోమవారం 32వ వార్డులోని బూత్ నంబర్ 39, 40లో గల చలువతోట సంతోషిమాత గుడి దగ్గర, ఎస్ఆర్ఎమ్మెటి వెనుక వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సాయంత్రం 33వ వార్డులోని వెంకటేశ్వరమెట్ట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. బాబ్జీ పాల్గొని మాట్లాడుతూ ఎక్కడ తిరుగుతున్న వార్డుల్లో ప్రభుత్వ మీద తీవ్రమైన వ్యతిరేకత కనబడుతుందని ప్రజలు విసిగిపోయి ఉన్నారని అసలు పాలన జరుగుతుందా ఈ రాష్ట్రంలో అన్న ప్రశ్న సామాన్యుడు కూడా ఎదురవుతుందని ప్రతి సామాన్యుడు కూడా వాళ్ళు పడుతున్న కష్టాలను వివరిస్తుంటే చాలా జాలి అనిపిస్తుందని వారికి మేము ప్రస్తుతం అధికారంలో లేదు కావున ఏమీ చేయలేని పరిస్థితిని అదే చంద్రబాబు నాయుడు ఉంటే పేదల పక్షాన నిలబడి అడిగిన వెంటనే కాదనకుండా ఏ పనైనా చేయగల సమర్థుడని రా ష్ట్రని అభివృద్ధి చేయగల సమర్థుడని రాష్ట్రన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని తప్పు చేయకుండా అందరూ కూడా చంద్రబాబునాయుడు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని ఆఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు 32వ వార్డు అధ్యక్షులు దాసరి దుర్గా రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షురాలు పంపాన రాజ్యలక్ష్మి, వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి పుక్కళ అప్పన్న, 33వ వార్డు నుంచి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చ క్రవర్తి, క్లస్టర్ ఇంచార్జి విల్లూరి తీరుమలదేవి, 32వ 33 వార్డు ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నీ తప్పుడు ప్రచారాలే....

**- నా ప్రమేయం లేకుండా జరుగుతున్న ఆరోపణలు వాస్తవం కాదు- 26న జరుగు కాపునాడును విజయవంతం చేయండి-: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



నా అనుమతి లేకుండా పార్టీ మారుతున్నానని ప్రచారం జరుగుతుందని, ఇది వాస్తవం కాదని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. కాపు నేత స్వర్గీయ వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి జరగనున్న రీత్యా సోమవారం ఉదయం ఓ హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయ ప్రస్థానంపై మిగతా 11లో

# జూలై 7 నుంచి ఫిలడెల్ఫియాలో తానా మహాసభలు

**చైతన్య స్రవంతి పేరిట తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు-జూలైలో తానా మహాసభలు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

తెలుగు వారికి అండగా తానా నిలుస్తోందని తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి అన్నారు. చైతన్య స్రవంతిలో భాగంగా విశాఖలో పలు సేవా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తానా చైతన్య స్రవంతి పేరుతో డిసెంబర్ 2 నుంచి జనవరి 7 వరకు తెలుగు రాష్ట్రాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికే మిగతా 11లో

# సైబర్ నేరాల పట్ల బహు పరాక్!

**- నేరగాళ్ల బారిన పడుతున్న స్త్రీలు... ప్రముఖులు**

**- మోసపూరిత సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ పోలీసుల సూచనలు**

**- గుర్తు తెలియని వ్యక్తుల వాట్సప్ వీడియో కాల్స్ ఆన్సర్ చేయొద్దని విజ్ఞప్తి**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా స్త్రీలు ప్రముఖులు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. నేరగాళ్లు ఏ విధంగా మోసపూరిత సందేశాల ద్వారా మహిళల్ని. ప్రముఖుల్ని మోసం చేస్తారు? అలా మోసపోకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మిగతా 11లో





# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డి**



అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ప్రేమ ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని డాబాగార్డెన్స్‌లోని ప్రేమ సమాజంలోని కంచర్ల అన్నపూర్ణా దేవి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖాలను అధిరోహించాలన్నారు. ఉన్నత విద్యావంతులై కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు చక్కని కీర్తిని తీసుకురావాలని కోరారు. గౌరవ అతిధిగా విశాఖపట్నం దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీషా విచ్చేసి జ్యోతిని వెలిగించారు. అనంతరం ప్రేమ సమాజం పాఠశాలల వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రేమ సమాజం మిగతా 11లో



# పాయకరావుపేటలో భారీ అపార్టుమెంట్ల నిర్మాణం

**- నిబంధనలకు తిలోదకాలు - కోట్లలో డబ్బులు సంపాదిస్తున్న బిల్డర్లు- సెట్‌బ్యాక్‌లు లేకుండానే నిర్మాణాలు - పర్మిషన్ జిప్లస్ 2 అయితే అక్రమంగా జిప్లస్4 జిప్లస్ 5 నిర్మాణాలు**





పాయకరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో అపార్టుమెంట్ల నిర్మాణం దారుణం,, అతిదారుణం, నిబంధనలకు పూర్తిగా తృంగలోనికి తొక్కి బిల్డర్లు కోట్లు సంపాదిస్తున్నారు. నిభంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను చూసి ప్రశ్నించాల్సిన అధికారులకాసులకు కక్కుర్తిపడి బిల్డర్లతో కుమ్మక్కవుతున్నారు. బిల్డర్ల మాయమాటలు నమిఅపార్టెమెం టు కొనుగోలుదారులు లక్షల్లో డబ్బుచెల్లించి మోసపోతున్నారు. నిభంధనలపేరుతో అధికారులు రంగంలోనికి దిగితే పాయకరావుపేటలో 80శాతం పైగా అపార్టుమెంట్లు నేలపాలుకావాల్సిందే. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట పట్టణం గతపది ఏళ్ళకాలం నుందినదినాభివృద్ధి చెందుతుంది. ఈ అభివృద్ధికి తగ్గట్టుగానే స్థలాలు రేట్లుకూడా విపరీతం పెరిగిపోయాయి. స్థలాలు కొని ఇళ్ళు కట్టుకునే ఆర్థికస్థోమతు లేని కొంతమంది అపార్టుమెంటవైపు మొగ్గచూపుతున్నారు. కొనుగోలు దారుల వీక్నెస్ ఆసరాగా చేసుకుని బిల్డర్లుపాయకరావుపేటలో కోకొల్లలుగా అపార్టుమెంట్లు నిర్మాణం చేపడుతున్నారు. నిభంధనల ప్రకారం అపార్టుమెంట్లు నిర్మించి బిల్డర్లు సొమ్ముచేసుకోవడం తప్పేమీకాదు. బిల్డరునిభంధనలకు పూర్తివిరుద్ధంగా అపార్టుమెంట్లు నిర్మాణం చేస్తున్నారు. నూటికి 90శాతం అపార్టుమెంట్లు పంచాయితీ పర్మిషన్‌తో నిర్మాణాలు జరుగుతుండగా అక్కడక్కడ ఆర, కొరఉడా అప్రూవల్‌తో అపార్టుమెంట్లు నిర్మాణం జరుగుతున్నాయి. పంచాయితీకి జిప్లస్‌టనిర్మాణానికి మాత్రమే మిగతా 11లో

# ఉత్తరాంధ్రలో 16 వేల దొంగ ఓట్లు దొరికాయి

**కలెక్టర్ మల్లిఖార్జునకు ఫిర్యాదు చేసిన పొలిట్‌బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు**



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హుల పేర్లు చేర్చారంటూ టీడీపీ నేతలు ఆరోపించారు. ఒక్క ఉత్తరాంధ్రలోనే ముసాయిదా జాబితాలో 16వేల మంది అనర్హుల పేర్లను గుర్తించినట్టు వెల్లడించారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఫిర్యాదు చేశారు. పార్టీనేతలతో ఆయన కలిసి వెళ్లి ముసాయిదా జాబితాలో అవకతవకలు, అనర్హులకు ఓటు కల్పించడంపై కలెక్టర్‌కు ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపా త్రుడు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పాస్ అయినవాళ్ళు అర్హులని, వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలని చెప్పారు. అయితే.. తాజా ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితాలో ఇంటర్ పాస్ అయిన వాళ్ళ పేర్లతో పాటు ఫెయిల్ అయిన వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 11లో

## స్కూల్‌గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నక్కపల్లి విద్యార్థులు

నక్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



స్థానిక నక్కపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిహాకీపోటీలకు ఎంపికైనట్టు పిడికుందూరురాజు తెలియచేసారు. స్థానిక ఉన్నతపాఠశాలక్రీడామైదానంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల (అనకాపల్లి, అల్లూరి, విశాఖపట్నం)స్కూల్‌గేముపెఢరేషన్ అండర్ 14బాలుర హాకీపోటీలలో వీరు ప్రతిభను కనపరచి రాష్ట్రస్థాయికిఎంపికయ్యారని వీరంతా అనంతపురంలో జరుగు రాష్ట్రస్థాయిపోటీలలో పాల్గొంటారని పిడిరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాణిలలిత ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకఅతిథిగా ఎంఈవో డివిడిప్రసాద్ హాజరై ఎంపికకాబడిన విద్యార్థులను అభినందించారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి జాతీయస్థాయికి ఎంపికై పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ సంధర్భంగా ఉమ్మడిజిల్లాల జిల్లాస్థాయిపోటీలను నక్కపల్లిలో తీసుకుని అద్భుతంగా నిర్వహించిన పాఠశాల పిడికుందూరురాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్అప్పారావు, బాబూజీ, విశ్వనాద్, సుందర్రావు, పిడికుందూరురాజు. హాకీ క్లబ్‌కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఉన్న పేరు తొలగించి మరొకరి పేరు నమోదు చేయించారు

### చర్యలు తీసుకోండంటూ తహశీల్దార్‌కు లోవరత్నం ఫిర్యాదు

నక్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ఆన్‌లైన్‌లో ఉన్న పేరు తొలగించి మరొకరి పేరు నమోదు చేయించారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ అనకాపల్లి జిల్లా ఎస్‌రాయవరం మండలం రామయ్యపట్నంనకు చెందిన పంపరబోయిన లోవరత్నం నక్కపల్లి తహసిల్దారుకు ఫిర్యాదు చేశారు. నక్కపల్లి మండలం ఎన్‌నర్సాపురం గ్రామంలో సర్వేనెంబర్ 33-2లో 1ఎకరం 86 సెంట్లు భూమిని 2016లో రిజిష్ట్రీ క్రియా దస్తావేజు మూలంగా తాను కొనుగోలు చేసానని తెలిపారు.సదరుభూమికి అప్పటినుండి దండులక్ష్మి పేరునే ఆన్‌లైన్‌లో ఉంటుండగా ఆమె పేరునఉన్న ఆన్‌లైన్ తొలగించి ఎన్‌నర్సాపురం గ్రామానికి చెందిన దాకారపు యతిమణి ఈఏడాది2022 గతనెల నవంబర్ 24వతేదీన ఆన్‌లైన్‌లో నమోదుచేయించుకున్నట్లు తెలిపారు.ఆఆసామికి ఎటువంటి రిజిష్ట్రీ డాక్యుమెంట్లు లేకుండా సదరు భూమికి ఈఆసామికిఎటువంటి సంభంధం లేకుండా సదరు భూమిని నక్కపల్లి ఎంఆర్ఓ అధికారుల హస్తంతోఆన్‌లైన్‌లో నమోదుచేయించుకుని సదరు భూమిని తన కొడుకుల పేరున పూర్వాస్థిఅని తనకొడుకులకు తుని సబ్‌రిజిష్టర్ ఆఫీసులో ఈనెల 1వ తేదీన రిజిష్ట్రీ శెటిల్‌మెంటు దస్తావేజులు వ్రాయించి ఇచ్చిఉన్నట్లు తెలిపారు. సదరు ల్యాండ్‌మొత్తం దండులక్ష్మిదైతే సదరు ఆసామి పూర్వాస్థి కింద తనకొడుకులకు శెటిల్‌మెంటు దస్థావేజు వ్రాసిఉన్నట్లు తెలిపారు. సదరు దస్థావేజు నెంబర్ 13506/2022గా నమోదుకాబడిఉన్నట్లు తెలిపారు. సదరు పైఅంశములన్నీ నక్కపల్లి తహసిల్దార్ పరిశీలింమాకుగల డాక్యుమెంట్‌ను పరిశీలించి సదరు ఆసామి పేరును ఆన్‌లైన్‌లో తక్షణమేతొలగించవలసిందిగా తెలిపారు. సదరు భూమికి కోర్టులో ఓఎస్‌నెంబర్ 109/2016గా కేసు నమోదు అయిఉంటూ ఉండగా సదరు ఆసామీకి ఏవిధంగా పేరునమోదు చేశారన్నవిషయాలను గమనించవలసిందిగా తహసిల్దారుకు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ద్వారాలోవరత్నం తెలియజేశారు.

## వరిపనులపై ఉప్పుద్రావకం జల్లుకోవాలి

నక్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఖరీఫ్ 2022లో 5వేల 110 ఎకరాలు వరిసాగుచేయగా సుమారు30శాతం వరికోతలతో వరికుప్పలుగా వేయడం జరిగింది. ఇందులో 399 ఎకరాలు వరికోతలు కోసి పనలమీద ఉండగా అకాలవర్షాల కారణంగా తడిసి పోయాయి.ఇందులో భాగముగా గొడ్డిచెర్ల ఉద్దండపురం, కాగిత, చినదొడ్డిగల్లు తదితర గ్రామాలల క్షేత్రపర్యటన చేసారు. రైతులు తక్షణమే తడిసిపోయిన పంటను లీటర్‌నీటికి 50 గ్రాములుఉప్పునీటిని కలిపి పనలు తడిచేవిధంగా ఉప్పుద్రావణాన్ని పిచికారీచేయాలన్నారు.దీనివలన గింజరంగు మారకుండా మొలకెత్తకుండా ఉంటుందన్నారు. రైతులు అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ క్షేత్రపర్యటనలో వ్యవసాయశాఖఅధికారి ఉమాప్రసాద్, ఆయారైతుభరోసా కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పేట హైమా కంటిడాక్టర్ శివరాజప్రసాద్‌కు అత్యుత్తమ సామాజిక సంస్కర్తగా అరుదైన పురస్కారం

పాయకరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త




విశిష్టసేవలు అందిస్తున్న పాయకరావుపేట హైమాకంటి వైద్యనిపుణులు డాక్టర్ శివరాజప్రసాద్‌కు అరుదైన పురస్కారం లభించింది. ఆల్ఇండియా కౌన్సిల్ హ్యూమన్‌రైట్సు లిబర్టీస్‌అలాగే సోషల్ జస్టిస్ ప్రతిఏడాది డిసెంబర్ 10 మానవహక్కుల దినోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం ఢిల్లీలోజరిగిన కార్యక్రమంలో శివరాజప్రసాద్‌కు అత్యుత్తమ సామాజిక సంస్కర్తగా అవార్డుతో పాటుగా ప్రశంసాపత్రంను అలాగే మర్యాదపూర్వకంగా సన్మాన సత్కారాలు చేసారు. పాయకరావుపేట హైమానేత్రాలయంనందు ఉచితంగా 650 కంటిశుక్లాల ఆఫరేషన్లు చేయడమే కాకుండా 80కిపైగా ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించి వైద్యంతోపాటు మందులు ఉచితంగా అందచేసారు. ఉమెన్సుడే సెలబ్రేషన్సు. వినాయకచవితి పురస్కరించుకుని ఆసమయంలో మట్టివినాయకవిగ్రహాలను ఉచితంగా పంపిణీచేయడం, అలాగే పాఠశాలలకు స్కూలు బెంచీలు, భోజనంప్లేట్లు, క్రీడాదుస్తులు ఉచితంగా అందచేసి ప్రేమేదైవం,,సేవేమార్గం అన్న రీతిలో సేవలుచేయడంకోసమే పుట్టారా అన్నట్లుగా డాక్టర్ శివరాజప్రసాద్ స్వచ్ఛమైన విశిష్టసేవలు గుర్తించినసేథ్యంలో హ్యూమన్‌రైట్సు అత్యుత్తమ సామాజికసంస్కర్తగా అవార్డును బహూకరించింది.ఈనెల 10వ తేదీన ఢిల్లీలో మిస్టర్ జస్టిస్ కెజిబాలకృష్ణన్ పార్మర్‌చీఫ్‌జస్టిస్‌ఆఫ్‌ఇండియా, డాక్టర్ ఆంథోనిరాజు అడ్వకేట్‌సుప్రీంకోర్టు ఫౌండింగ్ ప్రెసిడెంటు, బికె డాక్టర్ బిన్నిశారీన్ బ్రహ్మకుమారీస్ మౌంట్‌అబూ, మేజర్ డాక్టర్ మహమ్మద్‌ఆలీషా, ఎన్‌ఖ్వాద్వా ఐఎఎస్ రిటైర్డు డైరెక్టర్ జనరల్ ఎంఆర్ఇఐ, హాలీనెస్ బిక్కుసంఘసేన ఫౌండర్ ఆఫ్ మహాభోద్ ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్ ఎంఐఎంసి లెహ్‌లడక్ ఇండియా, వీరందరి చేతులమీదుగా అత్యుత్తమ సామాజికసంస్కర్తగా అవార్డును అందుకున్నట్లు డాక్టర్ శివరాజప్రసాద్ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి హాకీపోటీలకు ఎంపికైన కనోసా స్కూల్ విద్యార్థిని దీక్షా సానికారెడ్డి

పాయకరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ఈనెల 8వ తేదీన నక్కపల్లి మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉమ్మడిజిల్లాల హాకీ పోటీల సెలక్షన్‌లో భాగంగా కనోసాస్కూల్ విద్యార్థి ఎందీక్ష సానికరెడ్డి రాష్ట్రస్థాయి హాకీపోటీలకు ఎంపికైన సంధర్భంగా విద్యార్థి దీక్షను ప్రిన్సిపాల్ సిస్టర్ సోఫియా పిజి టి శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

## 24 మిస్టర్ ఆంధ్రా పోటీల్లో 4వ ర్యాంక్ సాధించిన విద్యార్థి దుర్గాప్రసాద్



పాయకరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈనెల 11వతేదీన శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో జరిగిన బాడీబిల్డింగ్ చాంఫియన్‌షిప్ 2022లో పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ఒకేషనల్ విద్యార్థిలావేటిదుర్గాప్రసాద్ 24 మిస్టర్ ఆంధ్రా పోటీలలో 4వర్యాంకు సాధించి తనసత్తాచాటాడు. ప్రతిభసాధించిన విద్యార్థి లావేటి దుర్గాప్రసాద్‌ను కళాశాలప్రిన్సిఫాల్ కె.ప్రేమ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఆదివాసీ హక్కుల సాధనకే 'ఆదివాసీ గర్జన'

### ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్రలో గిరిజన నేతలు

కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త



ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సాధనకే ఆదివాసీహక్కుల పరిరక్షణయాత్ర చేపట్టినట్టు, అలాగే ఈనెల 30న పాడేరులో ఆదివాసీగర్జన నిర్వహిర్వహించనున్నట్లు ఆదివాసీజెఎసి జిల్లాకన్వీనర్ రామారావుదొర అన్నారు. ఆదివాసీజెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన ఆదివాసీ హక్కుల పరిరక్షణయాత్ర సోమవారం మండలానికి చేరుకుంది. మండలకేంద్రంలో ఆదివాసీనేతలు,బిడ్డలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావుదొర మాట్లాడుతూ బోయవాల్మీకి కులాలను ఎస్టీజాబితాలో చేర్చడానికి జారీచేసిన జిఒనెం.52, సామ్యూల్ ఆనంద్ కమిషన్‌ను కద్దుచేయాలన్నారు. స్థానిక ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగావకాశాలు కల్పిస్తూ షెడ్యూల్‌ప్రాంతం ఉద్యోగనియామకచట్టం చేయాలన్నారు. 1/70చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని డిమాండ్ చేసారు. ఏజన్సీలో గిరిజనేతరులకు ఇళ్లపట్టాలు ఇవ్వడం కుదరదన్నారు. బినామీ గిరిజనులకు జారీచేసిన బినామికులధ్రువీకరణపత్రాలను రద్దుచేయాలన్నారు. ఏజన్సీలో ఆదివాసీహక్కులకు, చట్టాలకు భంగం కలిగిస్తే సహించేదిలేదన్నారు. ప్రతీఒక్క ఆదివాసీబిడ్డ హక్కుల సాధనకు ముందుకురావాలని, ఈనెల3 0న పాడేరులో నిర్వహించనున్న గర్జనను విజయవంతం చేయాలని రామారావుదొర కోరారు. కార్యక్రమంలో మండల ఆదివాసీజెఎసినేతలు మాకాడబుర్లయ్య, సాసుంవాణీప్రకాష్, బూరుగువెంకటరావు, శ్యామలవరలక్ష్మి, పాడిలోవరాజు, సాగినసంజీవ్, సాసుందేవదానం, కాకరచిన్నారావు, పిట్టల రాజుబాబు పాల్గొన్నారు.

## తీర్మాణలు లేకుండా నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదుతో విచారణ

అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ లో పాలక వర్గం తీర్మాణాలు లేకుండా పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి నిధులను దురి వ్వినియోగం చేస్తున్నారన్న పిర్యాదుతో సోమవారం పద్మాపురం 2 (యండపల్లివలస) గ్రామ సచివాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈఓపిఆర్‌డి రాజ్ కుమార్ విచారణ చేపట్టారు. పద్మాపురం గ్రామ పంచాయతీకి సంబందించి సభ్యులకు తెలియకుండా ఎటుఇంటి తీర్మాణాలు లేకుండా పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి నిధులు డ్రా చేసుకుంటున్నారని, పంచాయతీ ఉప సర్ ్పంచ్ భగత్ రాం మరియు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమం లో పిర్యాదు చేసారు. 2020-2021 మరియు 2021-2022 లో పాలక వర్గం తీర్మాణాలు లేకుడా పారిశుధ్యం, విధ్యుత్ దీపాలు, బ్లీచింగ్, శానిటేషన్ నిధులు దుర్వినియోగం చేసినట్లు పంచాయతీ ఉప సర ్పంచ్, వార్డు సభ్యులు పిర్యాదులో ఆరోపించారు. ఈమేరకు స్పందించిన కలెక్టర సుమిత్ కుమార్ దీనిపై విచారణకు ఆదేశించి నివేదికను సమర్పించమన్నారు. దీంతో ఈఓపిఆర్‌డి రాజ్‌కుమార్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుష్మిత, కార్యదర్శి రాంబాబు మరియు వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ భగత్ రాం, పలువురు వార్డు సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు తెలియకుండా ఎటువంటి తీర్మాణాలు లేకుండా సర్పంచ్, కార్యదర్శి నిదులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్‌కు కూడా పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. సర్పంచ్ ఇటీవల కాలంలో పలు సొంత నిర్మాణాలను చేపడతున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేసారు. పంచాయతీ లో జనరల్ ఫండ్ వివరాలు అడిగినప్పటికీ తెలియజేయడం లేదని, అలాగే ఇప్పటివరకు జరిగిన గ్రామ సభల్లో కూడా సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ఇదిలా ఉండగా నిదులు దుర్వినియోగంపై గతంలో పలు మార్లు సర్పంచ్, కార్యదర్శిని ప్రశ్నించినప ్పటికీ సరైన సమాదానం చెప ్పకుండా దురుసుగా ప్రవర్తించే వారని ఆరోపించారు. దీంతో కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. గతంలో ససె ్పండ్ అయిన కార్యదర్శి ప్రవర్తనలో ఇప్పటికీ మార్పు రాలేదన్నారు. పంచాయతీ నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి పంచాయతీకి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఉప సర్పంచ్ భగత్ రాం మరియు పలువురు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

## పేద మహిళలకు హెచ్ఆర్‌ఏసిఏ చీరలు పంపిణీ



అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని యండపల్లివలస గ్రామంలోని పేద మహిళలకు సోమవారం మానవ హక్కుల నిరోధక సంఘం ఏజెన్సీ కమిటీ మరియు ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె కృష్ణకుమారి చీరలను పంపిణీ చేశారు. గిరిజన గ్రామంల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, అందరి మన్ననలు అందుకుంటున్న హెచ్ఆర్‌ఏసిఏ జిల్లా అధ్యక్షురాలు తమ సేవా కార్యక్రమాల్లో బాగంగా పేద మహిళలకు సహాయం చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో వారికి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ పేదలకు ఎదో విదంగా తనవంతు సహాయం చేయాలన్న లక్ష్యంతో మానవ హక్కుల నేర నిరోధక సంఘం ద్వారా సేవా కార్య క్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆమె స్పష్టం చేశారు.

## క్రైస్తత్వం 'మతం'కాదు సుమీ..'మార్గం'

కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త



క్రైస్తత్వం అందరూ అనుకుంటున్నట్టుగా ఓ మతంకాదని, కుల,మత,వర్గ,వర్ణాతీత సమాజనిర్మాణానికి ఓ మార్గమని లవ్ ఎన్‌కేర్ మినిస్ట్రీస్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షులు, దైవసేవకులు పి.యేసుపాదం అన్నారు. సోమవారం మండలంలోని శరభన్నపాలెంచర్చిలో ఐక్యక్రిస్మస్ వేడుకల్లో భాగంగా అరకుఎంపి గొడ్డేటిమాధవి సూచనమేరకు నేనుసైతం చాచిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎంపిమాధవిభర్త కె.శివప్రసాద్ మండలంలోని పాస్టర్లందరికీ వస్త్రపంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాపాల్గొని పాస్టర్లందరికీ వస్త్రాలు పంపిణీచేసిన యేసుపాదం మాట్లాడుతూ-ఓ మంచి సమాజం నిర్మించడానికి ఓ మంచి మార్గం కావాలని, అదే క్రైస్తత్వమార్గమన్నారు. యేసుక్రీస్తుప్రభువులు నిజమైన దేవుడని, పాపులను, శత్రువులనుకూడా ఆయన ప్రేమతో, ఆప్యాయయతతో దగ్గరకు తీసుకుంటాడన్నారు. ప్రభువుచెంతకు వెళ్లినవారికి శాంతి,సమాధానం దొరుకుతాయన్నారు. అటుపై 'నేనుసైతం' శివప్రసాద్ మాట్లాడుతూ లవ్‌ఎన్‌కేర్ మినిస్ట్రీస్ సేవాకార్యక్రమాలను కొనియాడారు. అటుపై మండలంలోని సుమారు120 మంది పాస్టర్లకు వస్త్రాలు పంపిణీచేసారు. తరువాత మండలంలోని కొంతమంది బాధితులకు నేనుసైతం ద్వారా ఏర్పాటుచేసిన వినికిడిమిషన్లను దైవసేవకులు యేసుపాదం చేతులమీదుగా అందించారు. అంతకుముందు యేసుపాదంతోపాటు, పలువురు పాస్టర్లను నేనుసైతం ట్రస్టు తరపున సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి వారానూకరాజు, దౌనూరుఎంపిటిసి బిడిజానఅప్పారావు, సర్పంచ్‌కిముడు సత్యనారాయణ, యువనేత గొడ్డేటిమహేష్, చర్చిపాస్టర్ భూషణం, మండలపాస్టర్లసంఘ అధ్యక్షుడు గాబ్రియేలు, నర్సికిరణ్, గాంధీ, రామ్మూర్తి, పలువురు పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామరెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

### తహశీల్దార్ కార్యాలయంలో వినతినిచ్చిన మండల విఆర్వో సంఘం

కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త



గ్రామరెవెన్యూఅధికారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ మండలంలోని వివిధపంచాయితీలకు చెందిన విఆర్వోలు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం మండలవిఆర్వోసంఘం నేతృత్వంలో విఆర్వోలంతా తహశీల్దార్ కార్యాలయంలో తమడిమాం డ్లతో కూడిన వినతినందించారు. పనిఒత్తిడి కారణంగా మృతిచెందిన విఆర్వోల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. విఆర్వోలకు పనిఒత్తిడి తగ్గించాలన్నారు. సర్వేకు సంభంధించి దీర్ఘకాలికప్రణాళిక ఉండాలన్నారు. విఆర్ఎలనుండి విఆర్వోలుగా అప్‌గ్రేడ్ అయిన3795మందికి ప్రొబిషన్ డిక్లేర్ చేయాలన్నారు. ఇంకా పలు సమస్యలను వినతిలో పొందుపరిచారు. కార్యక్రమంలో విఆర్వోలు సత్యనారాయణ, పండయ్య, మంగమ్మ, ఎస్.జయవాణి, బి.కుమారి, వెంకాయమ్మ, నాగమణి, నాగరత్నం పాల్గొన్నారు.

## ఎం.మాకవరంలో 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి'



కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని ఎం.మాకవరంలో మండలటిడిపినేతలు ఇదేమి ఖర్మ..మన రాష్ట్రానికి' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లిన టిడిపినేతలు ప్రస్తుతం వైసిపిపాలనలో సాగుతున్న అరాచకాలను వివరించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, విద్యుత్, బస్సు ఛార్జీలు పెరిగిపోవడంతో సామాన్యుడి నెత్తిన పెనుభారం పడిందంటూ, ఇదేమిఖర్మ అంటూ ప్రజలను ఉత్తేజపరిచారు. మరలా సిఎంగా చంద్రబాబును గెలిపించుకుంటేనే అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో ఉంటాయని, రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపినేతలు కొర్రురామమూర్తి, శ్యామలవరలక్ష్మి, కొర్రుపుల్లారావు, పొటుకూరి సన్యాసిరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే 175 స్థానాల గెలుపు సాధ్యం

### మండల వైసిపినేతల సమావేశంలో ఎంపిపి రమేష్


కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త



సమిష్టికృషితోనే పార్టీబలోపేతమై రాష్ట్రంలో 175అసెంబ్లీస్థానాలు గెలుపుసాధ్యమై మరలా పార్టీ అధికారంలోనికి వస్తుందని మండలవైసిపినేత, ఎంపిపి బడుగురమేష్ పార్టీశ్రేణులకు దిశానిర్ధేశం చేసారు. సోమవారం మండలకేంద్రంలో వైసిపిప్రజాప్రతినిధులు, నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ 175 అసెంబ్లీస్థానాల గెలుపేధ్యేయంగా ముందుకుసాగుతున్న పార్టీఅధిష్టానికి ప్రతీఒక్కరూ సహరించాలన్నారు. ప్రస్తుతం సాగుతున్న సంక్షేమ,అభివృద్ధిపథకాలను ప్రతీఒక్కనేత ప్రజలకు వివరించాలన్నారు. వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రతిపౌరునికి తెలియజేసి తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, కొప్పురాజులమ్మ, గాడిసత్యనారాయణ, ముసిలినాయుడు, సోమన్నదొర, వనం బాబు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

మాకవరపాలెం డిసెంబరు 12 ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావ ంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయాలని జనసేన నర్సీపట్నం నియోవర్గ ఇన్‌చార్చి రాజాన సూర్యచంద్రం డిమాండ్ చేశారు. సోమవారం మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు తడిసి పాడైన వరి పంటను అయన పరిశీలించారు. దీనిలో భాగంగా జి.కోడూరులోని రైతులతో కలిసి పంటపోలాల్లో అయన తన కార్యకర్తలతో కలిసి నేరుగా పరిశీలించారు. ఈ సందర్బంగా వచ్చిన జనసేన నాయకులకు రైతులు తూఫాన్ ప్రభావంతో తడిసి పాడైన వరి పంటను చూపించి అవేధన వ్యక్తిపరిచారు. ఈ సందర్బంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయానికి పకృతి కన్నెర్రచేయడంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయినట్లు తెలిపారు. ఇటువంటి విపత ్కర పరిస్థితిల్లో రైతులను ప్రభుత్వం వెంటనే స్పంధించి తక్షణ సహాయం అందించాలని సూర్యచంద్ర డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మాకవరపాలెం మండల జనసేన అధ్యక్షులు కర్రి సురేష్ నాయకులు సేనాపతి శేషు నమ్మిరమణరాజు సంతోష్ అచ్చినాయుడు అప్పారావు నానాజీ నాతవరం మండల నాయకులు మాకిరెడ్డి కెంకటరమణ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జిపిడిపిపై ప్రారంభమైన శిక్షణా తరగతులు

కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త



గ్రామపంచాయితీ మరియు మండలపరిషత్ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు,చర్యలుపై యాక్షన్‌ప్లాన్ తయారీకిగాను సోమవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శిక్షణాతరగుతులు ప్రారంభించారు. ఎంపిపి బడుగురమేష్, ఎంపిడిఓ మేరీరోజ్, ఇఒనిఆర్డీ ఆర్‌పినాయుడు, వైస్‌ఎంపిపిలు అప్పవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎంఇఓ బోడంనాయుడు , పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు ఇతర అధికారులు పాల్గొన్న ఈ శిక్షణాతరగుతుల్లో గ్రామాల, మండల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులనుగుర్తించాలన్నారు. ఈ గుర్తించిన పనులతో 2023-24యాక్షన్‌ప్లాన్ తయారు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల, మండల అభివృద్ధికి ఈ యాక్షన్‌ప్లాన్ ఎంతో దోహదం చేస్తుందని ఎంపిపి బడుగురమేష్, ఇతరప్రజాప్రతినిధులు, అధికారులు అభిప్రాయపడ్డారు.

## ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే పంచాయితీల అభివృద్ధి

మాకవరపాలెం డిసెంబరు 12 ప్రభాతవార్త



పంచాయితీలు అన్నిరంగాల్లో అభివృద్ధివైపు చెందాలంటే ప్రత్యేక ప్రణాళిక అవసరమని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి,సర్పంచ్‌లకు ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సర్పంచ్‌లు ఎంపిటిసి వంటి స్థానిక నాయకులు కలిసి ఒక ప్రణాళిక ప్రకారం పనులకు శ్రీకారం చుడితే పంచాయితీ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా రాచపల్లి పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ జెడ్పీటిసి సభ్యులు పెట్ల సత్యవేణి వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా

### విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ



గొలగొండ డిసెంబర్ 12,ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవానాపై పటిష్టమైన నిగా ఉందని నియంత్రించేందకు చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విశాఖరేంజ్ డిఐజి హరికృష్ణ అన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి గౌతమి శాలినితో కలిసి సంతర్సించారు. అనతరం స్టేషన్ పరిశీలించి స్థానిక పరిస్థితులు,ప్రదాన అంశాలను అడిగారు. అలాగే గంజాయి అక్రమ రవాణా అరికట్టేట్లు,నియంత్రించాలన్నారు. అలాగే యువత సరైన మార్గంలో పయనించేలా చూడాలన్నారు. చిన్నచిన్న సరదాలకు భవిష్యత్ పాడుచేసుకోవద్దని మంచి అలోచనతో ముందకు నడిచేలా తగిన సూచనలు సలహలు ఇవ్వాలన్నారు. అలగే స్టేషన్ రికార్డులను తనిఖీ చేసారు. స్టేషన్ సిబ్బందికి తగిన సూచనలు అందిచారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రవీణ్‌కుమార్,ఎస్ఐ నారాయణరావు,సిబ్బంది పాల్గోన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలను చేసిన పోలీసులు



రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

సోమవారం రాజవొమ్మంగిమండలం దూసరపాము.. లబ్బర్తి ఆర్‌అండ్‌బి రోడ్డు జంక్షన్ వద్ద రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆద్వర్యంలో పోలీసులు విస్రృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, రికార్డులు వెంట ఉంటాలని ఎస్ఐ అవగాహన కల్పించారు. ఆటోలు, ప్రవేటు రవాణా వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్, కానిస్టేబుల్ చంద్ర, ఎపియస్‌పి పోలీసులు విధులను నిర్వహించారు.

## రూ.2కోట్ల మహిళా సంఘ రుణాలు వసూలు లక్ష్యం : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య ద్వారా 2016 సం.లో ట్రైబుల్ సబ్‌ప్లాన్, స్త్రీనిధి పథకాల ద్వారా రుణాలను పొంది నేటికి చెల్లించని రూ.2 కోట్ల బకాయిలు వసూలు వేగవంతంగా పూర్తి చేయాలని ఏపియం ఆదినారాయణ వెలుగు సిసిలను ఆదేశించారు. సోమవారం రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో సిసిలతో సమావేశాన్ని ఏపియం నిర్వహించారు. ఉర్లాకులపాడు, వెలగలపాలెం, చిన్నయ్యపాలెం, లాగరాయి విఒల పరిధిలో రుణ బకాయిలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈఏడాది 500 సంఘాలకు రూ.15 కోట్లు బ్యాంక్ రుణాలను ఇవ్వడం జరిగిందని ఏపియం ప్రభాతవార్తకు తెలిపారు. ఈకార్యక్రమంలో సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, ఆదినారాయణ, నానిబాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

## పురుగులు మందు తాగిన ఆటోడ్రైవర్ మృతి



రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

వివాహేతర సంబంధం వద్దని భార్య భర్తలు మద్య తరుచూ గొడవలు జరుగుటంతో తట్టుకోలేక పురుగులు మందు త్రాగిన ఆటో డ్రైవర్ కె.రవికుమార్ మృతి చెందినట్లు రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన పిర్యాదుపై ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అడ్డతీగల మండలం తుంగమడుగుల గ్రామానికి చెందిన పి.భారతి అను నేను 9.సం. క్రితం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన కుడుముల రవికుమార్ (32)తో వివాహం అయ్యి, ఒక అమ్మాయి, ఒక అబ్బాయి సంతానం కలిగారని పిర్యాదులో పేర్కొంది. నేను వ్యవసాయ కూలీ పని, నాభర్త ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నామని, నాభర్త వేరొక అమ్మాయితో అక్రమ సంబంధం ఉండటం వల్ల మాఇద్ధరికీ తరచుగా గొడవలు జరుగుచున్నట్లు తెలిపింది. నేను ఆఅమ్మాయితో వద్ధని చెప్పినా వినలేదని, ఈమద్య మరలా నాభర్త ఆఅమ్మాయి దగ్గరకి వెళ్ళుచున్నాడని అడుగగా దానిపై నాభర్త రవికుమార్ మనస్థాపం చెంది ఈనెల 9తేదీన సుమారు 12 గంటలకు రాజవొమ్మంగి గ్రామశివారున గడ్డి మందు త్రాగి వాంతులు చేసుకొనుచుండగా నాభర్త స్నేహితుడు చూసి మాకు చెప్పాడని పిర్యాదులో తెలిపిందన్నారు. నేను వెళ్ళి గడ్డి మందు త్రాగిన నాభర్తను వెంటనే చికిత్స నిమిత్తం రాజవొమ్మంగి పిహెచ్‌సికి ఆటోలో తీసుకుని వెళ్ళామని భారతి పేర్కొన్నదన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యులు ప్రదమచికిత్స చేసి ఏలేశ్వరం గవర్నమెంట్ ఆసుపత్రికి పంపారని, అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసారని పిర్యాదులో పేర్కొన్నదన్నారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ 10 తేదీ రాత్రి 9గంటలకు తన భర్త రవికుమార్ చనిపోవడం జరిగిందని పి.భారతి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసామన్నారు. 12 తేదీన అదే ఆసుపత్రిలో కుటుంబీకులు సమక్షంలో శవపంచనామాను నిర్వహించామన్నారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో భారతి పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఏపీపిఆర్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

నక్కపల్లి,డిసెంబర్12,పభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ నక్కపల్లి సమితి యూనిట్ ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ ్యక్షులుగా డివిఎస్ రాజ్‌కుమార్ డాన్ ఉపాధ్యక్షులు ఎ.ఎ.ఎ.. ఖాన్,ఎస్.వి శ్రీనివాస్, సంయుక్త జి. అప్పారావు, కోశాధికారిగా కె. గిరిజా జ్యోతి, జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా బి.లక్ష్మణరాజు, జి. శా ్యమ్యూల్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను మినిస్ట్రీరియల్ ఎంప్లాంయాస్ అసోసియేషన్ నాయకులు వి.రమణబాబు, జి.ఎల్.నర్సింగరావులు నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సీతారామరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.రామకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికైన సంఘం ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా విఆర్వోల సంఘంలో నక్కపల్లికి చోటు

నక్కపల్లి,డిసెంబర్12,పభాతవార్త:



అనకాపల్లి జిల్లా విఆర్వోల సంఘంలో నక్కపల్లికి చోటు దక్కింది. మండలంలోని పెదతీనార్ల విఆరో ్వగా పనిచేస్తున్న కొప్పిశెట్టి చిట్టిబాబుకు కార్యనిర్వాహణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబును జిల్లా అధ్యక్షులు రామకాసు, కార్యదర్శి వెంకట అప్పారావులు సత్కరించారు. రాష్ట్రం గౌరవ అధ్యక్షులు ఈర్లె శ్రీమూర్తి లతో పాటు పలువురు విఆర్వోలు చిట్టిబాబును అభినందించారు. ఈ సందర ్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, విఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.

## లోన్ యాప్‌ల అరాచకాలను అణిచి వేయండి

### రాజ్యసభ జీరో అవర్‌లో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

ప్రభాతవార్త, విశాఖపట్నం



తక్షణ రుణం పేరుతో ఇన్‌స్టాంట్ లోన్ యాప్‌లు సాగిస్తున్న అరాచకాలు, వేధింపులు, బలవంతపు వసూళ్ళను అణిచి వేయాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ జీరో అవర్‌లో సోమవారం ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ఆర్థిక అవసరాలతో ఇబ్బందులు పడే అమాయకులకు తక్షణమే రుణం ఇస్తామంటూ లోన్ యాప్‌లు ఆకర్షిస్తాయి. లోన్‌కోసం ఈ యాప్ ద్వారా రిక్వెస్ట్ చేసిన వారి ఫోన్ నుంచి సున్నితమైన మెసేజ్‌లు, కాంటాక్ట్స్, ఫోటోలు, వీడియోలను సేకరించి వారికి రుణం మంజూరు చేస్తారు. రుణం మొత్తం చెల్లించిన తర్వాత కూడా అధిక మొత్తంలో వడ్డీ, ఇతర చార్జీలు బకాయిపడినట్టుగా చూపిస్తారు. బకాయిలు చెల్లించడానికి నిరాకరించే రుణ గ్రహీతలను బ్లాక్ మెయిల్ చేస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడటం ఈ లోన్‌యాప్‌లు అవలంభించే విధానమని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ లోన్‌యాప్‌లు అత్యధికంగా చైనా నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆమోదం లేకుండానే ఈ లోన్ యాప్‌లు యధేచ్ఛగా తమ అక్రమ ఫైనాన్స్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఇలాంటి లోన్ యాప్‌ల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, నిర్బంద వసూళ్ళ కారణంగా రుణ గ్రహీతలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు వెలుగు చూడటంతో ప్రభుత్వం వెంటనే లోన్ యాప్ ఏజెంట్లను అరెస్ట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంది. ఇలాంటి సైబర్ నేరాల విషయంలో తక్షణమే స్పందించేందుకు వీలుగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించింది. ఇన్‌స్టాంట్‌లోన్ యాప్‌లను అణచివేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు సెంట్రల్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో కలిసి పని చేస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు. అయినప్పటికీ ఈ లోన్ యాప్‌ల కార్యకలాపాలు కొనసాగుతూనే ఉన్నాయి. అమాయక ప్రజల జీవితాలతో అవి చెలగాటం ఆడుతున్నాయి. వేధింపులు, బెదిరింపులతో రుణగ్రహీతలను తీవ్రమైన మనోవ్యధకు గురిచేస్తూ అనేక సందర్భాలలో వారు ఆత్మహత్యలకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. కావున ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ మంత్రి స్వయంగా జోక్యం చేసుకుని గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లో వాటిని నిషేధించాలని కోరారు. అలాంటి యాప్‌లు డెవలప్ చేసే వారిని వాటిని ప్రమోట్ చేసే వారిని కఠినంగా శిక్షించాలి. ఫోన్ డేటా ప్రైవసీకి సంబంధించి చట్టాలు, నియమ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అదపురెడ్డి గోవిందరావుకు తోటి ఉద్యోగుల సంఘం ఘన సత్కారం



అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

అభివృద్ధితో ముందుకు దూసుకుపోతున్న మహా విశాఖలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు ఐటీ రంగం పనిచేస్తున్న ప్రజా సంబంధాల అధికారుల సంఘం ఎంపిక అయిన పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా నందు ప్రధాన కార్యదర్శి అదపురెడ్డి గోవిందరావుకి తోటి ఉద్యోగుల సంఘం సభ్యులు శ్రేయాభిలాషులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి బాధ్యతలను ఎన్నో నిర్వహిస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా అదపురెడ్డి గోవింద్‌రావు మాట్లాడుతూ సంస్థ చైర్మన్ డాక్టర్ పి ఎల్ కె మూర్తికి మరియు నేషనల్ వైస్ చైర్మన్ యు ఎస్ శర్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తోటి సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బాధ్యతతో మరింత ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, ప్రభాతవార్త



ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులపై వెంటనే తగినచర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిఆర్ఓ పి.వెంకట రమణ దరఖాస్తులు స్వీకరించారు. డిఆర్ఓ వికలాంగుల వద్దకు స్వయంగా వెళ్లి దరఖాస్తులు స్వీకరించారు. ఈ స్పందనకు 176 అర్జీలు వచ్చాయి.

## బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### -వైకాపా ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తాం

### : రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర



అనకాపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలు మేరకు అనకాపల్లి పట్టణం, 81వ వార్డు గవరపాలెంలోని స్థానిక దిబ్బవీధి, నాగేంద్రస్వామి గుడి, యళ్ళపువీధి, ప్రాంతాల్లో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్స్ ఇప్పించే కార్యక్రమం చేశారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో బీసీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు తెరిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి మారిశెట్టి శంకరరావు, 81వ వార్డు నాయకులు పీలా రామరావు, యల్లపు జగన్నాధరావు, పీలా శ్రీనివాసరావు, పొలిమేర సన్యాసినాయుడు, సిలపరెడ్డి శ్రీనివాస రావు, శివాజీ వేగి,కృష్ణా కాండ్రేగుల రాము, పీలా రమణరావు, గొర్లె వాసు, ఆల్ల జగన్, కర్రి మహాలక్ష్మినాయుడు, హరి, యల్లపు త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ రిజర్వు అదనపు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రరావు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖపట్నం నగర ఆర్మ్డ్ రిజర్వుకు కొత్తగా మంజూరైనా అదనపు ఏ.సి.పిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశాఖ పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఏ. రాఘవేంద్రరావు ఇది వరకూ రిజర్వు ఇన్‌స్పెక్టర్‌గా నగరం నందు విధులు నిర్వర్తించి పదోన్నతిపై ఏ.సి.పిగా ఒంగోలు నందు విధులు నిర్వర్తించి బదిలీల ప్రాసెస్‌లో జరిగిన ట్రాన్స్‌ఫర్ అదనంగా ఉన్న ఏఆర్ ఏసీపీ పోస్టుకు బదిలీపై నగరానికి వచ్చారు.

## 56వ డెడికేషన్ డే సెలబ్రేషన్స్-2022

### కోరమండల్ ఫెర్టిలైజర్స్

అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



56వ డెడికేషన్ డే సెలబ్రేషన్స్ 2022 సందర్భంగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో అంతర్గతగా నాటిక పోటీలలో రావి నాగేశ్వరరావు రచించిన అనగా అనగా రాగం హాస్యనాటికను ప్రదర్శించారు. అనగా అనగా రాగం నాటిక పర్యవేక్షణ బి.అప్పలరాజు, పిళ్ళా సన్యాసిరావు, అనగా అనగా రాగం హాస్యనాటికలో నటించిన నటీనటులు సహారావుగా ఎస్టిటి నాయుడు, అప్పలస్వామిగా వి.రాము, కోయదొరగా బి.అప్పలరాజు, వాస్తుప్రభాకర్‌గా వై.శ్రీనాథ్, డాక్టర్‌గా ఎస్ గణేష్, గణలక్ష్మిగా మాత్యదేవి, నరేంద్రుడు జరిగింది. సంగీతం రాజు, అనగా అనగా రాగం హాస్యం నాటికకు పలువురి బహుమతులు, అంతర్రాష్ట్ర నాటిక పోటీల్లో ఉత్తమ ద్వితీయ ప్రదర్శన, ఉత్తమ దర్శకుడు, కోయదొరకు కనిషనేషన్ వాస్తు బ్రహ్మకు జ్యూరీ, బహుమతులు వచ్చాయి. ఈ నేపథ్యంలో నటికల్లో నటించి అవకాశం కల్పించిన నటి మాత్యదేవి ఈ సందర్భంగా గురువులు పిళ్ళా సన్యాసిరావుకు కోరమండల్ ఫెర్టిలైజర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాత్యక కల్చరల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగదల్‌పూర్ స్టేషన్‌ను సందర్శించిన డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి

విశాఖపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



డివిజనల్ రైల్వే మేనేజర్ వాల్టేయిర్ అనూప్ సత్పతి జగదల్‌పూర్ స్టేషన్, కాలనీ, రైల్వే సైడింగ్, రన్నింగ్ రూమ్, రైల్వే ఇనిస్టిట్యూట్ మొదలైన వాటిని సోమవారం తనిఖీ చేశారు. స్టేషన్లో ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. జగదల్‌పూర్‌లో డిఆర్ఎం భారీ తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లో కా ్యటరింగ్ యూనిట్లు, వెయిటింగ్ హాళ్లు, రైల్వే కార్యాలయాలు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. జగదల్‌పూర్ స్టేషన్‌లోని హెల్త్ యూనిట్, క్రీడా సౌకర్యాలు, రైల్వే కాలనీని కూడా ఆయన పరిశీలించారు. కాలనీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయగల వారి మనోవేదనలు, అవసరాలు తెలుసుకోవడానికి అతను కాలనీ ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యారు. తన తనిఖీ సమయంలో డిఆర్ఎం ప్రయాణీకులతో సంభాషించి, సౌకర్యాలపై వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. సర్వీస్ ప్రొవైడర్లు, కస్టమర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో ఆయన సంభాషించారు. వారి సలహాలు, సూచనలు, ఫిర్యాదులను సావధానంగా విని, వీలైనంత వరకు సమస్యలను పరిశీలిస్తామని లేదా సంబంధిత అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేటర్) ఎకె మహారాణా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (వెస్ట్) డి.సత్యనారాయణ, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్‌కె పాత్ర, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఇతర అధికారులు ఉన్నారు.

## విజయవాడకు సైకిల్‌పై యాత్ర



ఆరిలోవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

విజయవాడ శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు విశాఖపట్నం నుండి విజయవాడకు సైకిల్ పై యాత్ర చేపట్టారు. స్థానిక తోటగురువు ప్రాంతానికి చెందిన గురు భవాని పీతల పైడి రాజు ఆధ్వర్యంలో ఎనిమిది మంది భవాని మాలలు ధరించి 41 రోజులు అమ్మవారి దీక్ష పూర్తిచేసుకుని సోమవారం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు సైకిల్ పై యాత్రను ప్రారంభించారు. నాలుగు రోజులు పాటు సాగే ఈ సైకిల్ యాత్ర గత పది సంవత్సరాలుగా రపతి ఏడాది సైకిల్ పై ప్రయాణించి అమ్మవారి సన్నిధికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటామని గురు భవాని పీతల పైడిరాజు తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాఖపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ప్రముఖ సంఘ సేవకులు, ద్రోణంరాజు, శ్రీవత్సావ్ శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్‌లో చదువుతున్న 10వ తరగతి పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవ్వాలని, తద్వారా వివేకనంద సంస్థ వారికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఇంకా ఏమైనా అవసరమైతే, తాము అందించడానికి, ముందుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు భానోజీరావు మహిళా సభ్యులు నాగమణి, సుజాత, ఉమాదేవి, ట్యూషన్ విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

## జిల్లాలో గర్భిణులు, బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం

### -మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఎన్.సీతామహాలక్ష్మి

అనకాపల్లి, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా పౌష్టికాహారం అందించబడుతున్నట్టు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎన్.సీతామహాలక్ష్మి తెలిపారు. నియమిత రోజుల్లో అన్నం గుడ్డు ఆకుకూర పప్పు, ఎగ్ ఫ్రైడ్ రైస్ కూరగాయాలతో సాంబారు, బీరసొరకాయలు, మునగాకు, పాలకూర, పాలు అందజేస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా 6 గిరిజన సబ్ ప్లాన్ మండాలల్లో రక్తహీనత తగ్గించేందుకు వేరుశనగ బెల్లం, చెక్కిరాగి పిండి బెల్లం ఎండు ఖర్జూరం అరకేజీ చొప్పున అందజేస్తున్నామన్నారు. రూరల్ అర్బన్ మండలాల్లో రాగిపిండి, జొన్నపిండి, అటుకులు కేజీ చొప్పున సరఫరా చేస్తున్నట్టు వివరించారు. 3వాళ్ళ సంవత్సరంలోపు వయసున్న పిల్లలకు బాలమృతం ప్యాకెట్‌తో పాటు పాలు గుడ్లు టిహెచ్ఆర్‌గా ఇస్తున్నట్టు చెప్పారు. గర్భిణులు బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి మెనూ ప్రకారం వండి మధ్యాహ్నం భోజనం చేసి వెళ్లాలని చెప్పారు. మహిళలు పిల్లలు సక్రమంగా భోజనాలు చేస్తున్నది లేనిది సూపర్వేజర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లయితే ఫోన్ నెంబర్ 9440392528కు లేదా 92493294 నంబర్‌కు తెలియజేయాలన్నారు.

## కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టనున్న పి.జగన్మోహన్‌రావు

### కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ వెల్లడి

విశాఖపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు (శ్రీకాకుళం) ఎన్.ఎస్.రెడ్డి (తిరుపతి) ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించనున్నారని కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ తెలిపారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించేందుకు అంగీకరించారని చెప్పారు. నూతన అధ్యక్షుని సూచనల మేరకు పది మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసి నియమిస్తామని తెలిపారు. నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ -2022-24 సం.కు సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నూతన కార్యవర్గంలో హక్కుల పరిరక్షకులతో పాటు సేవాభావం కలిగిన వ్యక్తులను నియమిస్తున్నామని తెలియజేశారు. తమ బైలాస్ ప్రకారం అన్ని కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థగా పనిచేస్తున్నామని శ్యాం ప్రసాద్ తెలియజేశారు. ప్రజల్లో తమకు గల హక్కులపై అవగాహన కల్పించేందుకు అనేక ప్రాంతాల్లో విస్తృతంగా సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఎందరో మేధావులు, న్యాయ నిపుణులు హాజరై మానవ హక్కుల గురించి సమగ్రంగా తెలియజేస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రజలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించిందని తెలిపారు. ఆ హక్కులకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా నిత్యం ఏదో ఒకచోట మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. బాధితులకు అండగా ఉండి వారి హక్కుల పరిరక్షణకు తాము కృషి చేస్తున్నామని మంత్రి శ్యాం ప్రసాద్ తెలియజేశారు. బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా ప్రభుత్వం త్వరలో చూపాలని డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో కౌన్సిల్ ప్రతినిధులు అబ్దుల్ సత్తార్, కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 46 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్.శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా అడ్మిన్ ఏడిసిపి ఏమార్కేరాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తలు గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 46 ఫిర్యాదులను అందజేశారు.



## టాలెంట్ హంట్ విశాఖ మంథన్-2022 సంగీత కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



టాలెంట్ హంట్ విశాఖ మంథన్ -2022 సంగీతం, నృత్య కార్యక్రమం ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. డివిజ న్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 200 మందికి పైగా ఔత్సాహిక రైల్వే పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 ఏళ్ల లోపు, 13 నుంచి 15 ఏళ్లు, 16 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు గల వివిధ విభాగాల్లో పోటీలు జరిగాయి. పిల్లల మధ్య పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులను ముఖ్య అతిధి అనూప్ కుమార్ సత్పతి, డివిజినల్ రైల్వే మేనేజర్ అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్స్ సమక్షంలో పారిజాత సత్పతి, కవితా గుప్తా, మధుమిత సాహు ప్రియాంక శ్రీదేవి, డివిజినల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి, సుధీర్ కుమార్ గుప్తా, మనోజ్ కుమార్ సాహూ హాజరయ్యారు. ముగింపు వేడుకల్లో విద్యార్థులు శాస్త్రీయ నృత్యం, గానం, సంగీత వాయిద్యాలలో అద్భుతమైన ప్రదర్శనలు అందించారు. ప్రేక్షకులు, తల్లిదండ్రులు, సంరక్షకులను అలరించారు. ఈ ముగింపు వేడుకను బ్రాంచ్ అధికారులు, సిబ్బంది, సభ్యులు చూశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రంగా మెమెంటో, పార్టిసిపేటింగ్ సర్టిఫికేట్ అందించారు.

## తానా దివ్యాంగుల దక్షిణ భారత క్రికెట్ కప్

### తెలంగాణాపై తమిళనాడు ఘన విజయం



రుషికొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తానా ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రికెట్ మైదానంలో ఈనెల 9వ తేదీ నుంచి జరుగుతున్న దివ్యాంగుల దక్షిణ భారత క్రికెట్ కప్ 2022 పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. సోమవారం తెలంగాణా, తమిళనాడు జట్టు మధ్య జరిగిన పోటీలో తమిళనాడు జట్టు తెలంగాణా జట్టుపై 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టపోయి 169 పరుగులు చేసింది. తమిళనాడు జట్టులో రాజాదురై 49 పరుగులు చేసి అర్ధ సెంచరీకి చేరువగా వచ్చి నాటౌట్‌గా నిలిచాడు. సమాధానంగా బ్యాటింగ్ ప్రారంభించిన తెలంగాణా జట్టును తమిళనాడు బౌలర్లు కట్టడి చేయడంతో నిర్ణీత 15 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి కేవలం 74 పరుగులు మాత్రమే చేశారు. సోమవారం మధ్యాహ్నం జరిగిన మరోపోటీలో కర్ణాటక జట్టు 10 వికెట్ల తేడాతో తెలంగాణా జట్టుపై ఘన విజయం నమోదు చేసింది. నిర్ణీత 12 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి తెలంగాణా జట్టు కేవలం 42 పరుగులు మాత్రమే చేయడంతో కర్ణాటక జట్టు కేవలం 3.5 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 44 పరుగులు సాధించి విజయం కైవసం చేసుకుంది. దీంతో తమిళనాడు, కర్ణాటక జట్లు మంగళవారం జరిగే ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.

## జగన్‌రెడ్డి పుణ్యమా అని ఉద్యోగులకు ఆర్థిక సంక్షోభం

### జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతినెల ఒకటో తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చి డిఏలు పెండింగ్ లేకుండా చసి సిపిఎస్ రద్దు వారం రోజుల్లోనే పరిష్కరించి ఉద్యోగులతో ఫ్రెండ్లీగా మంచి ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పిన జగన్‌రెడ్డి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు వైసీపీ సంవత్సరాలు కావస్తున్న ప్రతి నెల జీతాల ఏ తేదీన వస్తాయో తెలియలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని సకాలంలో జీతాలు రాకపోవడంతో ఈఎంఐలు నిత్యవసర వస్తువులు పాలు గ్యాస్ కాయకూరలకు చెల్లించవలసిన బకాయిలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం గణనీయంగా పెరుగుచున్న అప్పులు విషయంలో భారతదేశంలో ఏ రాష్ట్రం ఇంత దిగజారి అప్పులు చేయలేదని నెలకు సుమారు 12వేల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవీ విరమణ చేసిన వారికి చుక్కలు చూపిస్తున్నారని ఈ ఆదాయం అంతా జగన్‌రెడ్డి సిండికేట్ కి చేరుతుందని ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్న ఎందుకు ఆర్థిక మాంధ్యం అని నాగజగదీష్ అన్నారు. రాష్ట్రీయప్తంగా ఉద్యోగులకు 1000 కోట్లు మేరకు వేతనాలు, 800 కోట్లు పింఛనీదారులకు, 200 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించవలసి ఉందని ఉద్యోగులు ఒకనెల రెండు మూడు నెలలు ఓపికతో భరిస్తున్నామని ఇది ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం కాలం గడిచిపోయిన వారు దాచుకున్న పిఎఫ్ సొమ్ము తదితర ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదని ఏళ్ళు గడుస్తున్నా మాజీ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని సుమారు వీరికి చెల్లించవలసిన 22వేల కోట్లు ప్రభుత్వం దారి మళ్ళించిందని ఉద్యోగుల ఆందోళన చేసిన దానిపై తొమ్మిది మాసాల నుండి డిఏ బయాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ జీవోల కాలపరిమితి గడువు ముగిసిపోయిన ఆర్థిక మంత్రి విద్యాశాఖ మంత్రి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.1998లో సెలెక్ట అయిన అర్హులైన ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హామీ ఇచ్చి ఫైల్ పై సంతకం చేసి ఆరుమాసాల గడుస్తున్న వారికి పోస్టింగులు ఇవ్వకపోవడం జగన్ నియంతృతపాలనకు నిదర్శనకు ఏఎం పై మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిల జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవ రత్న అందుకున్న అభిషేక్

అల్లిపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ఆదరణ వెల్ఫేర్ సొసైటీ అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ నగరానికి చెందిన దైవ సేవకుడు, సోషల్ వర్కర్, అమేజింగ్ లవ్ మినిస్ట్రీస్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాదరి అభిషేక్‌బాబుని విశిష్ట సేవ రత్న పురస్కారం 2022 అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ గొట్టుముక్కలా చిన్నకేశవులు మాట్లాడుతూ సామాజానికి మేలుకొలుపు, సమాజసేవ చేస్తున్న అభిషేక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, టైటస్, మైనారిటీ ఆఫీసర్ జానవెస్లీ తదితరులు సమాజ సేవకలు అమేజింగ్ లవ్ టీం వారు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సమాజ సేవకుడు అభిషేక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విశిష్ట సేవ రత్న పురస్కారం అందుకున్న అభిషేక్‌ని చూసి విశాఖకు విజయం అంటూ చాలామంది సంతోషించారు.

## వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ బటన్ పైనే నొక్కండి

### వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించండి

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలన్నీ గడప చెంతకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజల వద్దకే పాలనను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యం అవుతుందని దాని కోసమే గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారని భాగ్యలక్ష్మి చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం వెంట వెంటనే జరిగిపోతుందని భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామ సచివాలయ వ్యవస్థను భారతదేశమంతటా అన్ని రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రస్తుతం చర్యలు జరుగుతున్నాయని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిపై అధ్యయనం చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతంలో ఎన్నడూ చూడని విధంగా ప్రభుత్వ పథకం అందని సుదూర గ్రామాలకు కూడా నేడు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఇన్నాళ్లా చూడనటువంటి సంక్షేమ పాలనను ఇప్పుడు చూస్తున్నామని భవిష్యత్తులో ఇంతకు మించిన ఉత్తమ పాలన చూడాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యేలా ఫ్యాన్ బటన్ పైనే ప్రతీ ఒక్కరూ నొక్కాలని ఆమెపిలుపునిచ్చారు. పాడేరు మండలంలో గొండెలి, లంపిలి, పిల్లి పుట్టు, పంచడి గొది, లింగాపుట్టు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించే ప్రయత్నం చేశారు. దీనిలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 4987 గడపలను శాసనసభ్యులు సందిర్శంచారు. ఈ సందర్భంగా ఆమె మాటా్లడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలుగా పేద ప్రజలను ఆదుకునేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ రోజు పర్యాటకంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలవడం అనేది శుభపరిణామం అని తెలిపారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శవంతమైన రాష్ట్రం తీర్చి దిదే ఒదుకు జగన్మోహన్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆంధ్రప్రదేశ్‌ను ప్రథమ స్థానంలో ఉంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ బటన్ నొక్కి జగన్మోహన్ రెడ్డిని సీఎం గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పలాస రాజేశ్వరి, స్థానిక నాయకులు పలాసి రామారావు, పలాసి కోటేశ్వరరావు, పాడి సింహాచలం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఎం సరస్వతి మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచులు వంతల రాంబాబు, వనుగు బసవన్న దొర, సోమెలి లక్ష్మణరావు, గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, ముదిలి సుబ్బమ్మ, దూసురు సన్యాసిరావు, కుంతురు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు సీదరి మంగళన్న దొర, మినుములు కన్నా పాత్రుడు, సేరగం దరమూర్తి, తమర్భ వెంకటేశ్వర్లు, గొణిలి సర ్పంచ్ పలాసి రొజ్జిమ్మ, పలాస సింహాచలం, గల్లేని లింగమూర్తి, తమర్భ బాబుల నాయుడు, సోమెలి సూర్యకుమార్, కె.నాగేంద్రకుమార్, ఎ.నాగేష్, గబ్బాడ రాజారావు, లోవరాజు, పలాసీ కొండబాబు, కె.సోంబాబు, మహిళా నాయకులు కోడా సుశీల, కిముడు కొండమ్మ, కిముడు చిన్ని పాల్గొన్నారు.



## టీచ్ టూల్ క్లాస్ రూమ్ బేస్డ్ అబ్జర్వర్ స్పెల్-2 శిక్షణా కార్యక్రమం



భీమునిపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

టీచ్ టూల్ క్లాస్ రూమ్ బేస్డ్ అబ్జర్వర్ స్పెల్-2 తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ, భీమునిపట్నం నందు సోమవారం ప్రారంభమైంది. విశాఖపట్నం జిల్లా లోని ఆనందపురం భీమిలిపట్నం పద్మనాభం మండలంలో పని చేస్తున్నటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు హజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని డైట్ కళాశాల ప్రధానాచార్యులు యు.మాణిక్యం నాయుడు ప్రారంభించారు. దీనిలో భాగంగా శిక్షణార్థులను ఉద్దేశించి తరగతి గదిలో ఉపాధ్యాయుని బోధనలోని నాణ్యతను తెలుసుకోవడానికి, అభివృద్ధి పరచడానికి తద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్‌గా జి.రవి, ఎస్.త్రినాధరావులు వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ అధ్యాపకులు ఎస్.కె. అల్లా ఉద్దీన్, జె.మాధవి, పి.హరిణి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత

### సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి డిసెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం స్థానిక ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధుల బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. మండలంలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందేలాగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలో జరిగినటువంటి అభివృద్ధి, సమస్యలపై ఆరా తీస్తూ అన్ని సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నామని మండలంలో ఉన్నటువంటి ప్రతి అంశాన్ని ఎమ్మెల్యేకు చేరవేస్తున్నామని అన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహాశీల్దార్ రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, పిఓపిఆర్డి పాపారావు, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేముడు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వసుపరి ప్రసాద్, 16 పంచాయితీల సర్పంచులు, ఎంపిటీసీలు, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

రంపచోడవరం, డిసెంబరు 12ప్రభాతవార్త



స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో సోమవారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం ఐటిడిఏ, ఎపిఓ జనరల్, సిహెచ్ శ్రీనివాసరావు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ఎపిఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే ఆదేశాల మేరకు ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలు, వ్యక్తిగత సమ స్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యల దరఖాస్తులను సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించడం జరిగిం దని ఆయన పేర్కొన్నారు. ఈవారం సుమారు 53 దరఖాస్తులు రావడం జరిగిందని ఏపీవో తెలి పారు. అదేవిధంగా ఈ వారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన దరఖాస్తులు, మరి కొన్ని దరఖాస్తులు ఉద్యోగాలు అవకాశాలు కొరకు, మరి కొన్ని సమస్యలు వ్యక్తిగత సమస్యల దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్‌రాజు, ఎండి యూసఫ్, నాగేశ్వరరావు, ఏపిడి వెలుగు, ఏ.శ్రీనివాసరావు, డిఎల్‌డి ఓ.కె.కోటేశ్వరరావు, ఎస్ఓ. వి.కబోధి, ఏడిఎం అండ్ హెచ్‌వో డా.అనూష, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు డా. గోపిక, డా.సతీష్, పీహెచ్ఓ, కె.చిట్టిబాబు, సిడిపిఓ, సంధ్యారాణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, సాయిసతీష్, దుర్గాప్రసాద్, అల్లాడి వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి రాంబాబు, ఎడిఎ, సిహెకెవి చౌదరి, తహాశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో, ఎంవిఆర్ కుమార్ బాబు, జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశం, సీనియర్ మేనేజర్ ఎంఎన్ రాజారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ బి.కిషోర్, ఏజెన్సీ డీఈఓ కార్యాలయం సూపరింటెండెంట్ ఎంవివి.రమణ, డివిజినల్ సివిల్ సప్లై అధికారి, సి.శ్రీహరి, ఏవో ఎంసావిత్రి, ఏఎంఓ రామకృష్ణ, డిప్యూటీ తహాశీల్దార్, తహాశీల్దార్ రామకృష్ణ, తాతారావు, రవీంద్రబాబు, చైతన్య బాబు, విశ్వనాథం, లీగల్ సెల్ న్యాయవాది ఎవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేస్తా : గొల్లంగి ఆనందబాబు

పీఎం పాలెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



నమ్మి నాకు ఇచ్చిన ఏ పదవినైనా శిరసా వహించి పార్టీ ప్రతిష్టకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందుకు నడిపించానని దానిని పరిగణలోకి తీసుకుని భీమిలీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు సూచనమేరకు రాష్ట్ర టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర తనను రాష్ట్ర కాపు, గాజులకాపు, కొప్పుల వెలమ, కురాకుల పొందర వంటి వెనుకబడిన కులాల రాష్ట్ర సాధికార కమిటీలకు కో ఆర్డినేటర్లుగా నియమించారని రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు పేర్కొన్నారు. పైన తెలిపిన వర్గాలతో కలిసి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని తనను నమ్మి ఈ బాధ్యతను అప్పగించినందుకు కొల్లు రవీంద్రకు కోరాడ రాజబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 26న స్వ.వంగవీటి మోహన్‌రంగ వర్ధంతి సభ



పీఎం పాలెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈ నెల 26న జరగబోయే స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సభకు సంబంధించి సోమవారం ఉదయం ఓ హెటల్లో మాజీ రాష్ట్రమంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వంగవీటి మోహన రంగకు నివాళులర్పించి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదే బాలాజీ మాట్లాడుతూ రాధ రంగా రాయల్ అసోసియేషన్ ఒక కాపు కులానికి సంబంధించినది కాదని ఇందులో కాపు శెట్టిబలిజ ఎస్సీ ఎస్టీ తదితర కులాలు కూడా ఆర్గనైజేషన్లుగా ఉన్నాయని అలాగే కొంతమంది నాయకులు కాపులలో ఐక్యత లేదని కాపులను చిన్నచూపు చూస్తున్నారని వారందరికీ తెలియజేయాలని ఈ బహిరంగ సభ ఉద్దేశమన్నారు. పద్మశ్రీ డా.ఎస్.వి ఆదినారాయణరావు, డా.దయతిరుమలరావు, రామ్ జోగి, గత కీర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

## బీజేపీ మండల పార్టీ కార్యాలయం ప్రారంభం

జి.మాడుగుల, డిసెంబర్ 12 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలంలో సోమవారం బీజేపీ పార్టీ మండల కార్యాలయాన్ని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఇన్‌చార్జి పరుసు రామారాజు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల ప్రవాస్ యోజనలో భాగంగా జీ మాడుగుల మండలంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలం బీజేపీ పార్టీ బలోపేతం దిశగా పార్టీ శ్రేణులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రతి పంచాయితీలో బీజేపీ కార్యకర్తలను వచ్చే ఎన్నికల కోసం సన్నద్ధం చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీకి ప్రత్యమ్నాయంగా బీజేపీ పార్టీ ఉందన్నారు. మండలంలోని బీజేపీ కమిటీలు, వివిధ మోర్చలు, బూత్ కమిటీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణరావు, ఎస్టి మోర్చా జోనల్ ఇన్‌చార్జి కురుస రాజారావు, బీజేపీ మండల అధ్యక్షులు వాసది సుబ్బారావు, మండల ఇన్‌చార్జి నందోలి తదితరలు ఉన్నారు.

### అసిస్టెంట్ బ్యూటీషియన్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులకు

## అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

అడ్డతీగల, డిసెంబరు12, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజవర్గంలో రంపచోడవరంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అసిస్టెంట్ బ్యూటీషియన్ కోర్సు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సు విభాగాలలో శిక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ దరఖాస్తులు కోరుచున్నదని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.రోహిణి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 13వ తేదీ నుండి స్థానిక రంపచోడవరంలో గల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఇంటర్వ్యూలకు హజరవ్వాలని తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణా కాలం 60 రోజులు ఉంటుందని, 18 సం.ల నుండి 30 సం.ల వరకు గల స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని, అసిస్టెంట్ బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణకాలం 90రోజులు ఉంటుందని దీనికి కేవలం మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిని సంప్రదించాలని తెలిపారు.

## కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్‌ను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్

చింతపల్లి డిసెంబరు12 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్‌ను సోమవారం జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన్ను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ రైతులు ఎలా ఇస్తున్నారు, లైజన్ వర్కర్స్ ఎలా పనిచేస్తున్నారు అనేది రివ్యూ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 180 మెట్రిక్ టన్నుల కాఫీని సేకరించామని ఇంకా ఎక్కువ కాఫీని కొనుగోలు చేస్తామని ఈ సంవత్సరం కన్నా వచ్చే సం.లో ఎక్కువ కాఫీని కొనుగోలు చెయ్యాలన్నారు. కేజి కాఫీని రూ.36 చొప్పున రైతులు దగ్గర కొనుగోలు చేస్తున్నామని బోనస్ కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.270 కంటే రైతులు ఎక్కువ అమ్మ కాలు జరపాలని నెంబరు1,2,3, రకాల కొనుగోలు పై డబ్బులు వచ్చే విధంగా రైతులకు కాఫీ బోర్డు ద్వారా ఏర్పాటు చేస్తున్నామని కాఫీరైతులు షావుకారులు మీద ఆధారపడకుండా చెయ్య డానికి ప్రయత్నం చేస్తున్నామని మాక్స్ సొసైటీ, ఇంటర్నేషనల్ బయ్యర్లతో మాట్లాడుతున్నామని పిఓ డైరెక్టర్‌గా ఈ ప్రాజెక్టును పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి శ్రీను, కాఫీ ఎకో పల్పర్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీపై గిరిజనులకు అభిమానం తగ్గలేదు : ఎమ్మెల్యే చెట్టి

హుకుంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



వైఎస్సార్ ప్రభుత్వంపై గిరిజనులకు అభిమానం తగ్గలేదని అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా హుకుంపేట మండలం కోట్నాపల్లి కొత్తవలస బిసాయిపుట్టు బొర్రబాకూరు మత్స్యపురం గ్రామాల పరిధిలోగల 345 గడపలకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపకు సందర్శించి అమ్మా ఎలా ఉన్నారు, జగనన్న పథకాలు అందయ్యా, ఆరోగ్యం ఎలా ఉందంటూ కుశల ప్రశ్నలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. అనంతరం ప్రభుత్వం పరిపాలన గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని గ్రామాలకు తిరిగినా వైసిపి ప్రభుత్వంపై గిరిజనులకు ఆదరాభిమానాలు తగ్గలేదని ఇప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీనే గిరిజనుల అధికం మెజార్టీతో గెలిపించుకుంటారని, గిరిజనులు మనసులో జగనన్న ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాలు వైసిపి పాలన చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నార న్నారు. అయితే అటువంటి ప్రచారాలను నమ్మేస్థితిలో గిరిజనులు లేరని పేర్కొన్నారు. వైసీపీపై ప్రజా వ్యతిరేకత లేదంటూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గతం కంటే ఎక్కువ మెజారిటీ ఖాయమని జోస్యం చెప్పారు. ఎంపీపీ కూడా రాజబాబు, జెడ్పిటిసి రేగమత్స్యాలింగం, హుకుంపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాకర బంజి బాబు వైస్‌ఎంపిపి సంబె బాలకృష్ణ, ఓంటుబు ప్రియాంక, వైసిపి నాయకులు నైని సత్తిబాబు సివేరి కొండలరావు సమిడే పూర్ణిమ, భూషణం శివా పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటింటా ధర్మప్రచారం



యలమంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో సోమవారం ఇంటింటా ధర్మప్రచారం నిర్వహించారు. రాంబిల్లి టిడిపి మండలాధ్యక్షుడు వి.దిన్‌బాబు కరపత్రాలను, స్టిక్కర్లను ఆవిష్కరించారు. సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ మతాలు పేరుతో గ్రామాలలో మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను హిందూ ధర్మానికి దూరం చేస్తున్నారని, మతంపేరుతో విడగొడుతున్నారన్నారు. పాశ్చాత్య మతాలకు ఆకర్షితులు కాకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని, మన ధర్మం గురించి తెలుసుకోవాలని ధర్మాన్ని వీడితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వారం వారం భజన, ప్రతీ పౌర్ణమినాడు సామూహిక హారతి తప్పకుండా చేయాలన్నారు. అనంతరం ఇంటింటికి స్టిక్కరును అతికించి, కరపత్రం అందించారు. దిన్‌బాబు, సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మలపరెడ్డి సూరిబాబు, భవాని, పార్వతి, గుర్రం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ క్లబ్ ప్రెసిడెంట్‌గా సతీష్

చోడవరం డిసెంబర్ 12 ప్రభాతవార్త



చోడవరం వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.సతీష్ ఉత్తమ క్లబ్ అధ్యక్షుడిగా అవార్డు పొందారు. అలాగే చోడవరం క్లబ్ ఉత్తమ క్లబ్‌గా ఎంపికైంది. 10, 11 తేదీల్లో హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ సమ్మేళనంలో ఈ మేరకు అంతర్జాతీయ అధ్యక్షులు పాత సుదర్శన్ చేతుల మీదుగా ఈ రెండు అవార్డులను తీసుకున్నారు. 2022లో చోడవరం వాసవి క్లబ్ పరిధిలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమా లకు మెచ్చి ఉత్తమ క్లబ్‌గా ఎంపిక చేయగా అందుకు కృషి చేసిన అధ్యక్షుడు సతీష్‌ని కూడా ఉత్తమ అధ్యక్షునిగా ఎంపిక చేసి అవార్డు అందజేశారు. జిల్లా గవర్నర్ ఎస్.శ్రీను తదితరులు అభినందనలు తెలిపారు. తనకు తన క్లబ్‌కు ఉత్తమ అవార్డులు రావడం పట్ల సతీష్ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ తనకు సహకరించిన క్లబ్ సభ్యులకు జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## దేశ అభివృద్ధిలో విద్యుత్ శక్తిది కీలక పాత్ర : సింహాద్రి ఎన్టీపీసీ జిఎం



పరవాడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

చైతన్యావారధి దేశ అభివృద్ధిలో విద్యుత్ శక్తిది కీలకపాత్ర పోషిస్తోందని సింహాద్రి ఎన్టీపీసీ జిఎం అన్నారు. సోమవారం స్థానిక దీపాంజలి నగర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల కరెంట్ అవసరాలను సింహాద్రి ఎన్టీపీసీ తీర్చుతోందన్నారు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు 770 మెగావాట్లు, ఆంధ్రప్రదేశ్‌కు 720 మెగావాట్లు విద్యుత్ సరఫరా అవుతోందని అన్నారు. ఇక్కడ విద్యుత్ ఉత్పత్తికి 330వేల టన్నుల బొగ్గు అవసరమవుతోందన్నారు. ఇక్కడకు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాల్చేరు నుంచి బొగ్గు దిగుమతి అవుతోందన్నారు. పర్యావరణ హితంగా ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో వస్తున్న ఫ్లైయాస్‌ను పునర్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పరిసర గ్రామాల అభివృద్ధికి సీరీస్ ఆర్ నిధులు వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులు, పి.ఆర్.ఓ., తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాపై పరిశోధన చేసిన గిరి యువకుడు రాంచందర్‌కి ఉత్తమ అవార్డు

అరకులోయ డిసెంబర్ 12 ప్రభాతవార్త



మలేరియా మహమ్మారిపై పరిశోధనలో అత్యుత్తమ ప్రశంసనీయమైన ప్రతిభను కనపరిచిన మండలం లోని చినలబుడు పంచాయితీ పరిధిలోకి వచ్చే హట్టగుడ గ్రామానికి చెందిన గొల్లూరి రాంచందర్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. ఈ మేరకు మెడికల్ ఆర్థోపెడియాలజీ 15వ అంతర్జాతీయ సమావేశంలో రాంచందర్ ఉత్తమ అవార్డును అందుకున్నాడు. కాగా మలేరియా మహమ్మారిపై పరిశోధనలో అత్యుత్తమ ప్రశంసనీయమైన ప్రతిభను కనపరచి ఉత్తమ అవార్డును అందుకున్న రాంచందర్, అనంతగిరి మండల భీమవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ మలేరియా సబ్ యూనిట్ టెక్నికల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. మహమ్మారి మలేరియాపై చేసిన పరిశోధనలో అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి అవార్డును అందుకున్న రాంచందర్‌కి వైసిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మొశ్య రంజిత్‌కుమార్‌తో పాటు పలువురు ప్రశంసించి అభినందిస్తున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నక్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మాండూస్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరికి ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. మాండూస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలను ఎస్.రాయవరం మండలం తిమ్మాపురంలో సోమవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణలు పరిశీలించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ కారణంగా వరిచేలు నేలమట్టం అయ్యాయని, కోతలు కోసినవి నీరు ముంపునకు గురి అయ్యాయని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ తుపాను కారణంగా కేవలం 947 ఎకరాలు మాత్రమే వరి పంట నష్టపోయిందని వ్యవసాయ అధికారులు అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి నివేదిక ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. తిమ్మాపురం రెవెన్యూలో తుమ్మి శంకర్రావు అనే కౌలు రైతు 2 ఎకరాలు కౌలుకు వరి సాగు చేస్తున్నారు. సుమారు రూ.60 వేలు పెట్టుబడి పెట్టారని ఈ విధంగా పంట నష్టపోవడం వలన అప్పు, కౌలు ఎలా చెల్లించాలని ఆవేదన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మామిడి నానాజీ, తుమ్మి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పేరు మార్చాలని ఎమ్మెల్యేకు వినతి



ఎస్.రాయవరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని చినగుమ్ములూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పేరును మార్చాలంటూ ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు గ్రామస్తులు విన్నవించారు. సోమవారం చిన గుమ్ములూరులో జరిగిన నాడు నేడు, గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు పాల్గొన్నారు. ముందుగా జిలాపరిషత్ ఉన్నత పాఠశాల రెండవదశ నాడు నేడు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కోటి ఇరవై మూడు లక్షల రూపాయలతో నాడు నేడు పనులు జరుగుతున్నాయని, విద్యార్థుల మౌళిక సదుపాయాల కల్పన ద్వారా మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ వైకాపా నాయకుడు శ్రీను మాట్లాడుతూ గ్రామాభి వృద్ధిలో కీలకపాత్ర పోషించిన గ్రామ మాజీ సర్పంచ్ జిల్లాపరిషత్ సభ్యుడు అయిన దివంగత నేత కోసూరి చినకోటిపల్లి నాయుడు పేరును జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బాబూరావు పాఠశాల తల్లిదండ్రుల కమిటీతో పాటు గ్రామస్తుల సంతకాలతో మెమోరాండం ఇస్తే సంబంధిత విద్యాశాఖాధికారులతో మాట్లాడి పేరు మార్పునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామనాయకులు మైలారు శ్రీనువాస్, వైకాపా నాయకులు పోలిశెట్టి పెద-ఈశ్వరరావు, చేకూరి రాముురాజు, మాతా గుర్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## 2009 బ్యాచ్ ఎస్ఐల ఆత్మీయ సమ్మేళనం

మాధవధార, డిసెంబర్ 12 ప్రభాతవార్త



2009 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1134 మంది ఎస్సైలుగా సెలెక్ట్ అయ్యి ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ ఉన్నారు. వారు అందరు 2009 బ్యాచ్ ఎస్ఐ (ఏపీ, తెలంగాణ) వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసుకుని వారి బ్యాచ్ మేట్స్‌కి ఏదైనా ఆపద వచ్చినా విధి నిర్వహణలో గాని, ప్రమాద వశాత్తు గాని అకాల మరణం చెందిన వారు ఏర్పాటు చేసుకున్న సొసైటీ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా ఎప్పటి వలె రెండు రాష్ట్రాలకు చెందిన 2009 బ్యాచ్ ఎస్ఐ ఆత్మీయ సమ్మేళనంను రుషికొండ బీచ్ వద్దగల సాయి ప్రియ రిసార్ట్ నందు ఏర్పాటు చేసుకుని రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 300 ఆఫీసర్స్, 80 మంది ఆఫీసర్స్ కుటుంబ సభ్యులతో సహా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారి బ్యాచ్ నుండి ఇప్పటివరకు వివిధ కారణంగా మృతి చెందిన 14 మంది ఆఫీసర్స్‌కు అశ్రునివాళి అర్పించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ద్వారా ఇప్పటివరకు చేసిన కార్యక్రమాల గురించి భవిష్యత్తులో చేసుకోవాల్సిన కార్యక్రమాల గురించి విధివిధానాలు చర్చించారు. అమరులైన ఆఫీసర్స్ కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొని చక్కటి అనుభూతిని పొంది కార్యక్రమాన్ని ముగించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకి ఏర్పాటు చేసిన వైజాగ్ రేంజ్ ఆఫీసర్స్‌ని రెండు రాష్ట్రాల్లోని ఇతర ఆఫీసర్స్ చక్కగా ఆర్గనైజ్ చేసినందుకు కొనియాడారు.

## ఆనందపురం కూడలి ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిషేధం : ఏసిపి కుమార్ స్వామి



ఆనందపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఆనందపురం కూడలి ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిషేధించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ట్రాఫిక్ ఏసీబీ కుమార్ స్వామి ట్రాఫిక్ అధికారులకు సూచించారు. సోమవారం ఆనందపురం కూడలిలో పూల మార్కెట్ ఫుట్‌పాత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందపురం కూడలిలో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలుగుతుందన్నారు. చిరు వ్యాపారస్తులు, పువ్వులు అమ్మేవారు రోడ్లపైకి వచ్చి అమ్ముతున్నారని దీంతో తీవ్రంగా ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందన్నారు. వాహనాలను రోడ్లపై నిలపరాదని పేర్కొన్నారు. అనందపురం పూలమార్కెట్‌లో వ్యాపారస్తులు రోడ్లపై కాకుండా మార్కెట్లోనే అమ్మే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. పువ్వులు అమ్మేవారు రోడ్ల పైన ఫుట్పాతులపైన అమ్ముతున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వేములవలస పూలమార్కెట్ ఆసీలు వసూలు చేసే వారితోను, ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులతో మాట్లాడారు. అనంతరం రోడ్డు కిరువైపులా ఉన్న షాపులను వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఫుట్‌పాత్‌ల నుండి రోడ్డు పైకి రాకుండా రైలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై రఘురామ్, లా అండ్ ఆర్డర్ ఎస్సై నరసింహమూర్తి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంపై అవగాహన

మాడుగుల డిసెంబర్ 12 ప్రభాతవార్త



రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని దళారుల చేతుల్లో పడి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం కేజేపురం రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర ప్రకటించిందని ద్వారా రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ వన్ మేలురకపు ధాన్యానికి ఒక క్వింటాకి రూ.2వేల 60లు అందించడం జరుగుతుందని, సాధారణ రకాలకు క్వింటాకు రూ.2040లు అందజేయడం జరుగుతుంది కాబట్టి రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించాలన్నారు. అలాగే రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇప్పటికే కోసి ఆరబెట్టిన ధాన్యంపై మొలకలు రాకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, ఎంపీటీసీ బి.శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షుడు వైవి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి ఆడారి కన్నారావు, రైతులు ఎంవి సత్యనారాయణ కాల్ల అమ్మ తల్లి నాయుడు పి మాలినాయుడు జగ్గాప్పారావు టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ ఆర్‌బికే సిబ్బంది శ్రావణి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర పాడేరులో ప్రారంభం



### 30న పాడేరులో గిరిజన గర్జన

పాడేరు, డిసెంబర్12,ప్రభాతవార్త

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసీ ఉద్యమ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 23 తేదీ వరకు ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర సోమవారం పాడేరు గిరిజన భవన్ నుండి ప్రారంభం అయింది. ఈ ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర రెండు టీమ్‌లు ఏర్పడి ఏజన్సీ పదకొండు మండలాల్లో యాత్ర జరుగుతుందని రామారావు దొర టీమ్ కొయ్యూరులో యాత్ర ప్రారంభించి పాడేరు చేరుకుంటుందని, మరొక టీమ్ మొట్టడం రాజుబాబు నాయకత్వంలో అనంతగిరి నుండి పాడేరు చేరుకుంటుందని యాత్ర మొత్తం ఈ నెల 23న యాత్ర పాడేరు చేరుకొని ముగుస్తుందన్నారు. యాత్ర ముగింపు రోజైన 30 తేదీన ఆదివాసీ గర్జన పేరున పాడేరులోని జూనియర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగసభ నిర్వహించనున్నారు. ఈయాత్రను సోమవారం పాడేరులో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ఆదివాసీ ఉద్యమ నాయకులు రొబ్బ నాగభూషణ్ రాజు, పలాసి కృష్ణారావు, సొనయ్ గంగరాజు, టిడబ్ల్యుటియు, రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, సోమెల సింహాచలం, ఎజీఓస్ జిల్లా కార్యదర్శి సంజీవరావు, ఎం.సూర్యనారాయణ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంతాల రామారావు, పాడేరు మండలాధ్యక్షులు బుచ్చేశ్వరరావు, ఆదినారాయణ పడాల్, వి.కొండలరావు, జీఎస్‌యు నాయకులు బుడిదె సమన్, మాధవరావు, నానిబాబు, అనేక మంది పాల్గొన్నారు. రామారావు దొర నాయకత్వంలో మరొక, టీమ్‌ను ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మధుకర్ ఉయికే, నెహ్రూ ప్రారంభించారు.

## ఇండియన్ రెడ్ క్రాస్‌కు ఐటిడిఎ పిఓ రూ.25 వేలు విరాళం

పాడేరు, డిసెంబర్12,ప్రభాతవార్త



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాల కృష్ణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి రూ.25 వేలు విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం చెక్‌ను రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఈశ్వరరావు, కోశాధికారి అప్పారావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏఓ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్న స్థితిలో రహదారులు... పట్టించుకోని అధికారులు

యలమంచిలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



మునిసిపాలిటీ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వీధులన్నీ బురదమయంగా మారాయి. మున్సిపాలిటీగా అవతరిస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని, అన్ని విధాల బాగుంటుందని నాయకులు చెబుతుంటారు కానీ యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రధానంగా పట్టణంలో కొన్ని రహదారులు అధ్వాన స్థితిలో ఉన్నాయి. ఒక ప్రక్క డ్రైనేజీలు మరొక ప్రక్క వాటర్ పైప్ లైన్లతో తవ్వి ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు నామమాత్రంగా స్పందిస్తున్నారు తప్ప ప్రత్యేక దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా పట్టణంలో కొన్ని వీధుల్లో చిన్న చిన్న వర్షాలకు కాలువలు నిండి రోడ్లపై ప్రవహిస్తుంటాయి. గతంలో ఎన్నోసార్లు ఇలా జరిగినా ప్రస్తుతం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు తిరిగి అదే పరిస్థితి నెలకొంది. కనీసం మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలుగా కాలువల్లోఉన్న చెత్తను తొలగించి బ్లీచింగ్ చెయ్యాలి కానీ ఎక్కడ కనబడటం లేదు. నామ మాత్రంగా కాలువల నుండి చెత్తను తొలగిస్తున్నారు తప్ప బ్లీచింగ్ పౌడర్ చల్లించిన దాఖలాలు ఎక్కడా కనబడటం లేదు. నాయకులు సందర్శించినప్పుడు మాత్రం ఆ వీధులను శుభ్రం చేయించి అలంకారప్రాయంగా తయారు చేస్తున్నారు. ఆ తర్వాత షరా మామూలే అవుతుంది. పట్టణంలో ప్రధానంగా పందుల బెడద అధికంగా ఉంది. మున్సిపాలిటీలో గడచినటువంటి మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. పందులను ఎక్కడైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఎమ్మెల్యే హెచ్చరికలను మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు కనబడటం లేదు. కనీసం ఎమ్మెల్యే హెచ్చరికలైనా పట్టించుకుని మున్సిపల్ అధికారులు పట్టణంలో పందుల బెడద లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో కనీసం వర్షాలు పడుతున్నప్పుడు కాలువల మురుగునీరు రోడ్లమీద ప్రవహించకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రస్తుత కాలం చలికాలం కావడంతో ప్రజల ఆరోగ్యాలు పాలుకాకుండా కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారుల మీద ఉందని ప్రజలు వాపోతున్నారు. యలమంచిలి పట్టణంలోనే ఈ పరిస్థితి ఉంటే మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉన్నాయి. ప్రధానంగా పెద్దపల్లికి వెళ్లే దారి చాలా అధ్వానంగా ఉంది. ద్విచక్ర వాహనాల మీద వెళ్లే వాహనదారులు ఆదమరిస్తే కిందపడేపరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వర్షాలు పడడంలో పరిస్థితి ఇలా ఉంటుందంటే వర్షాలు తగ్గిన తర్వాత అయినా శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## గిడుగు ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

మాడుగుల డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



ఏపీ కాంగ్రెస్‌కు నూతన సారథ్యం వహిస్తున్న గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానున్నదని మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పదాల కొండలరావు అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాజాగా విజయవాడలో గిడుగు సమక్షంలో సోమవారం అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. గిడుగు సమర్థవంతం గల వ్యక్తిని ఎవరైనా సరే ఆహ్వానించగలిగేలా పార్టీ సాగుతుందని చెప్పారు. విద్యార్థి దశ నుండే ఆయనా పార్టీలో చేరి పార్టీ విద్యార్థి విభాగంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి అంచెలంచెలుగా పార్టీలో ఎదుగుతూ అధినాయకుల మన్ననలు పొందుతూ నేడు ఏపీ పగ్గాలు చేపట్టారని అలాంటి వ్యక్తి సారధ్యంలో పార్టీకి పూర్వ వైభవం రాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. మాడుగుల నియోజకవర్గంలో కూడా అనేకమంది కాంగ్రెస్ అభిమానులు స్తబ్దతగా ఉన్నారని వారందరిని పార్టీలకు రప్పించి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు.

## గిరిజన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్

పాడేరు, డిసెంబర్ 12,(ప్రభాతవార్త)

మాండూస్ తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులకు పంట పరిహారం చెల్లించాలని, రైతుల అప్పులను ప్రభుత్వం మాఫీ చేయాలని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. గత మూడ్రోజులుగా జిల్లాలో కురిసిన వర్షాలకు 11 మండలాల పరిధిలో 64 గ్రామాల్లో సుమారు 1000 ఎకరాల కోసిన వరిచేను నీట మునిగినట్లు సమాచారం. ప్రాథమిక అంచనాకు మించి పంట నష్టం ఎక్కువగా వుంటుంది. క్షేత్రస్థాయిలో నీట మునిగిన పంటను గుర్తించి, పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వర్షాలకు పంట దెబ్బతినడం వల్ల పెట్టుబడులకు కూడా పంటరాక, రైతు అప్పుల పాలవుతారని అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ మండలంలో వరిచేనుకు కోసి కుప్పలు వేసేలోగా మాండూస్ తుఫాన్ రావడంతో ఆ పంట అంతా తడిచిపోవడంతో ఆ రైతు కన్నీటిపర్యంతమవుతున్నాడని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక అంశాలు చూడకుండా విధిగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుచేసి ప్రకటిత మద్దతు ధరను ప్రభుత్వం చెల్లించాలని ఏ దశలో ధాన్యం పంట దెబ్బతిన్నా రైతులకు ఎకరా వరికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని, వాస్తవ కౌలు రైతులను గుర్తించి పంట నష్ట పరిహారం వారికి చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అప్పలనర్స అన్నారు. ఏ విపత్తు వచ్చినా నష్టపోయేది రైతేనని ఈ తుఫాన్ వల్ల పంట నష్ట తీవ్రతను పరిగణనలోకి తీసుకోకుండా పంట నిబంధనగడం, తడిచిపోవడాన్ని ప్రామాణికం గా తీసుకోవాలని పంటకు నష్టం జరిగి ఈ-క్రాప్‌లో నమోదుకాని రైతులకు కూడా పరిహారం అందించాలని మానవతా దృక్పథంతో రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమం


పాడేరు, డిసెంబర్12,(ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులో బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర అధ్యక్షతన సోమవారం మండల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి పరశు రామరాజు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 11,12,13 తేదీ లలో బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. మండలంలోని 26 పంచాయతీ లో కూడా బీజేపీ బూత్ కమిటీలు పూర్తి చెయ్యాలని ఆయన కోరారు, అలాగే వివిధ మోర్చాల కమిటీలను కూడా పూర్తి స్థాయిలో పూర్తి చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, ప్రవాస్ యోజన ఇన్‌ఛార్జ్ ఎం.గోపాల్ పాత్రుడు, పి.సత్యం కొండబాబు, జోనల్ ఇన్‌ఛార్జ్ కురుస రాజారావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందిరి ఉమా మహేష్, మండల నాయకులు ఏం సింహాచలం, డి గంగాధరం, రామకృష్ణ యువ మోర్చా మండల అధ్యక్షులు పాంగి సూర్యారావు, మహిళా నేత శ్రీదేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కె అనంతయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆర్ అప్పలకొండ పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ ఒకరి మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు


ఎస్.రాయవరం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)



రెండుబైక్‌లు ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తి చనిపోగా, ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. సోమవారం సాయంత్రం హెటిరో డ్రగ్స్ కంపెనీలో విధులు ముగించుకుని ఏటికొప్పాక వెళుతున్న కరణం గిరిబాబు, బోగ రమణల బైక్, దార్లపూడి నుండి అడ్డురోడ్డు వస్తున్న నాగతేజ బైక్ లు ఎదురెదురుగా బలంగా ఢీ కొట్టుకోవడంతో కరణం గిరిబాబు తలకు బలమైన గాయం కావడంతో ఘటనాస్థలిలోనే మృతి చెందినట్లు తెలిపారు. తీవ్రగాయాలపాలైన బోగరమణ, నాగతేజలను నక్కపల్లి యాభై పడకల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వీరిలో బోగ రమణ పరిస్థితి విషమంగా ఉండగా, ప్రథమ చికిత్సానంతరం ఇరువురిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 17న రాష్ట్రగవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ రాక

పాడేరు, డిసెంబర్12,(ప్రభాతవార్త)



ఈ నెల 17న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ పాడేరులో పర్యటించనున్నారని తెలిసింది. గవర్నర్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థలాని శిలవ పటిడీపి పీవో గోపాలకృష్ణ ఆర్ అండ్ బి అధికారులు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ కలిసి పరిశీలించారు. పాడేరు ఏపీఆర్ పాఠశాల సమీపంలో ఉన్న మినీ స్టేడియం ప్రదేశాన్ని పరిశీలించారు. అలాగే వర్తనాపల్లి సమీపంలో గతంలో సీఎం వైఎస్ జగన్ పర్యటన నిమిత్తం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రదేశాన్ని అధికారులు పరిశీలించారు. గవర్నర్ రాకతో రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పాడేరులో రాష్ట్ర గవర్నర్ పర్యటన అధికారికంగా ఖరారు కాకపోయినా 17న వచ్చితంగా పాడేరు వస్తారని సమాచారంతో ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ ఏర్పాట్లు చేస్తున్నారు.

## నేడు త్రాగునీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

పట్టణ మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సాంకేతిక సమస్యల కారణంగా మంగళవారం 4 నుండి 19 వార్డులకు, 25వ వార్డుల నందు నీటి సరఫరా జరగదని మున్సిపల్ అధికారులు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయనున్నట్లు తెలియజేశారు.

## అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

మండలంలో ఏటికొప్పాక గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా 6 మద్యం సీసాలు తరలిస్తుండగా సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి 6 మద్యం సీసాలను సీజ్ చేసి, వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ ఎస్ఐ కె.సన్యాసినాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించిన లేదా విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## సైబర్ నేరాల పట్ల బహు పరాక్!

7వపేజీ తరువాయి

విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు సూచనలు అందిస్తున్నారు.

### నేరగాళ్ల బారిన పడుతున్న స్త్రీలు...

ప్రస్తుత రోజుల్లో చదువుకున్న ప్రతి ఒక్కరు సర్వసాధారణంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్ లాంటి యాప్స్ లో అకౌంట్స్ కలిగి ఉంటున్నారు. ఇందులో చాలామంది వారి వ్యక్తిగత వివరాలను, ఫోటోలను అప్లోడ్ చేసుకొని ఉంటారు. వారి సంబంధించిన అకౌంట్లను ఓపెన్‌గా ఉంచుతుంటారు. తద్వారా ప్రతి ఒక్కరూ ఆయా అకౌంట్లోని వారి వివరాలను, ఫోటోలను చూడడానికి వీలుగా ఉంటుంది. దీన్ని ఆసరాగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ఎవరైతే పబ్లిక్ అకౌంట్లను ఉంచుతారో వారి వివరాలను ఫోటోలను దొంగలించి మరల వాట్సాప్ నెంబర్లకు వీడియో కాల్స్ చేస్తారు. అవి మనం సాధారణంగా మనకు తెలిసిన మన బంధువులు, స్నేహితులు మరి ఎవరైనా చేసి ఉంటారని ఉద్దేశంతో ఆ వీడియో కాల్స్ లిఫ్ట్ చేయగా అవతలి వైపు ప్రధానంగా పురుషు సైబర్ నేరగాళ్లు నగ్నంగా కనిపిస్తూ వీడియో కాల్స్ మాట్లాడుతారు. ఆ వీడియో కాల్ కొద్ది సెకండ్స్ సమయమైనా ఎవరైతే కాల్ కొద్ది సెకండ్స్ సమయమైనా ఎవరైతే కాల్ మాట్లాడారో, ఆ వీడియోను వారు ఇద్దరూ కలిసి మాట్లాడుతున్నట్లుగా రికార్డ్ చేసుకొని దానికి సంబంధించిన ఫోటోలను, వీడియోలు వాళ్లకు మరల వాట్సాప్ నెంబర్‌కు పంపి డబ్బులు పంపించమని భయపెట్టడం చేస్తారు. ఆ తర్వాత ఈ విషయం బయటకు తెలిస్తే ఎక్కడ పరువు పోతుందని ఉద్దేశ్యంతో చాలామంది బాధితులు వారికి ఏదో విధంగా డబ్బులను పంపడం చేస్తారు. ఆ తర్వాత వారు ఇంకా ఎక్కువ డబ్బులు పంపాలని లేదా మీ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, అకౌంట్లో ఉన్న మీ ఫ్రెండ్స్ అందరికి ఈ వీడియోలు పోస్టు చేస్తామని లేదా యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తామని రకరకాల భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్ళని మానసికంగా ఆత్మహత్యకు ప్రేరేపించే విధంగా భయపెడుతుంటారు. ఈ భయాన్ని వాళ్లు తట్టుకోలేక వాళ్ల దగ్గర ఉన్న డబ్బులే కాకుండా వేరే వారి దగ్గర కూడా అప్పులు చేస్తూ వారికి డబ్బులు పంపిస్తూ ఎంతో మానసిక క్షోభకు గురవుతారు. ఈ సమస్యను తనకు సంభవించిన వాళ్లకు కూడా చెప్పుకోవడానికి బాధితులు ఎంతగానో భయపడుతారు. ఇలా జరగడానికి గల కారణం ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఫేస్బుక్ అకౌంట్, ఇన్స్టాగ్రామ్ అకౌంట్ వారి అకౌంట్‌కు సంబంధించిన సెక్యూరిటీ ఆప్షన్స్‌ను సరిగ్గా ఉపయోగించకుండా వారి అకౌంట్లో వారి మిత్రులకు బంధువులకు కొలీగ్స్‌కు కనిపించే విధంగా ఉంచుకొని తమ అకౌంట్లను పబ్లిక్ విసిబిలిటీ లేకుండా ప్రైవేట్ ఆప్షన్‌లో మరియు ప్రొఫైల్ లాకింగ్ పెట్టుకొని వారి సమాచారాన్ని వారికి తెలిసిన వారికి తప్ప వేరే ఎవరికీ తెలియకుండా ఉంచుకోవచ్చు. ఈ విధంగానే కాకుండా సైబర్ నేరగాళ్లు రకాలు రకరకాల మోసపూరితమైన మెసేజ్లతో చాటింగ్ చేస్తూ మన వ్యక్తిగత సమాచారాన్ని మనకు తెలిసిన వారే అడుగుతున్నట్లుగా మనతో చాటింగ్ చేస్తూ మనలను నమ్మిస్తూ మన దగ్గర నుండి మన వ్యక్తిగత ఫోను నెంబర్లు తెలుసుకొని వాటితో కూడా ఆటువంటి మోసాలకు గురి చేస్తారు. అందువలన ప్రధానంగా స్త్రీలు అందరూ వారి సోషల్ మీడియాలో గల ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లాంటి అకౌంట్లను ప్రైవేటులో పెట్టుకొని ప్రొఫైల్ లాకింగ్ చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు చేసే వాట్సాప్ వీడియో కాల్స్ లాంటివి ఆన్సర్ చేయకుండా ఉన్నట్లయితే ఇటువంటి సైబర్ నేరాలకు గురికాకుండా ఉండగలుగుతారు.

### సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న ప్రముఖ వ్యక్తులు...

ప్రముఖ వ్యక్తులు అనగా రకరకాల రంగాలకు చెందిన వ్యక్తులు చెందిన వ్యక్తులు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు డాక్టర్లు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, బిల్డర్స్, టీచర్స్ లెక్చరర్స్ అండ్ ప్రొఫెసర్ పలు రంగాలకు చెందిన వ్యక్తులు సోషల్ మీడియా మాధ్యమాలైన ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్ లాంటి అకౌంట్స్ ద్వా పబ్లిక్ (అందరూ చూస్తేవిధంగా) అనే ఆప్షన్‌లో పెట్టడం వలన వాళ్లకు తెలిసిన సమాచారాన్ని అందిరికీ తెలియజేయాలని వారి వ్యాపారాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో వారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియోను ఉపయోగించుకొని వారికి తెలిపిన సమాచారాన్ని అప్లోడ్ చేస్తుంటారు. అలాగే వారి వ్యక్తిగత వివరాలను. ఫోటోలను అప్లోడ్ చేయడం జరుగుతుంది. దీంతో సమాచారన్ని సైబర్ నేరగాళ్లు దొంగలించి వారి వాట్సప్ నెంబర్లకు వీడియో కాల్ చేస్తారు. వీడియో కాల్స్ తమకు తెలిసినవారే చేస్తున్నారనే ఉద్దేశంతో ఆన్సర్ చేయడం వలన నగ్నంగా ఉంటూ వారు మనతో మాట్లాడున్నట్లుగా ఉంటారు ఆ వీడియో కాల్స్ తమకు తెలిసినవారే చేస్తున్నారని ఉద్దేశింతో ఆన్సర్ చేయడం వలన నగ్నంగా ఉంటూ వారు మనతో మాట్లాడున్నట్లుగా ఉంటారు అప్పుడు మనం ఎవరో ఫోన్ చేస్తున్నారని తెలుసుకునే లోపం మనం వారితో వీడియో కాల్ మాట్లాతున్నట్టుగా రికార్డింగ్ చేసుకొని వెంటనే మనం చూసిన కొద్దిపాటి వీడియోని వెంటనే మనకు పంపించి డబ్బులు పంపించమని రకరకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తుంటారు. ఆ విధంగా ఆడవారికి మనం డబ్బులు పంపినట్లయితే వారు పదేపదే మనం డబ్బులు పంపించమని రకరకాలుగా భయభ్రాంతలకు గురి చేస్తుంటారు. ఈ విధంగా ఆడవారికి మగవారు వీడియో కాల్ చేయడం మగ వారికి ఆడవారు వీడియో కాల్ చేయడం జరుగుతుంది. ఇలా జరగడానికి గల కారణం ప్రధానంగా ప్రతి ఒక్కరూ మగవారు వీడియో కాల్ చేయడం మగవారికి ఆడవారు వీడియో కల్ చేయడం జరుగుతుంది. ఇలా జరగడానికి గల కారణం ప్రధానంగా ప్రతి ఒక్కరూ మగవారు ఫెస్బుక్ అకౌంట్ అయినా ఇంస్టాగ్రామ్ అయిన వారి అకౌంట్‌కు సంబంధించిన సెక్యూరిటీ ఆప్షన్స్‌ను సరిగ్గా ఉపయోగించుకుని వారి యొక్క అకౌంట్లో వారి మిత్రులకు బంధువులకు కోలీగ్స్‌కు కనిపించే విధంగా ఉంచుకొని తమ యొక్క అకౌంట్‌ను పబ్లిక్ విసిబిలిటీ లేకుండా ప్రైవేట్ ఆప్షన్‌లో మరియు ప్రొఫైల్ లాకింగ్ పెట్టుకొని వారి సమాచారన్ని వారికి తెలిసిన వారికి తప్ప వేరే ఎవరికీ తెలియకుండా ఉంచుకోవచ్చు. ఈ విధంగానే కాకుండా సైబర్ నేరగాళ్లు రకాలు రకరకాల మోసపూరితమైన మెసేజ్లతో చాటింగ్ చేస్తూ మన యొక్క వ్యక్తిగత సమాచారాన్ని మనకు తెలిసిన వారే అడుగుతున్నట్టుగా అందువలన ప్రధానంగా అందరూ వారి సోషల్ వీడియో గల ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లాంటి అకౌంట్లును ప్రైవేట్‌లో పెట్టుకొని ప్రొఫైల్ లాకింగ్ చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు చేసి వాట్సాన్ వీడియో కాల్ లాంటివి ఆన్సర్ చేయకుండా ఉన్నట్లయితే ఇటువంటి సైబర్ నేరాలకు గురికాకుండా ఉండగలుగుతారని పోలీసులు సూచిస్తున్నారు.

## అన్నీ తప్పుడు ప్రచారాలే....

7వ పేజీ తరువాయి

క్లారిటీ ఇచ్చారు. తన ప్రమేయం లేకుండా పార్టీ మారుతాననే దుష్ప్రచారం జరుగుతుందని, డేటు, టైం కూడా ఫిక్స్ చేస్తున్నారని తెలిపారు. ఏం రాసుకున్న, ఏం ప్రచారం చేసుకున్నా తనకు సంబంధం లేదని అవసరమైన సందర్భంలో చెప్పాల్సింది తానే చెప్తానని వెల్లడించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కాపు నేత స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా 34వ వర్థంతిని పురస్కరించుకుని ఈ నెల 26న కాపు నాడు బహిరంగ సభను నగరంలోని ఎంవిపి కాలనీ ఎఎస్‌రాజా ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వాహకులు ఓ లక్ష్యంతో కాపునాడు కార్యక్రమాలను చేపడుతున్నారని ఆయన తెలియజేశారు. గతంలో వంగవీటి మోహన్ రంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్ఆర్ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా కాపునాడు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. దీనికి ముఖ్య అతిధిగా సినీ నటులు చిరంజీవి విచ్చేయనున్నారని, పవన్ కళ్యాణ్ కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ సభని విజయవంతం చేయడానికి కాపు నేతలు, కాపు కులస్తులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాపునాడు బహిరంగ సభకు సంబంధించినగోడపత్రికనుగంటా తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పద్మశ్రీ డా.ఎస్వీ ఆదినారాయణ, ఉత్తరాంధ్ర కాపు నాయకులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ - ఒకరు మృతి... మరొకరికి గాయాలు -

(విశాఖ క్రైమ్/గాజువాక-ప్రభాతవార్త)

గాజువాకలో సోమవారం తెల్లవారు జాయిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 16 పై 100 ఫీట్ జంక్షన్ వద్ద మోటర్ సైకిల్‌ను లారీ ఢీకొట్టడం వలన రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ నేపథ్యంలో మోటార్ సైకిల్‌ను నడుపుతున్న వ్యక్తి ఎడమ కాలు విరిగిపోగా వెనుక కూర్చున్న వ్యక్తి లారీ చక్రాల కింద పడిపోవడంతో మృతి చెందాడు. ఈమేరకు సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. భవిష్యత్తులో ఈ తరహా ప్రమాదాలు జరగకుండా ఉండుటకు గాను 100 ఫీట్ జంక్షన్ వద్ద జాతీయ రహదారి సమీపించే రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చుట రిపేరు చేయుట హైమాస్ట్ లైట్ల ఏర్పాటుపై జీవీఎంసీ కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేశారు. దీంతో పాటుగా సదరు జంక్షన్ వద్ద ప్రమాదాలు జరుగు ప్రదేశం నెమ్మదిటా వెళ్ళుము అను హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శరత్ రాజ్‌కుమార్, గాజువాక ట్రాఫిక్ సిఐ తదితరులు పాల్గొన్నారు,

## బహిరంగంగా మద్యం సేవించిన వారికి అరదండాలు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక శక్తులపై పోలీసుల కొరడా ఝుళిపించారు. బహిరంగంగా మద్యం సేవివించిన మందు బాబులకు అరదండాలు విధించారు. ఈనెల 11న విశాఖ నగరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో నిర్వహించిన తనికీలు దాడుల్లో పలువురిపై కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్‌స్టేనన్ల పరిదిలోలా అండ్ ఆర్డర్ క్రైమ్ బీట్స్ మొబైల్స్‌తో గస్తీన నిర్వహించి 258 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు 39 మంది పై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు సెబ్ అధికారులు దాడులు నిర్వహించంఇ ఒక కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసి 1.08 లీటర్ల అక్రమ మద్యమం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజాశాంతికి భంగం కలిగించిన 113 మందిపై కేసులు నమోదు చేశారు.

## కొమ్మినేనిని సత్కరించిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, డిసెంబర్12,

పభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును పాయక రావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం నుంచి విజయవాడ వెలు తుండగా, ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించిన మేరకు



సోమవారం రాత్రి ఎమె ల్యే బాబూరావును ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీనివాసరావును తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మీలాంటి వ్యక్తి ప్రెస్ అకాడమికి ఛైర్మన్ అవ్వడం అందరి అదృష్టమన్నారు. అనంతరం కొమ్మినేని ఎమ్మెల్యే గొల్లబాబూరావును సత్కరించారు. ఆయనతో పాటు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైకాపా కార్యకర్తలు మాతా గురునాధరావు, శీరం నర్సింహమూర్తి, అద్దేపల్లి నూకినాయుడు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, గొర్ల బాబూరావు, పంపనబోయిన శ్రీనుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## మురికివాడల పునరుద్ధరణకు తరలింపే అవరోధం

7వపేజీ తరువాయి

చెప్పారు. ఇక మురికివాడల పునరుద్ధరణ విభాగంలో అక్కడ భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకూ నిర్వాసితులను తాత్కాలికంగా వేరే చోటికి తరలించాల్సి ఉంటుంది. మురికివాడల పునరుద్ధరణకు ఇదే అవరోధంగా మారిందని చెప్పారు. మురికివాడల పునరుద్ధరణ కింద ఇప్పటికే దేశంలో ఇప్పటికీ 210 క్లస్టర్లను గుర్తించామని తెలిపారు. పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిశ్రమం చేయాలన్న లక్ష్య సాధనలో 2జీ ఇథనాల్ కీలకం కానున్నట్టు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. అందుకోసం 2జీ బయో ఇథనాల్ రిఫైనరీల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని రాజ్యసభలో సోమవారం వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు రాతపూర్వకంగా బదులిస్తూ చెప్పారు. ప్రభుత్వ ఆయిల్ రంగ సంస్థ ప్రశ్నకు రాతపూర్యకంగా బదులిస్తూ చెప్పారు. ప్రభుత్వ ఆయిల్ రంగ సంస్థలు ఈ ఏడాది నవంబర్ 15 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 16.19 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను కొనుగోలు చేసినట్టు చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గడచిన 5 సంవత్సరాల్లో 385.92 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. 2025 నాటికి పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని సాధించేందుకు రెండోతరం ఇథనాల్ ఉత్పత్తిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ప్రధాన మంత్రి జేఐ-వన్ యోజన పథకం కింద సెల్లులోసిక్, లింగో సెల్లులోసిక్ బయోమాస్ నుంచి అలాగే పెట్రో కెమికల్ మార్గం ద్వారా 2జీ ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు 2జీ ఇథనాల్ బయో రిఫైనరీస్‌ను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని తలపెట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఈ రిఫైనరీలకు తగినవిధంగా ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం నోటిఫికేషన్ కూడా విడుదల చేసినట్టుతెలిపారు. వరి దుబ్బు, ఇతర పంట వ్యర్థాల ఆధారిత 2జీ ఇథనాల్ బయోరిఫైనరీలు, పంజాబ్, హర్యానా, ఒడిశా, అస్సాం, రాష్ట్రాల్లో ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. హర్యానాలోని పానిపట్‌లోని నెలకొల్పిన బయో రిఫైనరీని జాతికి అందితం చేసినట్టు తెలిపారు. బయోమాస్ సేకరణ కోసం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు వివిధ రాష్ట్రాలు,రైతులు, ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు.

### ఏపీలో లక్షా 90వేల వీధి వర్తకులకు స్వానిధి రుణాలు..

ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకూ 1,90,433 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. మొదట తీసుకున్న రుణం సక్రమంగా చెల్లించిన వారికి రెండవ దఫా రుణం కింద 20వేల రుపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. మూడవ దశ కింద 251 మందికి 50 వేల రూపాయలురుణం అందించినట్టు మంత్రి తెలిపారు. వడ్డీ వడ్డీ సబ్సిడీ కింద 3 కోట్ల రూపాయలు, క్యాష్ బ్యాక్ కింద కోటి 65 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు 4 నాటికి సీఎం స్వానిధి పథకం కింద రుణాల కోసం ఏపీ నుంచి 4 లక్షల దరఖాస్తులు అందగా అందులో 67,404 దరఖాస్తులు అర్హత లేనివిగా గుర్తించి తిరస్కరించినట్టు తెలిపారు. 16,118 దరఖాస్తులు మంజూరు దశలో ఉన్నాయని, 29,853 మంది బ్యాంకులకు అందుబాటులో లేని కారణంగా రుణాల పంపిణీ పెండింగ్‌లో ఉన్నట్టు మంత్రి వివరించారు. కోవిడ్ మహమ్మారి కారణంగా కుదేలైన వీధి వర్తకులు తిరిగి వారి వ్యాపార కార్యకలాపాలను కొనసాగించుకునేందుకు వరి వ్కింగ్ కాపిటల్ కింద 10వేల రూపాయలు రుణం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి పథకాన్ని 2020 జూన్ 1న ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించినవ ఆరికి రెండవ దఫా రుణం కింద 20వేలు, మూడవ దషా కింద 50 వేల రూపాయలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సకాలంలో రుణం చెల్లించిన వారికి తీసుకున్న తీసుకున్న రుణానికి 7శాతం వడ్డీ రాయితీ, డిజిటల్ చెల్లింపులు చేసిన వారికి క్యాష్ బ్యాక్ కింద ఏడాదికి 1200 రూపాయలు చెల్లించినట్టు మంత్రి పేర్కొన్నారు.

## పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు యంపిపి వైస్ యంపిపిలు జెడ్పిటిసి యంపిటిసిలు సర్పంచ్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7 నుంచి ఫిలడెల్ఫియాలో తానా మహాసభలు

7వపేజీ తరువాయి

ఎనిమిది జిల్లాల్లో కార్యక్రమాలు పూర్తి చేశామని విశాఖలో పలు కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. నలభై సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. గడచిన రెండు సంవత్సరాలుగా 45 మెడికల్ క్యాంప్‌లు నిర్వహించామని వెయ్యిమంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇవ్వడం జరిగిందన్నారు. తానా ఆదరణ కార్యక్రమం ద్వారా వికలాంగులకు ట్రై సైకిల్స్ తానా మన ఊరు ద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు, తానా వారధి ద్వారా అనాథ పిల్లలకు సేవలందించామని వివరించారు. అమెరికాలో తెలుగు వారికి 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో మృతి చెందిన వారిని స్వదేశానికి పంపించడంలో కీలక భూమిక పోషించామని, కోవిడ్ సమయంలో తానా చేసిన సేవలకు ఏపీ ప్రభుత్వం అవార్డు ఇచ్చిందని చెప్పారు. తెలంగాణా ప్రభుత్వం కూడా తానా సేవలను గుర్తించిందన్నారు. మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేశామన్నారు. ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది అన్ని రకాల క్రీడలు నిర్వహించామన్నారు. రెండు పర్యాయాలు అద్భుతంగా బ్రతుకమ్మ సంబరాలు చేశామన్నారు. అమెరికాలో తానా పాఠశాల, కళాశాల ద్వారా విద్యార్థులకు తెలుగుభాష నేర్పిస్తున్నట్టు చెప్పారు. సిరివెన్నెల పాటలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతులు కోసం ఐదు వారాల్లో అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు దివ్యాంగులకు ఉపకరణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నామన్నారు.

### జూలై 7 నుంచి ఫిలడెల్ఫియాలో తానా మహాసభలు..

వచ్చేఏడాది జూలై 7 నుంచి మూడు రోజుల పాటు అమెరికాలోని ఫిలడెల్ఫియాలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా మహాసభలు నిర్వహిస్తున్నట్టు తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి తెలిపారు. ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్లో జరగనున్నట్టు వివరించారు. తానా కార్యక్రమాల నిర్వహణలో విశేష అనుభవమున్న పూర్వ అధ్యక్షులు, తానా కార్యవర్గ సభ్యులు, దాతలు సహకారంతో 23వ మహాసభలు అంగరంగ వైభవంగా జరపనున్నట్టు అంజయ్య చౌదరి వెల్లడించారు. ఈ సమావేశంలో తానా ఉమెన్స్ వింగ్ కో ఆర్డినేటర్ ఉమా కటికి, తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ జనార్ధన్ నిమ్మలపూడి, తానా చైతన్య స్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పాంత్ర చిగురుమమాళ్ళ శ్రీనివాస్, పాండురంగారావు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

7వపేజీ తరువాయి

అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రేమ సమాజంలో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రేమ పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రేమ పాఠశాలల కరస్పాండెంట్ ఎమ్.రాంజీ సభాధ్యక్షతగా వ్యవహరించారు. ప్రేమ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణారావు, ప్రేమ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె రామలక్ష్మిలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం కార్యదర్శి కోన జగదీశ్వరరావు, కోశాధికారి ఎం.హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులు ఏ.నాగేశ్వరరావు, విమోహన్‌రావు, ఉప్పల భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పాఠశాలల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అతిధుల చేతులమీదుగా ఉత్తమ విద్యార్థులకు నగదు, మెమెంటో బహుమతులు అందజేయడం జరిగింది.

## ఉత్తరాంధ్రలో 16 వేల దొంగ ఓట్లు దొరికాయి

7వపేజీ తరువాయి

45 వేల అనర్హుల పేర్లను జాబితాలో చేర్చారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని అయ్యన్నపాత్రుడు వాపోయారు. వాలంటీర్ల వ్యవస్థ పెట్టింది ఇదుకేనా అని జగన్ సర్కార్‌ను అయ్యన్న నిలదీశారు. ఓటరు జాబితాలో అనర్హుల పేర్లను చేర్చి, వారు వేసే ఓట్లపై భరోసాతోనే 175కు 175 సీట్లు గెలుస్తామని చెబుతున్నారా? అని నిలదీశారు. ఎమ్మెల్సీ ఓటర్‌జాబితాలో అవకతవకపై విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్టు అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆయన వెంట ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పల్లా శ్రీనివాస్ స్థానిక నేతలు కూడా ఉన్నారు.

## పాయకరావుపేటలో భారీ అపార్టుమెంట్ల నిర్మాణం

7వపేజీ తరువాయి

అప్రూవల్ ఇచ్చే అధికారం ఉంది. ఆ నిబంధన ప్రకారమే ప్లానఅప్రూవల్ ఇస్తున్నారు. నిబందనలలో భాగంగా ఇంటి నిర్మాణం చేసేటప్పుడు ఇంటి స్థలాన్ని బట్టి ఖచ్చితంగా సెట్‌బ్యాక్‌లు ఇంటి నలుమూలలు ఇవ్వాలి. సెట్‌బ్యాక్‌లు ఇవ్వకుండా ఎట్టిపరిస్థితులలో ఇంటి నిర్మాణం చేయకూడదు. అయితే పాయకరావుపేటలో బిల్డర్లు జిప్లస్2 పేరుతో ఇంటినిర్మాణానికి అనుమతులు పొంది ఆఅనుమతి పొందిన స్థలంలో జిప్లస్3 జిప్లస్‌ప్లస్5 తమ ఇష్టం వచ్చినట్లు ఇంటి అపార్టుమెంటు నిర్మాణాలు పేక మేడల్లాకట్టుకుని పోతున్నారు. ఈ నిర్మాణాలు చేసేటప్పుడు నిర్మించే స్థలాన్ని బట్టి ఇంటినిర్మాణానికి ప్రహరీగోడకు మధ్య సెట్‌బ్యాక్ పేరుతో ఇంటి చుట్టూ కొంతస్థలాన్ని ఖచ్చితంగా వదిలిపెట్టాలి. స్థలాన్ని బట్టి సుమారు 4నుంచి 10, 12 అడుగులు వరకూసెట్‌బ్యాక్‌లు వదిలితీరాల్సిందే. బిల్డర్సు ఈ నిభందనలను ఏమీ పాటించడంలేదు.పంచాయితీలో జిప్లస్‌టు పేరుతో ప్లాన్ అప్రూవల్‌పొంది అవకాశాన్ని బట్టిజిప్లస్ 5వరకూ నిర్మాణాలు చేస్తున్నారు. సెట్‌బ్యాక్‌ల గురించి అడిగే అధికారి లేకపోవడంతోఆనిభందనలు పూర్తిగా తుంగలోనికి తొక్కేశారు. వాస్తవానికి సెట్‌బ్యాక్ ఎందుకపెట్టాలంటే ఆపార్టుమెంటుకు గాలి వెలుతురు ఉండటంతో పాటు మొక్కలు వేసుకునేందుకస్థలం వదిలిపెట్టాలి. వీటన్నిటికంటే ముఖ్యంగా సేఫ్టీకోసం ఏదైనా అగ్నిప్రమాదం సంభవిసేవాహనం అపార్టుమెంట్ చుట్టూ తిరిగేందుకు వీలుగా కూడా ఈసెట్‌బ్యాక్ వదలాలి. జిప్లస్‌టు పేరుతో నిర్మాణానికి అనుమతులు పొంది నిభందనలకు విరుద్ధంగా జిప్లస్5 వరకూఅపార్టుమెంట్ నిర్మాణం ఒక తప్పైతే సెట్‌బ్యాక్‌లు లేకుండా ఆసెట్‌బ్యాక్ స్థలంలోకూడా నిర్మాణాలు చేపట్టిబిల్డర్లు కోట్లు సంపాదింస్తున్నారు. నిభందనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అదనపుఫ్లోర్లకు బ్యాంకులు లోన్‌లు మంజూరుచేయకపోవడంతో నిభందనలకువిరుద్ధంగా నిర్మించిన ప్లాట్లను నిభందల ప్రకారం నిర్మించిన ప్లాట్లకంటే తక్కువధరకు విక్రయిస్తున్నారు. ఈ ప్లాట్లు కొనడం రిస్కు అని తెలిసినా కొనుగోలుదారులు కాస్తతక్కువధరకు వస్తున్నాయని చెప్పి నిభందనలకు విరుద్ధంగా కట్టిన ప్లాట్లను కొనేస్తున్నారు.ప్లాన్‌లో ఉన్న విధంగా కాకుండా నిభందనలకు విరుద్ధంగా సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న అపార్టుమెంట్ల రిజిస్ట్రేషన్‌లను నిలిపివేస్తే కిందిస్థాయి పంచాయితీ అధికారి ఎంతకక్కుర్తిపడినా ఇలాంటి అపార్టుమెంట్లు నిర్మాణాన్ని ఆపేయవచ్చు. ఇటీవల లక్ష్మీదియేటర్ వెనుకకూడాఉఢా అప్రూవల్ పొందిన లేఅవుట్ స్థలంలో ఒక బిల్డర్ 886 గజాల స్థలంలో ఉడా అప్రూవల్‌పొందకుండా పంచాయితీ ద్వారా జిప్లస్‌టు అప్రూవల్ పొంది నిభందనలకు విరుద్ధంగా జిప్లస్4 అపార్టుమెంటు నిర్మాణం చేసారు. అంతేకాక కేవలం అడుగు రెండడుగుల మద్యసెట్‌బ్యాక్ బిల్డింగ్‌చుట్టూ ఇచ్చి బిల్డింగ్ నిర్మించారు. వాస్తవానికి అక్కడున్న స్థలాన్నిబట్టి 8నుంచి 10 అడుగుల ఖాళీస్థలం ఇంటి చుట్టూ సెట్‌బ్యాక్‌పేరుతో ఇవ్వాలి. ఈ అపార్టుమెంట్ యజమానిని ప్రభాతవార్త సంప్రదించగా ఉడా అప్రూవల్ అయితే డబ్బులుఎక్కువగా అవుతుందని చెప్పి పంచాయితీ అప్రూవల్‌తో ఈబిల్డింగ్ నిర్మించామని బిల్డింగ్‌కుసెట్‌బ్యాక్ ఉంచితే గదులసైజు పూర్తిగా తగ్గిపోతుందని సెట్‌బ్యాక్‌లు ఇవ్వలేదనిదీమాగా సమాధానం చెప్పారు. ఈ బిల్డింగ్ యజమాని జిప్లస్‌టుకు పంచాయితీ పర్మిషన్‌పొంది జిప్లస్4 నిర్మాణం చేపట్టారు. పాయకరావుపేటలో నిర్మించిన అతిపెద్దఅపార్టుమెంట్లలోఇది రెండవ అపార్టుమెంటు. పంచాయితీ ఇవో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా పంచాయితీ పరిధిలో జిప్లస్2కు మాత్రమే అనుమతులు ఇచ్చామని నిభందనలకు విరుద్ధంగా నిర్మించిన అపార్టుమెంట్లు తమదృష్టికి వస్తే నోటీసులు జారీచేశామని చెప్పారు. పూర్తిగా నిభందనలకు త్రిలోదకాలు ఇచ్చి అపార్టుమెంట్లు నిర్మాణం చేపట్టి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నబిల్డర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## హోమ్ గార్డ్స్ డీఎస్పీగా ఏడుకొండలరెడ్డి

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



హోమ్ గార్డ్స్ డీఎస్పీగా దుండి ఏడుకొండలరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు 1991లో ఏఆర్ఎసిగా పోలీస్ డిపార్ట్మెంట్ లో చేరిన ఆయన 1996లో ఆర్ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఇటీవల జరిగిన బదిలీలలో విశాఖ హోమ్ గార్డ్ డీఎస్పీగా ఏడుకొండలరెడ్డి నియమితుల య్యారు. విశాఖ అనకాపల్లి అల్లూరి, కాకినాడ, రాజమండ్రి అమలాపురం ఆరు జల్లాలకు ఆయన ఇంచార్జిగా వ్యవహరిస్తారు. ఆంధ్ర, తమిళనాడు కర్ణాటక, మహారాష్ట్ర ఒడిశా, ఛత్తీడ్ మొదలగు రాష్ట్రాలలో విధి నిర్వహణలో భాగంగా అడవులలో దాదాపు లక్ష కిలో మీటర్లపైగా నడిచిన వ్యక్తిగా ఏడుకొండలరెడ్డి పేరొందారు.

# పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



శృంగవరపుకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం ఎస్ కోట ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 202324తయారీపై గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘు రాజు మఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అభివృద్ధికి కావలసిన ఆదాయ వనరులు, సహజ వనరులు, మానవ వనరులును పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే పంచాయతీ అభివృద్ధిలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రజలకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకట లక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజు, ఇన్ చార్జ్ ఎంపిడిఓ శ్రీనువాసరావు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ వైకాపా పాలనకు త్వరలో చరమగీతం : కిమిడి



గరివిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అసమర్థ వైకాపా పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. తెలుగుదేశం పాలన కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ వలన అన్ని వర్గాల ప్రజలు వేదన అనుభవిస్తు న్నారని ఆయన ధ్వజమెత్తారు. గరివిడి మండల కొండదాడి గ్రామానికి పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో నాగార్జున సమక్షంలో చేరారు. ఆయన కుటుంబీకులను కిమిడి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దగా పడ్డ వారంతా దేశం ఆగమనం కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ప్రజలు విస్తు పోయారని కిమిడి ఆక్షేపించారు. కాగా దేశం తీర్థం పుచ్చుకున్న వారిలో నక్కెళ్ళ నాగరాజు, కోరాడ శ్రీరాము, బాగు సూరప్పడు, నెక్కళ్ళ జోగులు, బాగు అప్పయ్య, పాశి రామస్వామి, నక్కెళ్ళ దాలయ్య, నక్కెళ్ళ కామయ్య, నక్కెళ్ళ కిట్టయ్య, గార సత్యం ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైలబలరాం, పార్టీ అద్యక్షులు సారిపాక సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్ మహంతి రమణమూర్తి, జి.శ్రీనివాసరాజు, పి.సాయిరాజు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో పంచాయతీల అభివృద్ధి : ఎంపిడిఒ



గరుగుబిల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు విజయవంతంగా పూర్తి కావాలంటే అందరి బాగస్వామ్యం అవసరమని ఎంపిడిఒ పైడిపైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారీపై సోమవారం 2023-24 సంబధించి గ్రామ పంచాయతీపై సోమవారం 2023-24 సంబంధించి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఇతర అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సమన్వయంతో అన్ని శాఖల సమన్వంతో మెరుగైన, నాణ్యతమైన గ్రామాలాభి వృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎ.ఒ.పి.ఆర్.డి భారతి, ఎపిఒ టి.రామకృష్ణంనాయుడు, ఎపిఎం ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గొల్లుపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : మండలలో గొల్లుపాలెం రైతుభరోసా కేంద్రంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎంపిపి చల్లచలంనాయుడు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అద్యక్షులు చల్ల మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని రైతు పండించిన ధాన్యంను ఒక క్వింటాకు రూ.2040 కనీస మద్దతు ధరగా అందిస్తోందని అన్నారు. అదే విధంగా రవాణా, హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని ఈ మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే అప్పలనర్సయ్య దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో రాచకిండాం పిఎసిఎస్ అద్యక్షులు ఎంపిడిఒ ఎ.వేదవతి, మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లికార్జునరావు, సర్పంచ్, పోతల రమణమ్మ, ఎంపిటిసి సభ్యులు గొండేలా దేవుడమ్మ, అద్యక్షులు, రైతులు సత్తిబాబు, చంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిటి టెక్నాలజీతో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు

## - టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్



బొబ్బిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అత్యాధునిక వసతులతో రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళు నిర్మాణం జరుగుతున్నాయని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రశన్న కుమార్ వెల్లడించారు. సోమవారం బొబ్బిలి టిడ్కో ఇళ్ళునిర్మాణాలు పరిశీలిం చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడూతూ ముఖ్యమంత్రి గ్రామాలలో వలే పట్టణాలలో మద్యతరగతి కుటుంభాలకు ఇళ్ళు నిర్మించి 1రూపాయకు అందజేసే లక్ష్యంతో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో రెండులక్షల 60వేల గృమాలను 143600కోట్టురూపాయలు ఖర్చుతో గృహాలు నిర్మాణంజరుగుతుందని అన్నారు. 365చదరవు అడుగులు 44312 మరియు 430 చదరపు అడుగులు గృహాలు 74303 అందజేస్తున్నామని అన్నారు. 166వేలకోట్లు రూపాయులతో పర్యావరణంతోకూడిన బయో పెన్సింగ్ నిర్మాణం అన్నివసతులు తో నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. 2018లో గత ప్రభుత్వం ఈనిర్మాణాలు చేపట్ట పడం జరిగిందని 300చదరపు అడుగులకు 2.6లక్ష రూపాయులు అబ్ధిదారులు కట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పర్యాటణలో బాగంగా జగన్న కాలనీలుగా మార్చి 1రూపాయలతో అదే విస్తీర్ణం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రివర్స్ టెండరింగ్‌తో 1232 గృహాలు, మరో 75శాతం గృహాలు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. దీనికి ఎస్.బి.టి. టెక్నాలజీ ఉపయోగిస్తున్నామనిదీనితో 24 గంటలు తాగునీరు అందెవిదంగా చర్యలుతీసు కొంటున్నామని అన్నారు. 123 కోట్లు రూపాయులతో బొబ్బిలి టిడ్కో గృహాలు నిర్మాణం జరుగుతుందన్నారు. 94 కోట్లు రూపాయాలు ఇళ్ల నిర్మాణానికి ఎస్‌బిటికి విద్యుత్, మురుగునీరు, తాగునీరు అబివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. ఇటీవల 800ఇళ్ళు విజయనగరంలో సాలూరు 125, 1680 మార్చికి బొబ్బిలి గృహాలు అందజేయడానికి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపడతన్నామని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అధికార్లు మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు, తదితరులుహౌసింగి డి నరసింహ మూర్తి, డిఈఈ జ్యోతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

# నేడు ఏనిమియాపై అవగాహన

రామభద్రపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త : గౌరవ ప్రాజెక్ట్ డైరక్టర్ ఆదేశానుసారం ఎనీమియాతో బాధపడుతున్న గర్భిణిస్త్రీలు మరియు కిషోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు శిక్షణ, రక్తహీనత నివారణకొరకు తీసుకోవ లసిన ఆహారపు అలవాట్లపై అవగాహన కార్యక్రమం మంగళవారం అన్ని గ్రామ సచివా లయాల పరిధిలో ఎ.ఎన్.ఎం, అంగన్వాడి టీచర్, గ్రామసంఘం సబ్ కమిటీ, విఒఎ, సిసి, ఎపిఎంలు పాల్గొని, శిక్షణ ఇప్పించి వాటికి సంబంధించిన అన్ని సచివాలయాల్లో ట్రైనింగ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# తడి చెత్త, పొడి చెత్తను ఇంటివద్దే వేరు చేయాలి!

## - నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : నగరంలో తడిచెత్త, పొడిచెత్తను ఇంటివద్దనే వేర్వేరుగా చేయాలని నగర పాలకసంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ కోరారు. తడిచెత్త, పొడిచెత్త సేకరణపై సోమవారం మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతీఒక్కరూ సహకరించాలని కోరారు. చెత్తను బయట ఎక్కడా పారవేయవద్దని ఇంటి ముందు హోమ్ కంపోస్టును తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించినందున ప్రతీఒక్కరూ ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ సంచులు బదులుగా గుడ్డసంచులు వినియోగించాలని కోరారు. సమయానికి యూజర్‌చార్జీలు చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఓలకు పనిభారం తగ్గించాలి!



మక్కువ, డిసెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులకు పనిభారం తగ్గిం చాలని మండల తహశీల్దార్‌కి సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని వీఆర్వోలు అందించారు. మండల కేంద్రమైన మక్కువ తాసిల్దారు ఆవాలు సూర్యనారాయణకు సోమవారం గ్రామ రెవెన్యూ అధికారులు వివిధ సమస్యల లను వివరించారు. మండలంలో జరుగుతున్న రెవెన్యూ సర్వేలకు స్టేషనరీ చార్జీలు తక్షణమే చెల్లించాలని అదేవిధంగా పని భారాన్ని తగ్గించాలని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. తాసిల్దారు సూర్యనారాయణ తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ వీఆర్‌ఓలకు హామీ ఇచ్చారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు



బాడంగి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : గ్రంథాలయాలు సమాజానికి, పిల్లలకు ఏవిధంగా ఉపయోగించుకోవాలనే అంశం పై సోమవారం పూడివలస ఎం.పి. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బాడంగి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు బాడంగి గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ గ్రంథాలయం ఏవిధంగా ఉపయోగ పడుతుంది. ఏవిధంగా నిర్వహిస్తారు? పిల్లలు కోసం మరియు గ్రంధాలయంలో నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం మరియు కంప్యూటర్ బేసిక్స్ క్లాసులు మరియు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలలో పిల్లలు తమకు కావలసిన పుస్తకాలు మీరు ఇంటికీ తీసుకుకొని వెళ్ళి చదువుకోవచ్చు ఇలా అనేక విషయాలు పిల్లలు తెలుసుకోవడం జరిగింది. గ్రంథాలయాలపై పిల్లలకు అవగాహన కల్పించే విషయమై పూడివలస ఎం.పి.పి స్కూలు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతూ పూడివలస ఉపాధ్యాయులు చొక్కపు రాము మాస్టర్‌కి బాడంగి గ్రంథాలయం తరపున చిరు సత్కారం చేశారు. గ్రంథాలయానికి వచ్చిన పిల్లలకు పెన్నులు అందజేశారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రతీ ఒక్కరూ వినియోగించుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడివలస పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం వైసీపీతోనే సాధ్యం!

## - ఎమ్మెల్యే అప్పనర్సయ్య



గజపతినగరం, డిసెంబర్ 12 ప్రభాతవార్త : గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తమ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పనర్సయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొణిశ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చాలా ప్రభుత్వాలు గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడటమే తప్ప, దానికోసం పాటుపడిన దాఖలాలు లేవన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టినుంచి గ్రామ స్వరాజ్యం సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. ఈ మూడున్నరేళ్ళలో అన్ని గ్రామాలకు సచివాలయాలు, వెల్‌నెస్ రైతుభరసా కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిన, ప్రభుత్వ పథకాలు, సేవలు సులభతరం చేశామన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులలో అవినీతికి తావులేకుంఆ అడ్డుకట్ట వేయగలిగామన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ గారతవుడు, ఎంపిడిఒ కె.కిశోర్ కుమార్, తహశీల్దార్ అరుణకుమారి, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, శీరంరెడ్డి రామ్‌కుమార్, మండల సురేష్, కర్రి నానాజీ పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వే రైతులు సద్వినియోగం చేసుకోవాలి



గుర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త : జగనన్న సమగ్ర భూములు రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల పేర్కొన్నారు. సోమవారం జమ్ము గ్రామంలో భూములు రీసర్వే కార్యక్ర మాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 సంత్సరాలు తర్వాత భూములు రీ సర్వే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్‌డ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు పాల్గొని మాట్లాడుతూ ఏళ్ళ తరబడి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని దీన్ని శాశ్వత పరిష్కారం కోసం వైఎస్‌ఆర్ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, డీఎల్ డిఎ చైర్మెన్ బి. బంగారు నాయుడు, సర్పంచ్ నరసింహమూర్తి, మండల సర్వేయర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలించాలి



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూ లించి యువత జీవితాలు కాపాడాలని కోరుతూ సోమవారం విజయనగరం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షుడు గంటా రవి ఆధ్వర్యంలో 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గొలగాన సురేంద్ర, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి చిప్పాడ స్వామి, పట్టణ యువత ప్రధాన కోదండరాం యాదవ్, తెలుగుయువత నాయకులు మద్దిల ప్రవీణ్, ఇమ్రాన్, రాజేష్, నారాయణరావు, శ్రీనివాసరాజు, ముద్దాడ రామకృష్ణ, బొడ్డు నారాయణరావు, మీసపు అజయ్, ఈశ్వరరావు, దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 13 డిసెంబర్ 2022

# నిలిచిన సిఎఫ్ఎంఎస్ వర్క్‌బిల్స్ అప్‌లోడింగ్

## - పేరుకుపోయిన బిల్లుల చెల్లింపులు



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్న రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల బిల్లులు చెల్లింపులకు సంబంధించిన సిఫ్ఎంఎస్ వర్క్‌బిల్స్ అప్‌లోడింగ్ నిలిపివేసింది. వెబ్‌సైట్‌లో దీనిని క్లోజ్ చేయడంతో అన్నిరకాల బిల్లుల అప్‌లోడింగ్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో విజయనగరం నగర పాలక సంస్థలో కోట్లాది రూపాయల విలువైన వర్క్‌బిల్స్ అప్‌లోడింగ్ జరగలేదు. ఇప్పటికే సిఎఫ్ఎంఎస్‌లో 11.30 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా మరో కోటి 60 లక్షల రూపాయల బిల్లులు సిఎంఎఫ్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. అయితే సిఎఫ్ఎంఎస్ వెబ్‌సైట్‌ను ప్రభుత్వం మూసివేయడంతో అప్‌లోడింగ్ జరగని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా బిల్లులు చెల్లింపులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్లు లబోదిబోమంటు న్నారు. దీనికితోడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంటు బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. నగరపాలక సంస్థలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి. ఈ పనులకు సంబంధించిన బిల్లులను సిఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. అయితే సిఫ్ఎంఎస్ వెబ్‌సైట్ తెరుచుకోకపోవడంతో తాజా బిల్లులను అప్‌లోడ్ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది.

# తాగునీటి ఇబ్బందులకు త్వరలో శాశ్వత పరిష్కారం

## - నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త : నెల్లిమర్ల నగర పంచాయితీ ప్రజల తాగు నీటి ఇబ్బందులకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనున్నదని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. సుమారు 34 కోట్ల రూపాయిలతో మంజూరైన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా జరజాపుపేటలో నిర్మించనున్న ఓవర్‌హెడ్‌కు రామారావు చేతుల మీదుగా సోమవారం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నగరపంచాయితీ ప్రజల తాగునీటి కి మెగా రక్షిత మంచినీటి పథకాన్ని ప్రభుత్వం మంజూరుచేసిందని వివరించారు. జరజాపుపేటలో 500 కిలో లీటర్ల ట్యాంకును నిర్మించనున్నారని తెలిపారు. పబ్లిక్ కుళాయిల ద్వారా ప్రతి ఇంటికి తాగు నీరు సరఫరా చేయడంతో పాటు ఇంటింటి కుళాయి పదకాన్ని కూడా ప్రారంభించను న్నామన్నారు. తాగు నీటి కష్టాలకు త్వరలో తెరపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి, రాష్ట్ర ఆర్అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, ఎంఎం నాయుడు, మద్దిల శ్రీను, నల్లి చంద్రశేఖర్, కాళ్ల మహేష్, కనకల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏమి చేశారో వివరాలు విడుదల చేయండి

## - లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి




విజయనగరం (ప్రభాత వార్త) : వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని చెపుతున్న తితిదే చైర్మన్, వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బా రెడ్డి తమ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేక ఉత్తరాంధ్రాకి చేసిన మేలు వివరాలతో విడుదల చేయాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. సోమవారం విశాఖపట్నం శ్రీనగర్ పార్టీ కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక బాగున్న సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతవేసారని, ఉత్తరాంధ్ర చెరకు రైతులు రోడ్డున పడ్డారన్నారు. ఉత్తరాంధ్రలోని జ్యూట్ మిల్లులు, ఫెర్రో కర్మాగారాలు మూతపడినా ప్రభుత్వం పట్టించు కోలేదని, నిర్మాణరంగం కుదేలయిందన్నారు. దీని వలన ఉత్తరాంధ్రలోని ప్రజలు కూలికోసం ఇతర రాష్టాలకు వలసలు పోతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ కన్వర్జెన్సీలో చేపట్టిన నాన్ ప్రయారిటీ పనుల బిల్లులు ఉత్తరాంధ్రలో సుమారు 200 కోట్లు పెండింగులో ఉండి కాంట్రాక్టు పనులు చేసిన వైకాపా కార్యకర్తలు అల్లాడిపోతున్న విషయం ప్రభుత్వంలోని పెద్దలకు తెలియదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రాలో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదని, యువత తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ పరిపాలన రాజధాని పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. విశాఖపట్నంలోని విమ్స్‌ని ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఒకసారి కేజిహెచ్‌ని పరిశీలిస్తే ఉత్తరాంధ్రలోని ప్రజలకు ఎంతటి గొప్ప వైద్యం అందుతుందో తెలుస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని భీశెట్టి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మహిళా సత్తా రాష్ట్ర నేత ఐ.అనంతలక్ష్మి, నగర పార్టీ ప్రతినిధి వడ్డే హరిగణేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ముసుగులో భారీ దోపిడీ

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి విమర్శ



గజపతినగరం, డిసెంబరు 12 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు ముసుగులో వైసిపి ప్రభుత్వం 400 కోట్ల రూపాయిల అవినీతికి మరో సారి శ్రీకారం చుట్టిం దని మాజీఎంఎల్ఎ ,టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు విమర్శించారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్లగా ధాన్యం కొనుగోలులో ఏటా 400 కోట్ల రూపాయిల అవినీతి జరుగు తున్నదని ఆరోపించారు. గతంలో 40 కిలోలకు బదులు 43 నుంచి 45 కిలోల ధాన్యం తీసుకుని కేవలం 40 కిలోల బరువును మాత్రమే నమోదు చేసేవారని అన్నారు. ఈ ఏడాది కూడా అదే రీతిలో 42 నుంచి 44 కిలోలు దాన్యం తీసుకుంటున్నారని ఆయన విమర్శిం చారు. రైతుల నుంచి దోచుకున్న సొమ్ము ఎంఎల్ఎలు, మిల్లర్లు, అధికారులు పంచుకున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో దోపిడీ చేసి వైసిపి నాయకులు రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని డాక్టర్ అప్పలనాయుడు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బండారు బాలాజీ, మండల కమిటి అధ్యక్షుడు అట్టాడ లక్ష్మం నాయుడు, రైతు విభాగంరాష్ట్ర కార్యదర్శి లెంక బంగారునాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుంట్రోతు గోవింద, సర్పంచ్ రుంకాన అరుణ, పార్టీ నాయకులు వేమలి చైతన్య బాబు, డాకి నారాయణప్పడు, కనకల మురళి, కోడి సతీష్, పొట్నూరు అప్పలస్వామి, బొత్స రమణ, జామి గణేష్, నారాయనరావు, చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు బొడ్డవలస పాఠశాల విద్యార్థి




**సాలూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** సాలూరు మండలం పి.ఎన్.బొడ్డ వలసలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల( బాలుర) విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యడని, అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలిచి ప్రతిభ చూపెట్టినందు విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారని పిడి విద్యసాగర్ స్థానిక విలేకరులకు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన వివరాలు తెలియజేస్తూ ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు చెన్నైలో జరిగబోవు జాతీయస్థాయి పోటీలలో టార్గెట్ బాల్ ఆడేందుకు నిరంజన్ టెన్త్ క్లాస్ విద్యార్థి ఎంపికైనట్టు తెలిపారు. అలా గే రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో జూడో పోటిలలో కాంస్య పతాకంను కళ్యాణ్ రామ్ టెన్త్ క్లాస్ విద్యార్థి సాధించాడని ఇంకా టార్గెట్ బాల్ కాంస్య పతకం రాకేష్ సాధించగా షూటింగ్, జూడో పోటీలలో చరణ్ తేజ్, వరుణ్, రవి పాల్గొన్నారన్నారు. అలాగే పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని, గురుకుల పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నందుకు ఆనందంగా ఉందనానరు. ప్రిన్సిపల్ వంగపండు శ్రీరాములు, పిఇటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యం పద్ధతి అధిక దిగుబడులు



**పాచిపెంట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రైతులు తమ పంట పొలాల్లో ప్ర కృతిసేద్యపు పద్ధతి అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో సోమవారం పొలంబడి కార్యక్రమం చెరుకుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ఆరోగ్యవంతమైన దిగుబడులు లక్ష్యంగా మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ నిరంతర పంట విశ్లేషణ ద్వారా విత్తనం నుండి విత్తనం వరకు పూర్తి పరిజ్ఞానాన్ని రైతులకు అందించడమే పొలంబడి లక్ష్యం అని ఆయన అన్నారు. ప్రకృతి సేద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించన పొలంబడి కార్యక్రమం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అపరాలను తప్పనిసరిగా బీజామృతం లేదా ఇమిడా క్లోప్రిడ్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలని సిబ్బంది సూచించారు.వరి కొయ్యకముందే ఎకరానికి 12 కిలోల విత్త నాన్ని తప్పనిసరిగా చల్లుకోవాలని, రైతులు కేవలం 6 నుండి 8 కిలోలు మాత్రమే వాడుతు న్నారని, దీనివలన దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ప్రకృతి సేద్య పద్ధతుల ద్వారా పూత దశ వరకు మూడు నాలుగు సార్లు ద్రవజీవామృతాన్ని పిచికారి చేయడం ద్వారా మరియు పూత ప్రారంభంలో ఒకసారి పింద దశలో మరొకసారి సప్త ధాన్య కషాయం మరియు పంచగవ్య వాడటం బూజు లేదా బూడిద తెగుళ్ల నివారణకు పుల్ల మజ్జిక పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయడం ద్వారా అలాగే పురుగుల నివారణకు పంట రెండు ఆకుల దశలో పేడ మూత్రం ఇంగువ ద్రావణం పిచికారి పూత దశలో బ్రహ్మాస్త్రం పిచికారి చేసుకోవడం ద్వారా కనీసం 20 శాతం దిగుబడులు పెంచు కోవచ్చని ప్రస్తుతానికి ఎకరానికి ఒక్క బస్తా కూడా దిగుబడి రావట్లేదని కాబట్టి రైతులందరూ ప్రకృతి సేద్య పద్ధతులను పాటించి దిగుబడులు పెంచుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ మరియు వీఏఏ నాగమణి పాల్గొన్నారు.

## అదనపు పైపులైన్ నిర్మాణాలకు నిధులు మంజూరు



**గరుగుబిల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలో రక్షిత మంచినీటి పథకాల ద్వారా పూర్తిస్థాయిలో త్రాగునీరు సరఫరా చేసేందుకు అదనపు పైప్‌లైన్ నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని మండల ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ గౌరీ శంకరరావు తెలిపారు. ఈమేరకు జల జీవన్‌మిషన్ పథకం కింద నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యా యని పేర్కొన్నారు. బురద వెంకటాపురం గ్రామంలో అదనపు పైపునిర్మాణాలకు 6,60,000, అదేవిధంగా చిలకాం గ్రామంలో అదనపు పైపులైన్ లనిర్మాణాలు నిమిత్తం 22 లక్షల రూపాయలు, చినగుడబ గ్రామానికి 660 వేల రూపాయలు 66లక్షల 60 వేల రూపాయలుదళాయివలస గ్రామానికి 28 లక్షల60 వేల రూపాయలు మంజూరయ్యాయని జెఇ గౌరీ శంకర్రావు తెలిపారు. అదేవిధంగా పిల్లి గ్రామానికి 53 లక్షల 50వేల రూపాయలు,హిక్కిం వలస గ్రామానికి 47 లక్షల 70 వేల రూపాయలు, గిజబ గ్రామానికి ఆరు లక్షల 60 వేల రూపాయలు, గొట్టివలస గ్రామానికి 61 లక్షల 40 వేల రూపాయలు,కొంకడివరము గ్రామా నికి 6 లక్షల 60 వేల రూపాయలు, కొత్తపల్లి గ్రామానికి 7 లక్షల 70 వేల రూపాయలు నిధులు మంజూరయ్యా యని పేర్కొన్నారు. కొత్తూరు గ్రామానికి 26 లక్షల 40 వేల రూపాయలు,లఖనాపురం గ్రామానికి 64 లక్షల 90 వేల రూపాయలు, నాగూరు గ్రామానికి 45 లక్షల రూపాయలు, పెద్దగుడబ గ్రామానికి 27లక్షల50 వేల రూపాయలు, పెద్దూరు గ్రామానికి 66 లక్షల 40వేల రూపాయలు నిధులు అదనపు పైపులైన్ లు నిర్మాణ నిమిత్తం నిధులుమంజూరు చేయడం జరిగిందన్నారు. రావుపల్లి గ్రామానికి 68లక్షల40 వేల రూపాయలు, రావివలస గ్రామానికి56లక్షల పదివేల రూపాయలు, కె.ఆర్.ఎన్. వలస గ్రామానికి 15 లక్షల 40వేల రూపాయలు, సుంకి గ్రామానికి ఆరు లక్షల 60 వేల రూపాయలు, ఉద్దబోలు గ్రామానికి 31 లక్షల రూపాయల 40వేల రూపాయలు,ఉల్లిభద్ర గ్రామానికి 8 లక్షల80వేల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థిక సాధికారత దిశలో పయనించాలి



**గంట్యాడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మహిళా సంఘ సభ్యులు ఆర్థిక సాధికారత దిశలో పయనించాలని ఇందిరా క్రాంతి పథకం ఏసిఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొటారబిల్లి జంక్షన్‌లో గల మండల మహిళా సమాఖ్య కార్యా లయంలో మండల సమైక్య అధ్యక్షురాలు వెలగాడ అప్పియమ్మ ఆధ్వర్యంలో సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ సీడ్ క్యాపిటల్ యూనిట్స్, సామాజిక పెట్టుబడి నిధి అప్పులు మంజూరు, వసూలు, శ్రీనిధి ఉన్నతి, జగనన్న తోడు రుణాల మంజూరు, వసూళ్లు, వైయస్సార్ ఆసరా అభ్యాసం, అటల్ పెన్షన యోజన మొదలుగా అంశాలపై సభ్యులకు సూచనలు సలహాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం శైలేష్, సీసీలు చినబాబు, ముత్యాల నాయుడు, ఎల్‌సిసి రామకృష్ణ, వివో ఏలు కంప్యూటర్ ఆపరేటర్లు, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పతక విజేతలకు అభినందన



**గరివిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో స్వర్ణపతక విజేతలకు ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణ పతక గ్రహీతలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదుర్గాప్రసాద్ షరాఫ్ స్వయం ప్రతిపత్తి కళాశాలకు చెందిన వైగాల లావణ్య, వైగాల మురకళికృష్ణ అనే విద్యార్థులు అండర్ -19 కుస్తీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాల్లో నిలిచి బంగారు పతకాలు సాధించారు. హర్యానాలో జరగనున్న జాతీయ క్రీడల్లో ఈ విద్యార్థులు పాల్గొనున్నారు. జాతీయ క్రీడల్లోనూ పతకాలు సాధించాలని ఎంపిపి మీసాల, జడ్పీటీసీ వాకాడలు ఆకాంక్షించారు. విజేత విద్యార్థుల అభినందన కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, వైకాపా నాయకులు వలిరెడ్డి లక్ష్మణరావు, గేదెల శంకరరావు, గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, వ్యాయామ అధ్యాపకులు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మంచినీటి సరఫరాకు అంతరాయం

### – నగరపాలక సంస్థ ఇ.ఇ శ్రీనివాసరావు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ముషిడిపల్లి పంపింగ్‌స్టేషన్ నుంచి విజయనగరం పట్టణానికి మంచినీటి సరఫరా జరిగే పైపులైన్ల లీకులను అరికట్టేందుకు సోమవారం నుంచి మరమ్మతులు చేపడు తున్నందున మంగళవారం, బుధవారం రెండురోజుల పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగు తుందని నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీనివాసరావు తెలిపారు. 17వ వార్డు నుంచి 45 వార్డు వరకు మంచినీటి సరఫరా నిలిచిపోతుందని చెప్పారు. కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు పరిధిలో ఉన్న ప్రజానీకం ఈ విషయాన్ని గమనించాలని, ప్రజలందరూ ఈ అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు.

## మత్తు పదార్థాలకు యువతను దూరం చేయాలి




**నెల్లిమర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మత్తు పదార్థాలను అరికట్టాలని తెలుగు యువత నెల్లిమర్ల నియోజక వర్గ కమిటి అధ్యక్షుడు పిన్నింటి కిషోర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన తెలుగు యువత ప్రతినిధులు సోమవారం నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్ఐ పి.నారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలలు లేవని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకంలో దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే విషయంలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత నెల్లిమర్ల మండల అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావుతో పాటు తెలుగు యువత నియోజక వర్గ కమిటి ప్రతినిధి కర్రోతు రాజు, చందక ఆనంద్, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 37వ డివిజన్ బి.సి కాలనీలో జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆనం దంగా ఉన్నారని చెప్పారు. పథకాలు పొందుతున్న ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కడియాల రామకృష్ణ మాట్లాడుతూ సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి

### – ఎంపీపీ సుధారాణి



**నెల్లిమర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గ్రామపంచాయితీ నిధులను సద్విని యోగం చేసుకోవాలని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ అంబళ్ల సుధా రాణి సూచించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరుగు నున్న శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీపీ సుధారాణి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మంజూరైన నిధులను ప్రాధాన్యతా క్రమంగా ఖర్చు జరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. తాగు నీరు, వైద్యం, విద్య, పారిశుద్యం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, ఎంపీడీఓ జి.గిరిబాల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## వైకాపాను నమ్మే రోజులు పోయాయి : జయకృష్ణ



**సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే రోజులు పోయాయని పాలకొండ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు. సోమవారం మన్యం ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలైన గాటి గుమ్మడ,గుమ్మడ,దబర,దంజుపాయి,కోసంగి గ్రామాల్లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ అసమర్థపాలనను గిరిజనులకు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, తెలుగు రైతు అధ్యక్షులు సవర సొడంగ, స్వామినాయుడు, సుబ్బారావు, తిరుపతి, మహిళా అధ్యక్షురాలు ఆరిక సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మినప గుళ్ల యంత్రం ప్రారంభం...



**వంగర, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** సోమవారం కొప్పర గ్రామంలో పిఎంఇజిపి కింద మినుపగుల్లు తయారీ చేసే యంత్రం సర్పంచ్ ఉత్తరవల్లి గణేష్ బెనర్జీ చేతులు మీదుగా ప్రారంభో త్సవం జరిగింది. లగ్గు మౌనికకు చెందిన యూనిట్ కాస్ట్ 690000 రూపాయలు, ఈమెకు ఆర్థిక సహాయం చేసిన వారు ఎస్‌బిఐ వంగర, ఐకెపి, డిఆర్‌డిఏ వారి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దివలస సర్పంచ్ ఉత్తరవిల్లి గణేష్ బెనర్జీ, బ్యాంక్ మేనేజర్, ఎపిఎం మీసాల చక్రపాణి, ఎం.ఎస్ అధ్యక్షురాలు కాంబోతుల భగవతి, సీసీలు, హాజరయ్యారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ టెస్ట్ పేపర్స్ ఆవిష్కరణ



**వీరఘట్టం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేయించిన పదవతరగతి మోడల్ టెస్ట్ పేపర్స్‌ను సోమవారం స్థానిక ఎంఆర్‌సి లో మండల విద్యాశాఖాధికారి పత్రి కృష్ణ మూర్తి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పదవ తరగతి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులచే ప్రత్యేకంగా తయారు చేయబడ్డ టెస్ట్ పేపర్స్ విద్యార్థులకు కొత్త తరహాలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడి విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతాయన్నారు. పుస్తకం కేవలం 60 రూపాయలు మాత్రమే నన్నారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి వాటిని కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేస్తే వారికి ఉచితంగా పుస్తకాలను అందజేయాలని ఎంఇఓ కృష్ణమూర్తి కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, మండల ప్రధాన కార్యదర్శి కురమాన గోవిందరావు, కోశాధికారి బి.వాసుదేవ రావు, కార్యవర్గ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, కె.విమలకుమారి, ఎ.చంద్రమోహన్, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ కార్మికుల ఆరోగ్య స్థితిగతులపై కమిషనర్ ఆరా!



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నగరపాలకసంస్థ ప్రజారోగ్య విభా గంలో పారిశుద్ధ్య కార్మికుల ఫిజికల్ ఫిట్‌నెస్ గురించి కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆరా తీశారు. నగరపాలక సంస్థలో కొంతమంది పర్మినెంట్ కార్మికులు తమకు బదులుగా వేరేవారిని పారి శుద్ధ్య పనుల్లో పెడుతున్నారు. అతితక్కువ వేతనాలు ఇస్తూ బినామీ కార్మికులను పెట్టడం వల్ల పారిశుద్ధ్య నిర్వహణపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికుల ఫిజికల్ ఫిట్‌నెస్‌ను పూర్తిగా పరిశీలించి తమకు బదులుగా వేరొక కార్మికులను పారిశుద్ధ్య పనుల్లో పెట్టుకునే అవకాశాలను కమిషనర్ శ్రీరాములునాయుడు పరిశీలిస్తు న్నారు. దీనిలో భాగంగానే సర్కిళ్ళ వారీగా రెగ్యులర్ కార్మికులతో సమావేశాలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. నిజంగా అనారోగ్యానికి గురైన కార్మికులు ఉంటే మెడికల్ సర్టిఫికేట్ తీసుకుని బదిలీ కార్మికులను పెట్టుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిసింది. సోమవారం 8వ సర్కిల్ పరిధిలో కార్మికులతో సమావేశం నిర్వహించి కార్మికుల ఆరోగ్య స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కర్రోతు శేఖర్‌నాయుడు, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్.వి.ఎం గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## 14న బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**శృంగవరపుకోట,డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ఎస్.కోటలోని స్పార్టాన్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 14వ తేదీన అండర్ 14, 17, 19 ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ లలో బాలురు, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి పి.శ్రీరాములు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు మాత్రం బ్యాట్స్, కాక్స్ తీసుకురావాలన్నారు. అండర్-19 పాల్గొనే క్రీడాకారులు 01012004 తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. చదువుకున్న కళాశాల నుంచి స్టడీ, 10వ తరగతి మార్కులిస్టు జెరాక్స్ తీసుకుని రావాల న్నారు. ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## రీసర్వే ఆవశ్యకతను రైతులకు తెలియజేయండి

### – నోటీసులిచ్చాకే ప్రక్రియను మొదలు పెట్టండి

### – శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ఆవశ్యకతను రైతులకు విడమరిచి చెప్పా లని, వారికి ముందుస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతే ప్రక్రియను మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశిం చారు. రీసర్వే ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, డ్రోన్ల వినియోగం, సాంకేతిక అంశాలపై జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలకు కలెక్టరేట్ ఆడిటో రియంలో సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సూర్యకుమారి సమగ్ర భూసర్వే ఆవశ్యకతను, ప్రయోజనాలను వివరించారు. ప్రతి దశలో జరిగే విషయాన్ని రైతులు తెలియపరచాలని, రీసర్వే ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాల గురించి వివరించాలని చెప్పారు. సర్వే నిర్వహించే ముందు ఆయా గ్రామాల్లోని రైతు లందరికీ ముందుస్తు సమాచారం తెలియపరచాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పరిధిలో ఉండే పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయం తీసుకొని ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో భాగంగా వీఆర్వోలు, సర్వేయర్ల నుంచి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ల పాత్రను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. డీటీలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, రీసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత వారిపైనే ఉందని పేర్కొన్నారు. విధానపరమైన, చట్టపరమైన, సాంకేతికరపమైన అన్ని అంశాలపై డీటీలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. శిక్షణ సదస్సులో కె.ఆర్.ఆర్.సి.విభాగం ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వే విభాగం సహాయ సంచాలకులు త్రివిక్రమరావులు పలు అంశాలపై సర్వేయర్లకు, వీఆర్వోలకు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు.

## ప్రెస్ క్లబ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** సుదీర్ఘ కాలంగా వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న ప్రెస్‌క్లబ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు బి.డేవిడ్ రాజు, సి.హెచ్.సింహాద్రి జైరాజ్, గంగుల శివ ప్రసాద్ సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరికి పలువురు జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు. నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న ప్రెస్‌క్లబ్ సమస్యను త్వరతగతిన పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు మరోమారు వినతిపత్రం అందజేశారు.

## ఉత్కంఠభరితంగా జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వ ర్యంలో జరుగుతున్న జగనన్న ప్రీమి యర్ లీగ్ జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆది వారం ఎంతో వైభవంగా ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో సోమవారం 10 టీంలు మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. అవనాపు విక్రమ్ ఈ మ్యాచ్‌ల్లను దగ్గరుండి పర్యవేక్షిస్తూ క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ వారికి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఆయన చూపిస్తున్న అభిమానానికి క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన మ్యాచ్‌లలో ఏడో డివిజన్ ఆర్‌సిబి జట్టు, 29వ డివిజన్ కె.ఎల్.పురం టీం, 12వ డివిజన్ వండర్ వారియర్స్, 18వ డివిజన్ విన్నర్స్ టీం, 28వ డివిజన్ దత్తి అజయ్ లెవెన్స్ జట్లు విజయం సాధించాయి.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్



**రేగిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండలం కాగితాపల్లి గ్రామ సమీపంలో గల మామిడితోటలో ఏడు గురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి నట్లు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే కాగితాపల్లి గ్రామ సమీపంలో గల మామిడితోటలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు చేరుకుని ఈ ఏడుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అలాగే వారి వద్ద 9330 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సైతో పాటు హెచ్‌సి రాజారావు, శ్రీను, కానిస్టేబుల్ శివ, ఆదినారాయణ, రామకృష్ణ, శివారావు తదితరులు ఉన్నారు.



# 'వాల్తేరు వీరయ్య' నుంచి మాస్‌మహారాజా ఫస్ట్‌లుక్

మెగాస్టార్ చిరంజీవి , మాస్ మహారాజా రవితేజ భారీ అంచనాలు ఉన్న మాస్ ఎంటర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య'.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బాబీ కొల్లి ఈచిత్రాన్నిప్రతిష్టాత్మకంగా తెకకెక్కిస్తున్నారు. ఇప్పటికే చిరంజీవికి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది..ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా రవితేజ కన్పించనున్నారు.. ఈసందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.రవితేజ కారులోఎంట్రీ ఇస్తూ చేతిలో మేకపిల్లతో దిగి విలన్స్‌ను ఇరగదీశాడు.. రవితేజ కోసం బాబీ మరో పవర్‌ప్యాక్డ్ పాత్రను అందిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో యూట్యూబ్, సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. ఈచిత్రంలో మెగాస్టార్ చిరంజీవి సరసన శ్రుతిహాసన్ నటిస్తోంది.. ప్రస్తుతం యూరప్‌లో లీడ్ పెయిర్స్‌పై పాటల చిత్రీకరణ జరుగుతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమా టాకీపార్ట్ పూర్తిచేసుకుంది.. చివరి పాటను ప్రస్తుతం యూరప్‌లో చిరంజీవి, శ్రుతిహాసన్‌లపై చిత్రీకరిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి13న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 14 డేస్ లవ్.

అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మనోజ్, చాందిని భగవానిని హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం 14 డేస్ లవ్. నాగరాజ్ బొడెమ్ దర్శకత్వంలో డి. హరిబాబు నిర్మించిన ఈచిత్రం ఫస్ట్ లిరికల్ సాంగ్ ఏమ్ మాయో చేసేసి.ని




సుప్రసిద్ధ రచయిత, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్రప్రసాద్ విడుదల చేశారు.. ఆయన చేతులమీదుగా ఈ పాట విడుదలైనందుకు యూనిట్ సంతోషం వ్యక్తంచేసింది.. ఈసందర్భంగా దర్శకుడు నాగరాజ్ మాట్లాడారు. త్వరలో ఈచిత్రానికి సంబంధించి ఇత వివరాలను తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో హీరో మనోజ్ మాట్లాడుతూ, ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ చాందిని భగవానిని, నిర్మాత డి.హరిబాబు మాట్లాడారు.

# లారెన్స్, ఎస్‌జె సూర్య కీరోల్స్: 'జిగర్ తండా 2'

వెర్సటైల్ డైరెక్టర్ సుబ్బరాజ్ రచన, దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై కార్తికేయన్ సంతానం నిర్మిస్తున్న ఈచిత్రం జిగర్ తండా2.. షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.. ఈ విషయాన్ని దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తెలిపారు.. 2014లో ఆయన రూపొందించిన యాక్షన్ కామెడీ జిగర్‌తండా బేస్డ్‌గా జిగర్ తండా 2 రూపొందనుంది.. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు





జరుగుతున్నాయని ఆయన తెలిపారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో రాఘవ లారెన్స్, ఎస్‌జెసూర్య ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. దీన్ని భారీ బడ్జెట్‌తో స్టోన్ బెంచ్ బ్యానర్‌పై కార్తికేయన్ సంతానం తెలుగు,తమిళ, హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. జిగర్ తండా 2 ఫ్రాంచైజీని ముందుకు తీసుకెళ్లటానికి టైటిల్ రైట్స్‌ను అడిగిన వెంటనే ఇచ్చిన ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ కదిరేశన్ అండ్ టీంకు ఈసందర్భంగా స్టోన్ బెంచ్ అధినేత కార్తికేయన్ సంతానం ధన్యవాదాలు తెలిపారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## గ్లామర్ షోకే కొత్త అర్థం!

బాలీవుడ్‌లో చేసిన 6 సినిమాలతోనే ఎంతో క్రేజ్ సంపాదించుకుంది జాన్వీకపూర్.. ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.. ఇప్పటికే ఒకటిరెండు సినిమాలకు సంబంధించి డిస్క షన్స్‌లో ఉన్నట్టు సమాచారం. తాజాగా అమ్మడు బికినీఫొటో షూట్‌లో సోషల్‌మీడియాలో సంచలనం రేపుతోంది..బీచ్ ఒడ్డున బికినీ ట్రీట్‌తో యువ తకు మంచి విందు ఇస్తోంది.. ఏవిధంగానైనా తనవల్లే సాధ్యంఅనేలా ఆమె ఫొటో లకు ఫోజులిచ్చింది. అపురూపమైన సౌందర్యంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేస్తోది.. తాజాగా ఆమె ధరించిన బ్లూ కలర్ బికినీ టాప్, డెనిమ్ షార్ట్‌తో కవ్వించింది. తన స్పెషల్ షోతో గ్లామర్ షోకే కొత్త అర్థం వచ్చేలా చేసిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి.




**క్రైమ్ థ్రిల్లర్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం జాన్‌సే.. చిత్ర పరిశ్రమతో ఎటువంటి సంబంధం లేకుండా కేవలం సినిమాపై ప్యాషన్‌తో దర్శకుడిగా ఎస్.కిరణ్‌కుమార్ అడుగుపెడుతున్నారు. క్రితి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా జాన్‌సే టైటిల్‌తో కిరణ్‌కుమార్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు. అంకిత్, తన్వి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. థ్రిల్లింగ్ అంశాలతో పాటు లవ్‌స్టోరీ కూడ కీరోల్ ప్లే చేస్తుందని దర్శకుడు కిరణ్‌కుమార్ అంటున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించబోతున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు కిరణ్‌కుమార్ మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ఈ చిత్రం క్రైమ్ స్టోరీనే.. అయినా మంచి లవ్‌స్టోరీ కూడ ఉంది. టైటిల్ కూడ రెండు రకాలుగా ఉంటుంది. జాన్ సే అనేది ప్రేమను రిఫ్లెక్ట్ చేసే హిందీ టైటిల్ లాగా జాన్ ఏ అనేది ఇంకో లాగా సౌండింగ్ ఉంటుంది.. నేను అనుకునే కథలను, ఆలోచనలను సినిమా రూపంలో చెప్పాలనే ఆసక్తి నన్ను దర్శకుడిని చేఊసింది.. ఈ జాన్‌సే లైన్‌ను తొమ్మిది సంవత్సరాల నుంచి అనుకుంటున్నాను. ఆరు నెలల క్రితం పూర్తి స్క్రిప్ట రెడీ చేసుకున్నాను. అన్ని రకాల జాన్స్‌లో కథలతో చిత్రాలు చేసి ఆల్‌రౌండర్‌గా ఉండాలనేది నా కోరిక.. కథే నన్ను నడిపించింది.. మొదట్లో తీయొచ్చు అనుకు న్నాను.. కానీ పోను పోను అర్థమవుతోంది.. ఇది ఒక పెద్ద సముద్రం అంత ప్రాసెస్ అని. అలా తెలుసుకుంటూనే షూటింగ్ పూర్తిచేశాను.. ప్రస్తుతం



## దర్శకుడిగా సొంత మార్క్ ఉండాలనుకుంటా

పోస్ట్‌ప్రొడక్షన్ జరుపుకుంటోంది.. ఛాలెంజెస్‌ను ఫేస్ చేయటం నాకు నచ్చుతుంది.. లైఫ్‌లో రిస్క్ తీసుకోకపోతే ముందుకు వెళ్లలేం అని నమ్ముతాను.. ఆ నమ్మకంతోనే ఈ సముద్రాన్ని ఈదుతున్నాను.. కొత్తగా వచ్చి సినిమా తీస్తున్నపుడు సమస్యలు ఉంటాయి.. చాలా మందికి డౌట్స్ ఉండేవి.. ఇతన సరిగా చేస్తాడా? లేదా? అనే డైలమాలో ఉండేవారు.. కొందరు నామీద నమ్మకం ఉంచి ఈచిత్రం చేస్తాం అని ముందుకు వచ్చిన వారితోనే సినిమాచేశాను. సినిమా అనేది మనం రోజూ చూసే ప్రజల జీవితాలకు దగ్గరగా ఉం టుంది. ఒక ఫిక్షనల్ క్యారెక్టర్‌ను తీసుకుని ప్రజెంట్ సొసైటీలో పెట్టాను.. ఒక మోక్షగుండం విశ్వే శ్వరయ్య లాంటి,, తెలివున్న ఝాన్సీ లక్ష్మీబాయి తెగువల కలిసి ఉండే అమ్మాయి ఈ సొసైటీలో ఎలా ఫేస్ చేస్తుంది అనేది మెయిన్ లైన్.. నేను స్వతహాగా సివిల్ ఇంజీర్ కావటం వల్ల పాత్ర రాసుకునేటపుడు ఆ క్వాలిటీస్ ఉండేవి. నాకు సినిమా విషయంలో సహాయపడిన మదన్ అనే వ్యక్తి ఇది మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారిని పోలి ఉందని చెప్పినపుడు ఆయన ఏంగిల్ నుంచి తీసు కున్నాం.. ధైర్యసాహసాలు లాంటి లక్షణాలు అనుకున్నపుడు ఝాన్సీ లక్ష్మీబాయిని స్ఫూర్తిగాతీసుకుని ఈ పాత్రను చేశాం.. అందరి సినిమాలు చూస్తాను. కానీ పూరి జగన్నాథ్‌గారు అంటే ఇష్టం.. కానీ దర్శకుడిగా నా సొంత మార్క్ ఉండాలనుకుంటాను.. ఈచిత్రంలో నటీనటులందరూ చాలాబాగా చేశారు. వాళ్లందరి సపోర్ట్‌తో 22 రోజుల్లో షూటింగ్ కంప్లీట్ చేశాను. ఈచిత్రానికి సంబంధించి ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరగుతున్నాయి.. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఒక రెండు నెలల్లో రిలీజ్ ఉంటుంది.. షూటింగ్ అయ్యేవరకు ఎవరితోనూ బిజినెస్ గురించి మాట్లాడ లేదు.. ఇపుడు ఆ విషయాలు చూసుకోవాలి.. నేను 10 కోట్ల బడ్జెట్ అనుకున్నాను. అనుకున్న దానికంటే తక్కువలోనే పూర్తిచేయగలిగాను.. ఈచిత్రంలో సీనియర్ నటులు తనికెళ్ల భరణిగారు, సూర్య, అజయ్ , బెనర్జీ వంటి సీనియర్లు నటిస్తున్నారు.

# 'రుద్రంగి' బుజ్జమ్మ క్యారెక్టర్ రివీల్

రుద్రంగి.. ఈచిత్రం నుంచి ఒక్కోపాత్రను రివీల్ చేస్తూ ప్రేక్షకుల్లో ఆసక్తిని క్రియేట్ చేస్తోంది యూనిట్.. ఈచిత్రాన్ని ఎమ్మెల్యే, కవి, గాయకుడు రసమయి ఫిలిమ్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ రైటర్ అజయ్ సామ్రాట్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రుద్రంగి చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన కీలకపాత్రల పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి.. జగపతిబాబు, మమతా మోహన్‌దాస్, ఆశిష్ గాంధీ, లక్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి



తెలిసిందే..తాజాగా ఈచిత్రం నుంచి గానవి లక్ష్మణ్ నటిస్తున్న బుజ్జమ్మ క్యారెక్టర్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ద్వారా రివీల్ చేశారు.. ఇంట్లో ముద్దుగా పెరిగిన బుజ్జమ్మ మేకపిల్లను పట్టుకుని అందంగా ఉన్న ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్న ఈచిత్రం టాలీవుడ్‌లో మరో విజువల్ వండర్‌గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'నేను స్టూడెంట్ సర్' ఫస్ట్ సింగిల్

స్వాతిముత్యం మూవీతో ఆకట్టుకున్న హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమా 'నేను స్టూడెంట్ సర్' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో




ప్రొడక్షన్ నెంబర్2గా వస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను 'నాంది' సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహి స్తున్నారు.. ఈచిత్రం టీజర్ సినిమాపై ఆసక్తి పెంచింది.. ఇపుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభిం చింది.. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఈసినిమాఫస్ట్ సింగిల్ మాయే మాయే లిరికల్ వీడియోను విడుదల చేశారు. క్యాచీ ట్యూన్‌తో ఆకట్టుకునే మెలొడీగా ఈపాటను స్వరపరిచారు. మహతి స్వరసాగర్ , మహతితో పాటు కపిల్ కపిలన్ ఈ పాటను మ్యూజికల్‌గా ఆలపించారు. కృష్ణచైతన్య సాహిత్యం అందించారు. హీరో గణేష్‌కు అవంతిక రస్తానిపై ఉన్న ప్రేమను ఈపాట వర్ణిస్తుంది.. వీరి జంట చాలా కూల్‌గా కన్పించింది.కృష్ణచైతన్య కథనుఅందించారు.థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది..

# పోస్ట్ ప్రొడక్షన్‌లో 'నేనే సరోజ'

యంగ్ హీరో కౌశిక్ బాబు, శాన్వి మేఘన జంటగా శ్రీమాన్ గువ్వడవెల్లి దర్శకత్వంలో ఎస్3 క్రియేషన్స్ బ్యానర్ పతాకంపై రచయిత డాక్టర్ సదానంద్ శారద నిర్మిస్తున్న చిత్రం నేనే సరోజ.. ప్రముఖ నటీనటులు సుమన్, చంద్రమోహన్, ఆనంద్, చక్రపాణి ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత సదానంద్ శారద మాట్లాడారు. నేను సమాజంలో జరగుతున్న సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా సమాజంలో ఆడపిల్లల పట్ల అంతా చూపుతున్న వివక్షతను ఎదురిస్తూ ఈ తరం



ఆడపిల్ల కథ ఇది అన్నారు. ఈ పాత్రలో శాన్వి మేఘన చక్కగా నటించిందన్నారు.. అలాగే హీరో కౌశిక్‌బాబు నేటితరం కుర్రకారుకు అద్దపట్టే పాత్రలో ఆకట్టుకుంటారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీమాన్ గుమ్మడవెల్లి మాట్లాడుతూ, అన్నికార్యక్రమాలు పూర్తిచేసి తర్వలో ఈచిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# యువ సుధ ఆర్ట్స్ ప్రారంభం...


పదిహేనేళ్లకు పైగా పలు విజయవంతమైన చిత్రాలను పంపిణీ చేసి డిస్ట్రిబ్యూటర్‌గా సినీ ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు మిక్కిలినేని సుధాకర్. తాజాగా ఆయన భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాతగా మారనున్నారు. అందులో భాగంగా యువ సుధ ఆర్ట్స్ బ్యానర్





కార్యాలయాన్ని తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. టాలీవుడ్ స్టార్స్‌తో పలు భారీ బడ్జెట్ చిత్రాలను యువ సుధ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించబోతున్నట్టు ఆయన తెలిపారు. కాగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, ప్రముఖులు విచ్చేసి అభినందనలు తెలిపారు

# డబుల్ బ్లాక్‌బస్టర్



అడివి శేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం హిట్2.. ఈ మూవీ డబుల్ బ్లాక్‌బస్టర్ దిశగా దూసుకు పోతోంది.. గత వారం ప్రేక్షకుల మందుకు వచ్చిన ఈచిత్రం హిట్ ఆటాక్ అందుకుంది.. అంతే కాకుండా భారీ వసూళ్ల నమోదు అవుతున్నాయి.. రెండో వారం నుంచి హిట్ 2 కలెక్షన్లు భారీగా నమోదు అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడ హిట్ 2 మిలియన్ మారక్కను క్రాస్‌చేసి ఇంకా మంచి వసూళ్ల సాధిస్తోంది.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సోంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



సోంపేట మండలం పిఎసిఎస్ కార్యాలయం నందు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో శ్రీకాకుళం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ మరియు సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, మద్దు రాజారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, ఎంపిటిసి పొదుగు కామేష్, ఎంపిపి ప్రతినిధి బాలయ్య, వైస్ సర్పంచ్ మల్ల వెంకటరమణ, ఎఓ నరసింహమూర్తి, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.5లక్షల నిధులతో సామాజిక భవనంకు శంకుస్థాపన

సోంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



సోంపేట మండలం పాలవలస గ్రామ పంచాయతీలో నక్కలవీధిలో ఎంపిపి నిధులు 5లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుమ్ము రూపావతి, సర్పంచ్ మర్ల హేమలత, ఢిల్లీ, శ్రీను, వెంకటరావు, ఈశ్వరరావు, షన్ముఖరావు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం తక్షణమే చెల్లించండి

కొత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తూరు మండలం ఇరపాడు బిట్ 3 సచివాలయం ఎదుట నిర్వాసితులతో కలిసి ధర్నా చేశారు. ఈ మేరకు వంశధార నిర్వాసితులకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,పెండింగ్ ఉన్న అదనపు పరిహారం తక్షణమే చెల్లించాలని లేకుంటే ప్రజల మద్దతుతో పోరాటాలకు దిగి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగరావు సింహచలం, జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్‌లు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ వంశధార నిర్వాసితులకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న సమయంలో 2016 ఫిబ్రవరి 13వ తేదీన హిరమండలం గొట్ట బ్యారేజీ కూడలి వద్ద జరిగిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2013 భూసేకరణ చట్టం వర్తింపజేసి పరిహారం చెల్లిస్తామన్నారు. అనంతరం హిరమండలంలో ఓదార్పు యాత్ర సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రి మెళియాపుట్టి ఎన్నికల సభలో ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. మాట తప్పను మడమ తిప్పనని చెబితే ప్రజలు విశ్వసించారని గుర్తు చేశారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం కొద్దిమందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన వంశధార నిర్వాసితులందరికీ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో నిర్వాసితుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో రవణమ్మ, షన్ముఖ, సౌందర్య, సావిత్రి, నిరోష, సరసమ్మ, లక్ష్మి, అప్పన్న, గోవిందరావు, త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# రామశేషు కుటుంబానినపరామర్శించిన కృష్ణదాసు

గార, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఇటీవల హత్యకు గురైన బరాటం రామశేషు కుటుంబాన్ని మాజీ మంత్రి, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు సోమవారం శ్రీకూర్మంలో వారి స్వగృహంలో పరామర్శించారు. మంచి పేరున్న వ్యక్తికి ఇటువంటి సంఘటన జరగడం దారుణమని అన్నారు. రామశేషు తండ్రి నాగేశ్వరరావుకు వైసిపి తరపున అండగా ఉండి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈయనతో పాటు ఎంపిపి గొండు రఘురాం, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బరాటం మృతి పార్టీకి తీరని లోటు:**

గార వైస్ ఎంపీపీ బరాటం రామశేషు మృతి పార్టీకి తీరని లోటని ఎంపిపి గొండు రఘురాం, మార్పు ధర్మారావు అన్నారు. గారలో ఆయనకు సోమవారం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శ్రద్ధాంజలి ఘటించారు.

# విఆర్వోల సమస్యలు పరిష్కరించాలి

బూర్జ, డిసెంబర్ 12 ప్రభాతవార్త



కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోతున్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా విఆర్వోల సంఘం అధ్యక్షుడు వంజరాపు రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన ఆధ్వ ర్యంలో నల్లబ్యాడ్జీలతో విఆర్వోలు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ రమ జాగారావుకు వినతిపత్రాన్ని అందించారు. పని ఒత్తిడి కారణంగా మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, బాధిత కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని, పదోన్నతి పొందిన విఆర్ఓలకు రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి విఆర్వో మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

# సిరియాఖండి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

మెళియాపుట్టి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండలంలోని సిరియాఖండి గ్రామ పంచాయతీ పరిధిలోని కురుమన్నపేట, సవర సాంపతేల, దారోజెల, చింతపల్లి గ్రామాల్లో 107వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాల కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలపై గిరిజనులకు వివరించారు. ఆయా సమయంలో దారోపేటకు వెళ్లడానికి రోడ్ సౌకర్యం సరి లేకపోవడంతో అత్యవసర సమయాల్లో 108 వాహనం సైతం గ్రామంలోకి రాకుండా మూడు కిలోమీటర్లు దూరంలో వాహనం ఉంటూ రోగులకు తీసుకు రావాలని బెలుతున్న పరిస్థితి ఉందని గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఎంపీపీ నిధుల నుంచి నాలుగు లక్షల నిధులను మంజూరు చేసి వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉదయకుమార్, జెడ్పీటీసి గొర్ల ఎండయ్య, పిఎసిఎస్ చైర్మన్ బాలరాజు, సిరియాఖండి సర్పంచ్ తాడేల వజ్రమ్మ, సుందరాడ సర్పంచ్ సవర భాస్కరరావు, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునుడు, తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, కార్యదర్శి సరోజని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో పనులు జరగాలి : ఏపీఓ రవి

మెళియాపుట్టి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ప్రతి గ్రామ పంచాయతీలో పనులు జరగాలని మెళియాపుట్టి ఏపిఒ రవి అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో సోమవారం ఆయన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ఆర్ఐ సర్వేలో భాగంగా ఉపాధి వేతనదారులకు వలసల ద్వారానే హాజరు పంపించడం తప్పనిసరి అని అన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి కూలీ అందజేస్తూ వారికి డిమాండ్ అలాట్మెంట్ చేసి వారికి మస్టర్ వేయాలని అన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో పనులు చేయడానికి అంచనాలు తయారు చేయాలన్నారు. ఈసీ ఆదినారాయణరెడ్డి, క్షేత్ర సాంకేతిక సహాయకులు ఉన్నారు.

# జీవన ఎరువులు తయారీ

మందస, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని నర్సింగాపురం పంచాయతీ చత్రపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయానికి రైతులకు సుమారు 100 లీటర్ల జీవన ఎరువులను తయారు చేయడం జరిగింది. అజోటో బ్యాక్టీరియా ఫాస్ఫరస్ బ్యాక్టీరియా, సల్ఫర్ బ్యాక్టీరియా మరియు సుడోమోనాస్ జీవన ఎరువులను తయారుచేయడం జరిగింది. దీనిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి బాలకృష్ణ, జయలక్ష్మి, ఎన్‌డిఎ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ సమతుల్యానికే గడపగడపకు...

ఆమదాలవలస, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సంక్షేమ విస్తరణలో సమతుల్యం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం పట్టణంలోని 2వ వార్డు కృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ ఫలాలు ఏపీ స్థాయిలో ఏపీ వర్గాలకు చెందుతున్నాయో, ఏ మాత్రం చెందుతున్నాయన్న అంశాన్ని స్పీకర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలైన నవరత్నాల తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్‌పై నమ్మకం పెంపొందించుకుంటూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, ఆమదాలవలస నియోజకవర్గ పార్టీపరిశీలకులు ఇందుకూరి రఘురామరాజు, కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఏఇ కె.అప్పలనాయుడు, హౌసింగ్, ఎలక్ట్రికల్, టిడ్కో ఎఇలు డి.సత్యనారాయణ, జి.రామారావు, ఎం.రమేష్, సివిల్ సప్లయ్ డిటి అమర్నాథ్, నాయకులు బి.రమేష్‌కుమార్, కె.రామకృష్ణ, డి.శ్యామలరావు, ఎం.రమేష్, బి.కోటేశ్వరరావు, పి.చిన్నారావు, ఎస్.చిన్నారావు, బి.వెంకటరమణమూర్తి, తదితర మున్సిపల్ మెప్మా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్, వార్డు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి పాఠశాలలో దీర్ఘాయువు కార్యక్రమం

సోంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

సోంపేట మండలం మామిడిపల్లి ఉన్నత పాఠశాల పరిధిలో దీర్ఘాయువు (స్వర్ణమృత ప్రాసన) కార్యక్రమం గాయత్రి చారిటబుల్ ట్రస్టు అధినేత కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో 16 సంవత్సరాల్లోపు పిల్లలకు దివ్యమైన మందులు వేయడం ద్వారా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు ట్రస్ట్ సభ్యులు మార్పు వెంకటేశ్వర్లు, మన్మధరావు, సీపాన కరుణాకర్, కొంచాడ సురేష్‌కుమార్, జగదీష్ పండా, బమ్మిడి ఖగేష్, ఉగ్రపల్లి మోహన్, సృజన, అల్లు రాణి పాల్గొన్నారు.

# రాజన్నతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి అప్పలరాజు

పలాస, డిసెంబర్ 12 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్, యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజన్నతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చిన మొదటి రోజు నుండి నేడు అధికారంలో ఉన్న వరకు అన్ని విధాలా నన్ను ఆదరించిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఏదైతే బాధ్యత నాపై ఉంచి మీ అందరి తరపున ప్రజాప్రతినిధిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారో అదే బాధ్యతతో నేడు మనం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి అప్పలరాజుతోపాటు ఆయన సతీమణి శ్రీదేవి, సభా అధ్యక్షులు గూన మన్మధరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, పలాస, కాశీబుగ్గ యువజన నాయకులు హరిప్రసాద్, అగ్రికల్చర్ యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిన లక్ష్మినారాయణ, స్థానిక కౌన్సిలర్లు సింహాచలం, ఆనంద్, పలాస మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతాడ మాధవరావు, కోఆప్షన్ ప్రతినిధి గౌరీ త్యాడీ, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐకానిక్ వెస్పా 4 కొత్త వాహనాలు విడుదల

సరుబుజ్జిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పియాజియో వెహికల్స్ ప్రైవేటు లిమిటెడ్, ఇటాలియన్ పియాజియో గ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ ఐకానిక్ వెస్పా, స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు వెస్పీ ఎస్ యెక్స్‌ఎల్ వేరియంట్‌ల కోసం నాలుగు కొత్త ఉత్సాహవంతమైన రంగులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త రంగులు మిడ్‌నైట్ ఎడారి, టుస్కానీ సన్‌సెట్, సన్నీ ఎస్కేడ్ యొక్క కొత్త రంగులలో కొత్త పరిమిత ఎడిషన్ వెస్పా వెస్పా ఎస్ఎక్స్‌ఎల్ స్పోర్ట్ పరిచయం చేయబడుతుందని పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డియెగోగ్రాఫీ అన్నారు. వెస్పా ఎస్ఎక్స్‌ఎల్ రేసింగ్ 60 ఎస్ నిష్క్రమించే వైట్‌తో పాటు జాడే స్ట్రీక్ యొక్క కొత్త రంగును ప్రదర్శిస్తుందని ప్రామాణిక వెస్పా ఎస్ఎక్స్‌ఎల్ మోడల్‌లు ఇప్పుడు మిడ్‌నైట్ ఎడారి టుస్కానీ సన్‌సెట్ యొక్క మరో రెండు కొత్త రంగులలో అందుబాటులో ఉంటాయని అన్నారు. భారతీయ కస్టమర్ల నుంచి అఖండమైన స్పందన వచ్చిన తర్వాత వెస్పాను రీఫ్రెష్ చేసిన శైలి చైతన్యంతో పరిచయం చేశామన్నారు. వెస్పా కేవలం స్కూటర్ మాత్రమే కాదని, భారతదేశం నుంచి గొప్ప ప్రేమను పొందిన ఇటాలియన్ జీవనశైలి వారసత్వానికి చిహ్నం అని చెప్పారు.

# అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

కొత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త



అందరి సమన్వయంతోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు ఎస్.సావిత్రి అధ్యక్షతన జరిగిన జిపిడిపి శిక్షణ ముగింపు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు అనుమతితో ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ మాట్లాడుతూ దేశాభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమన్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థాయి అభివృద్ధి ప్రణాళిక ఎంతో అవసరమని ప్రణాళిక రూపొందించడంలో సచివాలయంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పని చేస్తేనే లక్ష్యం నెరవేరుతుందన్నారు. గతంలో సిబ్బంది తక్కువ వుండడం వలన నామమాత్రంగా చేసేవారని ప్రస్తుత ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి సచివాలయం వ్యవస్థ ప్రారంభించి పెద్దపీట వేశారని కావున సిబ్బంది అంతా సమన్వయంతో కలిసి పని చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చేలా కృషి చేసి పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన

సంతబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలుపై మండలంలో తోటాడ గ్రామంలో ఎఓ జి.శ్రీలక్ష్మి రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఓ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు రైతుభరోసా కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఏ ఒక్క రైతు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలుపై రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఈ ఏడాది ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ ఆదేశాల మేరకు మిల్లర్ల పాత్ర ఏమాత్రం ఉండదని ఆమె తెలిపారు. అలాగే కళ్లాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ బోర్డ్ మెంబర్ కవిటి రామరాజు, తోటాడు సర్పంచ్ ఎర్నాగుల సునీత రామరాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి రోణంకి ఉమా మల్లేశ్వరరావు కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఏర్పాటు చేసిన ప్రణాళిక ప్రచారం 2022లో భాగంగా జిపిడివి డిపిడిఎ పిపిడిఎ 2023-24 సంవత్సరాలకు సంబంధించి ప్రణాళికలు తయారుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇఓపిఆర్‌డి తులా రాజారావు 29 అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు 2030 నాటికి ఎటువంటి సామాజిక అసమానతలు విద్య, వైద్యం, తదితర రంగాల్లో సమగ్రమైన అభివృద్ధి సాధించడానికి ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదరికం లేని సమాజం, మెరుగైన జీవనోపాధి పొందే విధంగా ఉండాలన్నారు. నూతనంగా ప్రభుత్వం చేపట్టిన విలేజ్‌సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాధం, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, రామేశ్వరం సర్పంచ్ బి.మహేష్, కొత్తపల్లి ఎంపిటిసి ప్రతినిధి పంకు రాము, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టార్‌పై పూర్వవిద్యార్థుల అభిమానం

కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



1983 నుంచి 1988 వరకు కోటబొమ్మాళి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులంతా తన గురువైన మండలం ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన సనపల కృష్ణమూర్తిపై అభిమానం చాటుకున్నారు. మాస్టార్ మనవడి వివాహ రిసెప్షన్‌కు పూర్వ విద్యార్థులకు ఆయన ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాలు గడచినప్పటికి చదువు చెప్పే మాస్టార్‌పై ఉన్న అభిమానంతో వారంతా ఆదివారం పెళ్లి రిసెప్షన్ పాల్గొని వధువరూలను ఆశీర్వదించారు. వీరిలో ముద్ద రాందాసు, సకలా భక్తుల లక్ష్మణరావు, అప్పారావు, రోణంకి రమేష్, పొట్నూరు నర్సింహమూర్తి, డోకి రవి, గిరి, పాల్గొన్నారు.

# ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా జనరల్ సెక్రటరీ దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు) ఆధ్వర్యంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఆదివారం మండల తెలుగుయువత సభ్యులు మరియు కింజరాపు యువసేన సభ్యులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

సంతబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలో అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ముందస్తు ప్రణాళిక తయారీ కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎంపిడిఓ ఉమాసుందరి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, మిగతా శాఖలకు సంబంధించిన సిబ్బందికి గ్రామాల్లో ఉన్న సమస్యలు, అభివృద్ధికి కావల్సిన ప్రణాళికలు ఎలా చేసుకోవాలి తదితర అంశాలను ఎంపిడిఓతో పాటు ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, విజయకుమారి, వివినారాయణ వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో అన్ని శాఖలకు సంబంధించి 2023-24 యాక్షన్ ప్రణాళికను ముందస్తు తయారు చేసుకుని పనులు చేపట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు యోగాపై కూడా అవగాహన కల్పించారు. ఉదయం పూట తాళ్లవలస, చిన్నతుంగాం, నౌపడ 1, 2 కేజీవలస, మర్రిపాడు, భావనపాడు పంచాయతీలకు శిక్షణ తరగతులు జరగ్గా, రెండోపూట మూలగాం, బోరుభద్ర, లక్కివలస, యమాలపేట, మూలపేట, కె.లింగూడు, కొల్లిపాడు పంచాయతీలకు శిక్షణ తరగతులు జరిగాయి. కాగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమానికి రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుయుఎస్, వ్యవసాయశాఖ అధికారులు హాజరు కాలేదని ఎంపిడిఓ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



# విఆర్వోల కుటుంబాలకు ప్రభుత్వం అనినవిధాలా న్యాయం చేయాలి

కొత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త



పని ఒత్తిడి కారణంగా ఇది వరకు చనిపోయిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేయాలంటూ మండల గ్రామ రెవెన్యూ సంఘం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల విఆర్వోల సంఘం సభ్యులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పని ఒత్తిడి వలన చనిపోయిన విఆర్వోల కుటుంబ సభ్యులకు తక్షణమే రూ.25లక్షలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆయా కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ద్వారా 658 జీఓ ప్రకారం వెంటనే ఉద్యోగం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చాలా మంది విఆర్వోలు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఇంత వరకు కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వకపోవడం విచారకరమన్నారు. వెంటనే చనిపోయిన విఆర్వోల కుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని ఈ సందర్భంగా మండల సంఘం కోరింది. అలాగే గ్రామ రెవెన్యూ అధికారులకు పని ఒత్తిడి తగ్గించాలన్నారు. పిఓఎల్‌ఆర్ కొరకు ప్రొఫార్మ 1, ప్రొఫార్మా 6లు ప్రింట్ కొరకు వేలకు వేలు విఆర్వోలు భరించారన్న విషయాన్ని గుర్తు చేశారు. వీటి కోసమై ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి రాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే చాలా మంది అప్పులు పాలయ్యారన్నారు. ఇపుడు మరలా రీసర్వేకు కూడా విఆర్వోలు డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. రీసర్వే మరియు పిఓఎల్‌ఆర్ పేరుతో విఆర్వోలతో పెట్టించిన ఖర్చులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రీసర్వేకు సంబంధించి 100 రోజుల నిబంధనను సడలించి విఆర్వోలపై ఒత్తిడి లేకుండా చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం విఆర్వో నుంచి గ్రేడ్ 2 విఆర్వోలుగా పని చేస్తున్న 3795 మంది గ్రామ రెవెన్యూ అధికారులకు వెంటనే ప్రొబిషన్ డిక్లేర్ చేసి పేస్కేల్ అమలు చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయాల్లో నూటికి 90 శాతం రెవెన్యూకు సంబంధించి సర్వీసులు విఆర్వోలే చేస్తున్నారని కావున విఆర్వోలకు కావల్సిన కంప్యూటర్, స్టేషనరీ ఇవ్వాలని కోరారు. రీసర్వేతో పాటు రెగ్యులర్ రెవెన్యూ సర్వీసులు ఉన్నందున పని ఒత్తిడి తగ్గించాలన్నారు. అదే మాదిరిగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విఆర్వోల పోస్టులను అర్హులైన విఆర్వోలతో వెంటనే భర్తీ చేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం విఆర్వోల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘాన్ని చర్చలకు ఆహ్వానించి విఆర్వోల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనంతరం తహశీల్దార్ పాము బాలకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# ఆర్‌బికె చైర్మన్‌గా కృష్ణారెడ్డి

కవిటి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మండలం నెలవంక పంచాయతీకి చెందిన దువ్వుకృష్ణారెడ్డిని ఆర్‌బికె చైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు ఎంపిడిఓ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపిపి ప్రతినిధి కడియాల పద్మప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, కోఆప్షన్ సభ్యులు పాండవ శేఖర్, బద్రి ప్రకాష్, నీలాచలం, రజనీకుమార్‌దొళాయి, పిరియా కృష్ణ, దుర్గాశి కుమార్‌మోహన్‌రెడ్డి, ఇరోతు యుగంధర్, ఇరోతు వీరాస్వామి, దుక్క ఢిల్లీరావులు కృష్ణారెడ్డిని అభినందించారు. తనకు ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుంటానని కృష్ణారెడ్డి తెలిపారు.

# బెల్లుపడ పార్కు స్థలం కబ్జాను అరికట్టండి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 12వ వార్డు బెల్లుపడలో పార్కు కోసం కేటాయించిన స్థలం కబ్జాకు గురైందని వెంటనే అరికట్టాలని అచ్చెంపేట స్థానికులు మున్సిపల్ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 50లక్షల రూపాయల విలువ గల స్థలం పార్కు కోసం కేటాయిస్తూ మున్సిపల్ తీర్మానం చేసి ఉన్నారని చెప్పారు. ఈదుపురం రోడ్డులో శివానందగిరికి వెళ్లే రహదారిలో విలువైన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే అడ్డుకోవాలని ఎల్.ఖగపతి, ధర్మరాజు, జాని, లోకేష్, భాస్కరరావు, కూర్మారెడ్డి, గిరి, మంగరాజు, గణేష్, దొరబాబు, తదితరులు కోరారు.

# తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి ఇవ్వాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఇంటి నుంచి వేరు చేసిన తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా సేకరించి ఇవ్వాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కోరారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ వారోత్సవాల్లో భాగంగా 16, 21 వార్డుల్లో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, శానిటరీ సెక్రటరీ హేమ, మేస్త్రీ నీలాద్రి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు. 13వ వార్డులో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు బాలరాజు, సంతోష్, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం వార్డు పరిధిలో ఫాగింగ్ వెదజల్లారు.

# బెల్లుపడలో ఇదేం ఖర్మ రాష్ట్రషానికి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మున్సిపాలిటీపరిధి బెల్లుపడలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. 12, 13 వార్డుల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్ల వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, 12వ వార్డు ఇన్‌చార్జ్ కొండ శంకర్‌రెడ్డి, రెయ్యి జానకిరావు, నందికి జాని, నందిగాం కోటి, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, గేదెల శేఖర్, నారాయణ బెహరా, సుభాష్ రౌళో, కాళ్ల జయదేవ్ యాదవ్, సదానంద పండా, పూనా సంతోష్, సాడి సహదేవరెడ్డి, సాలిన జగదీష్, దక్కత విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న రవీంద్రభారతి స్కూల్ వ్యాన్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



స్థానిక రవీంద్రభారతి పాఠశాలకు చెందిన టాటా మ్యాజిక్ వ్యాన్ మండలం కేదారిపురం గ్రామం వద్ద చెట్టును ఢీకొట్టింది. ఒడిశా పితాతోలి గ్రామానికి చెందిన విద్యార్థులను వ్యాన్‌లో రోజు తరలిస్తున్నారు. సుమారు 15 మంది విద్యార్థులు ఉండగా చెట్టును ఢీకొట్టడంతో అదుపు తప్పింది. దీంతో ఏడుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. పిట్ట మణికంఠ, కాతిల ఝాన్సీ, పిట్ట శైలజ, సాడి మానస, కాతిల ఇందు, సాడి మురళి, కాతిల శరణ్‌లకు గాయాలయ్యాయి. వీరిని స్థానిక ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్స నిర్వహించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లొద్దపుట్టిలో ఉచిత వైద్య శిబిరం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఈ వైద్య శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ స్వరూప్, శ్రీజలు వైద్య పరీక్షలు నిర్వహించారు. 227 మంది రోగులకు వైద్య సేవలందించారు. రాగోలు జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో లొద్దపుట్టి గ్రామానికి చెందిన పైల భరత్‌కుమార్ జన్మదినం సందర్భంగా తండ్రి పైల హరీష్ వైద్య శిబిరం నిర్వహించారు. మేనేజర్ శ్రీధర్, సంతోష్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సాడి సహదేవరెడ్డి, బి.ప్రసాద్, ఈశ్వరరావు, రాంబాబు, పరశురాం, దుర్యోధన, రామకృష్ణ, సారధిరెడ్డి, బోర గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పరిపాలన రాజధాని కావాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



విశాఖ పరిపాలన రాజధానిగా ఉండాలని 16వ వార్డు స్వయంశక్తి మహిళలు కోరారు. ఈ మేరకు మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. చేతులు పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేదంపై అవగాహన కల్పిస్తూ 100, 1098, 181 టోల్‌ఫ్రీ నెంబర్లు గురించి వివరించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి రవికుమారి, పిఓ సంతోష్, సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

13-12Pg10exE:Layout 1 12/13/22 11:52 PM Page 1



## సొంతగడ్డపై పాక్‌కెప్టెన్‌కు తప్పని నిరసన



**ముల్తాన్(పాక్):** నిలకడగా ఆడుతున్న క్రికెటర్లలో పాకిస్థాన్‌క్రికెట్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఒకడు. సెంచరీలపై సెంచరీలు చేస్తూ ఊపుమీదున్న బాబర్‌ను పాకిస్థాన్ ఫ్యాన్స్ విరాట్‌కోహ్లీతో పోలుస్తారు. ఈ కేలండర్ ఇయర్‌లో రెండువేలకుపైగా పరుగులుచేసిన ఆటగాడు బాబర్‌మాత్రమే కావడం గమనార్హం. కాగా ఇంగ్లండ్‌తోజరిగిన రెండో టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ దారుణంగా విఫలం అయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 75 పరుగులుచేసి పాక్ పరువుకాపాడిన బాబర్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం ఒకపరుగుకే ఔట్ అయి నిరాశపరిచాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ ఓలి రాబిన్సన్ బౌలింగ్‌లోనే బాబర్ ఔట్ కావడం గమనార్హం. కీలకమ్యాచ్‌లో బాబర్ విఫలం కావడంతో పాకిస్థాన్ ఫ్యాన్స్ ఆగ్రహంతో రగిలిపోయారు. 18.5 ఓవర్‌లో బాబర్ ఆజమ్ ఔట్ అయి పెవిలియన్‌చేరుతుండగాజింబాబర్,జింబాబర్ అంటూ ఫ్యాన్స్ నినాదాలుచేసారు. ఘంటేకాకింగ్ అంటూ ముల్తాన్‌స్టేడియంలోని ప్రేక్షకులు తమ కెప్టెన్‌ను ఎగతాళిచేసారు. సొంతగడ్డపైనే స్టార్‌క్రికెటర్‌పట్ల ఆగ్రహం వ్యక్తం కావడం అందరినీ విస్మయపరిచింది. పాక్‌క్రికెటర్లు మాజీలు బాబర్ ఆజమ్‌కు అండగా నిలుస్తున్నారు. పాక్‌క్రికెట్‌కు ఆతడు చేసిన సేవలు గుర్తుచేస్తూ ట్వీట్లుపెడుతూ బాబర్‌కు అండగా నిలుస్తున్నారు. దీనితో ఇపుడు బాబర్‌పేరు ట్విట్టర్‌లో ట్రెండ్‌అయింది. ఇంగ్లండ్ అభిమానులుకూడా బాబర్ ఆజమ్‌కు స్టాండింగ్ ఒవేషన్ ఇస్తుండగా పాక్‌ఫ్యాన్స్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం గమనార్హం.

## ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ జోస్ బట్లర్

**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డును ఇంగ్లండ్‌పరిమిత ఓవర్ల కెప్టెన్ జోస్ బట్లర్ ఎగరేసుకుపోయాడు. ఈ అవార్డుకోసం సహచరుడు ఆదిల్‌రషీద్, పాకిస్థాన్ పేసర్ షాహీన్ ఆఫ్రిదిలనుంచి పోటీ ఎదుర్కొన్న జోస్ అత్యధికశాతం ఓటింగ్‌తో ఈ అవార్డును సొంతంచేసుకున్నాడు. అక్టోబరు, నవంబరునెలల్లోజరిగిన టి20 ప్రపంచకప్ 2022లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఇంగ్లండ్‌ను జగజ్జేతగా నిలిపిన బట్లర్ తొలిసారి ఈ ఐసిసి అవార్డును అందుకున్నాడు. వరల్డ్‌కప్ సెమీస్‌లో టీమిండియాపై ఆడిన మెరుపు ఇన్నింగ్స్‌ను 49 బంతుల్లో 80 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఐసిసి ఇదే పరిగణనలోనికి తీసుకుని జోస్‌ను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికచేసింది. మరోవైపు ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ ఫిమేల్ అవార్డును పాకిస్థాన్ ఓపెనర్ సిద్రా అమీన్ గెలచుకుంది. అమీన్ నవంబరులో ఐర్లాండ్‌లోజరిగిన వన్డేసిరీస్‌లో వివేషంగా రాణించి అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డుకు సెప్టెంబరు, అక్టోబరునెలల్లోకూడా పాకిస్థాన్ ఆటగాళ్లు ఎంపికకావడం విశేషం. సెప్టెంబరులో పాక్ ఓపెనింగ్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ ఈ అవార్డును గెలుచుకోగా అక్టోబరులో పాక్ మహిళాక్రికెటర్ నిదా ధార్ ఈ అవార్డు సాధించింది.

## వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరేది ఆ నాలుగుజట్లే



**న్యూఢిల్లీ:** ముల్తాన్ టెస్టులో ఓటమితో వచ్చే ఏడాదిజరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కు అర్హత సాధించే ఛాన్స్‌ను పాకిస్థాన్ నష్టపోయింది. మరోవైపు బంగ్లాదేశ్‌తో టెస్ట్‌సిరీస్ ఆ తర్వాత సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్‌ద్వారా భారత్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ప్రారంభానికిముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరే ఛాన్స్ పాకిస్థాన్‌కు ఉండేది. కానీ వరుసగా రెండు టెస్టుల్లో ఓటమి పాలవడంతో ఆజట్టు అవకాశాలు మూసుకుపోయాయి. కరాచిలో చివరిటెస్ట్ ఆడాల్సి ఉన్నప్పటికీ ఇప్పటకే టెస్ట్ సిరీస్ కోల్పోయిన పాక్ డబ్ల్యుటిసి ఫైనల్‌రేసునుంచి కూడా నిష్క్రమించింది ఇప్పటికే ఇంగ్లండ్‌కూడా ఈ రేసునుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. డబ్ల్యుటిసి ఫైనల్‌రేసులో దక్షిణాఫ్రికా డిసెంబరుజనవరి నెలల్లో ఆస్ట్రేలియా గడ్డమీద మూడు టెస్టులు ఆడనుండగా ఫిబ్రవరి మార్చినెలల్లో వెస్టిండీస్‌తో సొంతగడ్డపై రెండు టెస్టులు ఆడనుంది. శ్రీలంక ఫైనల్‌కు అర్హత సాధించడమనేది వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్‌లో న్యూజిలాండ్‌లో ఆడే రెండు టెస్టులసిరీస్ ఫలితం మీద ఆధారపడి ఉంటుంది. కివీస్‌పై 2:0తేడాతో గెలిస్తే ఆజట్టుఫైనల్‌రేసులో ఉంటుంది. ఇక భారత్ విషయానికి వస్తే గత ఏడాది దక్షిణాఫ్రికా ఇంగ్లండ్‌చేతుల్లో ఓటమి పాలవడం రెండోసారి వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌చేరే అవకాశాలను ప్రభావితంచేసింది. భారత్ ఈనెల 14నుంచి బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో తలపడుతుంది. భారత్ మరో ఆరుటెస్టులు ఆడాల్సి ఉండగా ఐదు టెస్టుల్లో గెలిస్తే ఫైనల్‌చేరే ఛాన్స్ వస్తుంది. ఆస్ట్రేలియా ముందువరుసలో ఉంది. వెస్టిండీస్‌తోజరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో గెలిచిన ఆసీస్ ఈనెల 17నుంచి దక్షిణాఫ్రికాతో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చిలో భారత గడ్డపై నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడుతుంది. డబ్ల్యుటిసి ఫైనల్ ఛాన్స్ పాక్ చేజార్చుకోడంతో ఇపుడు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్‌లు మాత్రమే రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియా ఇంకా ఏడు టెస్టులు ఆడాల్సి ఉండగా అందులో మూడు మ్యాచ్‌లు గెలిస్తేచాలు ఫైనల్ చేరుకుంటుంది. రెండు టెస్టులు గెలిచి ఒకటి డ్రాగా ముగించినప్పటికీ ఆ జట్టుఫైనల్ చేరుతుంది. దక్షిణాఫ్రికా ఇంకా ఐదు టెస్టులు ఆడాలి. మూడు విజయాలుసాధిస్తే ఫైనల్‌చేరేఛాన్స్ ఉంటుంది. 2021లోభారత్‌ను 2:1తేడాతోఓడించిన దక్షిణాఫ్రికా న్యూజిలాండ్‌తోసిరీస్‌ను 1:1తో సమంచేసింది. బంగ్లాదేశ్‌పై 2:0తేడాతో విక్టరీసాధించింది. కానీ ఇంగ్లండ్‌చేతిలో ఓటమిపాలయింది

## రిషబ్‌పంత్ ఇక డౌటే!



**న్యూఢిల్లీ:** భావికెప్టెన్‌గా వార్తల్లో నిలిచి అనతికాలంలోనే భారత క్రికెటర్‌కు దక్కనంత హైప్ సాధించి చివరకు కెరీర్ చరమాంకానికి చేరున్న రిషబ్‌పంత్‌ను త్వరలోనే జట్టునుంచి తప్పించనున్నారన్న వాదన వస్తోంది. తాజాగా పంత్‌ను బంగ్లాదేశ్‌తో టెస్ట్‌సిరీస్‌లో వైస్‌కెప్టెన్సీ నుంచి తప్పించడం ఈప్రచారానికి బలంచేకూరుస్తోంది. బంగ్లాతో వన్డేసిరీస్‌కు పంత్ ఫిట్‌గానే ఉన్నా గాయం నెపంతో బిసిసిఐ కావాలనే పంత్‌ను పక్కకుపెట్టిందన్న ప్రచారంకూడా జరుగుతుంది. ప్రస్తుతం పంత్‌ను వైస్‌కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించిన బిసిసిఐ ముందుముందు ఆతడిని జట్టులోనుంచి పూర్తిగా తొలగిస్తుందని క్రికెట్‌వర్గాల్లో జోరుగా టాక్‌నడుస్తోంది. బంగ్లాతో చివరి వన్డేవరకూ పంత్‌కు సంజూశాంసన్‌నుంచి మాత్రమే పోటీ ఉండేది. బంగ్లాతో మూడో వన్డేలో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ మెరుపుడబుల్‌సెంచరీతో చెలరేగి పంత్‌కూసాలు కదిలించాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో సంజూ, ఇషాన్‌లనుంచి ముప్పుఎదుర్కొంటున్న పంత్ తనకు మంచి ట్రాక్‌రికార్డుకలిగిన టెస్ట్‌ల్లోసైతం తనస్థానం ప్రమాదంలో పడేసుకున్నాడు.

## నువ్వేనాకు ఆల్‌టైమ్‌గ్రేట్ ఛాంపియన్

### రొనాల్డోపై కోహ్లీ ఉద్వేగభరిత ట్వీట్

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్2022నుంచి పోర్చుగల్ నిష్క్రమించిన నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ భావోద్వేగానికి గురయ్యాడు. తన ఆరాధ్య ప్లేయర్‌క్రిస్టియానో రొనాల్డ్ ప్రపంచకప్ ల ఏకుండానే కెరీరహుగించాల్సిరావడంపై ట్విట్టర్‌లో స్పందించాడు. టైటిల్ గెలవకపోయినా రొనాల్డోయే తన ఆల్‌టైమ్‌గ్రేట్‌ఛాంపియన్ అని అన్నాడు. ఈ టైటిళ్లు ఆటగాళ్ల గొప్పతనాన్ని, ఘనతలను తగ్గించలేవని అన్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లో పసికూన మొరాకోపై 1:0తో బలమైన పోర్చుగల్‌కు చెక్‌పెట్టి సెమీస్‌కు దూసుకుపోయింది. ఈఓటమితో ఖంగుతిన్న రొనాల్డ్ కన్నీటిపర్యంతమయ్యాడు. కెరీర్‌లో చివరివరల్డ్‌కప్ ఆడిన రొనాల్డోప్రపంచకప్‌టైటిల్ ముద్దాడాలన్న కలను నెరవేర్చుకోలేకపోయాడు. రొనాల్డ్ కన్నీరుపెట్టడం ప్రపంచవ్యాప్తంగా ఆతని ఫ్యాన్స్‌ను కలవరపరిచింది. వెక్కివెక్కి ఏడ్చిన రొనాల్డోను చూసినవారు తట్టుకోలేకపోయారు. ఆతనికి మద్దతుగా సోషల్‌మీడియా పోస్టులు పెట్టారు. ఈ క్రమంలోనే రొనాల్డోను తన రోల్‌మోడల్‌గా భావించే కోహ్లీ కూడా సోషల్‌మీడియాలో ఉద్వేగంగా స్పందించారు. ఏటైటిల్ నీవిలువను తగ్గించలేదు. క్రీడల్లో నువ్వుసాధించిన ఘనతలు చెరపలేదు. క్రీడాభిమానులపై ఉన్న నీప్రభావం ఏ ట్రోఫీ కూడా వివరించలేదు. నీ ఆటతో మమ్మల్ని అలరించడమే నీకు దేవుడిచ్చిన గొప్పవరం. నువ్వే నా ఆల్‌టైమ్‌గ్రేట్ చాంపియన్ అంటూ ట్వీట్ చేసాడు.

## సూపర్ ఓవర్‌లో భారత్ విక్టరీ

### రెండో టి20లో ఆస్ట్రేలియా బోల్తా



**ముంబయి:** డివైపాటిల్ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన రెండో టి20లో భారత అమ్మాయిలు అదరగొట్టారు. స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ టైగా ముగియగా సూపర్ ఓవర్‌లో భారత విజయం సాధించింది. దీనితో ఐదు టి20ల సిరీస్‌ను 1:1తో సమంచేసింది. ఈ మ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 187 పరుగులుచేసింది. కెప్టెన్ హీలీ 25 పరుగులుచేయగా మూనీ 54 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. తహిల్లా మెక్‌గ్రాట్ 51 బంతుల్లో 70 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి అర్ధశతకాలతో రాణించారు. మూనీ, మెక్‌గ్రాత్ రెండో వికెట్‌కు అజేయంగా 158 పరుగులుజోడించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ స్మృతి మందన్నా 49 బంతుల్లో 79 పరుగులుచేసింది.

షెఫాలీవర్మ 23 బంతుల్లో 34, తొలివికెట్‌కు 8.4 ఓవర్లలో 76 పరుగులజోడించి మంచి బోణీ ఇచ్చారు. హ్యాన్‌ప్రీత్‌కౌర్ 21 పర్వాలేదనిపించగా రిచాఘోష్ 13 బంతుల్లో 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. దేవికావైద్య ఐదు బంతుల్లో 11 పరుగులుచేసి దూకుడుగా ఆడటంతో టీమిండియాకూడా 20 ఓవర్లలో ఐదు వికెట్లునష్టపోయి 187 పరుగులుచేసింది. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. సూపర్ ఓవర్లో రిచాఘోష్, స్మృతి మంధన్నా బరిలోకి రాగా తొలి బంతికి సిక్స్‌బాదిన రీచా తర్వాతి బంతికి ఔటైంది. మూడోబంతికి హర్మన్‌ప్రీత్‌కౌర్ సింగిల్ తీయడంతో తొలిమూడు దబంతుల్లో ఏడుపరుగులే వచ్చాయి. తర్వాత వరుసగా నాలుగు, ఆరు బాదిన మందన్నా చివరి బంతికి మూడు పరుగులుతీయడంతో భారత్ ఒక వికెట్‌నష్టానికి 20 పరుగులుచేసింది. బదులుగా ఆస్ట్రేలియా ఒక వికెట్‌నష్టపోయి 16 పరుగులుమాత్రమేచేయడంతో టీమిండియా విజయం సాధించింది. బ్యాటింగ్‌లో అదరగొట్టిన స్మృతి మందన్నాకు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. ఈమ్యాచ్‌లో బౌలర్లు రాణించినా ఫీల్డింగ్ తప్పులతో భారత అఅమ్మాయిలు ఎక్కువ పరుగులు ఇచ్చారు. ఫీల్డింగ్‌లో మెరుగుపడాలని మ్యాచ్ తర్వాత కౌర్ వెల్లడించింది. మ్యాచ్‌తర్వాత స్మృతి మంధాన మాట్లాడుతూ 25 బంతుల్లో 45 పరుగులుచేయాల్సివస్తే గెలుస్తామని ఏడాదిక్రితం అనుకోలేదన్నది. కానీ ఏడాదిలో భారత మహిళల క్రికెట్ ఎంతోమెరుగైందన్న మందన్నా జట్టులోరీచా దీప్తిశర్మ, దేవికా వైద్యల్లాటి దూకుడుగా ఆడే ఆటగాళ్లున్నారని తెలిపింది. భారత్ ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ వీక్షించేందుకు స్టేడియంలోకి ఉచితంగా ప్రేక్షకులను అనుమతిస్తుండటంతో తొలి టి20 మ్యాచ్‌కు 25 వేలమంది రాగా రెండో టి20కి 47వేలమంది వచ్చారు.

## మార్కెట్లోకి నానో ఎలక్ట్రిక్ కారు!



**ముంబై, డిసెంబరు 12:** భారత ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా కలల కారు నానో గురించి మనందరికి తెలిసిందే. 2008లో రూ.లక్ష రూపాయల ధరతో కారును సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకు రావడం అప్పట్లో సంచలనంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారు కూడా ఇదే కావడం విశేషం. అయితే ప్రస్తుతం ఈ కారు మనుగడలో లేదు. 2018 నుంచి టాటా మోటార్స్ కంపెనీ తయారీని కూడా నిలిపివేసింది. ఈ క్రమంలోనే టాటా కంపెనీ నానో మార్కెట్లోకి తీసుకువచ్చిన దాదాపు 14 యేళ్ల తర్వాత ఇప్పుడు సరికొత్త ఫీచర్లతో అందుబాటులోకి రానుందని, అది కూడా ఎలక్ట్రిక్ మోడల్స్ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. టాటా కంపెనీ, ఎలక్ట్రిక్ మోడల్ టాటా నానో కార్లను మార్కెట్లోకి విడుదల చేస్తుందని మార్కెట్ వార్గలు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడంతో పాటు డిమాండ్ ఉన్న నేపథ్యంలో నానోను ఈ సారి ఎలక్ట్రిక్ వెర్షన్‌లో తీసుకొచ్చేందుకు టాటా గ్రూప్ ప్రణాళిక చేస్తోంది. టాటా మోటార్స్ డ్రీమ్ ఆటోమొబైల్ ప్రాజెక్ట్ అయిన టాటా నానో, అప్‌డేట్ ఫీచర్లు, డిజైన్ మార్పు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. 2025 నాటికి మార్కెట్‌లో 10 రకాల ఫీచర్లతో టాటా నానోలను విడుదల చేయడమే లక్ష్యంతో కంపెనీ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే 2025 నాటికి భారతదేశంలో నానో మరో శకం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. మార్కెట్లో పెరుగుతున్న ఎలక్ట్రిక్ కార్ల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, టాటా గ్రూప్ సన్నాహాలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

## నిలకడగా బులియన్ మార్కెట్



**ముంబై, డిసెంబర్ 12:** బులియన్ మార్కెట్లో ఇటీవల బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా పెరుగుతున్న పసిడి, వెండి ధరలకు బ్రేక్ పడింది. సోమవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఒక్కోసారి రేట్లు పెరిగితే, మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,900గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.54,450గా ఉంది. దేశీయంగా కిలో వెండి ధర రూ.68,100గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,050, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,590 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,900, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,440లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,150గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,490గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా 24 కారెట్ల ధర రూ.54,440గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర బంగారం ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.54,440గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.68,100గా ఉంది. ముంబైలో కిలో వెండి ధర రూ.68,100, చెన్నైలో కిలో వెండి ధర రూ.73వేలు, బెంగళూరులో రూ.73వేలు, హైదరాబాద్‌లో కిలై వెండి ధర రూ.73వేలు, విజయవాడలో 73వేల రూపాయలు, విశాఖపట్నంలో 73వేల రూపాయలుగా కొనసాగుతోంది.

## గూగుల్ క్రోమ్‌లో కొత్త ఫీచర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** గూగుల్ క్రోమ్ ఒక కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. ఇకపై క్రోమ్ బ్రౌజర్ నుంచి సైట్లను సందర్శించే సమయంలో పాస్‌వర్డ్ ఇవ్వాల్సిన అవసరం లేకపోవడమే ఈ కొత్త సదుపాయం. ఇందుకు వీలుగా గూగుల్ పాస్ కీస్‌ను ప్రవేశపెట్టింది. పాస్ కీ అన్నది ప్రతి యూజర్‌కు ప్రత్యేకమైన ఐడెంటిటీతో కూడుకుని ఉంటుంది. ఇవి వ్యక్తిగత కంప్యూటర్లు, ఫోన్లు లేదా యుఎస్ బీ సెక్యూరిటీ డివైజ్‌లలోనే స్టోర్ అవుతాయి. అంటే ఆన్‌లైన్‌లో ఎక్కడా స్టోర్ కావు. పాస్‌కీస్ ఇలా స్టోర్ అవ్వడం వల్ల ఇక ఆ తర్వాత నుంచి వివిధ వెబ్‌సైట్లు, యాప్‌లలో పాస్‌వర్డ్ అవసరం లేకుండా లాగిన్ అయిపోవచ్చు. దీంతో ప్రతీ పోర్టల్‌కు సంబంధించి యూజర్ పాస్‌వర్డ్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన ఇబ్బంది తప్పిపోతుంది. పాస్ వర్డ్ అన్నది ఒక వ్యక్తికి సంబంధించిన గుర్తింపును ధ్రువీకరించేందుకు, అనధికారికంగా డేటాను మరొకరు పొందకుండా అడ్డుకునేందుకు ఉపయోగపడుతుంది. పాస్‌వర్డ్ మరొకరికి తెలిస్తే నష్టం జరుగుతుంది. కానీ పాస్ కీస్ మరొకరికి తెలిసే అవకాశం ఉండదు. సర్వర్ బ్రీచ్ అయినకానీ, ఈ పాస్ కీస్ లీక్‌కావు. ఫిషింగ్ దాడుల నుంచి యూజర్లకు రక్షణ ఉంటుందని గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పెట్టింది. ఫింగర్ ప్రింట్ సెన్సార్, ప్యాటర్న్, పిన్ ద్వారా మనం ఫోన్‌లో లాగిన అయినట్లుగా, పాస్ కీస్ సాయంతో ఆన్‌లైన్ పోర్టళ్లలో లాగిన్ అయ్యేందుకు వీలుంటుంది. గూగుల్ క్రోమ్‌లో ఆండ్రాయిడ్, విండోస్ 11, మ్యాక్ ఓఎస్ యూజర్లకు పాస్ కీస్ అందుబాటులో ఉన్నాయి.

## షార్ట్‌లిస్ట్‌లో 7 గ్లోబల్ కంపెనీలు

**ముంబై, డిసెంబరు 12:** బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలపై నియంత్రణను మరింత పకడ్బందీగా అమలుచేసే దిశగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా భారీ డేటాబేస్‌ను విశ్లేషించేందుకు, పర్యవేక్షణకు కృత్రిమ మేథ, మెషిన్‌లెర్నింగ్‌ను వినియోగించుకునే క్రమంలో ఏడు అంతర్జాతీయ కన్సల్టెన్సీలను షార్ట్‌లిస్ట్ చేసింది. ప్రైస్‌వాటర్‌హౌస్ కూపర్స్, మెకిన్సే, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ తదితర సంస్థలు వీటిలో ఉన్నాయి. కన్సల్టెంట్ల నియామకం కోసం ఈ యేడాది సెప్టెంబరులో ఆర్‌బిఐ ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలను ఆహ్వానించింది. స్క్రూటినీ అనంతరం ప్రస్తుతం కొన్నింటిని షార్ట్‌లిస్ట్ చేసింది. బ్యాంకింగ్ రంగ పరిధిలోని




సంస్థల ఆర్థిక స్థితిగతులు, అసెట్ క్వాలిటీ, లిక్విడిటీ తదితర అంశాలను ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే కొన్ని అంశాల్లో ఎఐ, ఎంఎల్‌ను ఉపయోగిస్తోంది. వీటి వినియోగాన్ని మరింతగా విస్తరించేందుకు తాజా ప్రక్రియ చేపట్టింది.

## బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు

**ముంబై, డిసెంబరు 12:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు తమ గృహ రుణాలతో సహా అన్ని రకాల రుణాల వడ్డీరేట్లను పెంచాయి. ఈ క్రమంలో ఇప్పుడు బ్యాంకు ఆఫ్ బరోడా తన ఎంసిఎల్‌ఆర్‌ను పెంచింది. అంటే మార్జిన్ కాస్ట్ ఆఫ్ ఫండ్ బేస్ట్ లెండింగ్ రేట్ పెంచింది. ఈ కొత్త పెంపు తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా ఇప్పుడు ఓవర్‌నైట్ పదవీకాలానికి 7.25 శాతానికి బదులుగా 7.5శాతం వడ్డీని వసూలు చేస్తుంది. అదే సమయంలో ఒక నెల కాలవ్యవధికి వడ్డీని 7.70 శాతం నుంచి 7.95శాతానికి పెంచారు. ఇది కాకుండా, మూడు నెలల కాలవ్యవధిలో ఎంసిఎల్ఆర్ 7.75శాతం నుంచి 8.05శాతానికి పెరిగింది. 6 నెలల కాలవ్యవధి గురించి మాట్లాడితే, ఎంసిఎల్‌ఆర్ 7.90శాతం నుంచి 8.15శాతానికి పెంచబడింది. ఒక సంవత్సరం కాలవ్యవధిపై రుణ వడ్డీ 8.05శాతం నుంచి 8.5శాతానికి పెరిగింది. ఎంసిఎల్ఆర్ లేదా మార్జిన్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు అనేది బ్యాంకులు కస్టమర్‌కి ఇచ్చే కనీస వడ్డీ. దీనిని 2016లో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టింది. ఇది బ్యాంకులు పోటీ, పాదర్శక వడ్డీరేటుతో రుణాలు ఇవ్వడానికి అంతర్గత వడ్డీరేటు, తద్వారా ఏ బ్యాంకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వదు. ఏదైనా బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ని పెంచినట్లయితే, రుణంపై వడ్డీరేటు పెరుగుతుంది.




## వాణిజ్యం

### పేటిఎం ప్లాన్‌కు మరో షాక్

**ముంబై, డిసెంబర్ 12:** దేశంలో బిజెపి ప్రభుత్వం నోట్ల డీమానిటైజేషన్ ప్రక్రియను ప్రారంభించడంతో డిజిటల్ చెల్లింపులు ఊపందుకున్నాయి. ఇదే సరైన సమయంగా భావించిన చాలా కంపెనీలు తమ వ్యాపారాలను ప్రారంభించాయి. అప్పుడు పేటిఎం కంపెనీకి సువర్ణ యుగం ప్రారంభమైంది. కానీ ఇప్పుడు దీనిని నమ్మి పెట్టుబడులు పెట్టిన వారి పరిస్థితి అయోమయంలో పడింది. దేశంలో అతిపెద్ద డిజిటల్‌చెల్లింపులదారుగా ఉన్న పేటిఎం షేర్లు మార్కెట్లోకి వచ్చినప్పటి నుంచే చతికిలపడ్డాయి. దీంతో కంపెనీ పడిపోతున్న తన షేర్లను తానే తిరిగి కొనాలని యోచిస్తోంది. అయితేదీనికి ఒక చిక్కుఉంది. అదేంటంటే ఏదైనా కంపెనీ ఐపిఒ ద్వారా ఇన్వెస్టర్ల నుంచి సేకరించిన నిధులను మళ్లీ తన షేర్లను కొనుగోలు చేసేందుకు వినియోగించడం కుదరదు. ఇది నియమాలకు పూర్తిగా వ్యతిరేకమని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ నివేదిక ప్రకారం దాని దగ్గర రూ.9,182 కోట్ల లిక్విడిటీ కలిగిఉంది. ఇవి కంపెనీ దగ్గర అదనంగా ఉన్ననిధులు. వీటికే తన షేర్ల బైబ్యాక్ కార్యక్రమానికి వినియోగించాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. ఇది ఇన్వెస్టర్లకు కూడా లాభదాయకంగా ఉంటుందని మేనేజ్‌మెంట్ విశ్వసిస్తున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటిఎం పేర్కొంది. అయితే ఏ కంపెనీ అయినా ఐటిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని షేర్ బైబ్యాక్ కోసం ఉపయోగించకుండా నిబంధనలు నిరోధిస్తాయని వర్గాలు తెలిపారు. పేటిఎం గతేడాది నవంబర్‌లో ఐపిఒద్వారా రూ.18,300 కోట్లు సమీకరించింది. అయితే మార్కెట్ ప్రతికూలతతో పాటు, గ్లోబల్ టెక్ అమ్మకాల మధ్య 2022 సంవత్సరంలో పేటిఎం కంపెనీ షేర్ల విలువ దాదాపు 60 శాతం క్షీణించింది. దీంతో వేల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి అయింది. కంపెనీ లాభదాయకత, పోటీతత్వం, మార్కెటింగ్ ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ ప్లాన్ వంటి ఆర్థిక అఒంశాల చుట్టూ అనేక ప్రశ్నలు తిరుగుతున్నాయి. ఐపిఒ సమయంలో రూ.2,150గా ఉన్న పేటిఎం షేర్ ధర ప్రస్తుతం ఎన్ఎస్ఇలో రూ.539.60 వద్ద ఉంది. అంటే దాదాపుగా 70 శాతం షేర్ ధర క్షీణించింది. సెప్టెంబరు 2023 చివరి నాటికి కంపెనీ లాభదాయకతను సాధిస్తుందని రెండవ త్రైమాసిక ఫలితాల్లో మళ్లీ పునరుద్ఘాటించింది. ఆదాయం 76శాతం పెరగడం, నష్టాలు త్రైమాసికంలో 11 శాతం తగ్గటంపై కంపెనీ ఆశాజనకంగా ఉంది. 2021-22లో పేటిఎంరూ.2,325కోట్లుగా నమోదైంది. అయితే పేటిఎం రుణాల వ్యాపారం చాలా వేగంగా పెరుగుతోంది. మూడవ త్రైమాసికం మొదటి రెండు నెలల్లో లోన్ వితరణ యేడాది ప్రాతిపదికన 374 శాతం పెరగడం కూడా ఇదే సూచిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.